# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

మంగళవారం, ఫిబ్రవరి 28, 2012

13 వ శా. స. IX సమావేశం, వాల్యూం -- II నంబరు -- 4

శక సంవత్సరం – 1933, ఫాల్గుణం – 9

**TUESDAY, THE 28th FEBRUARY, 2012**

**13 L.A. IX SESSION, VOL— II No. - 4**

**9 - Phalgun, 1933 - S.E.**

#

శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.


**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్  శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్  కుమార్<br>శ్రీ పి. వి. సుబ్బారెడ్డి<br>శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సూరజ్ బహదూర్<br>శ్రీ కె. రాజ్ కుమార్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీ ఎస్. రామ నరసింహం |

చీఫ్ రిపోర్టర్ ః శ్రీ బి.ప్రభాకర్ రావు

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

( 13వ శాసన సభ )

(9వ సమావేశం : పదవ రోజు)

మంగళవారం, ఫిబ్రవరి 28, 2012

సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు )

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమం

వాయిదా తీర్మానాల అనుమతి గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు -వాగ్రూప సమాధానములు (అనుబంధం-1)

3. సంతాప ప్రతిపాదనలు

4. ప్రత్యేక ప్రస్తావన

5. 2012-2013 సంవత్సరానికి వార్షిక ఆదాయ -వ్యయ పట్టిక (బడ్జెట్) పై - చర్చ

6. ప్రభుత్వ బిల్లులు

1. 2011, ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు, ఆజీవికలు మరియు ఉద్యోగములపై పన్ను (సవరణ) బిల్లు (ఎల్.ఎ.బిల్లు నెం.19/2011)

2. 2011, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (రెండవ సవరణ) బిల్లు (ఎల్.ఎ.బిల్లు నెం.20/2011)

3. 2011, ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణల (వ్యవసాయ కమతాలపై గరిష్ట పరిమితి) (సవరణ) బిల్లు (ఎల్.ఎ.బిల్లు నెం.21/2011)

4. 2011, ఆంధ్రప్రదేశ్ సామాజిక ఆడిట్‌ను ప్రోత్సహించు మరియు అవినీతి చర్యలను నిరోధించు బిల్లు (ఎల్.ఎ.బిల్లు నెం.24/2011)

5. 2011, ఆంధ్రప్రదేశ్ న్యాయ విశ్వవిద్యాలయం (సవరణ) బిల్లు (ఎల్.ఎ.బిల్లు నెం.25/2011)

6. 2012, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు (ఎల్.ఎ.బిల్లు నెం.1/2012)

(ఆమోదించబడినవి)

------------

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## మంగళవారం, ఫిబ్రవరి 28వ తేదీ , 2012

....

ఉ.9.00

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

* * *

## సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానాల అనుమతి గురించి

MR. SPEAKER: I am in receipt of Adjournment Motion given notice of by Sri Mothukupally Narsimhulu Garu, Sri G. Mallesh Garu and Julakanti Ranga Reddy Garu regarding resolving the proposed All India Labour strike in the unorganized sector is ….disallowed.

Since all of them have given notice on the same subject, I think, we will leave it at that.

Let us move on with the Question Hour.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిః (మైక్ లేకుండా) అధ్యక్షా, బ్యాంకులు పనిచేయడం లేదు, కార్యాలయాలు పనిచేయడం లేదు. వారిని కష్టపెట్టి ప్రభుత్వాలు ఏమి సాధిస్తాయి. వారు పనిచేస్తేనే బాగుంటుంది. మన రాష్ట్రానికి సంబంధించి ప్రభుత్వం తీసుకున్న చర్యలు గానీ, చొరవ గానీ చెబితే సభకు తెలియజేస్తే బాగుంటుంది.

MR.SPEAKER: You will have a good opportunity in the Budget discussion (general discussion) to-day. We will give you plenty of time. You can rise this issue.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

### పెద్దగడ్డ వద్ద టూరిస్ట్ కారిడార్

ప్రశ్న నెం. 31(4592)

సర్వశ్రీ పీడిక రాజన్న దొర (సాలూరు), బొత్స అప్పలనర్సయ్య(గజపతినగరం), బి.అప్పలనాయుడు (వెల్లిమర్ల) - గౌరవనీయులైన పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రంలోని రిజర్వాయర్‌ల చుట్టుపక్కల ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి పరచడానికి ఏవైనా ప్రతిపాదనలు ఉన్నాయా;

ఆ) పొరుగు రాష్ట్రాల నుంచి పర్యాటకులను ఆకర్షించడానికి పెద్దగెడ్డ రిజర్వాయర్ నుంచి అరకు లోయ వరకు టూరిస్ట్ కారిడార్‌గా అభివృద్ధి పరచడానికి ఏదైనా ప్రతిపాదన ఉందా;

ఇ) అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి; ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

**పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి (శ్రీ వట్టి వసంత కుమార్):**

అ) అవునండీ. పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి పరచడం కోసం (1) డిండి రిజర్వాయర్, (2) జూరాల రిజర్వాయర్, (3) కడెం రిజర్వాయర్, (4) శ్రీరాం సాగర్ రిజర్వాయర్ (5) గుండ్లకమ్మ రిజర్వాయర్, (6) ఏలేరు రిజర్వాయర్, (7) బ్రహ్మసాగర్ రిజర్వాయర్లను ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ గుర్తించింది. ప్రాజెక్టులను నెలకొల్పడానికి ఔత్సాహిక పారిశ్రామికవేత్తల నుంచి ఆసక్తి వ్యక్తీకరణను ఆహ్వానించడమైనది. అధిక సంఖ్యలో 162 దరఖాస్తులు అందాయి. డెవలపర్‌ను ఎంపిక చేసే ప్రక్రియ క్రియాశీలక దశలో ఉంది. తదుపరి అభివృద్ధి కోసం ఈ కింది నీటిపారుదల ప్రదేశాలను కూడా గుర్తించడమైనది.

(1) చీటకోడూరు (జనగాం, వరంగల్)

(2)అశ్వారావుపల్లి (జనగాం, వరంగల్),

(3) వెలిగల్లు (రాయచోటి, కడప)

ఆ) లేదండీ, పెద్దగెడ్డ రిజర్వాయర్ నుండి అరకు వరకు టూరిస్ట్ కారిడార్‌గా అభివృద్ధి కోసం ఎటువంటి ప్రతిపాదన లేదు. అయితే, గిరిజన మత్స్యకారుల సంఘం ద్వారా 20-30 మంది సామర్థ్యంతో పడవను నడపడానికి పార్వతీపురం ఐటీడీఏ ప్రతిపాదించింది. ఒక పడవను సమకూర్చవలసిందిగా ఏపిటిడిసిని కోరడమైంది. దరిమిలా పెద్దగెడ్డ రిజర్వాయరులో పడవను నడపడానికి 2011, జూలై నెలలో ఐటిడిఏకు ఒక డీలక్స్ పడవ (22 సీట్లు)ను బదిలీ చేయడమైనది. పెద్దగెడ్డ రిజర్వాయర్ వద్ద పర్యాటక ప్రాజెక్టును అభివృద్ధి పరచడానికి (3) ఎఫ్ఆర్‌పి పడవలను టెండర్ ప్రాసెస్ ద్వారా సేకరించడానికి పార్వతీపురం ఐటిడిఏ ప్రతిపాదించింది.

ఇ) వర్తించదు.

MR.SPEAKER: Soma garu, do you want to add anything?

శ్రీ ఎస్.సోమ (అరకువాలి)ః అధ్యక్షా, ధన్యవాదాలు. మంత్రి గారు చెప్పినవన్నీ బాగున్నాయి. కానీ మా అరకు నియోజకవర్గానికి సంబంధించి తైడ జంగిల్ బెల్, బొర్రా గుహలు, అనంతగిరి, అరకులోని పర్యాటక ప్రాంతాలున్నాయి. బొర్రా గుహల సందర్శనకు వచ్చే టూరిస్టుల నుంచి ప్రతి సంవత్సరం కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. దాని నుంచి గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కొన్ని కేటాయించమని మొదటి నుంచి కోరుతున్నాం. కానీ ఇప్పటిదాకా అందుకోసం ఎటువంటి నిధులు కేటాయించడం జరగలేదు. గత సంవత్సరం బొర్రా గుహలకే పర్యాటకుల సందర్శన వల్ల టూరిజం డిపార్టుమెంట్‌కు రూ.2.30 కోట్ల ఆదాయం వస్తే ఆ ప్రాంత అభివృద్ధికి పది శాతం కేటాయించమని కోరాం. కానీ ఇప్పటివరకు ఎటువంటి మొత్తం కేటాయించలేదు. ఆ ప్రాంతాలలో వసతులు పెంచవలసిన అవసరం కూడా ఉంది. కాబట్టి టూరిజం డిపార్టుమెంట్‌కు బాగా ఆదాయం వస్తున్నది కాబట్టి గిరిజన ప్రాంతాలలోని గిరిజనులకు కనీస అవసరాలైన తాగునీటి సౌకర్యం, పరిసర ప్రాంత అభివృద్ధి కల్పించడానికైనా టూరిజం డిపార్టుమెంటు పది శాతం నిధులు కేటాయించాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

MR.SPEAKER: We must also thank you on behalf of the House for the wonderful facilities extended in the trip of Araku.

శ్రీ వట్టి వసంతకుమార్ః అధ్యక్షా, విశాఖపట్నం జిల్లా అరకు, అనంతగిరి ప్రాంతాలలో కేంద్ర ప్రభుత్వ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ స్కీమ్ ద్వారా పెద్దఎత్తున విశాఖపట్నం కారిడార్‌ను డెవలప్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకారం తెలిపింది. ఈ ప్రాంతంలో పర్యాటక అభివృద్ధి కోసం పలు ప్రాంతాలను కేంద్ర ప్రభుత్వ స్థాయిలో కుడా గుర్తించడం జరిగింది. వీటన్నింటినీ 13వ ఫైనాన్స్‌లో మేం ప్రతిపాదించడం జరిగింది. బొర్రా గుహలు కూడా సిఎఫ్ఎఫ్ స్కీంలో ఉంది. తప్పకుండా గౌరవ శాసనసభ్యులు కోరిన వాటిని పరిగణనలోకి తీసుకొని కార్యచరణను అమలుచేస్తామని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను.

## ఆహార ధాన్యాల వర్తకంపై ఆంక్షలు

ప్రశ్న నెం . 32 (4944)

డా.జయప్రకాశ్ నారాయణ్ (కూకట్‌పల్లి) - గౌరవనీయులైన పౌరసరఫరాలు, ఆహార, వినియోగదారుల వ్యవహారాలు, లీగల్ మెట్రాలజీ మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా;

అ) మేలు రకం ధాన్యాన్ని మన రాష్ట్రం నుండి ఇతర రాష్ట్రాలకు విక్రయించడంపై నిషేధం ఉన్న విషయం వాస్తవమేనా;

ఆ) వర్తక పరిమితుల కారణంగా పొరుగు రాష్ట్రాలలో కంటే ఆంధ్రప్రదేశ్‌లో అట్టి రకాల ధాన్యం ధరలు తక్కువగా ఉన్న విషయం కూడ వాస్తవమేనా;

ఇ) రాష్ట్ర వ్యాప్త వర్తకంపై ఉన్న పరిమితుల తొలగింపుపై కేంద్ర ప్రభుత్వం వత్తిడి చేస్తున్నదా;

ఈ) అయితే, ఈ విషయంలో చేపట్టిన చర్యలు ఏమిటి?

**పౌరసరఫరాలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ డి.శ్రీధర్ బాబు)ః**

అ) మేలు రకంగా ప్రాధాన్యతను ఇచ్చిన బి.పి.టి., సోనామసూరి, సాంబామసూరి, విజయామసూరి మొదలైనటువంటి రకాలు భరించగల ధరలకు రాష్ట్రంలోని రిటైల్ మార్కెట్‌లో వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి, బియ్యం ధరలు తగ్గించడానికి, మేలు రకంగా ప్రాధాన్యత ఇచ్చిన ఈ ధాన్యం రకాలను రాష్ట్రం లోపల మాత్రమే విక్రయించే విధంగా చూడడమయింది.

ఆ) వినియోగదారుల ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్రంలో ఈ రకాలను విక్రయిస్తున్నందువల్ల, పొరుగు రాష్ట్రాలతో పోల్చినపుడు ధరలు తక్కువగా ఉన్నాయి.

ఇ మరియు ఈ) ఈ విషయంలో 2009 నుండి రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం ఏమీ రాయలేదు.

డా.జయప్రకాశ్ నారాయణ్ః అధ్యక్షా, ఇది అత్యంత తీవ్రమైన విషయం. నా దగ్గర నిత్యావసర వస్తువుల చట్టం, దాని కింద కేంద్ర ప్రభుత్వం 2002 సంవత్సరం నుంచి ఇస్తున్న ఆదేశాలున్నాయి. ఈ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం 1955లో చేసింది. ఈ చట్టం కింద రాష్ట్రాలకు పరిమితమైన అధికారాలున్నాయి. ఈ చట్టం కింద నిబంధనలు రూపొందించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంది. ఏ చట్టమైనా చట్టం కింద రూల్స్ ఉంటాయి, రూల్స్ నుంచి ప్రభుత్వ ఆదేశాలుంటాయి. ఏ ఆదేశమైనా కూడా ఆ నిబంధనలను ఉల్లంఘించకూడదు. మార్చి 30, 2011న కేంద్ర ప్రభుత్వం ఎస్ఓ654ఎఫ్ ప్రకారం రూల్ నంబరు 7ను చేరుస్తూ సవరించింది. దీనిలో స్పష్టంగా చెప్పారు. కొన్ని ఆహారధాన్యాల విషయంలో పరిమితమైన ఆంక్షలు విధించవచ్చునని చెప్పారు. దానిలో పప్పులు, వరి ధాన్యం, బియ్యం, ఎడిబుల్ ఆయిల్, ఎడిబుల్ ఆయిల్ సీడ్స్, సుగర్‌కు కొంత కాలపరిమితి ఇచ్చారు. Provided that nothing in this shall affect the transport distribution or disposal of these commodities to places outside the State nor shall be applicable to import the commodities.

ఉ. 9.10

అంటే కేంద్ర ప్రభుత్వం రూల్స్ ద్వారా చట్టంలో భాగమైన నియమాల ద్వారా ఏ రాష్ట్రానికి కూడా ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రానికి ట్రాన్స్‌పోర్ట్ గాని, డిస్ట్రిబ్యూషన్ గాని, డిస్పోజల్ వంటి వాటిని అడ్డుకునే అధికారం లేదని స్పష్టం చేసింది. ఆ నిబంధలను ఉల్లంఘించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. ఇది రాష్ట్ర చట్టం కాదు. మనం ప్రత్యేకంగా రాష్ట్ర చట్టం చేసి దానికి కేంద్ర చట్టానికి మధ్య ఏమైనా బేధం ఉన్నా కూడా రాష్ట్ర చట్టం వీగిపోతుంది. ప్రత్యేకంగా రాష్ట్రపతి ఆమోదం పొందితే తప్ప. ఈ చట్టం కింద చేరుస్తూ కేంద్ర ప్రభుత్వమే ఇచ్చిన నియమ నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం తుంగలోకి తొక్కుతున్నది. మన రాష్ట్ర ప్రభుత్వమే తేది.04-12-2010 రోజున జి.ఓ.ఎం.ఎస్.58ని వెలువరించింది. దాంట్లో ఏమన్నారంటే ఏడాది క్రితం బి.పి.టి గాని ఇతర సన్న రకాలైన ధాన్యం గాని క్వింటాలుకు రూ.1500/- ఉన్నది. ఆ ధాన్యం ధరలు విపరీతంగా పడిపోయాయి కాబట్టి మళ్లీ మార్చి నెల వరకు మేం ఏ రకమైన పరిమితి లేకుండా విక్రయానికి అనుమతినిస్తున్నామని స్పష్టంగా ఆదేశాలిచ్చారు.

రెండు సంవత్సరాల క్రితం క్వింటాలు బి.పి.టి గాని ఇతర సన్న రకాలైన ధాన్యం గాని రూ.1500/- ఉన్నదని ప్రభుత్వం ఒప్పుకున్నది. రాష్ట్ర ప్రభుత్వమే ఎన్నోసార్లు చెప్పినట్లుగా, కేంద్ర ప్రభుత్వం అధికారికంగా చెప్పినట్లుగా ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ యాక్టు వల్ల ఇతర కారణాల వల్ల కూలీ ఖర్చులు విపరీతంగా పెరిగాయి. దేశం మొత్తంలో అత్యధికంగా వ్యవసాయ కూలీ ఖర్చులు పెరిగాయి. కేంద్ర ప్రభుత్వం కనీసం ఇప్పటికే సంవత్సర కాలంలో ఎనిమిది, తొమ్మిది సార్లు ఎరువుల ధరలు సవరించి విపరీతంగా ధరలు పెంచింది. రెండు సంవత్సరాల క్రితం క్వింటాలుకు రూ.1500/- ఉన్న ధర ఈ ధాన్యానికి లేదని రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా ఒప్పుకున్నది.

నిజానికి రెండు సంవత్సరాల క్రితం మన రాష్ట్రంలో దాదాపు రూ.1300/- నుంచి రూ.1500/- ఒక బస్తా రేటు ఉన్నది. అంటే రూ.1700/- పై చిలుకు ఒక క్వింటాలు ధాన్యానికి ధర ఉంటే గత నెల రోజులుగా రైతులు, రైతు సంఘాలు ఉద్యమాలు చేపట్టడం మూలంగా కొంత ఆత్మ విశ్వాసం చేకూరి వంద రూపాయలు మాత్రమే పెరిగింది. కానీ ఇప్పటికి కూడా పక్కనున్న కర్ణాటకతో గాని, మహారాష్ట్రతో గాని పోల్చి చూసినట్లైతే బస్తా ధర మన రాష్ట్రంలో కంటే రూ.150/-, రూ.200/- తక్కువున్నది. రాష్ట్ర ప్రభుత్వ విధానం ప్రకారం 60% జనాభా ఉన్న రైతులకు రేట్లు లేకుండా చేయడం, చట్టాన్ని తుంగలోకి తొక్కడం, కేంద్ర ప్రభుత్వం చేసిన నిబంధనలు స్పష్టంగా ఉంటే ఆ నిబంధనలను పూర్తిగా కాలదన్ని ఇష్టమొచ్చినట్లుగా చేయడమంటే రాష్ట్రాన్ని రాజ్యాంగ బద్ధంగా పాలిస్తామని, ప్రజలకు న్యాయం చేస్తామని రాగ ద్వేష రహితంగా పాలిస్తామని చెప్పిన ఈ ప్రభుత్వం ఈ చట్టంతో రాజ్యాంగంతో మాకు సంబంధం లేదు, కేంద్రం చేసిన చట్టాన్ని, వారిచ్చిన నిబంధనలను మేం పట్టించుకోం, మా చేతుల్లో అధికారమున్నది గనుక మా ఇష్టం వచ్చినట్లుగా చేస్తామన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి గారిని సూటిగా కొన్ని ప్రశ్నలు అడగదల్చుకున్నాను. (1) నిత్యావసర వస్తువుల చట్టం, 1955, ఇది కేంద్ర

ప్రభుత్వం, పార్లమెంటు చేసిన చట్టమా కాదా? (2) ఈ చట్టం కింద నియమాలను రూపొందించే అధికారం కేంద్ర ప్రభుత్వానికున్నదా లేదంటే మీకున్నదా? (3) మీరిచ్చే ఆదేశాలు కేంద్ర ప్రభుత్వం సూచించిన నియమాల ప్రకారం ఉండాలా? లేదంటే మీ ఇష్టం వచ్చినట్లుగా ఇవ్వొచ్చునా? (4) జి.ఓ.ఎం.ఎస్.58 ప్రకారం మీరు తేది.04-12-2010 నాడు ఈ రాష్ట్ర ప్రజలకు రాష్ట్రంలోని రైతులకు ధర పడిపోయింది కాబట్టి క్వింటాలు ధర రూ.1500/- లేకపోతే అన్యాయం అవుతుందని మేం ఇతర రాష్ట్రాలకు పంపించడానికి అనుమతినిస్తున్నామని మీరే ఆదేశించిన మాట వాస్తవమా, కాదా? (5) ఆనాటి కంటే ఈనాడు వ్యవసాయ కూలీ ఖర్చులు గణనీయంగా దేశంలో ఎక్కడా లేనంతగా పెరిగినట్లుగా నేషనల్ లేబర్ ఇన్‌స్టిట్యూట్ గాని ప్లానింగ్ కమీషన్ గా ని, నేషనల్ శ్యాంపుల్ సర్వే గాని, రిజర్వ్ బ్యాంక్ సర్వేలు గాని మళ్లీ మళ్లీ ప్రకటించిన మాట వాస్తవమా, కాదా? (6) ఆనాటి కంటే ఈనాడు ప్రభుత్వమే ఎరువుల ధరలు పెంచిన కారణంగా ధరలు గణనీయంగా పెరిగిన మాట వాస్తవమా, కాదా? (7) రెండు సంవత్సరాల క్రితమున్న ధర కూడా ఇవ్వాళ బి.పి.టి గాని ఇతర సన్న రకాల ధాన్యానికి గాని లేక తెలంగాణలోనో, రాయలసీమలోనో, దక్షిణ కోస్తాలోనో రైతులు విపరీతంగా కడగండ్ల పాలవుతున్న విషయం వాస్తవమా, కాదా?

MR.SPEAKER: We should also empathize the Minister how many supplementaries you asked?

డా. జయప్రకాశ్ నారాయణః ఒక్క నిమిషం అధ్యక్షా, మీకు వారిపైన సింపతీ ఏమీ అవసరం లేదు. ఈ రాష్ట్ర రైతుల పట్ల మనకు సింపతీ ఉండాలి గాని మంత్రిగారిపైన కాదు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ః నేను సింపతీ అనలేదండీ. I said empathy not sympathy.

డా. జయప్రకాశ్ నారాయణః అధ్యక్షా, నాకు ఆ ఎంపతీ లేదు. నాకు రాష్ట్ర రైతుల పట్లనే ఎంపతీ ఉన్నది గాని మంత్రిగారంటే వ్యక్తిగతంగా నాకు గౌరవమున్నా కూడా ఈ విషయంలో నాకు ఎంపతీ లేదు. (8) 2011-12 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వమే రూ. 1600/- పై చిలుకు మద్దతు ధర ఉండాలని సూచించిన మాట వాస్తవమా కాదా? (9) రైతులు నష్టపోతున్నారు, పెరిగిన వ్యవసాయ ఖర్చుల ప్రకారం రూ. 2,135/- కనీస మద్దతు ధర ఉండాలని రాష్ట్ర ప్రభుత్వమే సూచించిన మాట వాస్తవమా కాదా? (10) ఇవ్వాల్టి ధరలు రూ. 2,135/- కంటే చాలా చాలా తక్కువ ఉన్న మాట వాస్తవమా కాదా? కేంద్ర ప్రభుత్వం చేసిన నిబంధనలనుఉల్లంఘిస్తున్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేకంగా చట్ట వ్యతిరేకంగా రుబాబు చేస్తున్నప్పుడు, రైతులకు ధారణమైన నష్టం కలుగుతున్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా ఎన్నో సందర్భాలలో రైతులకు ధర పడిపోతున్నది, నష్టం జరుగుతుందన్నప్పుడు

ఇప్పటికైనా ప్రభుత్వం విజ్ఞత ప్రదర్శించి చట్ట ఉల్లంఘనను ఆపి ఈ రాష్ట్రంలో వ్యవసాయోత్పత్తులు ముఖ్యంగా ధాన్యాన్ని ఏ రకమైనవైనప్పటికీ ఏ రాష్ట్రానికైనా ఎటువంటి అడ్డంకి లేకుండా చేస్తారా, లేదా?

MR.SPEAKER: Yes, Muthyam Reddy Garu.

డా. జయప్రకాశ్ నారాయణః అధ్యక్షా, ఇవన్నీ నిర్ధిష్టమైన ప్రశ్నలు.

మిస్టర్ స్పీకర్ః అవునండీ. Look at the time you have taken Jaya Prakash Narayan Garu.

డా. జయప్రకాశ్ నారాయణః అధ్యక్షా,రాష్ట్ర ప్రభుత్వం ఇష్టం వచ్చినట్లుగా చేయొచ్చా? వారికి చట్టం లేదా?

MR.SPEAKER: Jaya Prakash Narayan Garu I know you want to discuss in detail, we will probably go into 344 or something very soon in this session. రైతులకున్న సమస్యలపైన అప్పుడు మళ్లీ మాట్లాడుకుందాం. Yes, Muthyam Reddy Garu.

శ్రీ చెరుకు ముత్యం రెడ్డి (దుబ్బాక)ః అధ్యక్షా, జయప్రకాశ్ నారాయణ గారు రైతు సమస్యల గురించి చాలా మాట్లాడారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినప్పుడు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్నే చూసుకోమని చెప్పిందన్న విషయం వారు తెలుసుకుంటే బాగుంటుంది. బి.పి.టిని బి - గ్రేడ్‌లో పెట్టారు. బి.పి.టిని బి-గ్రేడ్‌లో పెట్టకుండా స్పెషల్ గ్రేడ్‌గా గుర్తించాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను. ఎరువుల ధరలు కూలీ ధరలు పెరిగిపోయాయి కాబట్టి దీనిని స్పెషల్ గ్రేడ్‌గా గుర్తించాలని కోరుతున్నాను. బి.పి.టి పంట ఖరీఫ్‌లోనే పండిస్తారు. ఖరీఫ్‌లో పంట పండినప్పుడు బియ్యం ధర కిలో రూ.45/- ఉంటే ఇవ్వాళ రూ.25/-లు ఉన్నది. దీనిని స్పెషల్ గ్రేడ్ కింద పెట్టి వారడిగినట్లుగా రైతుకు మద్దతు ధర కాకుండా స్పెషల్ గ్రేడ్ పెట్టి నేరుగా రైతుకెంత బోనస్ ఇస్తారు? నేను మంత్రిగారిని కోరేదేమిటంటే బి.పి.టి పంట అయిపోయి ధాన్యం మిల్లర్ల దగ్గరకు వెళ్లింది గనుక ఇప్పుడు మనమేం చేసినా మిల్లర్లకే లాభం అవుతుంది. రైతుకు కావలసిన బోనస్ కేంద్ర ప్రభుత్వమివ్వకున్నా రాష్ట్ర ప్రభుత్వమిచ్చి రైతులను కాపాడాలి. రైతు కూలీ ధరలు విపరీతంగా పెరిగినందుకు దానికి అనుగుణంగా నిత్యావసర వస్తువుల ధరలు పెరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. రైతుకు డైరెక్టుగా బోనస్ ఇవ్వాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

MR.SPEAKER: Yes, Narendra Kumar Garu from TDP

శ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు)ః అధ్యక్షా, మంత్రి గారి సమాధానం చూస్తే చాలా ఆవేదన కల్గుతున్నది. మంత్రి గారిచ్చిన సమాధానంలో వినియోగదారులకు ధరలు అందుబాటులో ఉంచడానికి ఈ ఆంక్షలు విధించినట్లుగా చెబుతున్నారు. రైతుల ప్రయోజనాల గురించి మంత్రి గారు వారి సమాధానంలో ఒక్క మాట కూడా చెప్పకపోవడం చాలా బాధాకరం. అందుకు నా నిరసనను తెలియజేస్తున్నాను. ఎందుకంటే రైతు ప్రభుత్వమని చెప్పుకుంటూ 70% మంది వ్యవసాయం మీద ఆధారపడ్డ రైతాంగం గురించి, రైతాంగ ప్రయోజనాల గురించి కాపాడే విధంగా మంత్రిగారి సమాధానం లేకపోవడం చాలా బాధాకరమని స్పష్టం చేస్తున్నాను. మాకు అభ్యంతరం లేదు మీరు వినియోగదారుల ప్రయోజనాలను కాపాడండి. మీరు నిన్ననే రూ.1.43 లక్షల కోట్ల బడ్జెట్‌ను సభలో ప్రవేశ పెట్టారు. అసలు ఈ ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను కాపాడాల్సిన అవసరం ఉన్నదని భావిస్తుందా లేదా అనేది స్పష్టం చేయాలి.

ఉ. 9.20

అధ్యక్షా, రెండవ విషయమేమిటంటే, పంజాబ్ రాష్ట్రంలో బాసుమతి రైస్ తరువాత దేశంలో దాదాపు సెకండ్ క్వాలిటీలో అదే రకమైన డిమాండ్ ఉన్న వెరైటీ సోనా మసూరి గానీ, సాంబ మసూరి గానీ, బి.పి.టి. గానీ ఉంది. పంజాబ్‌లో పండించే బాసుమతి రైస్‌ను, వాళ్లు దేశంలో ఎక్కడైనా అమ్ముకోవచ్చు. వాళ్లకు దాదాపు క్వింటాలుకు 2,000/- నుంచి 2,500/- రూపాయల వరకు రేటు వస్తోంది. కానీ, ఈ ప్రభుత్వం యొక్క అసంబద్ధమైన విధానాల వల్ల ఇవాళ ఈ సోనా మసూరి గానీ, సాంబా మసూరి గానీ, బి.పి.టి. గానీ బయటి రాష్ట్రాలోనైతే వెయ్యి రూపాయలకు పైనా క్వింటాలు ధర ఉంది. ఈ రాష్ట్రాంలో చూసినట్లైతే క్వింటాలు 800/- నుంచి 900/- రూపాయలకు పైబడి కొనే పరిస్థితి లేదు. రైతు క్వింటాలుకు 200/- నుంచి 300/- రూపాయలు ఈ ప్రభుత్వం విధించిన ఆంక్షల వల్ల రైతుకు రావాల్సిన ధర రాని పరిస్థితి వాస్తవమో, కాదో, అనే విషయాన్ని మంత్రి గారు చెప్పాలి.

ఇంకో విషయాన్ని నేను అడుగుతున్నాను. ఈ ఆంక్షల వల్ల గతంలో వేసే పంట విస్తీర్ణం తగ్గిందో, లేదో, మంత్రి గారు చెప్పాలి. మా దృష్టికి వచ్చిన దాంట్లో గతంలో సోనా మసూరి గానీ, సాంబ మసూరి గానీ ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో వేసే విస్తీర్ణం వాటికి గిట్టుబాటు ధర రాకపోవడం మూలాన క్రమేణ పంటను వేయడాన్ని రైతులు మానేస్తున్న విషయం వాస్తవమా, కాదా, రెండవ విషయమేమిటంటే, మంత్రి గారు ఏమి చెబుతున్నారంటే, మనం వేసిన పంటను అమ్ముకోవడానికేమో బయటి రాష్ట్రాలకు ఆంక్షలున్నాయి. మన రాష్ట్రానికేమో ప్రక్కనున్న కర్ణాటక రాష్ట్రం నుండి బి.పి.టి. రకం బియ్యం వస్తున్నాయి.

ఎంతకమ్ముతున్నారంటే, ఇక్కడున్న మన రైతులు వరి ధాన్యాన్ని బయటకు అమ్ముకోవడానికి లేదు గానీ, ప్రక్క రాష్ట్రాల నుంచి మన ధాన్యానికి వచ్చే పరిస్థితులున్నప్పుడు ఈ ప్రభుత్వం మన రాష్ట్ర రైతాంగం యొక్క ప్రయోజనాలను కాపాడే విధంగా ఎటువంటి చర్యలు తీసుకుంటుందో చెప్పాల్సిన అవసరం ఉంది. అదే విధంగా ఇవాళ ఈ సంవత్సరం చూస్తే, నాకు తెలిసి, దేశంలో బియ్యం మీద ఏ రాష్ట్రాల్లో కూడా మన రాష్ట్రంలో ఉన్నన్ని ఆంక్షలు లేని విషయం వాస్తవమో, కాదో, కూడా మంత్రి గారు చెప్పాలి. కర్ణాటక రాష్ట్రం కేరళ రాష్ట్రానికి ఎగుమతి చేస్తున్నారు. తమిళనాడు రాష్ట్రానికి ఎగుమతి చేస్తున్నారు. అక్కడి రైతులకు బ్రహ్మాండంగా ధర వస్తోంది. మరి మన రాష్ట్రంలోని రైతులు ఏమి పాపం చేసుకున్నారు. కాబట్టి ఈ యొక్క ఆంక్షలు తొలగించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందా, లేదా, మంత్రి గారు చెప్పాలి.

అధ్యక్షా, గుంటూరు జిల్లా విషయం మీకు కూడా తెలుసు. గుంటూరు జిల్లాలో బి.పి.టి. వరి రకాన్ని దాదాపు ఐదు నుంచి ఆరు లక్షల ఎకరాల విస్తీర్ణంలో పంటను రైతులు వేస్తారు. ఈ యొక్క ప్రభుత్వ ఆంక్షల మూలానే, గుంటూరు జిల్లా రైతాంగమే వెయ్యి కోట్ల రూపాయలు నష్టపోయారు. ఈ విధంగా రాష్ట్రంలో చూసుకున్నప్పుడు, ఎన్ని వేల కోట్ల రూపాయలు రైతులు ఈ యొక్క ధర వ్యత్యాసం వల్ల, బయట డిమాండ్ ఉండి కూడా ప్రభుత్వం విధించిన ఆంక్షల వల్ల రాష్ట్రం నుంచి ధాన్యం బయటకు వెళ్లలేకపోవడం మూలాన రైతు నష్టపోయిన విషయం వాస్తవమేనా? ఆ విధంగానైతే మంత్రి గారు చెప్పినట్టుగా రైతుకు ఎన్ని వేల కోట్ల రూపాయల నష్టం జరిగిందో, చెప్పండి మీరు?

అదే విధంగా నేను మంత్రి గారిని కోరేదేమిటంటే, ఇవాళ లెవీ విషయాన్ని మనం చూశాం. లెవీలో 75% లెవీ ఇస్తే, 25% బయట అమ్ముకోవడానికి ఆస్కారం ఉంది. కానీ, ఈ ప్రభుత్వం ఏమి చేసిందంటే, ఆ లెవీలో కూడా కేవలం 1/3 వంతు మాత్రమే బయటి రాష్ట్రాల్లో అమ్ముకోవడానికి పర్మిషన్ ఇచ్చింది. అంటే, ఏ విధంగా రైతులకు సంబంధించిన ఉత్పత్తుల మీద ప్రభుత్వం ఏ విధంగా ఆంక్షలు విధిస్తుందో స్పష్టమవుతోంది. నేను మంత్రి గారిని అడుగుతున్నాను. ఈ పెన్ను ఎవరు తయారో తెలియదు. వాడు ఎక్కడైనా కంపెనీని పెట్టుకోవచ్చు. వాడు ఎక్కడైనా, ఏ రేటుకైనా పెన్నును అమ్ముకోవచ్చు. కానీ రైతు పండించిన పంటను అమ్ముకోవడానికి ప్రభుత్వం ఈ విధమైన ఆంక్షలు ఎందుకు పెడుతోంది? మేము గతంలో రోశయ్య గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, వారు మా జిల్లాలకు వచ్చినప్పుడు నేను వారిని ఈ విషయమై అడగడం కూడా జరిగింది. పంటను అమ్ముకోవడానికి జిల్లాకు జిల్లాకు మధ్య ఆంక్షలు ఉన్నాయి. వారు ఏమని చెప్పారంటే, ప్రభుత్వం ఎప్పుడు చెప్పే పాటే, వినియోగదారుల ప్రయోజనాలని చెప్పారు.

అధ్యక్షా, మళ్లీ ఈయన గారే సివిల్ సప్లైస్ శాఖ మంత్రి గారు, రాష్ట్రంలో ఉన్న రేషన్ కార్డులెన్ని అంటే, బ్రహ్మాండమైన లెక్క చెబుతారు. మరి, 70% మంది ఉన్న రైతుల యొక్క ప్రయోజనాలను ఈ ప్రభుత్వం ప్రధానమని భావిస్తుందా, లేదా?

అధ్యక్షా, రైతులు క్రాప్ హాలిడే ప్రకటిస్తే, ప్రభుత్వం మోహన్‌కంద కమిటీని వేసింది. ఆ కమిటీని మీరు వేసిందే. మీరేసిన కమిటీలో వాళ్లు స్పష్టంగా ఈ ప్రభుత్వం ఎం.ఎస్.పి. కోసం ఎంత రెకమెండ్ చేసింది? 2010-11వ సంవత్సరానికి కామన్ వెరైటీకి రూ.1,092/- కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ క్రింద రెకమెండ్ చేశారు. గవర్నమెంట్, కేంద్రానికి ప్రపోజ్ చేసిందెంతా, అంటే రూ.1,646/-. ఎం.ఎస్.పి. ఫిక్స్ చేసింది మాత్రం రూ.1,000/-. గ్రేడియా వెరైటీకి రూ.1,121/- ఖర్చు అవుతుందని చెప్పి, కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ క్రింద లెక్కేశారు. రూ. 1,682/ ఎం.ఎస్.పి. క్రింద అని ఇక్కడ ఈ ప్రభుత్వం కేంద్రానికి రెకమెండ్ చేసింది. రూ.1,030/- ఎం.ఎస్.పి. 2010-11వ సంవత్సరానికి ఇచ్చారు. ఈ సంవత్సరం ఎంత? కామన్ వెరైటీ కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ గత సంవత్సరంతో పోల్చుకుంటే, రూ.200/- రైతుకు పెరిగింది. గవర్నమెంట్ ఎంత రెకమెండ్ చేసింది? రూ.1,905/-. ఎం.ఎస్.పి. ఎంతంటే, రూ.1,080/-. అలాగే, గ్రేడియా వెరైటీ చూస్తే, రూ.1,355/- ప్రభుత్వం రైతుకు ఖర్చు అవుతుందని భావిస్తే, రూ.2,033/- రెకమెండ్ చేశారు. కానీ, ఎం.ఎస్.పి.ని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎంత ఫిక్స్ చేసిందంటే రూ.1,110/-. అంటే, ప్రభుత్వ నివేదికలు, ఏదైతే రైతులు క్రాప్ హాలిడేని ప్రకటించిన తరువాత, మీరు మోహన్‌కంద కమిటీని వేశారో, National Commission on Prices ఏదైతే కమీషన్ యొక్క ప్రమాణాలు చూసుకున్నా, ఇవాళ మీరు ప్రకటించిన ఎం.ఎస్.పి. ధర రైతుకయ్యే ఖర్చు కంటే కూడా తక్కువగా ఉంది. కాబట్టి ఈ ప్రభుత్వాన్ని మేము కోరుతున్నాం. అంతేగాకుండా, ఇంకో ప్రధానమైన అంశం, మంత్రి గారు చెబుతున్నారు. ధాన్యం మీద గానీ, బియ్యం మీద గానీ 13% పన్నును ప్రభుత్వం వేస్తోంది. 6% ఆర్.డీ.స్. వేస్తోంది. 4% ఉన్న వ్యాట్‌ను 5% కు ప్రభుత్వం పెంచింది. అలాగే 2% market cess ఉంది. 13% ధాన్యం మీద గానీ, బియ్యం మీద గానీ పన్ను ఉంటే, ఈ ప్రభుత్వానికి వచ్చే ఆదాయం ఎంతంటే, రూ.2,000 కోట్ల పైచిలుకు ఈ ప్రభుత్వం ఇవాళ ఆదాయం తెచ్చుకుంటోంది. దానివల్ల రైతు బస్తాకు రూ.130/- నష్టపోతున్నాడు. అటువంటి పరిస్థితుల్లో నేను మంత్రి గారిని కోరేదేమిటంటే, ఈ విధంగా రైతు నష్టపోతున్న పరిస్థితుల్లో, రైతు పండించే పంట మీద, ఇందాక చెప్పారు కేంద్ర ప్రభుత్వం నుంచి ఇంకా ఎటువంటి ఆదేశాలు లేవని చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రమైనా తీసుకోండి, ఏ రాష్ట్రమైనా దేశంలో ఉన్న నిబంధనల ప్రకారం ఇవాళ ధాన్యం రవాణా మీద గానీ, బియ్యం రవాణా మీద గానీ ఎటువంటి ఆంక్షలు లేని విషయం వాస్తవమా, కాదా, అని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. కాబట్టి మంత్రి గారిని మేము అడిగేదేమిటంటే, మీరు వినియోగదారుల ప్రయోజనాలను కాపాడండి. అందుకు అవసరమైతే మీరు డబ్బులు కేటాయించండి. మాకేమి అభ్యంతరం లేదు. ఆ పేరుతో వరి పండించే రైతుకు ఉరి వేయొద్దు. దయచేసి ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఎత్తేయమని నేను మంత్రి గారికి మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. సాంబశివరావు: అధ్యక్షా, ఈ రోజు రైతుల ధాన్యానికి సంబంధించిన ధర పైన, మంచి ప్రశ్న పైన, మంచి చర్చ లాంటి అవకాశం కల్గింది. ముఖ్యంగా డా.జయప్రకాష్ నారాయణ్ గారు వేసినటువంటి ప్రశ్నకు ప్రభుత్వం ఇచ్చినటువంటి సమాధానం చాలా బాధ్యతారహితంగా ఉన్నట్లుగా నేను భావిస్తున్నాను. వారు చెప్పిందేమటంటే, వినియోగదారులకు అందుబాటులో ఉండటం కోసం ఇతర రాష్ట్రాలకు ఎగుమతికి మేం అవకాశం ఇవ్వట్లేదని చెప్పారు. అంటే, వినియోగదారుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకోవాలి. అదే సమయంలో అసలు పంటలు పండించేటటువంటి రైతులను కూడా దృష్టిలో పెట్టుకోవాలి. రైతుల ఉసురు పోసుకుంటూ, వినియోగాదారుల వరకే మేము చేస్తున్నామని చెప్పడమనేది, దానిలో బాధ్యతారాహిత్యం కనబడుతోంది. పోనీ, వారు చెప్పిన పద్ధతుల్లోనైనా సరే, వినియోగదారులకు అందుబాటులో బియ్యం ధరలున్నాయా? ఒకసారి మార్కెట్‌కు వెళ్లితే తెలుస్తుంది. ఇటు వినియోగదారుడికి ప్రయోజనం లభించట్లేదు. అటు రైతుకు ప్రయోజనం లభించట్లేదు. మధ్య దళారీలు భోంచేస్తున్నారనేది అర్థమవుతోంది. అది గమనంలోకి తీసుకోవలసిందిగా మీ ద్వారా నేను వారిని కోరుతున్నాను. అదే విధంగా ఇవాళ, మీకూ తెలుసు. మీరు రైతు కుటుంబంలో పుట్టారు. ప్రత్యేకించి కోస్టల్ ఏరియాల్లో వరి ధాన్యాన్ని పండించే ప్రాంతాలకెళ్లితే ఏ ఎమ్మెల్యేనైనా సరే కనపడినప్పుడు రైతులు అడిగేదొక్కటే. మీరు ఇతర అంశాలపైన సభ మొత్తాన్ని వేరే, వేరే పద్ధతుల్లో మాట్లాడుకుంటున్నారు. మా సమస్యలపైన ఎందుకు మాట్లాడట్లేదు? మా సమస్యలపైన మాట్లాడి, మాకు న్యాయం జరగకపోతే, ఆ శాసన సభ ఎందుకు? ఆ ప్రభుత్వం ఎందుకనే విధంగా రైతులు అడుగుతున్నారు. వాళ్లు అందుకు ఉదాహరణగా చెబుతున్నదేమిటంటే, ఒకప్పుడు వరి పొట్టు పశువులకు దాణా కోసం అడిగితే వట్టిగా ఇచ్చేవారు. ఇవాళ వరి పొట్టు క్వింటాలు వరి ధాన్యం కంటే ఎక్కువగా ఉంది. అదే విధంగా వరి తౌడు, వరి ధాన్యం కంటే కూడా తౌడు రేటు ఉంది. ఈ పరిస్థితుల్లో కనీసం పంట అందని పరిస్థితుల్లో , వారు అమ్ముకోవడానికి కూడా అవకాశం లేని పరిస్థితుల్లో ధరలు అందక, అప్పులు తీరక, రైతులు ఆత్మ హత్యలు చేసుకుంటున్నటువంటి దుస్థితి ఉంది. అందువల్ల నేను రెండు, మూడు సప్లిమెంటరీలు ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఒకటేమిటంటే, ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం మొన్న బడ్జెట్ స్పీచ్‌లో, అంతకు ముందు గవర్నర్స్ అడ్రస్ స్పీచ్‌లోకూడా చెప్పడం జరిగింది. ధాన్యాన్ని ప్రభుత్వమే రైతు నుంచి కొనుగోలు చేయడానికి ప్రయత్నం చేస్తుందని చెప్పారు. వాస్తవంగా ఇప్పటి వరకు మొత్తం కలిపి 10 లక్షల టన్నుల ధాన్యాన్ని కూడా ఈ ప్రభుత్వం కొనుగోలు చేయలేదు. మేము మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఏమిటంటే, మధ్య దళారీల ప్రమేయం లేకుండా ధాన్యం మొత్తాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందా? అదే విధంగా ధరలలోఫ్లక్చువేషన్‌కు వచ్చినప్పుడు, ధరలు తక్కువైనప్పుడు రైతుకు సహాయం చేసే క్రమంలో ధరల నియంత్రణ నిధిని ఏర్పాటు చేయాలని చెప్పి ఎం.ఎస్. స్వామినాథన్ కమిటీ గాని, జయతీ ఘోష్ కమిటీ గానీ అనేకసార్లు ఆ సూచన చేయడం జరిగింది. ధరల నియంత్రణ నిధిని ఏర్పాటు చేసేటటువంటి ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉందా? మూడవది, పంటల సమగ్ర బీమా పథకం టోటల్‌గా ఈ రాష్ట్రంలో

ఫెయిల్ అయింది. పంటల సమగ్ర బీమా పథకాన్ని ప్రభుత్వం పున: సమీక్ష చేసి రైతుకు అందుబాటులో ఉండే విధంగా పంటల సమగ్ర బీమా పథకాన్ని తిరిగి ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ పరంగా ఏమైనా ప్రయత్నాలు జరుగుతున్నాయా?

ఉ.9.30

నాలుగవది, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య రైతాంగాన్ని ఆదుకోవడానికి అవసరమైన ధరలను నియంత్రించే క్రమంలో, ధరలను నిర్ణయించే క్రమంలో అసలు రాష్ట్ర ప్రభుత్వం మాట కేంద్ర ప్రభుత్వం వింటుందా? లేక రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా బిక్షగాడి పాత్ర తీసుకొని, కేంద్రం దగ్గరకు వెళ్లి మాకు వంద పెంచండి, రెండొందలు పెంచండని అనే విధంగా అడుక్కునే దిక్కుమాలిన పరిస్థితి ఈ రాష్ట్రానికి ఎంత కాలం ఉంటుంది? దాని పైన ఇద్దరి మధ్య సమీక్ష, సమన్వయంతో ధరలను పెంచే ఆలోచన ఉందా? అని తమరి ద్వారా అడుగుతున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ)ః అధ్యక్షా, గౌరవ మంత్రి గారు ఇచ్చిన సమాధానం చూస్తే, మేలు రకాలుగా ప్రాధాన్యతనిచ్చిన బిపిటి, సోన మసూరీ, సాంబ మసూరి, విజయ మసూరి మొదలైన రకాలు భరించగల ధరలకు.. భరించ గల ధరలంటే.. అదేమిటో మరి కొంత క్లారిటోతో మంత్రి గారు చెప్పాలి. ఇప్పుడు ఉన్న ధరలను ప్రజలు భరించే పరిస్థితిలో లేరు. మీరు భరించ గల ధరలు అంటున్నారు. భరించ గల ధరలకే బియ్యం దొరుకుతున్నాయని గాకుండా మీరు మార్కెట్‌లో ఎవరితో అమ్మించినా కూడా ఆ విషయం మేము వినడానికి సిద్ధంగా ఉన్నాము. ఈ రోజు బియ్యం ధరలను ప్రజలు భరించే పరిస్థితి లేదు. భరించ గల ధరలకని చాలా తెలివిగా మంత్రి గారు సమాధానం చెప్పారు. అదే విధంగా ఇక్కడ మరొక మాట చెప్పాలి, భరించ గల ధరలకు వినియోగదారులకు బియ్యం అమ్మిస్తున్నామని చెప్పినప్పుడు, గిట్టుబాటు ధరలను కూడా రైతులకు కల్పిస్తున్నామని చెప్పాలి. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పిస్తున్నామని కూడా చెబితే బాగుండేది. ఆ మాట ఏమి లేదు.

రెండవ విషయమేమంటే, రైతులు పండించిన పంటకు మద్దతుధర గిట్టుబాటు ధర లేక ఇప్పటికే అనేక జిల్లాల్లో క్రాప్ హాలిడే ప్రకటించిన విషయం తమకు తెలుసు. మనలో 80 శాతం నుండి 90 శాతం మందిమి రైతు కుటుంబాల నుంచి వచ్చిన వాళ్లము. రైతులు పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి ప్రతీ సంవత్సరం నెలా రెండ్నెల్లు మార్కెట్ యార్డుల దగ్గర టెంట్లు వేసుకొని ఉండాల్సిన పరిస్థితి ఉంది. అక్కడ రాస్తారోకోలు బంద్‌లు ఇటువంటివన్నీ వరుసగా జరుగుతున్నాయి. నిన్న మొన్న కూడా కొంత మంది రైతులు నాకు ఫోన్ చేశారు. నెల్లూరు జిల్లాలో కొంత మంది ధాన్యాన్ని బయటకు తీసుకుపోవడానికి

ప్రయత్నం చేస్తే, కొన్ని పోలీసు స్టేషన్లకు సంబంధించిన వాళ్లు వారిని ఆపి వారి మీద కేసులు పెడుతున్నారు. మొన్న నేను నెల్లూరు జిల్లా ఎస్పీతో కూడా మాట్లాడటం జరిగింది. రైతులు చేసుకున్న పాపం ఏమిటి? ఇక్కడ రాష్ట్రంలో వారికి మద్దతు ధరను కల్పించము, బయట ఏమైనా మద్దతు ధర వచ్చే అవకాశం ఉంటే అమ్ముకోవడానికి అవకాశం కల్పించము.

తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువచ్చేదేమంటే, ఈ ధాన్యం విషయంలో రైతులకు గిట్టుబాటు ధరను కల్పించే విషయంలో ఒక స్పష్టమైన పాలసీ అనేది ఉండాలి. వినియోగదారులు బియ్యాన్ని కొనుక్కునే విషయంలో ధర పెరగకుండా ఏ విధంగా నియంత్రణ చేస్తారో చేయండి. అదే విధంగా ధాన్యానికి గిట్టుబాటు ధర వచ్చే విధంగా, ఎందుకంటే, గిట్టుబాటు ధర రైతులకు రాకపోతే వ్యవసాయం చేసే పరిస్థితి ఉండదు. ఈ విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేకమైన దృష్టి పెట్టి అధ్యయనం చేసి, రైతులు ప్రతి సంవత్సరం ప్రతి సీజన్లో ఇబ్బంది పడకుండా, రైతులు ఎకరానికి ఎంత పెట్టుబడి పెడుతున్నారు, ఆ పెట్టుబడి పోను రైతుకు పది రూపాయలు మిగలాలంటే ఏ విధమైన పద్ధతులను అవలంభించాలో, మన రాష్ట్రం అన్నపూర్ణ రాష్ట్రం, ధాన్యం పంటకు ఎంతో ప్రాముఖ్యత గల రాష్ట్రం, ఇంత కంటే ముఖ్యమైన సమస్య మరొకటి లేదు. గనుక రైతులకు నష్టం లేకుండా వారికి మద్దతు ధరను కల్పించడానికి అవసరమైన చర్యలు ఏ రకంగా చేపడతారో తెలపాలని తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ డి.శ్రీధరబాబు : అధ్యక్షా, దాదాపు 40 సప్లిమెంటరీ క్వశ్చన్స్ అడిగారు. కాబట్టి, దీనిని మీరు రూల్.344 క్రిందనో లేక షార్ట్ నోటీసు క్రిందనో తీసుకుంటే బాగుండేది. రైతులకు ప్రయోజనం చేకూర్చే ఏ కార్యక్రమమైనా, వారి ప్రయోజనాల దృష్ట్యా ఏ మంచి సూచనలు చేసినా తప్పకుండా స్వీకరించడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అందుకు గల ప్రధాన కారణం, ఇది రైతు ప్రభుత్వం, రైతులకు సంబంధించిన ప్రయోజనాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లో కూడా వెనుకాడబోదని మరొక్కమారు తెలియజేస్తున్నాను. అలాగే, లీగల్ ప్రొవిజన్స్ గురించి పెద్దలు జయప్రకాశ్ నారాయణ్ గారు మాట్లాడుతూ, ప్యాడీకి సంబంధించి రైతులు వారు పండించిన ధాన్యాన్ని ఇతర రాష్ట్రాల్లో అమ్ముకునే వీల్లేకుండా పోతుంది, కేవలం రాష్ట్ర ప్రభుత్వమే రిస్ట్రిక్షన్స్ పెట్టడం సబబు కాదన్నారు. మేము పూర్తి స్థాయిలో ఏ జీఓను కూడా జారీ చేయలేదు. ఎప్పుడైతే మార్కెట్లో బియ్యం ధరలు పెరిగే అవకాశం ఉందో ఎగ్జిక్యూటీవ్ ఆర్డర్స్‌ను జారీ చేయడం జరిగింది. ఇన్‌ఫార్మల్ రిస్ట్రిక్షన్స్‌ను పెట్టడం జరిగింది. రైతు ముసుగులో ట్రేడర్లు కొంత మంది మిల్లర్లు పూర్తి స్థాయిలో ధాన్యాన్ని ఎక్స్‌పోర్ట్ చేసే కార్యక్రమాన్ని ఆపు చేయడానికి కొన్ని నియంత్రణలు పెట్టడం జరిగింది. మీరేదో చెబుతున్నారు జీఓ నెం.58 గురించి.. ఎవరూ కాదనడం లేదు.. ఇన్‌పుట్స్ కాస్ట్ పెరిగాయి అదెవరూ కాదనడం లేదు. పెరుగుతున్న దానికి అనుగుణంగా గిట్టుబాటు ధర రావడం లేదు. కాబట్టి, గిట్టుబాటు ధరకు చేరువలోకి ఎంఎస్‌పీని తీసుకువెళ్లే ప్రయత్నం ఈ రాష్ట్ర

ప్రభుత్వం చేస్తోంది. మీరు ఆలోచిస్తే, గత రబీ కంటే.. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రూ.80 వరకు ఎంఎస్‌పీని పెంచడం జరిగింది. కామన్ వెరైటీకి, అదే విధంగా గ్రేడ్-ఎ వెరైటీకి సంబంధించి రూ.80 పెంచడం జరిగింది. అయినా అది సరిపోతుందని మేము అనడం లేదు. గిట్టుబాటు ధరకు దగ్గరగా కనీస మద్ధతు ధరను తీసుకొచ్చి రైతును కాపాడే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తోంది.

అలాగే, నిత్యావసరాల యాక్ట్‌ను పార్లమెంటు చేయడం జరిగింది. దానికి సంబంధించి ఏ విధమైన నియంత్రణ లేదు. ఈ రోజు నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలలో, కాన్‌స్టెంట్ ప్రైసెస్ పరంగా, తీసుకోవాల్సిన కార్యాచరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పైన బాధ్యత ఉన్నది. దానికి సంబంధించి కూడా మేము చెబుతున్నాం. ఈ రోజు రైతుల ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత మా పైన ఉంది. At the same time, రైతు కూడా కన్జ్యూమర్ అవుతాడు గనుక, రాష్ట్రంలో ఉన్న కన్జ్యూమర్ ఇంట్రస్ట్‌ను కూడా కాపాడవలసిన అవసరం ఉంది. ఒక బ్యాలెన్స్‌డ్ కార్యక్రమంగా, ఒక అప్రోచ్ మీదట ఈ కార్యక్రమం జరుగుతుంది. అలా అని మేము రైతు ప్రయోజనాలను ప్రక్కన పెట్టడంలేదు. మరొకసారి ఆలోచన చేస్తే, వ్యవసాయ ఖర్చులు పెరిగాయి, కాదనడం లేదు. దానికి అనుగుణంగా, ఏ విధమైన కార్యాచరణను రూపొందించాలో, వివిధ పథకాల ద్వారా, ఈ రోజు మేము ఇందిర జల ప్రభ గానీ, ఉచిత కరెంటు వంటి కార్యక్రమాలు ఇన్‌పుట్ కాస్ట్‌ను తక్కువ చేయడానికేనని మనవి చేస్తున్నాను. సీడ్ సబ్సిడీ గానీ, ఫెర్టిలైజర్ పరంగా గానీ తీసుకోవాల్సిన చర్యలు తీసుకుంటున్నాం. వీలున్నంత వరకు రైతులకు సంబంధించి మేము ఏమి చేయాలో అది చేస్తూ వీలున్నంత వరకు రైతును కాపాడే ప్రయత్నం చేస్తూ, రైతులకు సంబంధించిన అంశాల విషయంలో ఖచ్చితమైన నిర్ణయాలను తీసుకొని ముందుకు పోతోంది. అలాగే, సన్న ధాన్యం గురించి సభ్యులు చెప్పారు. సన్నధాన్యాల కార్యక్రమంలో రైతుకు అవకాశం కల్పించాలని, అది ఒక నియంత్రణ కాదు, ఇన్‌ఫార్మల్‌గా ఒక నియంత్రణ లేకుంటే, మరొక సారి చెబుతున్నాను, ట్రేడర్సు, కొంత మంది రైస్ మిల్లర్సు దీనిని ఆసరాగా తీసుకొని, పూర్తి స్థాయిలో మన రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించి, మన డిమాండుకు అవసరం ఉన్న ధాన్యాన్ని ఇతర రాష్ట్రాలకు తీసుకుపోవడం జరుగుతుంది. అలాంటి సమయంలో ధరలు పెరుగుతాయి. మీకందరికీ తెలుసు.. 2008లో ధరలు ఆరు రూపాయలు, ఏడు రూపాయలు, ఎనిమిది రూపాయలు ఏ విధంగా పెరిగాయో ఒక్కసారిగా పెరడగం వలన లైసెన్సింగ్ స్టాక్ విషయంలో, హోల్డింగ్ విషయంలో ఒక కార్యాచరణను తీసుకోవడం జరిగింది. దాని వలన నేటి వరకు ఒక స్టేబుల్ రేటుతో, బియ్యం సామాన్య ప్రజానీకానికి అందుబాటులో ఉండే విధంగా చేయడం జరిగింది. మరో సభ్యుడు మాట్లాడుతూ.. ఏ విధమైన ఎంఎస్‌పీని ఈ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందో తెలియజేయాల్సిందిగా కోరడం జరిగింది. గ్రేడ్-ఎ వెరైటీకి రూ.1423 , అదే విధంగా కామన్ వెరైటీకి రూ.1,341 కాస్ట్ ప్రొడక్షన్ అవుతుంది.

ఉ.9.40

బోనస్ ప్రకటించాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఇప్పటి వరకూ పదే పదే కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చి బోనస్ డిక్లేర్ చేస్తుందని మాకు నమ్మకముంది. వాటి విషయంలో తీవ్రమైన ప్రయత్నాలు చేయడం కూడా జరుగుతోందని మనవి చేస్తున్నాను. సభ్యులు ముత్యం రెడ్డి గారు కూడా ఈ బోనస్ విషయం గురించి అడిగారు. సన్నధాన్యాల విషయంలో ఏదో ఒక బోనస్ ప్రకటించి మార్కెట్‌లో స్టెబిలైజేషన్ గురించి ఆలోచన చేయమని కోరడం జరిగింది. ఏ విధంగా రైతులకు మంచి ప్రయోజనాలు కల్పించాలనే విషయంలో ఇక్కడ సభలో సభ్యులిచ్చే మంచి సూచనలు తీసుకుంటున్నాం. సన్నధాన్యాల పంట రబీ సీజన్‌లో పండదు. సన్నధాన్యాలు సూపర్‌ఫైన్ బిపిటి క్వాలిటీకి సంబంధించి చాలా అరుదుగా రబీ సీజన్‌లో పండుతుంది. ఖరీఫ్‌కు సంబంధించి ఏ విధానం తీసుకోవాలనే విషయంలో ఆలోచన చేస్తున్నాం. మొన్న గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా చెప్పడం జరిగింది. సివిల్ సప్లైస్ కార్పోరేషన్ నుంచి కూడా సోనా మసూరి, ఇతర సూపర్ ఫైన్ క్వాలిటీకి సంబంధించి రైస్‌ను కూడా ప్రొక్యూర్ చేసే ఆలోచన చేయమని ముఖ్యమంత్రి గారు కోరడం జరిగింది. దానివల్ల ఒక రేటును ఫిక్స్ చేసి ఆ రేటుకు సంబంధించి రైతుకు ఒక అభయం ఇవ్వడానికి ఖరీఫ్‌లో పంట విస్తీర్ణం తక్కువ కాకుండా రైతులు బయట రాష్ట్రాలకు వెళ్లి అమ్ముకోకుండా సివిల్ సప్లైస్ కార్పోరేషన్ కొనుగోలు చేసే విధంగా మార్కెట్‌లో స్టెబిలిటీని తీసుకు రావడానికి మార్కెట్‌లో equitable forces ని ప్రవేశ పెట్టడానికి చర్యలు తీసుకుంటున్నాం. సివిల్ సప్లైస్ కార్పోరేషన్ కంటే తక్కువ ధరకు కొని రైతును ఇబ్బంది పెట్టకుండా రైస్ మిల్లర్ గానీ, ట్రేడర్ గానీ తీసుకోవలసిన చర్యలకు సంబంధించి ఒక కార్యాచరణ చేపడుతున్నాం.

ఖరీఫ్‌లో విస్తీర్ణత తక్కువ కాకుండా ఉండే అన్ని కార్యక్రమాలను చేయడం జరుగుతోంది. పంజాబ్ విషయం గురించి సభ్యులు నరేంద్ర కుమార్ గారు చెప్పారు. సోనా మసూరి, బాసుమతి రైస్‌లకు సంబంధించిన విషయంలో పంజాబ్‌లో అవసరానికి మించి పంట ఎక్కువ పండుతున్నది. ఆ పంటను వారు తప్పనిసరిగా ఎగుమతి చేసుకోవాలి కాబట్టి ప్రొక్యూర్‌మెంటు విధానం......

(శ్రీ డి.నరేంద్ర కుమార్ చే అంతరాయం)

అధ్యక్షా, వారిచ్చే సూచనలు తీసుకోవడానికి మేము ఎప్పుడూ ముందుంటాం. రైతు గురించి ఏమి మాట్లాడినా తప్పకుండా స్వీకరిస్తాం. పంజాబ్‌లో ప్రొక్యూర్‌మెంటు అంశం వేరే విధంగా ఉంది. ఇప్పుడు కాదు ఎప్పుడైతే ప్రొక్యూర్‌మెంటు విధానం కేంద్ర ప్రభుత్వం మొదలు పెట్టిందో, ఫుడ్ గ్రెయిన్ బాస్కెట్‌ను మొదలు పెట్టి సంక్షేమం గురించి, ఆహార ధాన్యాల గురించి ఆలోచన చేస్తున్నప్పుడు గత 40 సంవత్సరాల నుంచి పంజాబ్ రాష్ట్రంలో ప్రొక్యూర్‌మెంటు విధానం వేరేగా ఉంది. రాష్ట్రంలో కూడా ప్రొక్యూర్‌మెంటు

విధానంలో మార్పు తేవాలనే ఆలోచన చేస్తున్నాం. గత రబీకి సంబంధించి ఎప్పుడూ లేని విధంగా 24 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని వివిధ ప్రభుత్వ ఏజెన్సీల నుంచి సేకరణ చేసింది. దాని గురించి సభ్యులెవరూ మాట్లాడటం లేదు. ఒక్కసారే పూర్తి స్థాయిలో నూటికి నూరు శాతం మార్పు రావాలంటే కష్టం. మేము గోదాముల సామర్థ్యం పెంచాలి, ప్రభుత్వ పరంగా ఉన్న అధికారులకు ట్రైనింగ్ ఇవ్వాలి. ఐకెపికి సంబంధించి దేశంలోనే గొప్ప ఉదాహరణ ఏమంటే మొన్న మేము న్యూఢిల్లీకి వెళ్లినప్పుడు ప్రొక్యూర్‌మెంటు విధానంలో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్‌ల ద్వారా ప్రొక్యూర్‌మెంటు విధానాన్ని ఇతర రాష్ట్రాల్లో కూడా ఇంప్లిమెంట్ చేసే ఆలోచన మేము చేస్తామని చెప్పారు. ఈ విధమైన ప్రొక్యూర్‌మెంటు ఏజెన్సీలకి ప్రోత్సాహం ఇవ్వడం వల్ల 24 లక్షల మెట్రిక్ టన్నులే కాదు, పూర్తి స్థాయిలో రాబోయే 2014 సంవత్సరం వరకూ దాదాపు 50 శాతం అంటే ఎంతైతే రైతు ధాన్యాన్ని పండిస్తున్నాడో అందులో కనీసం యాభై శాతం ప్రొక్యూర్‌మెంటు విధానంలో మార్పు తీసుకు వచ్చి ప్రొక్యూర్‌మెంటు చేయాలనే ఆలోచన చేస్తున్నాం.

విస్తీర్ణం తక్కువ ఎందుకవుతున్నదని సభ్యులు అడిగారు. రేటు తక్కువ వస్తున్నప్పుడు గ్రేడ్ ఏ వైరెటీ ధరకే ఈరోజు సన్న ధాన్యాన్ని ఉత్పత్తి చేస్తే రైతుకు ఇబ్బంది వస్తున్నది కాబట్టి దాన్ని గమనించి ఈరోజు మేము, గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా కేంద్రంతో పోరాడి దాదాపు 25 లక్షల మెట్రిక్ టన్నుల వరకు కూడా ఇతర దేశాలకు ఎగుమతికి అనుమతి తీసుకు రావడం జరిగింది. ఇది రైతు ప్రయోజనాల దృ ష్ట్యా జరిగిందా, కాదా అని ఒక్కసారి ఆలోచన చేయమని కోరుతున్నాను. సోదరులు నరేంద్ర గారికి కూడా తెలుసు. ఈరోజు కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో ప్యాడీని ఎంత పండిస్తున్నారు? ప్యాడీ విస్తీర్ణత ఎంత? నేషనల్ ఫుడ్ బాస్కెట్ నుంచి రాష్ట్రం నుంచి ఎక్కువ స్థాయిలో ఒక వైపు బాయిల్డ్ రైస్ కేరళ రాష్ట్రానికి వెళుతున్నది, మరొక ప్రక్క కర్ణాటకకు వెళ్లే రైస్ కూడా మన రాష్ట్రం నుంచి గానీ పంజాబ్ రాష్ట్రం నుంచి గానీ ఎగుమతి అవుతోంది. ఆంక్షలు విధించేది కేవలం కొన్ని సందర్భాల్లో మాత్రమే. వినియోగదారుడి ప్రయోజనం దృ ష్టిలో పెట్టుకుని అదే సమయంలో రైతుకి ప్రయోజనం చేకూర్చడంలో ఎక్కడా రాజీ పడడం లేదు. Farmers' interest is our prime concern. గుంటూరు బిపిటి ధాన్యాల విషయంలో తప్పకుండా దీని గురించి ఆలోచన చేయవలసిన అవసరం ఉందనే మొన్న గౌరవ ముఖ్యమంత్రి గారు సివిల్ సప్లైస్ కార్పోరేషన్ ద్వారా ఏ విధంగా మనం ధాన్య సేకరణ విషయంలో ఆలోచన చేసి ఒక కమర్షియల్ యాక్టివిటీగా సివిల్ సప్లైస్ కార్పోరేషన్ యొక్క విధి, విధానాల విషయంలో ఆలోచన చేయమని కోరడం జరిగింది.

వినియోగదారులకు ధరలు అందుబాటులో ఉన్నాయా అని సభ్యులు సాంబశివరావు గారు అడిగారు. అదే విధంగా జూలకంటి రంగారెడ్డి గారు కూడా ధరలు భరించే స్థితిలో లేవని అన్నారు. మార్కెట్‌లో గత రెండు మూడు సంవత్సరాల ధరల వివరాల పట్టిక తీసుకుంటే 70 పైసలు, 80 పైసలు, ఒక రూపాయి ఈ విధంగా బియ్యం ధరల విషయంలో కేవలం పది పైసల హెచ్చుతగ్గులున్నాయి గానీ

ఎక్కువ స్థాయిలో లేవు. గిట్టుబాటు ధరల విషయం గురించి సభ్యులు అడిగారు. గిట్టుబాటు ధరలకు సంబంధించి రైతుకు కనీస మద్దతు ధర కల్పించే విషయంలో ఒక వైపు కనీస మద్దతు ధరను పెంచే ప్రయత్నం చేస్తూ మరొక ప్రక్క కేంద్ర ప్రభుత్వాన్ని బోనస్ ఇవ్వమని కూడా కోరుతున్నాం. మధ్య దళారుల ప్రమేయం లేకుండా చర్యలు తీసుకోవడానికే ఈ కార్యాచరణ తీసుకుంటున్నాం. దళారుల వ్యవస్థ బెడద పోవాలనే ప్రొక్యూర్‌మెంటు విధానంలో మార్పులు తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నాం. ధరల నియంత్రణ నిధి గురించి కూడా చాలా తీవ్రంగా ఆలోచన చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం అడుగుతున్న ప్రతీ డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తున్నది. ఆ స్పందన మేరకు ముందుకు పోతున్నాం. కేంద్రం గానీ రాష్ట్రం గానీ రైతు ప్రయోజనాలను కాపాడే దిశగా ముందుకు పోతున్నాం. అనేక విషయాల్లో ప్రతీసారీ కనీస మద్దతు ధరల విషయంలో, బోనస్ విషయంలో ఎప్పటికప్పుడూ ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రయోజనం చేకూర్చే దిశగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకు వెళుతున్నది.

గోదాముల విషయంలో గానీ, ప్రొక్యూర్‌మెంటు విషయంలో కూడా ఎఫ్‌సిఐ నుంచి ఎక్కడా ఇబ్బంది రాకుండా కార్యాచరణ చేపడుతున్నాం. గౌరవనీయులైన జయప్రకాశ్ నారాయణ్ గారు అడిగిన దానికి వారు చేసే కార్యక్రమాన్ని ఎక్కడా ఆపడం లేదు. 6 క్వింటాళ్లు తీసుకు వెళితే లక్ష రూపాయలు వస్తున్నది. ఆ విధమైన ధర ఉన్నప్పుడు ఎవరూ కూడా ఆపుచేయలేరు. Informal restrictions విషయంలో రైతుల ముసుగులో ట్రేడర్స్ గానీ, కొంత మంది మిల్లర్స్ గానీ చేసే కార్యక్రమాలపై ఒక నియంత్రణ ఉండాలని Informal restrictions పెట్టడం జరిగింది. రైతులకు సంబంధించిన సంక్షేమం విషయంలో నేను చెబుతున్నాను, రైతులకు సంబంధించి ఎంతో చేయాలని ముఖ్యమంత్రి గారు, రాష్ట్ర ప్రభుత్వం మేలు చేసే కార్యక్రమాలు చేయాలని ఆలోచన చేస్తున్నది. చర్చకు అనుమతించండి. అన్ని మాట్లాడుకుందాం. కార్యాచరణ తీసుకుందాం. కనీస మద్దతు ధర ఏ విధంగా పెంచడం జరిగిందో మేము కూడా చెబుతాం. ఇన్‌పుట్ కాస్ట్ పెరుగుతున్నప్పుడు ఈ రాష్ట్రం వివిధ డిపార్ట్‌మెంట్ల ద్వారా ఎలక్ట్రిసిటీ, అగ్రికల్చర్, సబ్సిడీల ద్వారా మేము చేస్తున్న కార్యాచరణ చెబుతాం. రైతులకు వడ్డీలేని రుణాలు కూడా ఇస్తున్నాం. ఇన్‌పుట్ కాస్ట్ పెరుగుతున్నప్పుడు వడ్డీ లేని రుణాలివ్వాలి కాబట్టి ఇస్తున్నాం. ఉచిత విద్యుత్‌ను ఇస్తున్నాం. విత్తనాల విషయంలో సబ్సిడీ ఇస్తున్నాం. అధ్యక్షా, చర్చకు అనుమతిస్తే ఇంకేదైనా ఉంటే పరిగణనలోకి తీసుకుంటాం. ఇది తప్పకుండా రైతు సంక్షేమ ప్రభుత్వం. రైతు ప్రయోజం దృష్ట్యా తప్పకుండా ఒక కార్యాచరణ తీసుకుని వారికి మేలు చేసే కార్యక్రమం చేస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

(శ్రీ ఎం.లింగారెడ్డి చే అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మీరు కూర్చోండి. Please sit down. Why are you getting agitated Linga Reddy garu? He has received 41 Supplementaries. He has to answer all the Supplementaries. He is trying to tell. What I am advising the Members is ఉదయమే ఈ విషయం నా దృష్టికి తీసుకు వచ్చారు కాబట్టి శుక్రవారం రోజు షార్ట్ డిస్కషన్‌లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పైన సభలో చర్చించుకుందాం. దయచేసి మీరు ఓపిక పట్టండి. We will have a detailed discussion on this issue. It is a very important issue. సభలో ఉన్న సభ్యులందరికీ ఇది ప్రధానమైన అంశం. So definitely we will take it up on Friday. I am assuring you we will take up a short discussion. We will have a detailed discussion on this issue.

ఉ.9.50

డా.ఎన్.జయప్రకాశ్ నారాయణ్: అధ్యక్షా, మంత్రి గారు వ్యక్తిగతంగా చాలా సౌమ్యుడు. ఆయన చిత్తశుద్ధి గలవాడు. కానీ, he is defending the indefensible. అధ్యక్షా, వారి సుదీర్ఘమైన ప్రసంగంలో సమాధానాలు చెప్పలేదు. మేం అడిగిన ప్రశ్నలకు తప్ప, ప్రతీది చెప్పాడు. అడిగిన ప్రశ్నలో ఇందిర జల ప్రభని గురించి చెప్పారు. ఇంకా జలయజ్ఞం చెప్పలేదు ఒకరకంగా అదృష్టం అని చెప్పాలి. బోనస్‌లు అడుగుతున్నామన్నారు, గోడౌన్లు కట్టిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి గారు గుర్తు చేస్తే, ఇంట్రస్ట్ వెయివ్ లోన్స్ గురించి చెప్పారు. మీరు చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారు. ఏ రాష్ట్ర ప్రభుత్వమైతే రాజ్యాంగానికి కట్టుబడి పనిచేస్తామని ప్రమాణం చేసిందో ఆ రాజ్యాంగ బద్ధంగా వచ్చిన చట్టాన్ని, ఆ చట్టబద్ధంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిబంధనల్ని మీరు ఉల్లంఘిస్తున్నారు. ఇప్పుడు నాలుక్కరుచుకుని ఇన్‌ఫార్మల్ ఆర్డర్స్ ఇచ్చాం అని చెబుతున్నారు. ప్రభుత్వంలో ఇన్‌ఫార్మల్ ఆర్డర్స్‌కి, రౌడీ మామూళ్లకి తేడా ఏమిటి అధ్యక్షా? జె.పి. గారు దాన్ని తీసుకుపోతే మేం ఆపలేదన్నారు. ఆపడానికి వారెవరు? ఏ చట్టం క్రింద ఆపుతారు? చట్ట ఉల్లంఘన మీరు చేస్తూ, మమ్మల్ని ఆపేదేమిటండీ? చట్ట ఉల్లంఘన రాష్ట్ర ప్రభుత్వం చేస్తోంది. నేను చాలా స్పష్టంగా చూపెట్టాను. ఎస్సెన్షియల్ కమోడిటీస్ యాక్ట్‌లో సెక్షన్ 3 ప్రకారం కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే రాష్ట్ర ప్రభుత్వాలకి ఆదేశాలిచ్చే అధికారమున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఆ ఆదేశాల పరిధిలో పనిచేయాలే తప్ప అతిక్రమించకూడదు. ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా అతిక్రమించింది. అది మంత్రి గారికి కూడా తెలుసు కాబట్టే మళ్లీ మళ్లీ పదిసార్లు వారి ప్రసంగంలో ఇన్‌ఫార్మల్ ఆర్డర్స్ ఇచ్చామని చెప్పారు. ఆ మాట అనడానికి కారణమేమిటంటే ఆలస్యంగానైనా చట్టాన్ని మేము ఉల్లంఘిస్తున్నాం, మేం చేస్తున్నది అన్ లాఫుల్ అని గుర్తించారు. అందుకు ధన్యవాదాలు.

అధ్యక్షా, మంత్రి గారు మరో రెండు మాటలు ఒప్పుకున్నారు. ఖర్చులు పెరిగిన మాట వాస్తవం. వ్యవసాయ వేతనాలు పెరిగాయి, ప్రభుత్వమే పెంచగా ఎరువుల ఖర్చులు పెరిగాయని ఒప్పుకున్నారు. మరో మాట కూడా ఒప్పుకున్నారు. కనీస మద్దతు ధర మేం చాలానే కోరుతున్నాం. కానీ, మేం బారెడంత

కోరితే వాళ్లు మూరెడంత ఇస్తున్నారని అన్నారు. అది మేం పెంచలేకపోతున్నాం, మమ్మల్ని నమ్మండి, మా గుండెకాయ చూడండి అంటున్నారు. మీ గుండెకాయలు చూడాలనేది మా కోరిక కాదు. మాక్కావాల్సింది చట్టాన్ని మీరు పాటిస్తున్నారా లేదా అన్నదే. పక్క రాష్ట్రాల్లో రేటు వస్తుంటే, ఈ రాష్ట్రంలో రేటు రాకుండా అన్యాయం చేస్తున్నారా, లేదా? ఈ విషయం బయటపడాలి. గతంలో ఎన్నోసార్లు నేను ఈ సభలో ప్రస్తావన చేశాను. ఇవాళ గౌరవ సభ్యులు నరేంద్ర కుమార్ గారు కూడా చెప్పారు. కేవలం ధాన్యం మీద, బియ్యం మీద దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.2000 కోట్ల పన్ను రాష్ట్ర ప్రభుత్వం వేస్తోంది. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనట్లుగా ఇతర రాష్ట్రాలకు ధాన్యం ఎగుమతి చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన చట్టబద్ధమైన ఆదేశాలను ధిక్కరించి మరీ ఆంక్షలను పెడుతున్నాం. అందువల్లనే దేశంలో మిగతా ప్రాంతాలతో పోలిస్తే, ఈ రాష్ట్రంలో స్పష్టంగా ఈ సన్న ధాన్యానికి రూ.150, 200, 250 క్వింటాలుకు ధర తక్కువగా వుంది.

అధ్యక్షా, ఒక మాట మళ్లీ మళ్లీ మంత్రి గారి నుండి వచ్చింది. రైతు పట్ల మాకు సానుభూతి వుంది అన్నారు. వినియోగదారుడి సంగతి ఏమిటనేది చెప్పలేదు. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతి ఆరు నెలలకు ఒకసారి సర్వే చేసి ఫైండింగ్స్ ఇస్తుంది. నేషనల్ శాంపిల్ సర్వే ద్వారా ఇన్‌ఫ్లేషన్ ఫిగర్స్ ఇస్తుంది. వాళ్లు మళ్లీ మళ్లీ ఫుడ్ గ్రెయిన్స్ ఇన్‌ఫ్లేషన్ లేదు, ఇవాళ ఫుడ్ గ్రెయిన్స్ డిఫ్లేషన్ వున్నది అని చెప్పారు. గతంతో పోలిస్తే ధరలు తగ్గాయి, వ్యవసాయ ద్రవ్యోల్బణం కూడా చాలామేరకు తగ్గింది. వ్యవసాయ ద్రవ్యోల్బణం ఉన్నదంతా కూడా మాంసం, చేపలు, గుడ్డు, పాలు కొంతమేరకు పళ్లు కూరగాయల వల్ల మాత్రమే తప్ప, ఆహార ధాన్యాల వల్ల కాదని స్పష్టంగా మళ్లీ మళ్లీ చెప్పారు. నా దగ్గర ఆర్‌బిఐ నివేదికలున్నాయి. మేమే కోరగా, ఆర్‌బిఐ ప్రత్యేకంగా అధ్యయనం చేసింది. ఆ అధ్యయనం రిపోర్టు కూడా నా దగ్గరుంది. 9 వ తేదీన దాని మీద చర్చ కూడా జరగబోతోంది. దానిలో మేం కూడా పార్టిసిపేట్ చేయబోతున్నాం. కాబట్టి వినియోగదారుల ప్రయోజనం కోసం రైతులకు అన్యాయం చేస్తున్నామన్న మాట బూటకం. ఇది కేవలం అవినీతి కోసం జరుగుతోంది. రైతుకు రూ.35 రేటు దొరుకుతుంటే, మొత్తం సరాసరి వస్తువులు తీసుకుంటే ధాన్యం దగ్గర నుండి అన్ని ఉత్పత్తులు కూడా వంద రూపాయలకు వినియోగదారుడు కొంటున్నాడు, రూ.65 మధ్యలో దళారులు, అవినీతిపరులకు పోతోంది. ఇది వినియోగదారుడి కోసం కాదు. వినియోగదారుడి పేరు చెప్పి, చట్టాన్ని ఉల్లంఘించి అవినీతి పరిపాలన కొనసాగించడం కోసం ప్రత్యక్ష ఆరోపణలు చేస్తున్నారు. ఇవాళ సివిల్ సప్లైస్ శాఖలో అబ్కారీ గురించి ఈ సభలో చర్చ వచ్చింది. సివిల్ సప్లైస్ శాఖలో ఒక ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్‌ని నియమించాలంటే రూ.3 లక్షలు ఖర్చుపెట్టాలి. నిజంగా వినియోగదారుల కోసమే అయితే, ఈ మూడు లక్షల రూపాయలు ఎందుకు అధ్యక్షా? ఇవాళ సివిల్ సప్లైస్ డిపార్టుమెంటులో అధికారులను బదిలీ చేయాలంటే లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయి. ఇవాళ కొత్తగా జరుగుతున్నదేం కాదు. నాకు తెలిసి 30 ఏళ్ల నుండి ఇది జరుగుతోంది. ఇదంతా ఎవరికోసం అధ్యక్షా? వినియోగదారుల కోసమా? పూర్తిగా అవాస్తవం.

అధ్యక్షా, పెద్దలు ముత్యంరెడ్డి గారు, మంత్రి గారు మిల్లర్ల గురించి మాట్లాడారు. మిల్లర్లకు లాభమని చెప్పి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏ రైతునైనా అడగండి. ఆంక్షలను తొలగించడం అవసరమా, కాదా తేల్చాల్సింది రైతులు. ఆంధ్రప్రదేశ్‌లో ఏ జిల్లాలో అయినాసరే, ఏ రైతు అయినాసరే మాకు ఆంక్షలు వుండాలి, మాకు ఆంక్షలు లేకపోతే మిల్లర్లే బాగుపడతారు కాబట్టి మాకొద్దని ఏ రైతైనా అంటున్నాడా? రెండవది శాశ్వతంగా తొలగించమని కోరుతోంది అందుకనే. కేంద్ర ప్రభుత్వం 2002 లోఆదేశాలిచ్చింది, మళ్లీ, మళ్లీ చెబుతోంది ఎందుకని? మీరెప్పుడైతే స్విచ్చాన్, స్విచ్చాఫ్ చేస్తారో, అవినీతిపరుల చేతుల్లోకి పోతుంది, వ్యాపారుల చేతుల్లోకి పోతుంది, రైతుల చేతుల్లోకి మాత్రం వెళ్లదు. శాశ్వతంగా గనుక ఆంక్షలు తొలగించినట్లయితే అప్పుడు రైతులకు ఆదాయమొస్తుంది. అధ్యక్షా, ప్రభుత్వం తప్పు చేసి, వినియోగదారుల భుజాల మీద తుపాకి పెట్టి ఎవరినో కాల్చాలనుకుంటోంది. ఇవాళ మన రాష్ట్రం నుండి, దేశం నుండి ఇతర దేశాలకు ఎగుమతులపై ఆంక్షలు లేవు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో భారతదేశం ఒక దేశమా, కాదా? మన దేశం నుండి ఇతర దేశాలకు ఆంక్షలు లేకుండా పంపించవచ్చు, కానీ పక్క రాష్ట్రాలకు వెళ్లడానికి వీల్లేదా? ఏ చట్టం క్రింద, ఏం మాట్లాడుతున్నాం మనం. ఎంత వికృతంగా మాట్లాడుతున్నాం మనం.

మిస్టర్ స్పీకర్ః మంత్రి గారు సమాధానం చెబుతారు. We will close it at that. We are running out of time.

డా.ఎన్.జయప్రకాశ్ నారాయణ్ః అధ్యక్షా, మంత్రి గారికి మీరు చాలా అవకాశమిచ్చారు. ప్రశ్నకు కాకుండా ఆయన చాలా చెప్పారు. ప్రశ్నలడిగే వాళ్లకు కూడా కొంత అవకాశమివ్వాలి. ఉల్లిపాయ ధర పెరిగిందని, అర్జంటుగా మనం గగ్గోలు పెట్టి, మన దేశంతో వాళ్లకు వ్యాపార సంబంధాలు లేనప్పుడు కూడా శత్రుదేశమైన పాకిస్థాన్ నుండి కూడా మనం ఉల్లిపాయలు దిగుమతి చేసుకున్నాం. వంటనూనె కొరత వుందని, అనంతపురం జిల్లాల్లాంటి చోట్ల లక్షల ఎకరాల్లో పంట పోతోంది, ఒకవేళ పంటవచ్చినా కూడా రేటు రావడం లేదని తెలిసి కూడా ... మన మిత్రుడు కేశవ్ సభలో లేడు. అలాంటి వాళ్లు బలమైన కంఠం వుంది కాబట్టి గగ్గోలు పెడుతున్నా కూడా అవన్నీ విస్మరించి మనం విదేశాలకు దిగుమతి చేసుకుంటున్నాం. కానీ, పక్క రాష్ట్రాల్లో రైతుకు రేటొస్తుందంటే చచ్చినా బయటకు వెళ్లడానికి వీల్లేదు అని అంటున్నాం. అంటే మా ఇంటికొస్తే మాకేం తెస్తావు, మీ ఇంటికొస్తే మాకేమీస్తావు, బొమ్మ పడితే మాది గెలుపు, బొరుసు పడితే మీది ఓటమి అనే పద్ధతి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః రైతుల గురించి మాకు ఎప్పుడూ ఆ అభిప్రాయం లేదు.

డా.ఎన్. జయప్రకాశ్ నారాయణ్ః నేను ప్రశ్నలు అడుగుతున్నాను, మీరు వాటికి సమాధానం చెప్పండి. మీరు చాలా చెప్పారండీ..

(INTERRUPTIONS)

అధ్యక్షా, నేను చెప్పినవి వాస్తవాలో, కాదో ఒక్కసారి గమనించండి. ఏమండీ... మంత్రి గారిని సమాధానమడిగితే రాజకీయ ఉపన్యాసం చేశారే!. మంత్రి గారిని అడిగిన ప్రశ్న ఒకటి.. చట్ట ఉల్లంఘన జరిగిందని....

MR.SPEAKER: Please address the Chair. Leave it at that. Complete your question.

డా.ఎన్. జయప్రకాశ్ నారాయణ్ః అధ్యక్షా, మంత్రి గారేమో రాజకీయ ఉపన్యాసం చేశారు. ఇవాళ ధరలు చూస్తే, మళ్లీ మళ్లీ రేట్ల గురించి చెబుతున్నాను. ఇవాళ అదే ఉల్లిపాయ క్వింటాలుకు రూ.150 పడటం లేదు. అంటే రైతుకు రూపాయిన్నర పడుతోంది. ప్రత్తి క్వింటాలుకు రూ.3,600, 3,400 ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క రకంగా వుంది. మిర్చి విషయంలో నాకు తెలిసినంత వరకు క్వింటాలుకు రూ.3,800, 4,000 వరకు వుంది. పసుపు ఇవాళ రూ.4,000 వుంది. షుగర్ కేన్ పక్క రాష్ట్రంలో క్వింటాలు రూ.2,800 వుంటే ట్రాన్స్‌పోర్టేషన్, కటింగ్ కూడా వాళ్లే చేసి రూ.2,200, 2,100 ఇస్తున్నారు. అదే మన రాష్ట్రంలో రూ.2,000. ఇవాళ వ్యవసాయ రంగంలో వున్న వాళ్ల ఆదాయం.. రాజకీయం కోసం చెప్పడం లేదు. మీతో పోటీ వుందని అనుకోవడం లేదు, వారితో పోటీ వుందని అనుకోవడం లేదు. మీరు, మీరు ఏదో తంటాలుపడుతున్నారు. ఈ రోజు వ్యవసాయ రంగంలో ఆదాయాలు మిగతా వారితో పోలిస్తే పదవ వంతు వున్నాయి. ఉన్న కొద్దీ అంతరం పెరుగుతోంది. ఆ నేపథ్యంలో వినియోగదారుల కోసం ప్రభుత్వమే....

MR.SPEAKER: Leave it at that. You cannot go on like this. This is the Question Hour.

డా.ఎన్. జయప్రకాశ్ నారాయణ్ః చివరకు వస్తున్నాను అధ్యక్షా. ఆ నేపథ్యంలో వినియోగదారుల పేర్లు చెప్పి, వాళ్ల భుజాల మీద తుపాకి పెట్టి రైతును కాల్చివేయడం చాలా అన్యాయం. చట్ట విరుద్ధంగా చేస్తున్నామని మంత్రిగారే ఒప్పుకున్నారు. సభలో అన్ని పక్షాలు ఒప్పుకుంటున్నాయి. కనీసం ఇప్పటికైనా సరే, అక్రమమైన, చట్ట విరుద్ధమైన, రైతు వ్యతిరేకమైన, రైతుకు ధర రాకుండా చేసే ఈ దుర్మార్గపు ఆంక్షలను తొలగించడం కోసం ముఖ్యమంత్రి గారు సభలోనే వున్నారు కాబట్టి హామీ ఇస్తారని కోరుతున్నాను.

ఉ.10.00

మిస్టర్ స్పీకర్ ః శుక్రవారం రోజు ఈ సభలో ఈ సమస్య మీద చర్చించుకుందాము. ఆ రోజు లఘు చర్చ మీద మాట్లాడుకోవచ్చు.

శ్రీ డి. నరేంద్ర కుమార్ ః మంత్రి గారు చాలా సుదీర్ఘమైన ఉపన్యాసం ఇచ్చారు. దానిలో వారిని మేము అడిగినది కాకుండా, మిగతా వాటికి సమాధానం ఇచ్చారు. ఉచిత కరెంటు, జల ప్రభ అని చాలా చెప్పారు. ఈ ప్రభుత్వం కోన సీమ ప్రాంతంలో క్రాప్ హాలిడేని ప్రకటిస్తే, మోహన్ కందా కమిటిని వేసారు. నివేదిక ప్రభుత్వానికి వచ్చింది. అంతకుముందు జయతి ఘోష్ కమిటిని ప్రకటించారు. మోహన్ కందా కమిటి ఆ ప్రాంతంలో పర్యటించినప్పుడు వారి దృష్టికి వచ్చిన అంశాలు ఇప్పుడు ప్రస్తావిస్తాను. "The present cost of production per quintal is less than Rs.190/- in case of common variety and Rs.245/- in case of graded variety when compared to the MSP announced by the Government of India."

మొదటి అంశం. రెండవ అంశం వారు చెప్పింది, దేశ స్థాయిలో కంపారిజషన్ చేస్తూ ఆంధ్రప్రదేశ్‌లో మార్కెట్ సర్‌ప్లస్ 60 శాతం ఉత్పత్తి క్రింద ధాన్యం అవైలబిలిటి ఈ రాష్ట్రంలో ఉందని ఆ కమిటిలో చెప్పారు. దానిలో ఏమి చెప్పారంటే, "by banning the export of rice the Government has closed the economy and unduly suppressed domestic prices of the rice. The difference between the parity rice and levy rice shows the loss of income to the domestic producer."

మంత్రిగారు చెబుతున్నారు. ఇప్పుడు వినియోగదారుల గురించి బహిరంగమైన ఉపన్యాసం ఇచ్చారు. వారికి వినియోగదారుల మీద ప్రేమ ఉంటే వ్యాట్ నాలుగు నుండి ఐదు శాతం ఎందుకు పెంచారు? ఒక వైపు వ్యాట్ పెంచుతారు. రెండవ వైపు రైతుకు ధాన్యానికి గిట్టుబాటు ధర లేదు ఆంక్షలు ఎత్తివేయండని అంటే వినియోగదారుల పేర్లు చెప్పి ఆంక్షలు విధిస్తారు. మంత్రిగారిని తమ ద్వారా అడిగేదేమంటే, తౌడు బస్తా రూ.700 నుండి రూ.800 వరకూ ఉంది. ధాన్యం చూసినట్లయితే రూ.900 లకి మించి లేదు. కొనే వారు లేరు. ఎంత దుర్భిక్ష పరిస్థితిలో రాష్ట్ర రైతాంగం ఉన్నారో ఇప్పటికయినా మంత్రి గారు అర్థం చేసుకోవాలి. గతంలో తెలుగు దేశం పార్టీ పరంగా శాసన సభ్యులందరూ మంత్రిగారిని కలిసాము. ఈ విధమైన ఆంక్షల వల్ల రైతులు నష్టపోతున్నారని ఆ రోజు మంత్రిగారికి చెప్పడం జరిగింది. గత సంవత్సరం అన్ని పక్షాలు కలిసి ప్రభుత్వం దగ్గర కేంద్రం నుండి 40 లక్షల మెట్రిక్ టన్నులు ఎక్స్‌పోర్ట్‌కి అనుమతి తీసుకోండని అంటే, రాష్ట్రంలోని రైతులను బ్రతికించమని అంటే వారు తెచ్చింది, 10 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే. ఆ రోజు పరిస్థితి చూస్తే మిగతా రాష్ట్రాల ఆంక్షలు పోలుస్తూ, ఈ రోజు ఈ ప్రభుత్వం ఇంత కఠినంగా ఉందని కోరుతున్నాను. వారిపై ఉన్న ఆంక్షలు

ఎత్తివేయండని వినియోగదారుల ముసుగులో రైతులను బలి చేయవద్దని చెప్పాము. పసుపు రైతులు నష్టపోతున్నారు. ధర లేదు పత్తి రూ.4,300 ఉంది మిర్చి రూ.9,000 ఉంది అది రూ.4,000లకు పడిపోయింది. రైతు ఇంత దయనీయ పరిస్థితిలో ఉంటే ప్రభుత్వం ఒక వైపు, ధాన్యం, బియ్యం అమ్మకాల మీద రూ.2,000 కోట్లు ఆదాయం వస్తుంది. ఆదాయం పోరాదు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కృష్ణా జిల్లాలో మొన్నటి రోజున ఇద్దరు కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇప్పటివరకూ 16,000 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. రైతులను కాపాడే బాధ్యత ప్రభుత్వం మీద ఉందా, లేదా అని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు (కుప్పం): అధ్యక్షా, సభ్యులు సభలో ఆందోళన చేసారు. ఏదయినా, కేంద్ర ప్రభుత్వానికి ఉండే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎక్సర్‌సైజ్ చేయడమా? లిమిటెడ్ ఎక్స్‌టెండ్‌కి ఉత్తర్వు లేక అడ్మినిస్ట్రేషన్ ఆర్డర్ ఇన్‌ఫార్మల్‌గా ఆర్డర్స్ ఇష్యూ చేసామంటున్నారు. ఇంత క్యాజువల్‌గా ఆర్డర్స్ ఇష్యూ చేస్తారా? నాకు అర్థం కావడం లేదు. వారికి లేని అధికారాన్ని ఏ విధంగా ఎక్సర్‌సైజ్ చేస్తారు? ఏదైనా ఒక వర్గ ప్రయోజనాలు కాపాడాలంటే, కొన్ని పరిధులు ఉన్నాయి. ఈ రోజు వారికి లేని అధికారాన్ని ఉపయోగించుకొని ఇన్‌ఫార్మల్‌గా బ్యాన్ చేసే అధికారం వారికి లేదు. చట్టపరంగా ప్రభుత్వం చేయాలి, చట్ట వ్యతిరేకంగా చేయడానికి వీలు లేదు. ఇది రైతు ప్రభుత్వమని పదే పదే చెబుతున్నారు. రాష్ట్రంలో 82 శాతం రైతులు అప్పుల ఊబిలో ఉన్నారు. రైతు ప్రభుత్వమయితే దేశంలో 42 శాతం ఉంటే మన దగ్గర 82 శాతం రైతులు అప్పుల ఊబిలో ఉంటే సమాధానం చెప్పాలి. మోహన్ కందా కమిటి, జయతి ఘోష్ కమిటి, స్వామినాధన్ కమిటి, ఉడా కమిటిల రిపోర్టులు ఏమి అయ్యాయి? వాటిని బుట్టదాఖలు చేసారు. ఎప్పుడూ చరిత్రలో లేని విధంగా క్రాప్ హాలిడేని మొదటిసారిగా ప్రకటించారు. దానిని కూడా పట్టించుకోవడం లేదు.

మంత్రి గారి జవాబు చూస్తే ఇంత బాధ్యతారాహిత్యమా? వారి సమాధానంలో 'ఎ' ప్రశ్నకు సమాధానంగా మేలు రకంగా ప్రాధాన్యతను ఇచ్చిన బిపిటి, సోనామసూరి, సంబా మసూరి, విజయా మసూరి మొదలైనటువంటి రకాలు భరించగల ధరలకు రాష్ట్రంలోని రిటైల్ మార్కెట్‌లో వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి, బియ్యం ధరలు తగ్గించడానికి, మేలు రకంగా ప్రాధాన్యత ఇచ్చిన ఈ ధాన్యం రకాలను రాష్ట్రం లోపల మాత్రమె విక్రయించే విధంగా చూడడమయింది.

బి) వినియోగదారుల ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్రంలో ఈ రకాలను విక్రయిస్తున్నందువల్ల పొరుగు రాష్ట్రాలతో పోల్చినప్పుడు ధరలు తక్కువగా ఉన్నాయి.

సి మరియు డి ) ఈ విషయంలో 2009 నుండి రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం ఏమీ వ్రాయలేదని జవాబు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వానికి రైట్ లేదు. అయినా కూడా వారు ఎక్సర్‌సైజ్

చేస్తున్నారు. కేంద్రం, రాష్ట్రం బాధ్యతారహితంగా రైతు వ్యతిరేక విధానాలను బరితెగించి చేస్తున్నారనడానికి ఇది ఒక ఉదాహరణ. ఈ రోజు ప్రధాన మంత్రిగారు పదే పదే మాట్లాడుతున్నారు. ఇంటర్‌నేషనల్ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు పెరిగాయి కాబట్టి ఎరువుల ధరలు పెంచాము, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచామని చెబుతున్నారు. ఎరువుల ధరలు పెరిగాయో, ఆటోమాటిక్‌గా ఖర్చుపెరిగింది. పెట్రోల్, డీజిల్ పెంచారు. ఖర్చులు పెరిగాయి. లేబర్ ధర, విత్తనాల ధరలు పెరిగాయి. 85 శాతం ఎంఎస్‌పి పెంచామంటున్నారు. 300 నుండి 400 శాతం వ్యవసాయ ఖర్చులు పెరిగాయి. స్వామినాథన్ కమిటి ఒక మాట చెప్పారు. వ్యవసాయ మనుగడ సాగాలంటే పెరిగిన ఖర్చులు పరిగణనలోకి తీసుకొని 50 శాతం లాభం వచ్చే విధంగా వ్యవసాయోత్పత్తుల ధరలు నిర్ణయించాలని స్పష్టంగా చెప్పారు. దానికి వ్యతిరేకంగా ప్రవర్తిసున్నారు. టాక్సేషన్ గురించి ఇంతకు ముందు చెప్పారు. రైతుల దగ్గర నుండి రూ.2,000 కోట్లు వసూలు చేసే విధంగా వచ్చారు. వ్యవసాయోత్పత్తి చేసిన రైతు దగ్గర మూడు సంవత్సరాల ధాన్యం ఇప్పటికి ఇంట్లో ఉండే పరిస్థితి ఉంది. పొరుగు రాష్ట్రాలకు పోవాలంటే బ్యాన్ పెట్టారు. విదేశాలకు ఎక్స్‌పోర్ట్ గురించి చెబుతున్నారు. మొదటిసారి ఎక్స్‌పోర్ట్ కూడా సరైన సమయంలో చేయలేదు. 10 లక్షల మెట్రిక్ టన్నులు ఎక్స్‌పోర్ట్ చేస్తే ఒక టెండర్ పశ్చిమ బెంగాల్ వారు వేస్తే అది కూడా క్యాన్సిల్ అయ్యే పరిస్థితి వచ్చింది.

ఉ.10.10

అధ్యక్షా, మొన్నటి వరకు ప్రత్తిని రూ.7400 వరకు అమ్మారు. నేడు అది రూ.3400లకు పడిపోయింది. మిరప రూ.9000 నుండి రూ.4000ల వరకు పడిపోయింది. రైతులు తగలబెడుతున్నారు. పసుపు ధర రూ.14000 వరకు పెరిగి నేడు రూ.3500లకు పడిపోయింది. మంత్రి గారు మాట్లాడుతూ, 'రైతు ప్రభుత్వం' 'రైతు ప్రభుత్వం' అని అంటున్నారు. 2400వ సంవత్సరంలో తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని మేము జి.ఓ. జారీ చేశాం. దాన్ని మీరు అమలు చేయడం లేదు. 2004వ సంవత్సరంలో దెబ్బ తిన్న గింజలకైతే నాలుగు శాతం ఉంది. మీరూ నాలుగు శాతంగానే పెట్టారు. రంగు మారిన గింజలకు పది శాతం ఇస్తే, మీరు దాన్ని అమలు చేయలేదు. పూర్తిగా తయారు కాని, కుచించిన ధాన్యానికి 6 శాతం ఇస్తే, మీరు మూడు శాతానికి చేశారు. తేమను మీరు 17 శాతం చేశారు. ఆ రోజు 18 శాతం ఉండేది. ప్రజల మనోభావాలు చాలా డిఫరెంట్‌గా ఉన్నాయి. ఆరోజు తడిసిన ధాన్యం పెద్ద ఎత్తున 20 శాతం వరకు కొనుగోలు చేసిన విషయాలు ఉన్నాయి. అవనిగడ్డలో ఇద్దరు రైతులు ఆత్మహత్య చేసుకొన్నారు. ఇది వాస్తవం. ఒక వ్యక్తి ఒక పరిశ్రమను పెట్టుకొని వస్తువులను తయారు చేస్తే, ఆయన ఖర్చులని చూసుకొని, మార్కెటింగ్ కాస్ట్ చూసుకొని, లాభాలు చూసుకొని అమ్మే అవకాశం ఉంది. ఆయన ఈ దేశంలోనే కాక ప్రపంచంలో ఎక్కడైనా అమ్ముకోవచ్చు. రైతులకు ఈ వివక్షత ఎందుకని

అడుగుతున్నాను. రైతు పంట పండిస్తే వినియోగదారుడు గుర్తుకు వస్తాడు, రైతు చులకన కాబట్టి మీకు అన్ని నిబంధనలు గుర్తుకు వస్తున్నాయి. రైతుకి కావాల్సిన వ్యవసాయ ఖర్చులకు సంబంధించిన డీజిల్, ఎరువులు, విత్తనాలు, పురుగు మందు వంటి వాటిని మీరు నియంత్రించ లేరు. రైతుల గురించి మేము అడిగితే, ఉపాధి హామీ పథకం రైతులకు వర్తింపజేయండని అడగితే దాన్ని కూడా మీరు వర్తింపజేయడానికి మీకు మనసు రాలేదు. రైతు పండించిన పంటలను రెస్ట్రిక్ట్ చేసే అధికారం మీకెవరిచ్చారు? ప్రపంచంలో మార్కెట్స్ అన్నీ పెరిగాయని మీ ఇష్టానుసారంగా చేశారు. మీకు కనీస బాధ్యత ఉందా? లేదా? ఈ రోజు రైతులు చాలా ఇబ్బందుల్లో ఉన్నారు. శాసనసభ సమావేశాలు జరుగుతున్నాయి, రైతు సమస్యలపై చర్చించి, పరిష్కార మార్గాలను కనుగొంటారని రైతులు ఎదురు చూస్తున్నారు. ఇక్కడున్న అన్ని పక్షాల వారం ఫీల్డ్ విజిట్ చేశాం. నేను 25 రోజుల పాటు 'రైతు పోరుబాట' కార్యక్రమాన్ని నిర్వహించాను. జయప్రకాష్ నారాయణ గారు, సి.పి.ఐ., సి.పి.ఐ.(ఎమ్), బి.జె.పి. వారందరూ కూడా వెళ్లి రైతుల సమస్యలను తెలుసుకొన్నారు. కనీసం, ఈ ప్రభుత్వంకానీ, ముఖ్యమంత్రి గారు కానీ .....

మిస్టర్ స్పీకర్ : ఇది క్వశ్చన్ అవరండీ. క్వశ్చన్ అడగండి.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : ఈ సమస్య యొక్క ప్రాధాన్యత చెపుతున్నాను. అందుకే నేను మిమ్మల్ని అడిగేది. ఈ సమస్యను ప్రక్కదారి పట్టించడం కాదు. మంత్రి గారి సమాధానం బాధ్యతా రాహిత్యంగా ఉంది. చట్ట ఉల్లంఘన. మీ ఇష్ట ప్రకారంగా చట్టాలను ఉల్లంఘించే అధికారం మీకు లేదు. దయచేసి అర్థం చేసుకోండి. మీరు 'జల ప్రభ ' కార్యక్రమం చేయబోతున్నారు. కరెంటు ఇస్తున్నామని అంటున్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో తొమ్మిది గంటల పాటు కరెంటుని కరవులో కూడా ఇచ్చామని తెలియజేస్తున్నాను. మీరు తొమ్మిది గంటల పాటు కరెంట్ ఇస్తామని చెప్పి 7 గంటలు మాత్రమే సరఫరా చేశారు. ఇప్పుడు మూడు నాలుగు గంటలు మాత్రమే సరఫరా చేస్తున్నారు. పోయిన ఖరీఫ్ లో ఐదు లక్షల ఎకరాల్లో పంట ఎండిపోయింది. ఎందుకు నష్ట పరిహారం కట్టించి ఇవ్వరని అడుగుతున్నాను. (మైక్ కట్ చేయబడింది). మీరు నేను మాట్లాడుతుంటే మైక్ కట్ చేస్తే ఎట్లా ?

(అంతరాయం)

(కొంత మంది తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు వెళ్ల ' ధాన్యాన్ని కొనుగోలు చేయాలి' 'రైతులను కాపాడండి' 'రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాలి, నశించాలి' ' ధాన్యం రవాణాపై ఆంక్షలను ఎత్తి వేయాలి – ఎత్తివేయాలి' రంగుమారిన ధాన్యం కొనుగోలు చేయాలి' అంటూ పలు మార్లు నినాదాలు చేశారు)

(అంతరాయం)

(తెలుగుదేశం సభ్యులు తమ తమ స్థానాలకు వెళ్లి కూర్చొన్నారు )

మిస్టర్ స్పీకర్ : (శ్రీ ఎమ్. నర్సింహులు గార్ని ఉద్దేశించి) మీరు ఒకసారి రండి. నేను చెపుతాను. రండి.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, మొదటి సారిగా నేను మీకు అప్పీల్ చేస్తున్నాను. As Speaker మంత్రి గారు ఈ సబ్జక్ట్ కాకుండా అన్ని విషయాలు మాట్లాడారు. సభ్యులందరూ కూడా మాట్లాడారు. నేను 22 రోజుల పాటు 'రైతు పోరుబాట' కార్యక్రమాన్ని నిర్వహించి అన్ని జిల్లాలు తిరిగాను. వాస్తవాలు తెలుసుకొని వచ్చాను. నేను ఎవరిపైనా వ్యక్తిగతంగా మాట్లాడ లేదు. ఎవర్ని తిట్టలేదు. నేను మాట్లాడుతుంటే, ఠకా మని మైక్ కట్ చేస్తే what is the message that we are giving? నాకు గానీ, ప్రజలకు గానీ మీకు ఇష్టం లేకపోతే చెప్పండి. సభాపతిగా మీరు చెప్పండి.

ఉ.10.20

మీకు ఇంత టైం అంటే కేవలం రెండు నిమిషాలు కేటాయించాను మాట్లాడండి అంటే నేను ఫాలో అవుతాను. అధ్యక్షా, ఈ హౌస్‌లో కొన్ని సాంప్రదాయాలున్నాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో పార్టీలకు ఎన్నికలలో వచ్చిన నంబర్లను బట్టి అధికార పక్షం, ప్రతిపక్షం ఏర్పడతాయి. ప్రధాన ప్రతిపక్షానికి కొన్ని బాధ్యతలుంటాయి. అట్లాగే ప్రజలు తమ గురించి ఏం మాట్లాడతారో అని మా మీద ఎన్నో ఆశలు పెట్టుకొని వుంటారు. మేము వారి ఆశలకు అనుగుణంగా ఈ సభలో నడుచుకోవాల్సి వుంటుంది. మీరు మాకు మైకే ఇవ్వలేదనుకోండి. మేమేమి మాట్లాడగలం? ఇక ప్రజా సమస్యలను మేం సభ దృష్టికి ఎలా తీసుకురాగలం? దానిపై మీరే సమా ధానం చెప్పాలి. మీరు తప్పు చేశారు, లేదా ఔటాఫ్ ది వే వెళ్లారు, లేదా అందరి కంటే మీకు ఎక్కువ సమయం ఇచ్చాను అందువల్ల మైక్ కట్ చేశాను అని ఫలానా కారణం చూపించండి సరిదిద్దుకుంటాము.

MR.SPEAKER: Chandrababu Naidu Garu, question has been raised by Jaya Prakash Narayan garu. He himself has raised a lot of supplementaries. Subsequently, I have given opportunity to Sri Narendra Kumar garu from your party twice. He has also raised some supplementaries. The other party Floor Leaders also have talked on this subject. The Minister had also replied in detail. After all these happened, you wanted to speak. I have given you an opportunity to

speak చాలా సేపటి తరువాత మినిస్టర్ గారు రిప్లై ఇస్తారు ఇక క్లోజ్ చేద్దామండీ అని మిమ్మల్ని పదే పదే చెప్తూనే వున్నాను. Let the Minster reply.... Repeatedly I have been reminding you to please conclude.

(తెలుగుదేశం సభ్యులచే అంతరాయం )

Listen to me first, this question began at 9.05 a.m. I have given opportunity to all the Members because the subject is important. అందుకే అప్పటికే సుదీర్ఘమైన చర్చ జరిగింది కాబట్టి . Let us complete this question and go on with the question hour because this is only second question on the table and we have still seven more questions to complete. Please conclude**.** నేను చెప్పినప్పుడు సభ్యులు సహకరించాలి కదా? అప్పుడే the Chair can only facilitate… Please do not repeatedly say that the Chair is being biased. I would like to assure the Hon'ble Members irrespective of which party you are from, as long as the subject is an important subject which relates to the people of the State, without a doubt the Chair will facilitate even if it is necessary to run the House continuously for Nine hours or Ten hours. The Chair has also facilitated the discussion. We have never gone back on that.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అవును అధ్యక్షా, అది ఇంపార్టెంట్ సబ్జెక్ట్ కాబట్టి మేము మాట్లాడడానికి పట్టుపడుతున్నాము.

MR.SPEAKER: I am not going into the details. సభ్యులందరూ ఆవేదన చెందుతున్నారు కాబట్టి దానిపై శుక్రవారం రోజున షార్ట్ డిస్కషన్ ఏర్పాటు చేసుకుందామని చెప్పినా కూడా ఇంకా దాని మీద డీటెయిల్స్,సప్లిమెంటరీస్ అవసరం లేదని చెప్పాను.

SRI NARA CHANDRABABU NAIDU: You go through that and come back. నాకేమీ అభ్యంతరం లేదు.

MR.SPEAKER: I will go through that. Now, leave it at that.

SRI NARA CHANDRABABU NAIDU: O.K. I am leaving at that for the time being. అధ్యక్షా, రైతు సమస్యల పట్ల ఈ హౌస్ ద్వారా పాజిటివ్‌గా స్పందించి వారిలో ఒక నమ్మకాన్ని కల్పించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉంది. ఈ రోజున ప్రభుత్వం అవి చేశాం, ఇవి చేశామని చెబుతున్నారు. వాస్తవాలు ఒకసారి మీరు చూస్తే ఎరువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. 14ః35ః14 ధరలు 2004లో రు. 275 వుంటే ఇవ్వాళ రు.956. అంటే 367 శాతం పెరుగుదల. 25ః28ః00 రు. 309 వుంటే ఇప్పుడు రు.982 317 శాతం పెరిగింది. 14ః28ః14 అప్పుడు రు. 284 వుంటే ఇప్పుడు రు.903 అంటే 317 శాతం పెరిగింది. 10ః26ః26 రు. 274 నుండి రు.840కి పెరిగింది అంటే 306 శాతం

పెరిగింది. 20ః20ః13 రు. 277 నుండి రు.777కు అంటే 271 శాతం పెరిగింది. పొటాష్ రు. 231 నుంచి రు.594కు అంటే 257 శాతం పెరిగింది.16ః20ః13 రు. 285 నుండి రు.785కు అంటే 284 శాతంపెరిగింది. 15ః15ః15 రు.266 నుండి రు. రు. 667కు అంటే 251 శాతం పెరిగింది. 12ః32ః16 రు. 320 నుండి రు.785కు అంటే 245 శాతం పెరిగింది. డిఎపి 50 కేజీల బస్తా రు. 425 నుంచి రు.956కు అంటే 225 శాతం పెరిగింది. యూరియా పెంచం పెంచమంటూనే రు. 221 నుంచి రు.282కి పెంచారు. రేపో ఎల్లుండో మళ్లీ పెంచే పరిస్థితి వుంది. ఇక పెట్రోల్ రు. 37.94 నుంచి రు.73.09కి, డీజిల్ రు.24.49 నుంచి రు.45.08కి, గ్యాస్‌ను రు. 285 నుంచి రు.394కు పెరిగింది. ఇవన్నీ రైతులకు అవసరమయ్యేవి, రైతులు వుపయోగించేవి. అట్లాగే కూలీ రేట్లు కూడా పెరిగిపోయాయి. అవన్నీ విపరీతంగా పెరిగిపోయి రైతుల బతుకులు చితికిపోతుంటే రైతుల సమస్యల మీద మమ్మల్ని మాట్లాడకుండా మీరు మా మీద కొన్ని ఇన్‌స్ట్రక్షన్స్ పెట్టి రైతులను మరింత చితక్కొట్టడం న్యాయమా? మీకు చేతనైతే సహాయం చేయండి. సహాయం చేయకపోతే అతని కర్మాన అతన్ని వదిలేస్తే బాధ లేదు కాని వినియోగదార్ల పేరుతో మళ్లీ ఎక్స్‌పోర్ట్ చేయకుండా కేంద్రం చేసింది. మీరు ఇవన్నీ చేసినందుకు ఇవ్వాళ రైతు ఏమయ్యాడు? మీరేమో ఇవన్నీ పెట్టినందుకు ఒక పక్క మరింతంగా చితికిపోయి అప్పులపాలైపోయి ఆత్మహత్యలు జరుగుతున్నాయి. ఇంకోపక్క రైతుల సమస్యల పట్ల చర్చించడానికి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. పోనీ టైం కన్‌స్ట్రెయింట్ వుంటే రేపు ఉదయం అయినా పెట్టండి. వారి సమస్యల విషయంలో మనం చాలా చర్చించాల్సిన అవసరముంది. ఇది మేజర్ ఇస్యూ. మేం కూడా సహకరిస్తాం. వుయ్‌విల్ స్టార్టిట్ ఔట్. అంతే కాని లీజర్‌గా చర్చిద్దామంటే రైతులు కూడా ఆలోచించే పరిస్థితిలో వున్నారు. ఇది కరెక్ట్ కాదు. మంత్రి గారు చట్టవ్యతిరేకంగా చేయడం కరెక్ట్ కాదు. రైతుల దగ్గరున్న ధాన్యాన్ని కొనుగోలు చేసే విషయంలో మీరు క్లియర్‌గా రండి. దానికి ఒక పాలసీ చెప్పండి. గతంలో మేమున్నప్పుడు చేసిన ఒక ఉదాహరణ చెబుతాను. ఇదే మాదిరిగా పత్తి ధరల విషయంలో నాలుగు శాతం ఎగ్జెంప్షన్ ఇచ్చి సిసిఐకి కొనమని చెప్పాం. మేరేమో ఇప్పుడు డ్వాక్రా సంఘాల ద్వారా అంటున్నారు. అప్పుడు మేం 500 సెంటర్లు పెట్టి ఎమ్ఎస్‌పి ఇప్పించాం. మార్క్‌ఫెడ్ ద్వారా, సివిల్ సప్లైస్ కార్పోరేషన్ ద్వారా జాయింట్ కలెక్టర్లనుపెట్టి కొనిపించాం. కావాలంటే మీ దగ్గర రికార్డులుంటాయి చూసుకోవచ్చు. ఇవ్వాళ మీరు రైతులను ఆదుకోవడానికి ముందుకు రాకుండా సమర్థించుకోవడానికి ముందుకొస్తున్నారు. అది కరెక్ట్ కాదు. దానిపై సమాధానం చెప్పాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ డి.శ్రీధర్ బాబుః అధ్యక్షా, ప్రధానంగా తమరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. రైతులకు సమస్యలు వుండవని కాదు. నిత్యం ఏవో సమస్యలు రైతులను వేధిస్తూనే వుంటాయి. ఆ సమస్యల పట్ల,వాటి పరిష్కారం పట్ల అందరూ పాలుపంచుకోవాలన్న ఉద్దేశంతోనే నేను సభ్యులందరూ లేవనెత్తిన అంశాల పట్ల సమాధానమిచ్చాను. దానికి గౌరవ ప్రతిపక్షనాయకులు మంత్రి గారు సుదీర్ఘమైన ఉపన్యాసమిచ్చారని మాట్లాడుతుంటే నేనేం చెప్పాలి? జయప్రకాష్ నారాయణ గారు 19 నిమిషాలు

మాట్లాడారు. వారికి సమాధానమివ్వడానికి నేను 15 నిమిషాలు మాట్లాడాను. ఈ రోజు ఉదయం 9.05 నుంచి పదిన్నర వరకు ఎవరు మాట్లాడారో గౌరవ సభ్యులు తెలుసుకోవాల్సిన అవసరమున్నది. గౌరవ ప్రతిపక్ష నాయకులు రైతు పోరుబాటలో ఏ విషయాలు తెలుసుకున్నారో వాటిని పరిష్కరించడానికి ఈ ప్రభుత్వం నుంచి ఏమి ఆశిస్తున్నారో, ఏ సూచనలు అందచేస్తారో అని మేము సిద్ధంగా వున్నాము. ఎందుకంటే We are broad-minded. We are very open-hearted. గౌరవ ప్రతిపక్ష నాయకులు చట్ట వుల్లంఘన అంటున్నారు. 1993 లో వారు ఎన్‌డిఎ గవర్నమెంటు అధికారంలో వున్నప్పుడు సెక్రటరీగా వున్న ఆయన అప్పటి కేంద్ర ప్రభుత్వాన్ని కోరినా వారు రిలాక్సేషన్ ఇవ్వలేదు. ఈ విషయాన్ని గౌరవ ప్రతిపక్షనాయకులకు తెలియజేస్తున్నాను.

ఉ.10.30

వారు కూడా కన్స్యూమర్సు గురించి చేశారు. తే.12.6.1997లో ఒక జి. ఒ. ఇచ్చారు "The Collectors are informed by the Government to review the movement of Paddy by farmers from Andhra Pradesh to other States from time to time, keeping in view, the price situation of rice in Andhra Pradesh" అని జిఒ. ఇచ్చారు. బాధ్యతతో కూడుకున్న అంశం కాబట్టి కన్స్యూమర్స్ కూడా మన రాష్ట్రానికి చెందిన వారే కాబట్టి ఆ రోజు ఆ విధంగా ఇచ్చారని అనుకుందాము. 2010లో ఒక ఆర్డర్ ఇచ్చారు. దాని తరువాత ఏ విధమైన ఆర్డర్ ఇవ్వలేదు. చట్ట విరుద్ధంగా ఏ కార్యక్రమం చేయలేదని జెపిగారికి చెబుతున్నాను. రైస్ మిల్లర్స్ అందరినీ, ట్రేడర్స్ అందరినీ అనడం లేదు. కొంతమంది రైస్ మిల్లర్స్‌ను, కొంతమంది ట్రేడర్స్ మాత్రమే అంటున్నాము. వారు రైతు ముసుగులో ఎప్పుడైనా ఎక్స్‌పోర్ట్ చేస్తుంటే ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వవలసిన ప్రధానమైన బాధ్యత ఉంది. బాధ్యతతో కూడుకున్నది కాబట్టి మాట్లాడడం జరిగింది. నేరుగా 2010 అంశాన్ని కూడా మీ దృష్టికి తెస్తున్నాను. రైతుకు సంబంధించిన పాడీ మూమెంట్ గురించి రెస్ట్రిక్షన్సు లేవు. జెపిగారు నేషనల్ శాంపుల్ సర్వే గురించి చెప్పారు. నేషనల్ శాంపుల్ సర్వే ప్రకారం ఇచ్చిన ధరల పట్టిక చెబుతాను. బెంగుళూరులో బియ్యం హోల్‌సేల్ ధర క్వింటాల్‌కు రూ.3100 అంటే రిటైల్ ధర కే.జి.కి రూ.33లకు కొనాలి. క్వింటాల్ బియ్యం ధర భువనేశ్వర్‌లో రూ.2800 నుండి రూ.3000 వరకు, చెన్నైలో రూ.3000 నుండి రూ.3200 వరకు, ముంబైలో రూ.3300 నుండి రూ.3400 వరకు, ఆంధ్రప్రదేశ్‌లో రూ.2200 నుండి రూ.2500 వరకు ఉంది. కన్స్యూమర్‌కు మన దగ్గర కేజి బియ్యం రూ.24ల వరకు అందుబాటులో ఉంచే ప్రయత్నం చేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః మీరు ఇవ్వాలని అనుకుంటే సబ్సిడీ ఇవ్వండి. మీరు కొనండి. At the cost of farmer కాదు. రైతును చితక్కొట్టి మేము రూ.2200 కేటాయించామని అంటే దానిని బట్టి అర్థమవుతుంది. ఖర్చులు తగ్గలేదు, కొనేది తగ్గిపోయింది. రైతు సఫర్ అవుతున్నాడని ఆయన

గొప్పగా చెబుతున్నారు. ఇదెక్కడి న్యాయం అధ్యక్షా? ట్యాక్సు వసూలు చేస్తున్నారు. రైతుకు సబ్సిడీ ఇవ్వండి. కొని క్రాస్ సబ్సిడీ ఇవ్వండి. అట్లా చేయకుండా ఇప్పుడు ఈ విధంగా మాట్లాడేందుకు మీకు హక్కు లేదు. రైతును దెబ్బతీయడం కాదు. మీ సమాధానంలో కాన్ఫ్లిక్ట్స్ ఉన్నాయి. మీ సమాధానం వినియోగదారుడి కోసం రైతులను బలి చేస్తున్నామని చెప్పడం చాలా దారుణం . ఈ రోజు రైతులు చితికి పోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కొంతమంది రైతులు అప్పులపాలవుతున్నారనే విషయాన్ని కూడా గుర్తు పెట్టుకోవాలి.

శ్రీ డి. శ్రీధర్‌బాబుః అధ్యక్షా, వినియోగదారుడి కోసం రైతును ఇబ్బంది పెడుతున్నామని చెప్పలేదు. రైతు ప్రయోజనాల కోసం ముందుకు పోతున్నామని చెబుతున్నాము. I want to set right the records. అగ్రికల్చర్ ప్రొడక్ట్స్ మీద చట్టం ఎప్పుడు చేశారో సభ్యులందరికీ తెలుసు. అది ఇప్పుడు వ్యాట్ అనవచ్చు. ఉల్లిపాయల గురించి గౌరవ సభ్యులు చెప్పారు. ధరలు పెరుగుతుంటే ఇంటర్‌వెన్షన్ ఎలా చేయాలని ఒక కార్యాచరణ మీద మార్కెటింగ్ అంశం . వీలైనంత వరకు ఇంటర్‌వెన్షన్ చేస్తున్నాము. ధర స్టెబిలైజ్ చేసే కార్యక్రమం చేస్తున్నాము. క్రాప్ హాలిడే విషయంలో మోహన్‌కందాగారు ఇచ్చిన రికమండేషన్సుతో రైతులకు ఉపయోగపడే విధంగా చేస్తున్నాము. వ్యవసాయ డిమాండు మీద చర్చకు రండి. డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారి హయాంలో ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లారో చెప్పడం జరిగింది. ఎక్కడా చట్టం ఉల్లంఘించ లేదు. Because I want to set right the records 2010 సంవత్సరంలో ఇచ్చిన ఆర్డర్ ప్రకారం ధరల స్టెబిలిటీ కోసం తీసుకున్న నిర్ణయం అది. రైతు ముసుగులో ఎవరైనా తప్పు చేస్తే డిపార్ట్‌మెంట్ పరంగా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. రైతుకు ప్రోత్సాహం కలుగచేసే కార్యక్రమం ఎలా చేయాలో చెప్పండి. ఉమా మహేశ్వర రావుగారు, నరేంద్ర గారు రైతులకు సంబంధించిన చాలా విషయాలు చెప్పారు. ప్యాడీ విషయంలో ఆంక్షలు పెట్టిన ఆర్డర్ లేదు. ఇన్‌ఫార్మల్ ఆర్డర్ కూడా లేదు. రైతు ఎవరైనా పోతుంటే మా దృష్టికి వస్తే ఒక రైస్ మిల్లర్ అయినా, ట్రేడర్ అయినా మొత్తం ప్యాడీ తను రైతు దగ్గర సేకరించి అతనికి ట్యాక్సు కట్టకుండా కొంతమంది చేసే కార్యక్రమం . డిపార్ట్‌మెంట్ పరంగా ఉన్న నిబంధనలను ఉపయోగించుకొని రైతును ఆపి కేసు పెట్టలేదు. మేము చేసే కార్యచరణ గురించి స్పష్టంగా చెప్పడం జరిగింది. ఇన్‌పుట్ కాస్ట్ సబ్సిడీ పెరిగాయని అన్నారు. అది ఎంతవరకు తీసుకున్నారో చెప్పవలసిన బాధ్యత ఉందా, లేదా? దయాకర్‌రావుగారు ఏమి మాట్లాడారని అంటారు. రైతును గట్టెక్కించే భాగంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలే కాకుండా ఇంకా మెరుగైన విధంగా మేము చేస్తున్నాము. మేము చేసిన కార్యక్రమాలు ఇంకెవరూ చేయలేదు. మేము చేస్తామనే నమ్మకం, ధైర్యం ఉంది. రైతుకు అదే విధమైన నమ్మకం ఉంది, మేము చేస్తాము, చేసి తీరుతామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి (ముఖ్యమంత్రి)ః పదే పదే అపోజిషన్ నాయకులు ట్యాక్స్ వేశారని అన్నారు. ఈ ట్యాక్స్ మొదటి నుండి ఉంది. కొత్తగా ఇంపోజ్ చేసింది కాదు. అన్ని ప్రాడక్ట్స్ పైన నాలుగు శాతం నుండి ఐదు శాతం శ్లాబ్ పెంచామని, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సలహా మేరకు పెంచడం జరిగింది. అది ఒక శాతం ట్యాక్సు దానితోపాటు తీసుకుంది తప్ప మనం వేసింది లేదు. గత 30 సంవత్సరాల నుండి ట్యాక్సేషన్ వచ్చినప్పటి నుండి ప్యాడీపై ఏ ట్యాక్సు ఉందో అదే కొనసాగించడం జరుగుతుంది.

దేశం నుండి రైస్ ఎక్స్‌పోర్ట్స్ 25 లక్షల మెట్రిక్ టన్నులు జరిగితే, మన రాష్ట్రం నుండి ఇప్పటి వరకు 18 లక్షల మెట్రిక్ టన్నులు ఎక్స్‌పోర్ట్ చేయడం జరిగింది. ఇంకా జరుగుతూ ఉంది. ఇది కేవలం మన రాష్ట్ర ఎమ్‌పిలు, అపోజిషన్ వారు కేంద్రం పైన చేసిన ఒత్తిడి మేరకు ఎక్స్‌పోర్ట్సు అలౌ చేయడం జరిగింది. జెపిగారు మాట్లాడుతూ ఎక్స్‌పోర్ట్స్ అప్పుడుప్పుడు ఆపుతున్నారని, అప్పుడప్పుడు అలౌ చేస్తున్నారని అన్నారు. దేశంలో ధరలు స్టెబిలైజ్డ్‌గా ఉండడం కోసం, వినియోగదారుడికి తక్కువ ధరకు అందాలనే ఉద్దేశ్యముతో ఎక్కువ ప్రొడక్షన్ ఉన్నప్పుడు ఎక్స్‌పోర్ట్స్ అలౌ చేస్తున్నారు, ప్రొడక్షన్ తక్కువ ఉన్నప్పుడు ఎక్స్‌పోర్ట్స్ అలా చేయడం లేదు. మన రాష్ట్రంలో 1993లో ఒక ఆర్డర్ వచ్చింది.

ఉ.10.40

అధ్యక్షా ఫ్రీ మూవ్‌మెంట్ ఇవ్వమని 1993 సంవత్సరంలో ఆర్డర్ వచ్చింది. 2000 సంవత్సరం వరకూ తెలుగుదేశం ప్రభుత్వం ఇటువంటి అంక్షలు అప్పుడప్పుడూ పెట్టి తీసి వేసింది. వారికి దురుద్దేశం ఉందని నేను అనడంలేదు. వినియోగదారులకు తక్కువ ధరకు లభించాలని ఆ విధంగా చేయడం జరిగింది. మనం, మీరు అందరూ అనుకుంటే దానిని తీసివేద్దాము. ప్రజలకు ఏ విధమైన ఇబ్బంది ఉండదు. ఈ హౌస్‌లో రైస్ ప్రైస్ పెరిగిందని వినియోగదారులు మాట్లాడకూడదు. మేము ఎత్తివేస్తాము. ఫ్రీ మూవ్‌మెంట్ ఇచ్చేద్దాము. నాకు ఎటువంటి అభ్యంతరం లేదు. స్పెషల్లీ, ఇప్పుడే మంత్రి గారు 1997 ఆర్డర్‌ను చదివి వినిపించారు. వారు బ్లాక్‌మార్కెటింగ్ చేయడానికి ప్రయత్నించారా లేదంటే వాళ్ల పార్టీ వారికి డబ్బు సంపాదించుకోడానికి ఏమైనా రిస్ట్రిక్షన్స్ పెట్టారా? కేవలం రేట్లు పెరిగాయి, వినియోగదారులకు తక్కువ ధరకి దొరకాలని చేసి ఉండొచ్చు. మనం పర్మిట్స్ ఇవ్వడం లేదు. ఇంటర్ స్టేట్ పర్మిట్స్ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వదు. వారు తీసుకొని వెళ్దామంటే వెళ్లమనండి. That is one aspect. It is free movement. Let them go. That is what you want.

అధ్యక్షా, అప్రాక్సిమేట్‌గా మన రాష్ట్రంలో బి.పి.టి రకం 24-26 రూపాయలుండేది. కర్ణాటకలో ముప్పై రూపాయల పైన ఉంది. ఇక్కడ రూ.1200/- రైతుకు రావడం జరుగుతోంది. ఈ ప్రొడక్షన్ ఎక్కువ కన్జ్యూమ్ చేస్తే, తక్కువ ప్రొడక్షన్ ఉండే బియ్యం కాబట్టి టక్కున 40-50 రూపాయలు పెరిగే

ఆస్కారం ఉంది కాబట్టి ప్రైస్ కంట్రోల్‌ను అప్పుడప్పుడూ చేయడం జరుగుతోంది. మీరందరూ కోరుకుంటే ఫ్రీ మూవ్‌మెంట్ ఇవ్వడానికి ఈ ప్రభుత్వం వెనకాడదు. రైతుల గురించి చంద్రబాబు నాయుడు గారు ఈ హౌస్‌లో అర్థవంతమైన చర్చ జరిగేలాగా చేసి వాళ్లకు మేలు జరిగే విధంగా చేసినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. ఆ విధంగా అపోజిషన్ పార్టీ ఉంది కాబట్టి వాళ్లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రెండు, మూడు అంశాలను నేను స్పష్టంగా తెలియజేయాలి. 95 లక్షల మంది రైతులకు వడ్డీ లేని రుణాలిస్తున్నామంటే ఎందుకు ఇస్తున్నాము? వారికి ఇన్‌పుట్ పెరిగింది కాబట్టి, వారి ఖర్చులను తగ్గించడానికి, వెయ్యి రూపాయల పైన ఖర్చు అవుతున్నా కూడా ప్రభుత్వం వెనుకాడకుండా వారికి ఇవ్వడం జరుగుతోంది. ఇంకొక పక్క లే బర్ కాస్ట్ పెరిగింది కాబట్టి ఫార్మ్ మెకనైజేషన్ కింద, వచ్చే మూడు సంవత్సరాలలో ఈ సంవత్సరంతోపాటు రూ.2500 కోట్లు ఖర్చు పెట్టి దగ్గర దగ్గర యాభై శాతం సబ్సిడీని రైతులకు ఇస్తున్నాము. ఉచిత కరెంట్ ఇవ్వడం ప్రధానమైన కారణం. రైతుకు ఇన్‌పుట్ సబ్సిడీ కాస్ట్ పెరిగింది కాబట్టి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డెట్స్ వేవ్ చేసింది. ఇక్కడ నుండి ప్రోత్సాహం ఇవ్వడం జరిగింది. ఇవన్నీ కూడా రైతులకు మేలు చేయాలనే ఉద్దేశ్యం తప్ప మరొకటి కాదు. మీరు అధికారంలో ఉన్నప్పుడు ఇన్‌పుట్ సబ్సిడీ ఎంత ఉందో ఒకసారి ఆలోచించుకోండి. అయిదు సంవత్సరాలలో కేవలం డబ్బై రూపాయలుంది. అంటే పదిహేను శాతం మాత్రమే ఉంది. ఈ అయిదు సంవత్సరాలలో 85 శాతం పెంచాము. బోనస్ కూడా ఇవ్వాలని ఒత్తిడి చేయడం జరిగింది. వారి సహకారం తీసుకొని బోనస్ ఇచ్చే విధంగా ప్రయత్నం చేయడం జరుగుతోంది. రైతు గురించి, రైతుకు సంబంధించిన అంశాల గురించి, వారికి మేలు చేయడంలో ఖచ్చితంగా ఈ ప్రభుత్వం అందరి కంటే ముందు ఉందని తెలియజేస్తున్నాను. ఇది మా కమిట్‌మెంట్. ఇది రైతు ప్రభుత్వం. రైతుకు మేలు చేయడానికి ఉన్న ప్రభుత్వం. ఎవరికీ ఎటువంటి నష్టం జరగకుండా ఉండడానికి ప్రయత్నం చేస్తున్నాను. అపోజిషన్‌లో ఉన్నప్పుడు వారు రోజుకొక మాట మాట్లాడవచ్చు. రైతుకు నష్టం వస్తుంది, మీరు, ఎక్స్‌పోర్ట్ ఆర్డర్ ఇవ్వండని మాట్లాడవచ్చు. రేటు పెరిగినప్పుడు రేటు పెరుగుతుంది, గవర్నమెంట్ ఏమి చేస్తోంది, నిద్ర పోతుందా అని మాట్లాడవచ్చు. మేము ఆ విధంగా మాట్లాడడానికి లేదు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఇద్దరినీ బ్యాలెన్స్ చేసుకొని ముందుకు తీసుకెళ్లవలసిన అవసరం ఉంది కాబట్టి మనం ఎక్కువ ప్రైస్ ఏమైనా ఇవ్వగలుగుతామా అని ఆలోచించి, మనమే కొనుగోలు చేయాలని నిర్ణయం తీసుకుంటాము. మన రాష్ట్రంలో ప్యాడీని, బియ్యాన్ని అమ్ముకునే విధంగా, ఎక్కువ రేటుకి మనమే కొనుగోలు చేస్తే ఎలా ఉంటుందో ఆలోచిస్తున్నాము. దీనికి కొంచెం సమయం పడుతుంది. రైతుల పట్ల, రైతు సంక్షేమం పట్ల, రైతులకు మేలు చేయాలని ఈ ప్రభుత్వం ఖర్చు చేస్తున్నట్లు దేశంలో ఎవరూ ఇంత ఖర్చు పెట్టడం లేదు. ఏ ప్రభుత్వం కూడా మునుపెన్నడూ ఈ విధంగా ఆలోచించడం లేదు. వారు రైతు చైతన్య యాత్రలు రాజకీయ లబ్ధి కోసం చేసి ఉండొచ్చు. రైతుకు వాస్తవంగా మేలు జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అని, వారికి మేలు చేయాలనే ఉద్దేశ్యం కేవలం కాంగ్రెస్ పార్టీకే ఉందని స్పష్టంగా తెలియజేస్తున్నాను.

శ్రీ ఎస్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు, కేంద్రప్రభుత్వం చెప్పింది కాబట్టి నాలుగు శాతం నుండి అయిదు శాతానికి పెంచామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించమని మిమ్మల్ని అడిగింది. మీరు తగ్గించలేదు. తమిళనాడు, వెస్ట్ బెంగాల్ రాష్ట్రాలలో తగ్గించారు. మీరు మాత్రం తగ్గించ లేదు. ఆదాయం పెంచుకోవడానికి ఏమేమి చేయాలో అవన్నీ చేస్తున్నారు. వ్యాట్‌ను కూడా ఆ విధంగా పెంచారు. ఎక్స్‌పోర్ట్స్ గురించి మాట్లాడారు. మా ఆవేదన, ఆరోపణ ఒక్కటే. రైతు వ్యతిరేక ఎక్స్‌పోర్ట్స్, ఇంపోర్ట్స్ ఈ దేశంలో చేస్తున్నారు. అందువల్ల రైతు చితికిపోతున్నాడు. ఎప్పుడైతే ధర తక్కువ ఉంటుందో అప్పుడు ఎక్స్‌పోర్ట్ చేయాలి. ధర ఎక్కువ ఉన్నప్పుడు చేస్తున్నారు. రైట్ టైమ్‌లో చేయకుండా, ఒక స్టెబిలిటీ లేకుండా ఇష్టానుసారం చేసి మధ్యదాళారీలకు, ఇండస్ట్రీస్‌కి లాభం వచ్చేటట్లు చేస్తున్నారు. రైతు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని చేయలేదు. అంతకు మునుపు కూడా అన్ని రాష్ట్రాలలో రెస్ట్రిక్షన్స్ పెట్టుకోవడం వంటివి ఉన్నప్పుడు, 2000 సంవత్సరంలో ఎన్.డి.ఏ వచ్చిన తరువాత నేషనల్ పాలసీని తీసుకొని ఫ్రీ మూవ్‌మెంట్‌ని allow చేశారు. అక్కడ నుండి మీరు కొత్తగా జీఓ తీసుకొచ్చారు. అది తప్పని అంటున్నాము. అందుకని ఇన్‌ఫార్మల్ ఆర్డర్ అన్నారు. మీరు అన్ని ధరలూ తగ్గించారా? ఎసెన్షియల్ కమాడిటీస్ ఉన్నాయి, వాటి ధరలు తగ్గించారా? మిగిలిన ప్రాడక్ట్స్ ధరలను తగ్గించారా? తగ్గించ లేదు. రైతు పండించే పంట ధరలను తగ్గించడానికి మీకు ఏ అధికారం ఉంది? మనం కొందాము. మీరు ట్యాక్సులు విపరీతంగా వేశారు. ట్యాక్సేషన్ నాలుగు రెట్లు పెరిగింది. మార్కెట్ ప్రైస్ ప్రకారం కొనండి మీరు. ఆ విధంగా కొని కన్జ్యూమర్‌కి ఇవ్వండి. ఎవరూ ఈ హౌస్‌లో రెయిజ్ చేయకూడదని అంటున్నారు. ఇదెక్కడి న్యాయం? ఎవరూ అడగొద్దా? ఒక్క నిమిషం కూడా అది ఉండడానికి వీలు లేదు. తక్షణమే అనౌన్స్ చేయమని ముఖ్యమంత్రి గారిని డిమాండ్ చేస్తున్నాను. కావాలంటే ప్రొక్యూర్ చేయమనండి. క్రాప్ సబ్సిడీ ఇవ్వండి. అది వినియోగదారుడికి పెట్టండి. అది న్యాయం. రైతుకు అన్యాయం జరగడానికి వీలు లేదు. వారు ఇంకొక మాట అన్నారు. మేమేమి ఇంటర్‌ఫియర్ కామని అన్నారు.

ఉ.10.50

మేమేమీ జోక్యం చేసుకోం, వారిని తీసుకుపొమ్మని చెబుతున్నారు. చెక్‌పోస్టుల దగ్గరకు వెళితే వెంటనే వారిని అరెస్ట్ చేస్తారు. ఈ మాదిరిగా ముఖ్యమంత్రి మాట్లాడడం కరెక్ట్ కాదు. అందుకు మన రాష్ట్రం నుంచి ఎగుమతి చేసేటప్పుడు ఫ్రీ చేసిన తరవాత ప్రొసీజర్ ఫాలో అవుతారు. ఫ్రీ ట్రేడ్ జరుగుతుంది ప్రొసీజర్ ప్రకారం జరుగుతుంది. ఆ విధంగా ఫాలో అవుతారు తప్ప మీ ప్రమేయం ఏమీ ఉండదు. నార్మల్‌గా ఏమి జరుగుతుందో అదే జరుగుతుంది కాబట్టి ఆ విధంగా చేయించండి. ఇప్పటికే బిపిటి ధాన్యానికి అన్యాయం జరుగుతున్నది. బాస్మతి రైస్ ఎక్స్‌పోర్ట్‌కు చాలాసార్లు అనుమతిచ్చారు.

ఇంకొక పక్క హర్యానా రాష్ట్రం నుంచి మన బిపిటి ధాన్యానికన్నా తక్కువ రకానికి మన బిపిటిలతో సమానం చేసి ఎగుమతికి అనుమతిచ్చారు. కానీ మన రాష్ట్రంలో ఇచ్చే పరిస్థితి లేదు. ఇవన్నీ మీరు గుర్తు పెట్టుకోవాలి. మీరు ధరల నియంత్రణ చేయలేమంటే కరెక్ట్ కాదు. అవసరమైతే బిపిటిని బాగా ప్రమోట్ చేయండి. రైతుకు ఇన్సెంటివ్స్ ఇవ్వండి. మార్కెట్‌లో రేట్లు కంట్రోల్ అవుతాయి. ముఖ్యమంత్రి గారు ఉచిత విద్యుత్ ఇచ్చామంటూ చెబుతున్నారు. మీరు చెప్పిన దాని కన్నా రెండు గంటలు ఆదా చేసుకొని రూ.1500 కోట్ల ఆదా చేసుకుంటున్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రైతులకు రూ.400 కోట్ల చెల్లిస్తే ఇపుడు మీరు ఉచిత విద్యుత్ పేరుతో రూ.1100 కోట్ల ఆదా చేసుకుంటున్నారు. విద్యుత్ సరఫరా కూడా కుప్పకూలే పరిస్థితి వచ్చింది. పరిశ్రమలన్నీ మూసివేసి పరిశ్రమ వర్గాలు మీకే అల్టిమేటం ఇచ్చారు. మేం పరిశ్రమలను నడపలేమని అన్నీ మూసివేస్తున్నామని మీకు పరిశ్రమ వర్గాలు అల్టిమేటం ఇచ్చాయి. ఆ విషయాలన్నీ మీరు గుర్తుపెట్టుకోవాలి.

మెకనైజేషన్‌ను, వడ్డీ లేని రుణాలను మేం కూడా స్వాగతిస్తున్నాం. మీరు పావలా వడ్డీ పేరుతో రూ.3000 కోట్లు ఇవ్వాల్సి ఉంటే కేవలం అందులో 10శాతమైన రూ.300 కోట్లు కూడా ఇవ్వవలేదు. ఆ విధంగా మీరు ఇంట్రస్ట్ ఫ్రీ లోన్‌ను ఫార్స్‌గా తయారుచేశారు తప్ప రైతులకు చేరే పరిస్థితి లేదు. రుణ మాఫీ కింద అప్పుడు మీరు బడ్జెట్‌లో కేటాయింపు కూడా చేయలేదు, చేయకపోతే ఇఅండ్‌పిఏ తరపున మేమందరం గొడవ చేశాం. ఢిల్లీలో కూడా పోరాడాం. మేమే కాదు, అప్పటి మీ ముఖ్యమంత్రి కూడా చెప్పారు. మీరే ఆలోచించుకోండి. రుణ మాఫీ వద్దు, అవసరమైతే ఎకరాకు రూ.5000/- ఇద్దామని ఆ రోజు మీ ముఖ్యమంత్రి చెప్పారు. ఆ విషయం మరచిపోయారు మీరు. రుణ మాఫీకి మేం సపోర్ట్ చేస్తే మీరు అపోజ్ చేశారు. మేం అప్పులను పూర్తిగా రద్దు చేసి రైతులను కాపాడాలని, రుణ మాఫీ చేయాలని మేం జాతీయ స్థాయిలో పోరాడాం కాబట్టే రుణ మాఫీ చేశారు. అలా రైతులకు మా పోరాటం ఉపయోగపడింది తప్ప ఈ ప్రభుత్వం ఆరోజు రుణ మాఫీని వ్యతిరేకించింది. రైతుకు రుణ మాఫీ లాభం లేదు, రుణ మాఫీ కల్పించాల్సిన అవసరం లేదు, కేవలం ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తామని మీరు మాట్లాడారు. నేను మిమ్మల్ని కోరేదొకటే. రైతుల గురించి చర్చించవలసిన విషయాలు చాలా ఉన్నాయి. రైతులు చాలా ఇబ్బందులలో ఉన్నారు. కరవు మండలాలను ప్రకటించారు.

MR.SPEAKER: We will discuss on Friday. I have already announced in the House.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, రేపే పెట్టండి. ప్రత్తి, మిరప లాంటి అన్ని పంటలు ఇదే మాదిరిగా ఉన్నాయి. కరవు మండలాలలో ఇంతవరకు సహాయక చర్యలు చేపట్టలేదు. రుణాల

రీషెడ్యూల్ కాలేదు. ఇలాంటి సమస్యలు చాలా ఉన్నాయి. కనీసం వీటిపై చర్చించడానికి రేపు సమయం కేటాయించండి.

MR.SPEAKER: I will ask the Minister to convene a meeting with the Floor Leaders on this.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, మంత్రిగా దగ్గర సమావేశం ఏర్పాటు చేస్తే ఏమవుతుంది? సభలో చర్చించినచో ముఖ్యమంత్రి గారు కూడా ఉంటారు కాబట్టి పాజిటివ్‌గా నిర్ణయం తీసుకుంటే ప్రజలకు, రైతులకు ఉపయోగపడుతుంది. రైతులలో ఆత్మవిశ్వాసం కలిగించాల్సిన బాధ్యత ఈ సభ పైన ఉంది. రైతులు పూర్తిగా ఆత్మవిశ్వాసం కోల్పోయారు. వారిలో ఆత్మస్థైర్యం కలిగించాలి, ఇది యథార్థం కావున దయచేసి అర్థం చేసుకోవాలి. ఈ సభలోనే చర్చించడం కోసం రేపైనా అజెండాలో చేర్చండి.

MR.SPEAKER: We will discuss. I will tell you the time. Please leave it at that.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఇది అత్యంత తీవ్రమైన సమస్య కావడం వల్ల నేను మిమ్మల్ని గట్టిగా కోరుతున్నాను. ఇంత పెద్ద సమస్య వచ్చినప్పుడు మన సభలో చర్చించడానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. మేం ఈ రోజు వాయిదా తీర్మానం ఇవ్వాలనుకున్నాం కానీ ప్రతి రోజూ సమావేశాలు సక్రమంగా జరగడం లేదనే ఉద్దేశంతో నోటీసు కూడా ఇచ్చాం. ఈ అంశంపై చర్చను రేపు పెట్టండి, ప్రభుత్వాన్ని కూడా అడగండి.

MR.SPEAKER: I will talk once with all the Floor Leaders and have a short meeting. If Government is ready, then there will not be any issue. Now, we will leave it at that.

శ్రీ బొత్స సత్యనారాయణ (రవాణా శాఖా మంత్రి)ః అధ్యక్షా, సభలో చాలా మంచి వాతావరణం వచ్చింది. గత 5 రోజులుగా శాసనసభలో రాష్ట్రానికి ఏది కావాలో, ప్రజలకు ఏది కావాలో ఆ అంశం గురించి...............

(అంతరాయం)

ఏ వర్గం ప్రజలు ఇబ్బంది పడుతున్నారో, రైతులు ఇబ్బంది పడుతున్నారో వారి గురించి చర్చ జరగడం చాలా మంచిది. అయితే ఇపుడు ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ రైతుల గురించి, రైతుల శ్రేయస్సు

గురించి మాట్లాడారు.  ఇవాళ రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు చూస్తుంటే 2004కు ముందు తరవాత చూస్తే 2004కు ముందు ఎపుడూ కూడా...............

(అంతరాయం)

నేను విమర్శ చేయడం లేదు.

MR.SPEAKER: Let us not go into that.....

శ్రీ బొత్స సత్యనారాయణః అధ్యక్షా, 200కు మందు ఈ శాసనసభలో ఎపుడు చర్చ జరిగినా కరవు, కరవు నుంచి రైతులకు ఎలా కాపాడాలా అనే విషయాలు చర్చకు వచ్చేవి.  2004 తర్వాత శాసనసభలో జరిగే చర్చ చూస్తుంటే ప్రతి సమావేశంలో కూడా రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఎలా ఇవ్వాలా, వారు పండించిన పంటను ఎలా సేకరించాలా అనే అంశం మీద చర్చ వస్తుంది.  అంటే రాష్ట్రంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల, భగవంతుని కరుణాకటాక్షాల వల్ల రైతులు కరవు నుంచి బయటపడి, వారు పండించిన పంటకు గిట్టుబాటు ధర కావాలి, వారు పండించిన పంటను సేకరించాలని డిమాండ్ రావడం చాలా శుభ పరిణామం. రెండో విషయానికి వస్తే వారు మా పార్టీ వచ్చిన తర్వాతే రైతులకు మేలు చేసిందని చక్కగా చెప్పారు. మనం ఒకసారి ఆలోచన చేసుకుంటే 2004కు ముందు ఈ రాష్ట్రంలో జరిగిన పరిస్థితుల వల్ల...............

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః వదలివేయండి..  Please leave it at that. Minister for Civil Supplies.

శ్రీ డి.శ్రీధర్ బాబుః అధ్యక్షా, పెద్దలు బొత్స సత్యనారాయణ గారు కూడా చెప్పారు.  మంచి వాతావరణం సభలో ఏర్పడింది.  నేను మరొకసారి చెబుతున్నాను, మేమెక్కడా చట్ట ఉల్లంఘన చేయలేదు. ఇన్‌ఫార్మల్ రెస్ట్రిక్షన్స్ గానీ, మధ్యవర్తులు గానీ అక్రమ రవాణా చేయకుండా నిబంధనలు విధించడం జరిగింది. అదే విధంగా ట్రేడర్స్ గానీ రైతుల పేరిట వారు చట్టాన్ని ఉల్లంఘించే ప్రయత్నాలకు రెస్ట్రిక్షన్స్ పెట్టడం జరిగింది.  మా శాఖ ద్వారా ఎటువంటి ఉల్లంఘనలు జరగడం లేదని చెబుతున్నాను.  వారిచ్చే మంచి సూచనలు పరిగణనలోకి తీసుకుంటున్నాం.  సన్న బియ్యం రకాలకు సంబంధించిన విషయంలో ఏవిధంగా మార్కెట్ స్టెబిలైజేషన్ తీసుకొద్దామా అని ఆలోచిస్తూ  పంట విస్తీర్ణం పెంచడం కోసం కూడా ప్రయత్నిస్తున్నాం.  ఎందుకంటే సన్న బియ్యం సాగు ఖరీఫ్‌లో మాత్రం సాగు చేస్తారు, రబీలో సాగు చేయరు.  మన రాష్ట్రంలో 7 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం రకానికి చెందిన వరి ధాన్యం మిగిలిపోయింది.  ఈ రోజు నిర్ణయం తీసుకున్నా రైతుకు మేలు జరగదు.  మన రాష్ట్ర డిమాండ్‌కు సంబంధించి చూస్తే వచ్చే ఖరీఫ్‌లో పంట విస్తీర్ణం పెంచే కార్యక్రమం చేయాలి కాబట్టి మనం సమష్టిగా

ఆలోచించి రైతుల ప్రయోజనాల కాపాడే విధంగా, రైతులకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు చేయాలి కాబట్టి ప్రభుత్వం అదే చేస్తుంది. మా శాఖలో పౌరసరఫరాల కార్పోరేషన్‌కు ముఖ్యమంత్రి గారు ఇప్పటికే ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఏ విధంగా ఇంటర్వెన్షన్ కావాలి, రైతులకు మేలు చేసే విధంగా ఏ విధంగా కార్యక్రమాలు చేయాలని కూడా చెప్పడం జరిగింది. మార్కెట్ జోక్యం గురించి, రైతులకు సంబంధించిన సంక్షేమ విషయాల గురించి వారు సూచించే ప్రతి పాజిటివ్ అంశాన్ని దృష్టిలో పెట్టుకుంటామని చెబుతున్నా కూడా వారు వినకపోతే ఎలా?

(తెలుగు దేశం సభ్యులు శ్రీ మల్లెల లింగారెడ్డిచే అంతరాయం)

అధ్యక్షా, ఈ ప్రశ్నపై ఉదయం గం.9.05ల నుంచి చర్చ ప్రారంభమైంది. నేను మొదటిసారి 17 నిమిషాలు, రెండో సారి నాలుగున్నర నిమిషాలు మాత్రమే మాట్లాడాను. మిగతా సమయమంతా ప్రతిపక్ష నాయకులు మాట్లాడారు. వారు చెప్పే సూచనలు నేను రాసుకుంటూ కూర్చున్నాను. వారిచ్చే మంచి సూచనలు, నిర్మాణాత్మక సూచనలు నోట్ చేసుంకుటూ ఉన్నాను. శాసనసభాధిపతి ఇచ్చిన సమయాన్ని కూడా సరిగ్గా ఉపయోగించుకోకుండా మీరు ఎవరిపైన అయినా మాట్లాడతారు, ఏదైనా మాట్లాడతారు. మేమేమైనా అంటే మీ ఇష్టం, మీ రాజ్యం అంటారు. రైతులకు సంబంధించి ప్రతి అంశం విషయంలో మీరు మాట్లాడుతున్నారు కనుక నేను ఒపికగా వింటూ రాసుకుంటున్నాను. ఒపికగా వింటున్నా మీరు మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ, మా ఇష్టం వచ్చినట్లు చేస్తామంటే ఎలా? ఈ రోజు వారిచ్చే పాజిటివ్ సూచనలు రైతులకు మేలు చేసే కార్యక్రమాలను పరిగణనలోకి తీసుకుంటాం. ఈ రాష్ట్ర ప్రభుత్వం 2004 నుంచి ఈనాటి వరకు ప్రతి అడుగూ రైతు సంక్షేమం గురించే ముందుకు పోతున్న తరుణంలో రాబోయే కాలంలో పది అడుగులు ముందుకు వేస్తూ రైతులను కాపాడే కార్యక్రమాలు చేస్తామని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ.11.00

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి : సార్, రైతులు తీసుకునే రుణాల పైన గతంలో వడ్డీ 14 శాతం నుంచి 12 శాతం ఉంది. ఇప్పుడు దాన్ని వడ్డీ లేని రుణంగా చేయడం జరిగింది. గతంలో పావలా వడ్డీకే రుణాలు ఇచ్చినప్పుడు రైతులు సరైన సమయంలో తిరిగి ఆ రుణాలను చెల్లించలేదు. అప్పుడు రైతులు రుణాలు తిరిగి చెల్లించడానికి 8 నుంచి 9 మాసాల సమయం మాత్రమే ఉంది. ఆ సమయంలో చెల్లిస్తే తప్ప వారికి తిరిగి పావలా వడ్డీకే రుణం వచ్చేది కాదు. అందుకని ఇప్పుడు ఆ సమయాన్ని ఒక సంవత్సరానికి పెంచి సంవత్సరంలోగా వెనక్కు కట్టే వారికి వడ్డీ లేని రుణాలు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగింది. ఇది రైతులకు మేలు చేసే ప్రభుత్వం. 12 శాతం నుంచి 14 శాతం వడ్డీ ఉన్నప్పుడు

వాళ్లు(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుద్దేశించి) ఏరోజైనా ఆ ఆలోచన చేసారా? రైతులకు వడ్డీ రేటును తగ్గించి రుణాలు ఇవ్వాలని వాళ్లు ఎప్పుడూ ఆలోచన చేయలేదు, చేయరు కూడా. అటువంటి ఆలోచనలు వాళ్లకు రావు. రైతులకు సంబంధించి పూర్తిగా అన్ని విధాలా సహాయం చేయడానికే ఈ ప్రభుత్వం ఉన్నది. ప్రతిపక్షాలు ఇచ్చే సూచనలు కూడా తీసుకుని రైతులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకోవడానికే ఈ ప్రభుత్వం ఉన్నది. ఎంబిటి వెరైటీకి సంబంధించి ఎమ్ఎస్పీ కంటే అదనంగా రేటు వచ్చే విధంగా ఏ విధంగా చేయాలనేది ఆలోచన చేసుకుని ఈ అసెంబ్లీ సమావేశాలు ముగిసే లోగా సభలో ఒక ప్రకటన కూడా చేయడం జరుగుతుంది.

MR.SPEAKER: Leave it at that.

Now Question NO. 33 (4668) Minister for Secondary Education.

శ్రీ కె.పార్థసారధి : అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్ : ఒక్క నిమిషం మినిస్టర్ గారూ.... చంద్రబాబు నాయుడు గారూ ప్రొటెస్ట్ చేయండి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా వడ్డీ లేని రుణం అనేది ఒక పద్ధతి ప్రకారం వచ్చింది. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సబ్సిడీ ఇచ్చాం. కోఆపరేటివ్ రుణాలన్నీ దాదాపు 5 నుంచి 6 శాతం తగ్గించుకుంటూ వచ్చాం. రైతుల రుణాలకు సంబంధించి చాలా సార్లు సెటిల్‌మెంటు చేశాం. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎప్పుడూ జరగలేదు. తరువాత ఎన్‌డిఏ గవర్నమెంటు వచ్చిన తరువాత బ్యాంకుల్లో రెండు శాతం వడ్డీ తగ్గించి వ్యవసాయ రుణాలు ఇచ్చారు. ఇవన్నీ ఒక పద్ధతి ప్రకారం వచ్చాయి. పావలా వడ్డీకి రుణం అన్నారు. నేను అదే చెప్పాను, రూ.3000 వేల కోట్లు ఇవ్వాల్సి వస్తే కేవలం రూ.300 కోట్లు ఇచ్చారు. ఇప్పుడు వడ్డీ లేని రుణం అంటున్నారు. అది ఎంత వరకు అమలు చేస్తారో చూద్దాం. కాబట్టి మీరే చేశారని చెప్పుకోవడం కరెక్ట్ కాదు. ఇదంతా ఒక పద్ధతి ప్రకారం వస్తున్నది. దాంట్లో భాగంగానే మీరు కూడా చేయవచ్చేమో గానీ, అది కూడా మీరు సరిగా ఇంప్లిమెంటు చేయలేదు. ఆ విషయం గుర్తు పెట్టుకోవాలి.

Spirit of the meeting విషయంలో ముఖ్యమంత్రి గారు ముందుకు వచ్చారు. ఇన్‌ఫార్మల్ ఆర్డర్స్ అని మంత్రి గారు పదే పదే చెబుతున్నారు. 2000 సంవత్సరంలో మీకు అధికారం లేదు. మీరు ఏ ఆర్డర్ ఇవ్వడానికి వీలు లేదని మేము చెప్పాం. ఈరోజు రైతులకు నమ్మకం కల్గించాల్సిన అవసరం ఉంది. రేపు సభలో చర్చకు వచ్చినప్పుడు ఈ విషయాలన్నీ మాట్లాడదాం. కనీసం ఈ రోజు నుంచైనా ఈ

ఇన్‌ఫార్మల్ ఆర్డర్స్‌ని ఎత్తేస్తామని చెప్పండి. ఒక మంచి వాతావరణం ఏర్పడుతుంది. మిగిలిన విషయాలు తరువాత మాట్లాడదాం. అసెంబ్లీ సెషన్‌లో తరువాత ప్రకటన చేస్తామని చెప్పడం కరెక్ట్ కాదు. నేను చెప్పిన దానికి వాళ్లు సమాధానం చెప్పడాన్ని బట్టి నేను నిరసన తెలియచేస్తాను. నేను చెప్పింది వాళ్లు కాదంటే అప్పుడు ప్రొటెస్ట్ చేస్తాను. ముందు వాళ్లను అడగండి. ముఖ్యమంత్రి గారిని, మంత్రి గారిని మాట్లాడుకుని చెప్పమనండి. మేము ఆ పని చేయము అని వాళ్లు చెబితే అప్పుడు ఈ ఇస్యూ మీద మేము ప్రొటెస్ట్ చేస్తాం.

MR.SPEAKER: You wanted to protest on the subject.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : వాళ్లు చేస్తామంటే తదుపరి సబ్జెక్ట్‌లోకి వెళదాం. రేపు మళ్లీ రైతుల గురించి మాట్లాడతాం. లేదంటే మేము పూర్తిగా నిరసన తెలియచేస్తాం.

MR.SPEAKER: How do you regulate the Business like this?

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : వాళ్లను అడగండి అధ్యక్షా. చెబుతారో లేదో కనుక్కోండి.

MR.SPEAKER: You wanted to protest. I have given you an opportunity. మీరు వదిలేయండి.

శ్రీ డి.శ్రీధర్ బాబు : అధ్యక్షా, నేను ఇందాకే చెప్పడం జరిగింది. ఇన్‌ఫార్మల్ ఆర్డర్స్ అంటే దళారులకు వర్తిస్తుంది. రైతు ముసుగులో రైస్‌ని ఎక్కడికన్నా ఒక దళారీ తీసుకు వెళుతున్నప్పుడు ఆ మిడిల్‌మేన్‌కు సంబంధించి మాత్రమే ఈ ఆర్డర్ వర్తిస్తుంది. Paddy movement లో ఎక్కడా రెస్ట్రిక్షన్ లేదు. జయప్రకాశ్ నారాయణ్ గారికి ఆ విషయం తెలిసే paddy movement చేస్తున్నారు. దాంట్లో ఇస్యూ లేదు. ఇన్‌ఫార్మల్ రెస్ట్రిక్షన్స్ అంటే దళారీ వ్యవస్థను నియంత్రించాలని పెట్టాం. మూవ్‌మెంటులో రెస్ట్రిక్షన్ లేనప్పుడు దాని గురించి ఆలోచన చేయడమెందుకు? సమిష్టిగా ఒక నిర్ణయం తీసుకుందాం. Whatever proposals are there, positive suggestions are there, we will evolve a concrete policy to save the farmers from distress.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఎక్కడన్నా అవకతవకలు జరిగితే, అన్యాయం జరిగితే రెగ్యులేట్ చేసే అధికారం ప్రభుత్వానికి ఉంది. అదే విధంగా దళారులు వచ్చినా ఇంకొకరు వచ్చినా వాళ్లను కంట్రోల్ చేసే అధికారం మీకు ఉంది. కాబట్టి ఆ పేరు పెట్టి ఇన్‌ఫార్మల్ ఆర్డర్స్ ఇవ్వడానికి వీలు లేదు. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి. ఇది చాలా చట్ట వ్యతిరేకం. ఈ ప్రభుత్వం చేయడం చాలా దారుణం, అమానుషం. దీన్ని మేము చాలా తీవ్రంగా ఖండిస్తున్నాం. మేము పదే పదే మిమ్మల్ని రిక్వెస్ట్ చేస్తే ఏదో 5

శాతం మంది దళారులు ఉన్నారు, వాళ్లను మేము కంట్రోల్ చేయలేము కాబట్టి మేము రైతులను కంట్రోల్ చేస్తామంటే ఇదెక్కడి న్యాయం? రైతులనే మీరు కంట్రోల్ చేస్తున్నారు. లేదంటే ఇన్‌ఫార్మల్ ఆర్డర్స్ ఎందుకు?

ఈ ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా ఏవిధంగా పనిచేస్తున్నదో మీరు చూస్తే స్వామినాథన్ కమిటీనీ, హుడా కమిటీని మీ కాంగ్రెస్ ప్రభుత్వమే కేంద్రంలో నియమించారు. జయతీఘోష్ కమిటీని, మోహన్ కందా కమిటీని మీరే వేశారు. ఏ కమిటీ రికమెండేషన్లను కూడా పరిగణనలోకి తీసుకునే పరిస్థితి లేదు. కేంద్ర ప్రభుత్వం 2000 వ సంవత్సరంలో ఆంక్షలన్నీ ఎత్తి వేసింది. దానికి వ్యతిరేకంగా మీరు ఇన్‌ఫార్మల్ ఆర్డర్స్ తీసుకు వచ్చారు. ఈరోజు రైతులను అన్ని విధాలా ఒత్తిడికి గురి చేస్తున్నారు. రైతులు అప్పుల పాలయ్యారు. ఏమి చేయాలో మేము ఉదాహరణలు చెప్పాం. ధాన్యం కొనే పరిస్థితిలో మీరు లేరు. మేమంతా డ్వాక్రా సంఘాలను పెట్టి ధాన్యాన్ని కొనిపిస్తున్నామని మంత్రి చెబుతున్నారు. ఎన్ని ఊళ్లల్లో బియ్యం ఇంకా నిలువ ఉందో మీరు రండి నేను చూపిస్తాను. దానికి మీరు ఏమి సమాధానం చెబుతారు? మూడు సంవత్సరాల నుంచి రైస్ నిల్వ ఉంటే మంత్రి గారు మేము గోడౌన్లు కడుతున్నాం, అవి కట్టిన తరువాత ఈ రైస్‌ను కొంటామని సమాధానం చెబుతున్నారు. ఇదెక్కడి న్యాయం? సరైన ధరలు రావడం లేదు. పోర్టులలో స్టాగ్నేషన్ ఉంది. మీరవన్నీ క్లియర్ చేయడం లేదు. ఫైనల్‌గా రైతులు పూర్తిగా నష్ట పోతున్నారు. మిగిలిన నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పడిపోయాయి. వాటి విషయం నేను రేపు మాట్లాడతాను.

ప్యాడీ విషయంలో, రైస్ విషయంలో మీరు ఆ జీఓను అమలు చేయడానికి వీలు లేదు. మేము పదే పదే చెప్పాం. వ్యవసాయానికి వాడే ఖర్చులు పెరిగాయని. బోనస్ పెంచమని మేము లెటర్ రాసామని చెబుతున్నారు. ఇవన్నీ కరెక్ట్ కాదు. దీనివల్ల ఏ మాత్రం న్యాయం జరుగదు. నేను ఒక్కటే విషయం చెబుతున్నాను. ప్యాడీ పైన మీరు ఆంక్షలు పెట్టడం కరెక్ట్ కాదు. ఇది అనైతికం, బాధాకరం. మీకు ఆ హక్కు లేదు. మీకు లేని హక్కును వినియోగిస్తున్నారు. ఇన్‌ఫార్మల్ ఆర్డర్స్‌ని మీరు ఈ క్షణమే రిలాక్స్ చేసి ఉండాల్సింది. కానీ మీరు అది చేయకుండా రైతు పట్ల వివక్ష చూపించి రైతు వ్యతిరేక విధానం మీరు అవలంబిస్తున్నారు కాబట్టి తెలుగు దేశం పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(అనంతరం తెలుగు దేశం పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

డా.ఎన్.జయప్రకాశ్ నారాయణ్ ః అధ్యక్షా, సుదీర్ఘమైన చర్చ జరిగిన తరువాత కూడా ప్రభుత్వం మూడొంతులు ముందుకు వచ్చింది. కానీ వంద శాతం ముందుకు వస్తే బాగుండేది. రెండు విషయాల్లో క్లారిటీ కావాలి. ఒకటి మంత్రి గారు పదే పదే......

MR.SPEAKER: Jaya Prakash Narayan garu, is it clarification or protest?

డా.ఎన్.జయప్రకాశ్ నారాయణ్ః ప్రొటెస్ట్ చేస్తున్నాను. ప్రొటెస్ట్‌కు కారణాలు చెబుతున్నాను. అధ్యక్షా, జీఓఎంఎస్ నెం.24, 03.10.2011 న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఇచ్చిన ఉత్తరువు ఇది. దీంట్లో 18 వ పేరా "the superfine preferred varieties of rice shall be sold within the State only as there is a good demand from the public and available rice of this variety meets only a part of the demand. There shall be no need to obtain any permit for movement from one district to another. ఏదో గొప్ప కన్సెషన్ ఇచ్చినట్లుగా చెప్పారు. కానీ అది ఈ రాష్ట్రం వరకే వర్తిస్తుంది. అధ్యక్షా, ఇది అధికారికమైన ఉత్తరువు. ఇన్‌ఫార్మల్ కాదు. రెండవ విషయం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల్లో...... ఇది ఒక రూల్ అంతే గానీ ఆదేశం కాదు. It is actually change in the Rule. రూల్ నెం.7 లో రైస్‌కి , ప్యాడీకి తేడా లేదు. ప్యాడీకి సంబంధించి మంత్రి గారు ఈ చిక్కుల్లోంచి ఎట్లా బయట పడేయాలా అని ఆలోచించి ప్రతిపక్షం వాళ్లు బోల్తా పడతారని..... కొంత వరకు బోల్తా పడ్డారు కూడా. పదే పదే మంత్రి గారు "ప్యాడీకి మేము ఏమి చేయడం లేదు కదా, రైతులను ఆపడం లేదు కాదా, జెపి గార్ని ఎందుకు అరెస్ట్ చేయలేదనుకుంటున్నారు" అని చెబుతున్నారు.

ఉ.11.10

అధ్యక్షా, రేప్పొద్దున మీరు చట్టబద్ధంగా పెట్టినా నేను ఉల్లంఘించబోతున్నాను. నేను అందుకు సిద్ధం. మీ దయాదాక్షిణ్యాలు నాకు అక్కర్లేదు. అధ్యక్షా, ప్యాడీకి రైస్‌కు తేడా లేదు. రెండూ చట్ట ఉల్లంఘనే. ఇవాళ మనం రాష్ట్రంలో ఆంక్షలు పెట్టినట్లయితే అది పూర్తిగా చట్ట ఉల్లంఘనే.

(అంతరాయం)

ఇచ్చారండీ. అదే చెప్పేది. దయచేసి ఒక్కసారి మంత్రివర్గంలో వున్న మంత్రులు అప్పుడప్పుడు చట్టాల్ని చూడండి. మీరు వినడం లేదు. ప్యాడీ గాని, రైస్ గాని మన రాష్ట్రం నుండి మరో రాష్ట్రానికి Transport, Disposal or distribution there shall be no restriction, this is the Law of the Land. అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు జయప్రకాశ్ నారాయణ్ గారు సమాధానం చెప్పాలని మీ ద్వారా ఇంకోమాట అడిగారు. ఇది సమస్య. నేనెవరికీ దురుద్దేశాలు అంటగట్టడం లేదు, ఆ భయాలు నాకు తెలుసు. ఈ సభలోనే ఎన్నో సందర్భాల్లో కూరగాయల దండలు మెడలో వేసుకున్నాం. ఈ సభలోనే ధరలు పెరిగాయని గందరగోళం చేసాం. ఈ రెండు సంవత్సరాల నుండి కొంచెం గట్టిగా సంఖ్యాబలం లేకున్నా ఈ అంశం మీద గనుక గట్టిగా మీరు మాట్లాడితే వూరుకోమని గొడవ చేయడం చేత ఆ ప్రస్తావన అగిపోయింది. మార్కెట్లో సిమెంటు, స్టీలు ధరలు పెరిగితే ఈ సభలో చర్చకు రావడం లేదే! కేవలం ఉల్లిపాయలు, పప్పు ధరలు పెరిగితే వస్తున్నాయి. పప్పు ధర కేజీ 100 రూపాయలైతే సభంతా

గందరగోళమైంది, ఆ విషయం నాకు గుర్తుంది. కందులు కేజీ రూ.30 అమ్ముతున్నా రైతుకు దిక్కు లేదు. దాని గురించి చర్చ లేదు. అధ్యక్షా, ఈ off and on మీట నొక్కి, మీట ఆపడమనేది రైతులకు మంచిది కాదు. వినియోగదారులకు కూడా మంచిది కాదు. ఇది కేవలం అవినీతిపరులకి, దళారులకి లాభదాయకం. ఏ వ్యాపారి కూడా నష్టపోడు. మీ ఆంక్షలను దృష్టిలో పెట్టుకుని, పరిశ్రమలను దృష్టిలో పెట్టుకుని లాభం పొందడం వాడికి తెలుసు. వ్యాపారిని మీరు అడ్డుకోవడం లేదు. ఇవాళ కూడా నేను ఖచ్చితంగా మంత్రి గారికి చెబుతున్నాను. రాష్ట్రం నుండి వ్యాపారుల ద్వారా లంచాలిస్తే సరుకు బయటకు వెళ్లిపోతోంది. ఇదేమీ ఆగడం లేదు. ఆగుతుందని మనం అనుకుంటున్నామంతే.

అధ్యక్షా, రైతులకు లాభమా, వ్యాపారులకు లాభమా తేల్చుకోవాల్సింది రైతులే. ఈ ఆంక్షలు తీసేయమని రాష్ట్రంలో రైతు లోకమంతా కోడై కూస్తోంది. ప్రభుత్వం పదే పదే ఎన్నిసార్లు చెప్పినా కేవలం భయంతో ఒక్క రూపాయి పెరుగుతుందేమోనని. అది కూడా ముఖ్యమంత్రి గారు చెప్పారు. బయట రాష్ట్రాల్లో రూ.32 వుంటే, ఇక్కడ రూ.22 వుందని మీరే చెప్పారు. పది రూపాయలు తక్కువ చేసి కూడా, ఇంకా వ్యవసాయం నష్టపోతుందని మీకు తెలిసి కూడా దానికి సాయం చేసే పరిస్థితి లేదు కాబట్టి అధ్యక్షా, తీవ్రమైన నిరసన తెలియజేస్తున్నాను. పరిస్థితి విషమించకముందే.. ఈ మాట స్పష్టంగా చెబుతున్నాను. ఈవేళ ఖచ్చితంగా చట్టం హాస్యాస్పదమైంది. లక్షల మంది రైతులను మేం ఖచ్చితంగా ప్రేరేపించేది ఖాయం. గ్రామ గ్రామాన కూడా వెంకటేశ్వర స్వామి ముడుపుల్లాగ దోశెడు బియ్యాన్ని మీరు ఈ కలశంలో పొయ్యండి, ఈ నిబంధనల్ని, ఆంక్షల్ని ఉల్లంఘించి మనం అమ్ముదామని తీసుకెళ్లేది ఖాయం. ఈ చట్టాన్ని హాస్యాస్పదం చేసేది ఖాయం. ప్రభుత్వ అధికారం చాలా పల్చబడుతోంది. నాకది ఇష్టం లేదు. అందుచేత ఎన్ని మాటలు చెప్పినా కూడా, చట్ట విరుద్ధమైన ఆదేశాలను ఉపసంహరించుకోవడానికి ఈ ప్రభుత్వం వెనకాడటం చేత తీవ్ర నిరసన తెలియజేస్తున్నాం.

శ్రీ గుండా మల్లేష్ (బెల్లంపల్లి)ః అధ్యక్షా, అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఈ అంశంపైన చాలా ప్రశాంతమైన వాతావరణంలో మంచి చర్చ జరిగింది. మంత్రి గారు కూడా ఒక దశలో చెబుతూ, మేము ప్రతిపక్షాలు చెప్పే మాటలు వినడమే కాదు, సాధ్యాసాధ్యాలను  పరిశీలించి మళ్లీ చర్చ జరపడానికి కూడా మేం సిద్ధంగా వున్నామనే అంశాన్ని వారు చెప్పడం జరిగింది. చర్చ జరిగింది గాని ఫలితం లేదు. Operation success, but patient died అనే పద్దతుల్లో అసలు విషయానికి వచ్చినప్పుడు మాత్రం రైతు వ్యతిరేకమైన వైఖరిని ఈ ప్రభుత్వం అవలంభిస్తోంది. ఫ్రీ ట్రేడ్‌కు అంగీకరించవలసిన అంశాన్ని పక్కకు నెట్టేసి రైతు వ్యతిరేక ధోరణిని ప్రదర్శిస్తున్నందువల్ల మేం వాకౌట్ చేస్తున్నాము.

( సీపీఐ పార్టీ సభ్యులు  సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ ఇ. లక్ష్మీ నారాయణ (నిజామాబాద్-పట్టణం)ః అధ్యక్షా, ఇవాళ పెరిగినటువంటి ఎరువుల ధరలు, కూలీ రేట్లు, విత్తనాల రేట్లు మరియు తరిగిపోయినటువంటి భూగర్భ జలాల నేపథ్యంలో వరి ధాన్యానికి సంబంధించి ప్రొడక్షన్ కాస్ట్ దాదాపు రూ.1400 కు చేరింది. పక్కనే వున్న చత్తీస్‌ఘడ్ రాష్ట్రం 24 గంటల కరెంటు సప్లై చేస్తూ కూడా బోనస్‌గా రూ.200 వరి ధాన్యానికిస్తున్న పరిస్థితిలో, కర్నాటకలో రూ.200 బోనస్‌గా ఇస్తున్న పరిస్థితిలో, మధ్యప్రదేశ్‌లో రూ.150 ఇస్తున్న పరిస్థితిలో, మన పక్కనే వున్న తమిళనాడులో రూ.100 బోనస్‌గా ఇస్తున్న పరిస్థితిలో, వరి ధాన్యానికి బోనస్ ఇవ్వాల్సిన పరిస్థితివున్నా ప్రభుత్వం ఒకవైపు బోనస్ ఇవ్వకుండా, మరోవైపు దళారులు, రైతుల పేరిట రైతులు తమ ధాన్యాన్ని తమకు నచ్చిన ధరకు పక్క రాష్ట్రాల్లో అమ్ముకునే విషయంలో ఆంక్షలు విధిస్తున్నందుకు నిరసనగా భారతీయ జనతా పార్టీ పక్షాన వాకౌట్ చేస్తున్నాం.

(భారతీయ జనతా పార్టీ సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ)ః అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన సమస్య. ఆంక్షలు ఎత్తివేయం అని మీరంటున్నారు. మేం ఆంక్షలు ఎత్తేయమని ఎందుక ంటున్నాం? మంత్రి గారు, ముఖ్యమంత్రి గారూ... దయచేసి, మీరు వ్యవసాయ శాస్త్రవేత్తలను, రైతు ప్రతినిధులను కూర్చోబెట్టి రైతులకు గిట్టుబాటు అవుతుందా, లేదా అన్నది స్టడీ చేయండి. రైతులకు గనుక మీరు మన రాష్ట్రంలోనే గిట్టుబాటు ధర కల్పిస్తే, వాళ్లకు పక్క రాష్ట్రాల్లో అమ్ముకోవాలన్న ఆలోచన ఏమాత్రం కూడా రాదు. అమ్మా పెట్టదు... అడుక్కు తిననివ్వదు అన్న చందాన మీరు మద్దతు ధర ఇవ్వరు. బయట అమ్ముకుందామంటే అమ్ముకోనివ్వరు. మీరు నిర్ణయించిన ధరకు ఇక్కడే అమ్మాలి. ట్రేడర్లు నిర్ణయించిన ధరకే అమ్మాలి. మీకు గిట్టుబాటు ధర వచ్చినా, రాకపోయినా మీరట్లానే చావాలంటే ఇది ఎంతవరకు కరెక్టు? కాబట్టి, మీరు ఈ విషయాలను ఎందుకు ఆలోచించడం లేదు. మీరు ఆంక్షలుపెడుతున్నారు. ఎస్.. మేం మీకు ఇక్కడ మద్దతు ధర కల్పిస్తున్నాం, ఇక్కడే మీకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నాం, నీకు ఇంత డబ్బు మిగులుతుంది కాబట్టి నువ్వు ఇక్కడ అమ్మకుండా బయట రాష్ట్రాలకు ఎందుకు పోతున్నావని ఆంక్షలు పెట్టడానికి అవకాశముంటుంది. ఇక్కడ వాడు లబోదిబోమని మొత్తుకుంటూ, ఇక్కడ నాకు పది రూపాయలు మిగలడం లేదు, నేను బయట అమ్ముకుంటానంటే బయటకు పోనివ్వరు, ఇక్కడ మద్దతు ధర ఇవ్వరు. ఇది చాలా అన్యాయం సార్. అందుకనే మీరేం చెప్పారు, మేమేం చెప్పామన్న సమస్య కాకుండా వాస్తవంగా రైతుల పంటకు గిట్టుబాటు ధర రావడం లేదు. దానివల్లనే రైతులు నష్టపోతున్నారు కాబట్టి మీరు అధ్యయనం చేయండి. ఎకరాకు ఎంత పడుతుంది, క్వింటాలుకు ఎంత పడుతుంది, ఏం మిగులుతుందనేది అధ్యయనం చేసి ఆ రకంగా మీరు రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆంక్షలు పెడితే బాగానే వుంటుంది గాని, ఆ విధంగా కల్పించకుండా ఆంక్షలు పెట్టడమన్నది సరైంది కాదు. ప్రభుత్వం నుండి ఆ రకమైన రిప్లై రాలేదు కాబట్టి, దాన్ని నిరసిస్తూ వాకౌట్ చేస్తున్నాం.

( సీపీఎం పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (వ్యవసాయ శాఖ మంత్రి)ః అధ్యక్షా, ఇవాళ రైతు సమస్యల మీద క్వశ్చన్ అవర్‌లో మీరు దగ్గర దగ్గరగా రెండు గంటల సమయం ఇచ్చినందుకు వ్యవసాయ శాఖామంత్రిగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కానీ ఒక్కటి. ప్రతిపక్ష నాయకులు మాట్లాడితే మాట్లాడొచ్చు. రైతుల సమస్యల గురించి ఈ హౌస్‌లో మాట్లాడే హక్కు అందరికీ వుంది, మాట్లాడాల్సిన అవసరం కూడా వుంది. మా కాంగ్రెస్ పార్టీది రైతు ప్రభుత్వం. 2004 నుండి ఏం చేశాం, ఏం చేయలేదనే దానిపై శుక్రవారం మీరు చర్చ పెడతామన్నారు. ఖచ్చితంగా ఆ రోజున మాట్లాడుతాం. ఈ రోజున పదే పదే చెబుతున్నాం. ప్యాడీ మీద ఖచ్చితమైన ట్యాక్స్ విధానం లేదు. ప్యాడీ తీసుకువెళ్లడానికి ఏ విధమైన ఆంక్షలు లేవు. ఏదైతే దళారులు రైతుల పేరు మీద వ్యాపారం చేసే దళారీ వ్యవస్థని అరికట్టడానికి ఒక్క బియ్యం మీదనే ఆంక్షలు పెట్టడం జరిగిందని చెబుతున్నా కూడా, దళారులకు లాభం చేకూర్చే విధంగా ఈ రోజు ప్రతిపక్ష నాయకులు మాట్లాడటం దురదృష్టం.

అలాగే సభ్యులు జయప్రకాశ్ నారాయణ్ గారు బాధ్యత కలిగిన వ్యక్తి, అలాగే ఐఏఎస్ ఆఫీసర్‌గా పనిచేసి, చట్టమంటే ఏమిటో తెలిసినటువంటి వ్యక్తి, భారత రాజ్యాంగం ప్రకారం నడుచుకుంటామని ఒకసారి ప్రమాణం చేసిన వ్యక్తి, ఈ రోజున ఇదే హౌస్‌లో చట్టాలు చేసే హౌస్‌లో నేను చట్టాన్ని ఉల్లంఘించబోతున్నాను, ఏం చేస్తారో చేయండనేటటువంటి పద్ధతి కరెక్టు కాదు. అటువంటిది రికార్డుల్లో వుండటం మంచిది కాదు. ఎందుకంటే శాసనాలు చేసే ఒక సభలో ఒక గౌరవప్రదమైన శాసన సభ్యులు నేను ఈ చట్టాన్ని ఉల్లంఘిస్తాను, మీరేం చేస్తారో చేయండని అనడం రికార్డుల్లో వుండటం కూడా మంచిది కాదనేది నా భావన. దాన్ని మీరు రికార్డుల నుండి తొలగించాల్సిందిగా కోరుతున్నాను.

ఉ.11.20

MR. SPEAKER: I will examine it. I will verify it. Minister for Civil Supplies.

శ్రీ డి.శ్రీధర్‌బాబు ః అధ్యక్షా, ఈ రోజు సుదీర్ఘమైన చర్చ జరిగింది. దాదాపు గం.2.15 ల పాటు మీరు మాకిచ్చిన అవకాశం, వీలున్నంత వరకు రైతుకు సంబంధించిన ప్రధానమైన అంశం, మినిమమ్ సపోర్ట్ ప్రైస్ గానీ, ప్రిఫర్డ్ వెరైటీస్ ఏవైతే సన్న రకాలకు సంబంధించిన అంశాల పైన చర్చ జరగాలనే ఉద్దేశంతో మా గౌరవ ముఖ్యమంత్రి గారు అనేక సార్లు తెలియజేయడం జరిగింది. దాని క్రమంలోనే డా.జయప్రకాశ్ నారాయణ్ గారు రైతుల విషయంలో, ఇతర రాష్ట్రాలకు సంబంధించిన ఆంక్షలు ఏవైతే ఉన్నాయో ఈ విషయంలో సభ దృష్టికి , రైతాంగం దృష్టికి తీసుకురావడం జరిగింది. మేము కూడా

చెప్పాము. ఈ రోజు వరికి సంబంధించి, పంట పండించిన రైతులు ఇతర రాష్ట్రాలకు అమ్ముకుంటామంటే ఎక్కడా కూడా ఆంక్షలు లేవు. దాని విషయంలో నేను వందసార్లు చెబుతున్నాను. దాని ముసుగులో ఎవరైనా దళారులు దీనిని ఉపయోగించుకొని, కనీస మద్ధతు ధరను ఇవ్వకుండా రైతును మోసగించి, దళారులు తీసుకువెళ్లినట్లయితే ఇబ్బంది కలుగుతుంది. మేము ఆర్డర్ అనలేదు, ఇన్‌ఫార్మల్ రిస్ట్రిక్షన్స్ అన్నాము. దానిని కంట్రోల్ చేయాల్సిన బాధ్యత కూడా మా పైన ఉన్నది. ఆ విషయంలో మేము స్పష్టతతో ఉన్నాము, అనేకసార్లు ఇన్‌ఫార్మల్ ఆర్డర్స్ అంటున్నారు. మీరు చెప్పిన మరొక జీఓ కూడా ప్రిఫర్డ్ వెరైటీ రైసు గురించి చెప్పడం జరిగింది. ఈ సమయంలో ఎందుకు ఇచ్చామంటే, ప్రస్తుతం కొనుగోలు చేయడానికి ఏడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఎవైలబులిటీ ఉంది, 30 లక్షల మెట్రిక్ టన్నులు వినియోగానికి అవసరం ఉంది. దానికి సంబంధించే అన్నీ ఆలోచన చేసి గౌరవ ముఖ్యమంత్రి గారు మొన్న ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

ఏ విధంగా సివిల్ సప్లైస్ కార్పోరేషన్ ఇంటర్వీన్ అయి, ధాన్యానికి రేటు వచ్చే విధంగా కార్యాచరణను తీసుకోమని ప్రిఫర్డ్ వెరైటీని, సన్న రకాలను కొనుగోలు చేసే విషయంలో రైతుకు ఇబ్బంది లేకుండా రైతుకు మనోధైర్యాన్ని ఇచ్చే విధంగా ఖరీఫ్‌లో పంట విస్తీర్ణం తక్కువ కాకుండా చేసే కార్యక్రమం చేయమని చెప్పడం జరిగింది, మేము ఆ విధమైన ప్రయత్నంలో ఉన్నాము. ఇప్పుడు కూడా చెబుతున్నాం, ఆంక్షలను ఎత్తేయమని వాళ్లు చెప్పారు. అసలు ఆంక్షలు లేనిది, ఆంక్షలను ఎత్తేయమని వాక్ అవుట్ చేశారు. ఆసలు ఆంక్షలనే సబ్జెక్టే లేదు. వరి పైన ఆంక్షలు ఎత్తేయండని వాక్ అవుట్ చేశారు. జయప్రకాశ్ నారాయణ్ గారంటే వారికి తెలుసు, వారు అన్ని జీవోలను చదివి ఏ విధంగా చెప్పాలో చెప్పారు, కానీ ప్యాడీ పైన ఆంక్షలే లేవు. వేరే వారు చెప్పే మాటలను తీసుకొని చెప్పారు. ఆంక్షలు లేని అంశాన్ని తీసుకొచ్చి, ఆంక్షలు ఎత్తేయాలి, ఆంక్షలు ఎత్తేయాలి.. అంటే ఎక్కడ నుండి ఎత్తేస్తాం.

దానికి ప్రతిపక్షనాయకులు నిరసన తెలియజేయడం జరిగింది. కానీ, మేము రైతు సోదరులకు తెలియజేస్తున్నాము. 2004 నుంచి ఈ నాటి వరకు అనేక కార్యక్రమాలను వివిధ శాఖల ద్వారా చేపడుతూ, పెరుగుతున్న ఇన్‌పుట్ కాస్ట్‌కి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు ఏ విధంగా రైతులకు ప్రయోజనం చేకూర్చాలి, విద్యుత్ శాఖ ద్వారా వ్యవసాయ శాఖ ద్వారా పరిశ్రమల శాఖ ద్వారా కమర్షియల్ ట్యాక్సెస్ ద్వారా అన్ని రకాలుగా రైతుకు నేరుగా ప్రయోజనం చేకూర్చాలనే ఉద్దేశంతో ఈ రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు నడుస్తుంది. ఆ విషయం రాష్ట్ర రైతాంగానికి పూర్తిగా తెలుసు. అందుకోసం వారు మా పరంగానే చూస్తారు. ఈ రోజు రైతులు ఎవరి ద్వారా ఐడెంటిఫై అవుతున్నారు? కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ద్వారా లేక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా ఐడెంటిఫై అవుతారు. మొన్న మా పార్థసారధి గారు చెప్పింది కూడా అదే, ఈ రోజు పేదవాడు ఏ విధంగా ఐడెంటిఫై అవుతాడు? హౌసింగ్ డిపార్ట్‌మెంటుకు సంబంధించి ప్రధానమైన ఒక గోలను మొదలు పెట్టారు. ఈ రోజు కాంగ్రెస్ పార్టీ

కార్యకర్త నాయకుల దగ్గరకు నాకు ఇల్లు కావాలని వెళ్లితే, దానిని కూడా రాజకీయం చేస్తున్నారు. ఆ రోజు ప్రభుత్వంలో వారున్నప్పుడు వారి వద్దకు పోతే ఇళ్లు కట్టించలేదు, రైతుకు సంబంధించిన ప్రయోజనాలను చేకూర్చలేదు. అప్పుడు ఏ కార్యక్రమం చేయకుండా, ఈ రోజ వారి దుస్థితి ఏ విధంగా ఉందంటే, ఆంక్షలు లేని ఒక ఇష్యూను ఆంక్షలు ఎత్తేయాలని వాక్ అవుట్ చేశారు.

అందుకోసమే మేము చెబుతున్నాం, ఈ రోజు రైతు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని, మా ముఖ్యమంత్రి గారు మా ప్రభుత్వం, మేమందరం కూడా రైతుకి సంబంధించి ఏ కార్యాచరణను తీసుకోవాలి, ఖరీఫ్‌లో ఎక్కువ విస్తీర్ణత సన్నరకాలకు సంబంధించిన ప్యాడీ పైన ఉంటుంది గనుక, ఆ విస్తీర్ణతను పెంచే కార్యక్రమాన్ని చేస్తూ, వ్యవసాయ శాఖ మంత్రి గారు అదే విధంగా అధికారులందరూ పూర్తి స్థాయిలో ఒక ఆలోచనతో ఒక కార్యక్రమాన్ని తీసుకొని ముందుకు వెళ్లుతున్నాం. అధ్యక్షా, మీకు కూడా సభ ద్వారా మేము ప్రత్యేకమైన కృతజ్ఞతలను తెలియజేస్తున్నాం. గం.2.20 పాటు రైతు సమస్యల పైన చర్చ జరపాలనే మీ ఉద్దేశం అలాగే, ఆ సందర్భంలో మేము కూడా ఈ చర్చ ద్వారా మేము చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు, రైతాంగ సోదరులకు తెలియజేయాలనే ఉద్దేశం మాలో ఉంది. దానికి మీకు కృ తజ్ఞతలను తెలియజేస్తున్నాం.

MR. SPEAKER: Q. No. 37(4775) is withdrawn by the Member. Q. No. 38(4692) is postponed at the request of the Member. The rest of the questions are deemed to have been answered(అనుబంధం-1). Now, we will move to Condolence Motions. సంతాప ప్రతిపాదనలకు వెళ్దామండి.

(Murmurings)

MR. SPEAKER: Can I request the Members to please maintain silence?

## సంతాప ప్రతిపాదనలు

"ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ వడ్డి చెన్నయ్య గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది". శ్రీ వడ్డి చెన్నయ్య గారు 1994-99 సంవత్సరాల కాలంలో కడప జిల్లా కోడూరు శాసన సభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2011వ సంవత్సరం సెప్టెంబరు 9వ తేదీన మరణించారు.

" ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ పి.అయ్యప్ప గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని

తెలియజేస్తున్నది ". శ్రీ పి.అయ్యప్ప గారు 1972-78 సంవత్సరాల కాలంలో మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి శాసన సభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు 1979-80 సంవత్సరాల్లో కనీస వేతనాల బోర్డు చైర్మన్‌గా పని చేశారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2011వ సంవత్సరం సెప్టెంబరు 16వ తేదీన మరణించారు.

"ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యురాలు శ్రీమతి దాసరి సరోజినీదేవి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది ". శ్రీమతి దాసరి సరోజినీదేవి గారు 1978-83 సంవత్సరాల కాలంలో పశ్చిమ గోదావరి జిల్లా గోపాలపురం శాసన సభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2011వ సంవత్సరం సెప్టెంబరు 29వ తేదీన మరణించారు.

"ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది ". శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు గారు 1989-94, 1999-2003 మరియు 2004-2009 సంవత్సరాల కాలంలో తూర్పు గోదావరి జిల్లా కడియం శాసన సభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు డా.వై.యస్.రాజశేఖర రెడ్డి గారి మంత్రి వర్గంలో రోడ్లు, భవనాల శాఖ మరియు ఎక్సైజ్ శాఖామాత్యులుగా పదవీ బాధ్యతలు నిర్వర్తించారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2011వ సంవత్సరం అక్టోబర్ 9వ తేదీన మరణించారు.

"ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ లక్ష్మీకాంత రెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది ". శ్రీ లక్ష్మీకాంత రెడ్డి గారు 1962-67 సంవత్సరాల కాలంలో కర్నూలు జిల్లా ఆలూరు శాసన సభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2011వ సంవత్సరం డిసెంబర్ 5వ తేదీన మరణించారు.

"ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ కోటపాటి గురుస్వామి రెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది ". శ్రీ కోటపాటి గురుస్వామి రెడ్డి గారు 1962-67 సంవత్సరాల కాలంలో ప్రకాశం జిల్లా కనిగిరి శాసన సభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2011వ సంవత్సరం డిసెంబర్ 10వ తేదీన మరణించారు.

వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కొద్ది సేపు మౌనం పాటిద్దాం.

(సభ కొంత సేపు మౌనం పాటించింది)

MR. SPEAKER: The House is adjourned for Tea break.

(The House then adjourned at 11.29 A.M for Tea break.)

మ.12.20

(తేనీటి విరామానంతరం సభ తిరిగి మధ్యాహ్నం గం.12.20లకు సమావేశమైంది. గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

(సభ్యులు జి. మల్లేశ్, జె. రంగారెడ్డి గార్లు వారి స్థానాల వద్ద నిలబడి స్పెషల్ మెన్షన్‌కి అవకాశమివ్వమని కోరసాగారు)

## ప్రత్యేక ప్రస్తావన

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః చెప్పండి మల్లేశ్ గారు.

శ్రీ జి. మల్లేశ్ః అధ్యక్షా, యావత్ భారతదేశంలో నలభై కోట్ల మంది కార్మికులు, ఉద్యోగులు సార్వత్రిక సమ్మె నిర్వహించడం జరుగుతున్నది. భారతదేశంలో దేశాభివృద్ధికి ఉత్పత్తి, ఉత్పాదకత శక్తి పెంచడానికి తమ రక్తాన్ని చెమటగా మార్చి ఉత్పత్తి చేసే కార్మికుల సమస్యలను పరిష్కారం చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయి. ఇదివరకే దేశంలో అనేకసార్లు భారీ సమ్మెలు జరిగాయి. భారతదేశంలో ఎన్నడూ కనీవినీ ఎరుగని పద్ధతులలో సమ్మెలు జరుగుతున్నాయి, అన్ని శాఖలకు సంబంధించిన ఉద్యోగులు, కార్మికులు ఈ సమ్మెలో పాల్గొంటున్నారు గనుక అటువంటి కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వపైన ఉన్నది. దేశంలోని పదకొండు జాతీయ కార్మిక సంఘాలు, అయిదు వందల ట్రేడ్ యూనియన్‌లు, అనేక ఇతర అసోషియేషన్‌లు ఈ సమ్మెలో పాల్గొంటున్నాయి. వామపక్ష పార్టీలు బంద్‌కు పిలుపునివ్వడం జరిగింది. ఇంతటి ముఖ్యమైన సమస్య మీద చర్చించాల్సిన అవసరమున్నది, పరిష్కార మార్గం కనుగొనాల్సిన అవసరమున్నది. మాది కష్ట జీవుల ప్రభుత్వం, కార్మికులకు అనుకూలంగా ఉండే ప్రభుత్వమని చెప్పుకునే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని ఇవ్వాళ ఉదయం మేం వాయిదా తీర్మానాన్ని ఇస్తే దానిని

తిరస్కరించడం జరిగింది. కనీసం స్పెషల్ మెన్షన్ ద్వారానైనా తమరికి విజ్ఞప్తి చేసేదేమిటంటే నలభై కోట్ల మంది కార్మికులు, ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను చర్చించాలని కోరుతున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా, మేం అడిగే అంశం కోట్లాది మందికి సంబంధించినది. సంఘటిత, అసంఘటిత రంగాలలో కార్మికులు, ఉద్యోగులు, పేదవాళ్లు దేశ వ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలో ఉన్నారు. దీనికి సంబంధించి బంద్ కూడా జరుగుతున్నది, పెద్దఎత్తున అరెస్టులు కూడా జరుగుతున్నాయి. అందుకనే ఇంతటి ముఖ్యమైన సమస్య మీద చర్చించడం వల్ల నలభై కోట్ల మందికి సంబంధించిన సమస్యలను చర్చించినవారమవుతాం. మేం ఇవ్వాళ ఉదయం దీనిపై వాయిదా తీర్మానం ఇస్తే దానిని తిరస్కరించారు కాబట్టి దయచేసి తమరిని రిక్వెస్ట్ చేసేదేమిటంటే ఈ రోజు ఈ సమస్యపైన చర్చించడానికి అనుమతినివ్వండి. ఈ రోజు చర్చించడం వల్ల బయటికి మంచి మెసేజ్ పోతుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః మీరు సంబంధిత పేపర్‌ను పంపించండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః మీకు పంపిస్తాను సార్. నేను మాట్లాడుతుంటేనే మైక్ కట్ చేస్తే ఎట్లా సార్. మీరు సంబంధిత అంశం మీద మాట్లాడటానికి అవకాశమెప్పుడిస్తారో చెప్పండి. సంఘటిత, అసంఘటిత రంగాలలో పనిచేసే కార్మికుల సమస్యలపైన చర్చించడానికి సమయం ఈరోజు ఇవ్వమని అడుగుతున్నాను. ఒకవేళ ఇవ్వాళ కాకపోతే ఎప్పుడిస్తారో చెప్పండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః ఇప్పుడే అవకాశమిస్తాను. మీరు కూర్చోండి. మల్లేశ్ గారు మీరు స్పెషల్ మెన్షన్ కిందనే మాట్లాడండి.

శ్రీ జి. మల్లేశ్ః అధ్యక్షా, దేశవ్యాప్తంగా ఇవ్వాళ అన్ని కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున సమ్మెను నిర్వహించడం జరుగుతున్నది. కార్మికుల జీత భత్యాలకు సంబంధించిన విషయంలో అనేక సందర్భాలలో చర్చలు జరిపి ప్రభుత్వం వైఫల్యం చెందింది. ఔట్ సోర్సింగ్ పేరుతో, కాంట్రాక్టీకరణ పేరుతో అసలు పర్మనెంట్ ఉద్యోగుల కంటే ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టీకరణలోనే ఎక్కుమంది ఉద్యోగులు పని చేస్తున్నారు. వీరి ఉద్యోగాలు రెగ్యులరైజేషన్ చేయాలని పెద్దఎత్తున ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం వీరిని రెగ్యులరైజ్ చేయడం లేదు. పర్మనెంట్ స్వభావం కగ్గిన పనులు చేసే వాళ్లను రెగ్యులర్ చేయాలని మన భారతదేశంలో అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టు డైరెక్షన్ ఇచ్చినప్పటికీ ప్రభుత్వం గాని వివిధ పరిశ్రమలు గాని అమలు చేయడం లేదు. అందువల్ల కార్మిక వర్గం తీవ్రమైన ఇబ్బందులకు గురయ్యే పరిస్థితులున్నాయి. నిత్య జీవితావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. పెరిగిపోయిన నేపథ్యంలో దానికి సమతుల్యంగా ఉండే వేతనాలివ్వడం లేదు. ప్రభుత్వం కార్మిక సమస్యలను పరిష్కారం

చేయడం లేదు గాని బడా పారిశ్రామిక వేత్తలకు అనేకమైన రాయితీలిస్తున్నారు. సెజ్‌ల పేరుతో నయా జమీందారులను సృష్టిస్తున్నారు. పరిశ్రమల పేరుతో రిచ్ ఇన్‌స్టిట్యూషన్‌లను తయారు చేస్తున్నారు గానీ కార్మిలకు సంబంధించిన సమస్యలను మాత్రం పరిష్కారం చేయడం లేదు. దీనివల్ల ఈ దేశంలో విసిగి, వేసారి పోయిన కార్మికులు ఈ సమ్మె తప్ప మరొక మార్గం లేదనే నేపథ్యంలో సమ్మె చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అందువల్ల ఈ ప్రభుత్వం సంబంధిత సమస్యను సత్వరమే పరిష్కారం చేయాల్సిన అవసరమున్నది, దానికంతటి ప్రాముఖ్యత ఉన్నది.

సెంట్రల్ మరియు లేబర్ డిపార్ట్‌మెంటుకి సంబంధించిన సమావేశాలు జరిగినా ఈ సమస్యలు పరిష్కారం కావడం లేదు. దేశంలో జరిగే కార్మిక సమ్మెకు యావత్ ప్రపంచ కార్మిక సంఘాల మద్దతు పెద్దఎత్తున సంఘీభావమివ్వడం జరుగుతున్నది. అందువల్ల ప్రభుత్వం మీనమేషాలు లెక్కపెట్టాల్సిన అవసరం లేదు. వారు దేశాభివృద్ధిలో, ఉత్పత్తిలో కీలక పాత్ర వహించేవారు. ఇంతటి ముఖ్య పాత్ర వహించే కార్మికులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చెయ్యకపోతే అసంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కారం చెయ్యకపోతే ఎట్లా అని అడుగుతున్నాను. కాంట్రాక్టు లేబర్, 104, 108, ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంటులో ఉండే కాంట్రాక్టు లేబరు, మెడికల్ డిపార్టుమెంటులో ఉండే కాంట్రాక్టు లేబరు, జూనియర్ లెక్చరర్స్, పార్ట్ టైం టీచర్స్ వంటి వారు అనేక మందికి పర్మనెంట్ ఉద్యోగాలు కల్పించాలనే ఆశతో ఉన్నారు.

మన ప్రభుత్వం బాండెడ్ లేబర్ సిస్టమ్‌ను అబాలిష్ చేసింది కానీ మనమే అనేక మందిని బాండెడ్ లేబర్‌గా వాడుకునే దుస్థితి మన దేశంలో ఉన్నది. ఆశా వర్కర్లను అంగన్‌వాడీ ఆయాలను బాండెడ్ లేబరర్స్‌గా వాడుకుంటున్నారు. చట్టాలు అమలు జరగడం లేదు. చట్టాలు ధనవంతులకు చుట్టాలుగా మారిపోయే విధంగా ఉన్నది. అందువల్ల కార్మిక సంఘాలు చేసే సమ్మె విషయంలో వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కారం చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

మ.12.30

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అధ్యక్షా, ఇవాళ దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె అనేటటువంటిది కేంద్ర కార్మిక సంఘాలన్నీ కలిసి యూనిటీగా I.N.T.U.C. కూడా ఈ సమ్మెలో పాల్గొనడం జరుగుతోంది. ఇది అందరు కలిసి చేస్తున్నారు. ఎందుకంటే, ఇవాళ కార్మిక, ఉద్యోగ వ్యతిరేకమైనటువంటి విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయి. అదే విధంగా నిత్యావసర వస్తువుల ధరలు కూడా హద్దు, పద్దు లేకుండా ఈనాడు పెరిగిపోతున్నాయి. వీటిని నియంత్రించేటటువంటి పరిస్థితి లేకుండా పోతుంది. అట్లాగే, అవినీతి అనేది కూడా విపరీతంగా పెరిగిపోవడమనేది జరుగుతున్నది. రెండవ పర్యాయం

కేంద్రంలో యు.పి.ఏ. ప్రభుత్వం వచ్చిన తరువాత కార్మికులకు గానీ, ఉద్యోగులకు గానీ, రైతులకు గానీ, పేదవారికి గానీ, వాళ్లకు న్యాయం జరిగేటటువంటి పద్ధతుల్లో, వాళ్లకు అనుకూలమైనటువంటి విధానాలు ఏ మాత్రం చేపట్టడం లేదు. దానివల్ల ఈ వర్గాలకు సంబంధించినటువంటి ప్రజలు అనేక రకాల ఇబ్బందులకు గురి కావడమనేది జరుగుతున్నది. ఇవాళ మన రాష్ట్రంలో సుమారుగా రెండు కోట్ల మంది అసంఘటిత రంగ కార్మికులు ఉన్నారు. వివిధ రంగాల్లో పనిచేసేటటువంటి కార్మికులు. వీళ్లకు ఉద్యోగ భద్రత లేదు, ఆరోగ్య భద్రత లేదు, కనీస వేతనాలు అమలయ్యేటటువంటి పరిస్థితి లేదు. వాళ్లు నివాసం ఉండేందుకు కనీసం ఇంటి సౌకర్యం లేదు. అనేక మందికి రేషన్ కార్డులు లేనటువంటి పరిస్థితి, వైద్యం అందనటువంటి పరిస్థితి. ఈ అసంఘటిత రంగంలో పనిచేసేటటువంటి రెండు కోట్ల మంది కార్మికులకు సంబంధించినటువంటి సమస్యల పైన ఒక సమగ్రమైనటువంటి ఒక చట్టాన్ని పార్లమెంటులో గానీ, రాష్ట్ర శాసన సభలో గానీ తీసుకురావాలని కొన్ని సంవత్సరాల నుంచి చట్ట సభల్లో అడుగుతున్నాం. పెద్దయెత్తున బయట ఉద్యమాలు జరిపించడమనేది జరుగుతున్నది. ఈ రెండు కోట్ల మంది కార్మికులు ప్రతి ఎన్నికల్లో మనకందరికీ కూడా ఓట్లు వేస్తున్నారు. ఆ రెండు కోట్ల మంది కార్మికులు కూడా మన ప్రజలే. వాళ్లంతా కష్టజీవులు, కార్మికులు. ఎండనకా, వాననకా కష్ట పడేటటువంటి అసంఘటిత కార్మికులు. వాళ్లు రిక్షా కార్మికులు కావచ్చు, లేకపోతే ట్రాన్స్‌పోర్ట్ రంగంలో పనిచేసే వాళ్లు కావచ్చు, లేదా బిల్డింగ్ నిర్మాణ రంగంలో పనిచేసే వాళ్లు కావచ్చు లేదా మట్టి, హమాలీ కార్మికులు కావచ్చు, వ్యవసాయ కూలీలు కావచ్చు రకరకాల పనులు చేసేటటువంటి వాళ్లు సుమారుగా రెండు కోట్ల మందికి పైన ఇవాళ మన రాష్ట్రంలో ఉన్నారు. ఈ అసంఘటిత రంగంలో పనిచేసేటటువంటి ఈ కార్మికుల సమస్యలపైన ఒక సమగ్రమైనటువంటి పని భద్రత గానీ, ఆరోగ్య భద్రత గానీ తరువాత చట్టపరంగా వాళ్లకు అమలు చేసేటటువంటి వాటి విషయంలో గానీ ప్రభుత్వాలు కల్పించాల్సిన అవసరం ఉంది. వాళ్లు అడిగేది ఏమి గొంతమ్మ కోరికెలు కాదు. నివాసం ఉండడానికి కొంచెం గూడు కావాలి, మేము ఒంటినిండా తొడుక్కోవడానికి బట్టలు కావాలి, తిండి, బట్ట, ఆరోగ్యం, ఉపాధి ఇవి మాత్రమే వాళ్లు అడగడమనేది జరుగుతోంది. ఈ గ్యారంటీ కల్గించడానికి కావల్సినటువంటి ఒక సమగ్రమైనటువంటి చట్టాన్ని తీసుకురమ్మంటే, పార్లమెంటులో చట్టాన్ని తీసుకురావడం లేదు, రాష్ట్ర శాసనసభలో కూడా చట్టాన్ని తీసుకురావడం లేదు. అందుకే, ఈ అసంఘటిత రంగ కార్మికుల సమస్యలపైన ఇప్పటికైనా మన రాష్ట్ర ప్రభుత్వం ఒక శాసనాన్ని తీసుకురావడానికి కావల్సిన ఒక ప్రయత్నం చేయాలి.

అదే విధంగా ఔట్‌సోర్సింగ్‌లో, కాంట్రాక్టు పద్ధతుల్లో పనిచేసేటటువంటి వాళ్లు మన ప్రభుత్వానికి సంబంధించినటువంటి వివిధ శాఖల్లో సుమారు ఐదున్నర లక్షల మంది ఉన్నారు. వీళ్లు పది, పదహేను, ఇరవై సంవత్సరాల నుంచి పనిచేస్తున్నారు. వాళ్లను పర్మనెంట్ చేసుకోరు. వాళ్లకు కనీస వేతనాలు అమలు కావు, పి.ఎఫ్. సౌకర్యం, బోనస్ సౌకర్యం ఉండదు. వాళ్లు ఒక రకంగా చెప్పాలంటే, ఈ ఐదున్నర లక్షల మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేసేటటువంటి ఉద్యోగ, కార్మికులు ఒక

రకంగా వెట్టి చాకిరి చేయడమనేది జరుగుతోంది. ఇవాళ గ్రామ పంచాయితీల్లో, మునిసిపాలిటీల్లో పనిచేసేటటువంటి వాళ్లు గానీ, వైద్య శాఖలో పనిచేసేటటువంటి వాళ్లు గానీ, లేదా కాంట్రాక్టు టీచర్లు, కాంట్రాక్టు లెక్చరర్లు గానీ, రకరకాల పేర్లతో ఇవాళ ఐదున్నర లక్షల మంది పది, పదహేను సంవత్సరాల నుండి పని చేస్తున్నారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్‌లో పనిచేసే ఉద్యోగస్తులనందరినీ కూడా పర్మనెంట్ చేస్తామని, కనీస వేతనం అమలు చేస్తామని, మీకు న్యాయం చేస్తామనే మాటలను గతంలో ఎన్నికల మేనిఫెస్టోలో కూడా ప్రభుత్వం పేర్కొనడం జరిగింది. కానీ, ప్రభుత్వం ఏమి పట్టించుకోవడం లేదు.ఆ సమస్యలన్నీ కూడా అట్లాగే ఉన్నాయి. దయచేసి, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేసేటటువంటి ఉద్యోగుల, కార్మికుల సమస్యలను పరిష్కారం చేయడానికి, వాళ్లను పర్మనెంట్ చేసుకోవడానికి చట్టపరమైనవన్నీ కూడా వాళ్లకు వర్తింపజేయడానికి ప్రభుత్వం ఈనాడు ఆలోచన చేయాల్సిన అవసరముంది. ధరలను నియంత్రించడానికి కావల్సిన చర్యలన్నీ కూడా ప్రభుత్వం చేపట్టాలి. తరువాత, పేదవారికి, కార్మికులకు సంబంధించినటువంటి రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇంటి స్థలం, పక్కా గృహాలు తదితరవాటినన్నింటినీ వాళ్లకు మంజూరు చేయాల్సినటువంటి అవసరముంది. ఈ విషయాలన్నీ కూడా మన రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలోకి తీసుకుని, వాటన్నింటినీ కూడా పరిష్కారం చేయడానికి కావల్సిన ప్రయత్నం చేసేందుకు చిత్తశుద్ధితో ముందుకు రావల్సిందిగా ఈ సందర్భంగా కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: శ్రీధర్ బాబు గారు మాట్లాడండి.

శ్రీ డి. శ్రీధర్ బాబు: అధ్యక్షా, సభ్యులు ప్రస్తావించినటువంటి విషయాన్ని స్పెషల్ మెన్షన్ క్రింద మాట్లాడారు. ఆ అంశాన్ని బడ్జెట్ పైన మాట్లాడే చర్చ క్రిందకు తీసుకుని మాట్లాడండి. Let them come in a different form, we will try to answer the same.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: రావుల చంద్రశేఖర్ రెడ్డి గారు బడ్జెట్ పైన మాట్లాడండి.

(స్పెషల్ మెన్షన్ క్రింద మాట్లాడిన ఆ అంశానికి సంబంధించి మా పార్టీ తరపున సంఘీభావం తెలుపడానికి అవకాశం ఇవ్వాలని తెలుగుదేశం సభ్యులు, శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కోరారు.)

ఓ.కె. మాట్లాడండి నరేంద్ర కుమార్ గారు.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ (పొన్నూరు): స్పీకర్ సార్, ఇవాళ దేశవ్యాప్తంగా కార్మిక సోదరులంతా కూడా పెద్దయెత్తున సమ్మె చేస్తున్నారు. దేశ వ్యాప్తంగా కూడా బంద్‌ను పాటించడం జరుగుతోంది. అటు సంఘటిత రంగంలో, ఇటు అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులెవరైతే ఉన్నారో,

వారి యొక్క కనీస వేతనాల కోసం, వేతనాలు పెంచాలి, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల దరలను, దృష్టిలో ఉంచుకొని జీవన ప్రమాణాలు పెరుగుతున్న నేపథ్యంలో దానికనుగుణంగా వేతనాలు పెంచాలని చెప్పి, కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని చెప్పి దేశ వ్యాప్తంగా దాదాపు 11 కోట్ల మంది కార్మికులు ఈ సమ్మెలో గానీ, బంద్‌లో గానీ ఇవాళ పాల్గొంటున్నారు. మన రాష్ట్రంలో సుమారు రెండు కోట్ల మంది కార్మికులు ఈ సమ్మెలో పాల్గొంటున్న నేపథ్యంలో ఈనాడు ప్రభుత్వం పాటిస్తున్న ప్రైవేటీకరణ విధానాల వల్ల కార్మికులకు నష్టం కల్గుతున్న నేపథ్యంలో ఇవాళ దేశ వ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెకు తెలుగు దేశం పార్టీ పరంగా సంఘీభావాన్ని వ్యక్తం చేస్తూ, కార్మికుల యొక్క సమస్యలను, వాళ్లు చేస్తున్న ఆందోళనను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ముందుకు వచ్చి వాటిని పరిష్కారం చేయాలని నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: మనం బడ్జెట్ పైన చర్చించుకుంటున్నాం. తప్పనిసరిగా అందులో ఇవన్నీ కూడా మాట్లాడుకోవడానికి అవకాశం ఉంటుంది.

(అంతరాయం).

ఇందాక మంత్రి గారు చెప్పారు. రంగారెడ్డి గారు ఒక నిమిషం వినండి. మంత్రి గారు మళ్లీ చెబుతున్నారు. శ్రీధర్ బాబు గారు చెప్పండి.

శ్రీ డి. శ్రీధర్ బాబు: సార్, ఈ సంఘటిత, అసంఘటిత కార్మికుల విషయంలో ప్రభుత్వం చాలా చిత్తశుద్ధితో వాళ్లకు సంబంధించిన సంక్షేమం గురించి ఆలోచన చేస్తోంది. మీరు సమయం ఇవ్వండి. మీరు సమయాన్ని కేటాయించినప్పుడు ఆ విషయాన్ని చర్చకు తీసుకుందాం. అప్పుడు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల అవలంభిస్తున్న వైఖరి, వారి కోసం చేస్తున్న కార్యక్రమాలను కూడా గౌరవ సభ్యులకు తెలియజేయడం జరుగుతుంది. సమయం ఇచ్చినప్పుడు తప్పకుండా మాట్లాడుకుందాం.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: అలాగే, తప్పనిసరిగా బ్రేక్ తీసుకున్నప్పుడు, మనం మాట్లాడుకుని, సమయాన్ని కేటాయించుకుందాం. చంద్రశేఖర్ రెడ్డి గారు బడ్జెట్ పైన మాట్లాడండి.

(స్పెషల్ మెన్షన్ క్రింద మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని బి.జె.పి. నేత, శ్రీ ఇ.లక్ష్మీనారాయణ తన స్థానంలో నిల్చొని కోరారు)

మీరు కూర్చోండి లక్ష్మీనారాయణ గారు. మీకు సమయం కేటాయించాం. అప్పుడు మాట్లాడండి. దయచేసి కూర్చోండి.

(స్పెషల్ మెన్షన్ క్రింద ఒక నిమిషం మాట్లాడేందుకు  అవకాశం ఇవ్వాలని ప్రతిపక్ష పార్టీకి చెందిన గౌరవ సభ్యురాలు శ్రీమతి సత్యవతి రాథోడ్  తన స్థానంలో నిల్చొని కోరారు)

ఒక నిమిషంలో ఎక్కడ అవుతుందండి.  సరే మాట్లాడండి.

మ.12.40

శ్రీమతి సత్యవతి రాథోడ్ ః  అధ్యక్షా,  మొన్న రాత్రి విజయ నగరం జిల్లా కురుపాం మండలంలో గిరిజన మహిళ ఏదో కార్యక్రమానికి సంబంధించి వెళ్లి వస్తుంటే దారుణంగా ఆమె భర్తను కట్టివేసి ఆయన ఎదుటనే 10 మంది యువకులు కిరాతకంగా ఆమెను అత్యాచారం చేశారు.  మొన్నటికి మొన్న 8 సంవత్సరాల వయస్సు ఉన్న బాలిక మీద అత్యాచారం చేశారు.  ఈ సంవత్సరం మనందరం అక్కడికి వెళ్లి గిరిజనులను అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లాలని, వారికి చేయుత ఇస్తామని హామీ ఇచ్చాము. ప్రభుత్వం ఆ హామీని నిలబెట్టుకోలేదు.  పైపెచ్చు వారి మీద అత్యాచారాలు పెరిగిపోయాయి.  విశాఖ పట్టణం, విజయ నగరం గిరిజన మహిళల మీద  ఈ దారుణాలు జరుగుతున్నాయి.  బిఎస్ఎఫ్ జవాన్ల కేసు ఒక కొలిక్కి రాకముందే మొన్న 8 సంవత్సరాల అమ్మాయి మీద  అత్యాచారం జరిగింది.  తులసమ్మ అనే మహిళ మీద 10 మంది యువకులు దారుణంగా మానభంగం చేశారు.   సిఐ ఇద్దరినే పట్టుకున్నారు. మిగతా వారు దొరకలేదని అంటున్నారు.  సాక్షాత్తు కేంద్ర మంత్రి, గిరిజన సంక్షేమ శాఖా మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న చోట వారి సొంత గ్రామంలోనే సొంత మండలంలోనే ఇటువంటి దారుణం జరగడం దురదృష్టకరం.  దొషులను వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలి.  ఈ సమస్య పునరావృతం కాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని తమ ద్వారా ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ ఆర్. వెంకట రెడ్డి (ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ మంత్రి )ః  అధ్యక్షా, నోట్ చేసుకోవడం జరిగింది.  ఈ ప్రభుత్వం గిరిజనుల పట్ల నూటికి నూరు శాతం మంచి కార్యక్రమాలు చేస్తుంది.  1970వ సంవత్సరంలో శ్రీమతి ఇందిరా గాంధి గారు  ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు ఆనాడు బంజారా సోదరీమణులను ఎంతో ఆదుకొన్నారు.  ఇప్పుడు సభ్యురాలు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము.  ఆ సమస్యను ఖచ్చితంగా పరిష్కారం చేస్తాము.

శ్రీమతి సత్యవతి రాథోడ్ ః  అధ్యక్షా,  మేము చెప్పిన సమస్య వేరు.  వారు చెప్పేది వేరు.  మేము అడిగిన సమస్యకి సంబంధించి ఎప్పటిలోగా ఆ దోషులను పట్టుకొని శిక్షిస్తారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: సభ మొత్తం ఈ సమస్యను సీరియస్‌గా తీసుకోవడానికి సిద్ధంగా ఉంది. మనందరికి ఆ బాధ్యత ఉంది. ప్రభుత్వం తప్పకుండా దీని మీద స్పందిస్తుంది. గౌరవ మంత్రి గారు స్పందించారు. తప్పకుండా దోషులు ఎవరున్నా ఎంత పెద్ద వారు ఉన్నా శిక్షించడానికి సిద్ధంగా ప్రభుత్వం ఉంది. తప్పకుండా మనందరం ఆ దిశలో నిర్ణయాలు తీసుకోవాలి. ఆ విధమైన నిర్ణయాల వల్ల సదరు దోషులు కఠినంగా శిక్షించబడితే అది సమాజానికి ఒక మంచి మెసేజ్‌గా కూడా ఉంటుంది. ఈ విషయంలో రెండవ ఆలోచన లేదు.

శ్రీ ఆర్. వెంకట రెడ్డి : అధ్యక్షా, వారు చెప్పిన సమస్యను నోట్ చేసుకోవడం జరిగింది. ఖచ్చితంగా దోషులపై చర్య తీసుకుంటాము.

## 2012-2013 సంవత్సరానికి వార్షిక ఆదాయ -వ్యయ పట్టిక (బడ్జెట్) పై - చర్చ

శ్రీ రావుల చంద్రశేఖర రెడ్డి (వనపర్తి): అధ్యక్షా, ఈ సంవత్సరం ఆర్థిక శాఖామంత్రి ప్రవేశ పెట్టిన బడ్జెట్ నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. బడ్జెట్ ప్రవేశపెట్టేటప్పుడు ఒకప్పుడు చాలా ఆసక్తి ఉండేది. అందులో ప్రతిపాదనలు ఏమయినా ఉంటాయి, రాబోయే సంవత్సరం ఇబ్బందులు ఏమి వస్తాయి, వాటికి సంబంధించి ప్రభుత్వ పరంగా ఏ విధంగా నిధులు కేటాయించారని అనుకుంటాము. సహాయ సహకారాలు ఏ విధంగా ఉంటాయని బడ్జెట్ కోసం ఎదురుచూస్తూ ఉంటాము. కానీ ఈ సంవత్సరం బడ్జెట్ మీద ఎవరూ ఆసక్తి, ఆశ చూపడం లేదు. కారణం, ఈ బడ్జెట్ ప్రవేశ పెట్టడానికి ముందుగానే పెంచవలసిన పన్నులు పెంచేసారు. పమ్నులు లేని బడ్జెట్ అని చూపిస్తూ పన్నులు లేవని స్పష్టంగా చెప్పారు. బడ్జెట్ లీక్ అయిందని బయట వార్తలు వస్తే, ముఖ్యమంత్రి గారు చెప్పిన తీరు చూస్తే బడ్జెట్ ప్రతిపాదనలు లీక్ అయినా పెద్ద తేడా ఏమిటని అన్నారు. అంటే బడ్జెట్ మీద ఎంత పవిత్రత వారికి ఉందో, దానిని ఎంత తేలిగ్గా తీసుకున్నారో అర్థమవుతోంది. బడ్జెట్ ప్రజల ఆలోచనలకు అనుకూలంగా లేకపోవడం జరిగింది.

క్రిందటి సంవత్సరం బడ్జెట్ ప్రవేశ పెట్టినప్పటికి, ఇప్పుడు ప్రభుత్వంలో తేడా ఉంది. అప్పుడు ఈ పార్టీ మెజారిటితో ఉంది. ఇప్పుడు ఈ బడ్జెట్ సమావేశాల్లో వారి పార్టీ మైనారిటి అయింది. మొన్ననే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడితే వారి పార్టీ సభ్యుల సంఖ్య 136 మంది సభ్యులకు పడిపోయింది. ఈ రాష్ట్రంలో మైనారిటి ప్రభుత్వం అధికారంలో ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఓటింగ్ సందర్భంగా వీరికి వచ్చిన సంఖ్యను చూస్తే వారి పార్టీకి చెందిన 16 మంది సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేశారు. ప్రభుత్వం గట్టు ఎక్కడానికి ఒక చేయి పిఆర్‌పి మీద, మరొక చేయి ఎంఐఎం

మీద వేసి కుంటుతూ, గెంటుతూ వచ్చింది. మెజారిటీ కోల్పోయిన ఈ ప్రభుత్వం బడ్జెట్ విషయంలో అంతే నిర్లక్ష్యం, అంతే నిరాశతో ముందుకు వెళుతోంది. ఈ సందర్భంగా బయట పిఆర్‌పి మెర్జ్ అయిందని అంటున్నారు. శాసన సభలో మాత్రం వారిని ప్రత్యేక పార్టీగానే కొనసాగిస్తున్నారు. దీనికి కారణం తెలియడం లేదు. బయట వార్తల ప్రకారంగా, ముందరి సీట్ల వ్యవహారం సెటిల్ చేయవలసిన అవసరం ఉంది. ప్రజాస్వామ్యంలో ఏ సభ్యుడు ఏ పార్టీ అనేది తెలిసే స్థితిలొ లేదు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా అధికార పార్టీ వ్యవహరిస్తోంది, అపహాస్యం అవుతోంది.

ఈ మైనారిటి ప్రభుత్వం ఈనాడు ఒత్తిడుల మద్య బడ్జెటుపై దృష్టి పెట్టలేదని తెలుస్తోంది. సభ్యులను కూడగట్టుకోవడం, వారి పార్టీని నిలబెట్టుకోవడంలో ఉన్న శ్రద్ధ బడ్జెట్‌ను ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా తయారు చేసినట్లు లేదు.

( అంతరాయం )

అసలు ప్రభుత్వంలో ఎవరికైనా శ్రద్ధ ఉందా? ప్రజల సమస్యలను పట్టించుకునే ఆసక్తి ఉందా అని అడుగుతున్నాను. ఒక్క మాట తీవ్రమైన కరువుని ఎదుర్కొంటున్నామని గవర్నర్‌గారి ప్రసంగంలో చెప్పించారు. 878 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించినట్లు చెప్పారు. వారు తీసుకొనే సహాయక కార్యక్రమాల గురించి చెప్పలేదు. కేంద్రానికి లేఖ వ్రాసామని చేతులు దులుపుకున్నారు. గ్రామీణ ప్రాంతాలలో త్రాగడానికి మంచి నీరు లేదని, పంట లేదని చెప్పలేదు. ఎక్కడయినా కొద్దో గొప్పో పంట పండితే దానికి కరెంటు లేదు. అన్ని రకాల సమస్యలతో గ్రామాలు తల్లడిల్లిపోతున్నాయి. ప్రభుత్వ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుంది. పూర్వం న్యూరో చక్రవర్తి గురించి చెప్పేవారు. న్యూరో చక్రవర్తి బ్రతికి ఉంటే ఈ ప్రభుత్వ తీరుతెన్నులు చూసి నెవ్వెరపోయే వారు.

కరువుకి సంబంధించి ఒక్క పదం కూడా ప్రప్రథమంగా చెప్పలేదు. ముఖ్య మంత్రి గారు గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో మాట్లాడుతూ, రూ.33 కోట్లు మంచి నీరుకు కేటాయించామని చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. త్రాగడానికి నీరు లేదు. కూలికి పని లేదు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. కరెంటు కోత వర్ణనాతీతం. అనేక ఇబ్బందులను ప్రజలు ఎదుర్కొంటున్నారు. కరెంటు కోతకు సంబంధించి ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. రంగారెడ్డి జిల్లాలో ఒక తల్లి తన పాపను ఇంటి దగ్గర వదిలి మంచి నీరు కోసం నల్లా వద్దకు వెళితే ఒక గంట సేపు అయింది. అక్కడ కరెంటు లేక నీరు రాలేదు. ఇంట్లో పాప ఏడ్చి, ఏడ్చి చనిపోయింది. దీనికి బాధ్యులు ఎవరు? వారికి నష్టపరిహారం ఇస్తారా? ప్రభుత్వం ఏమయినా ఆలోచన చేస్తోందా?

రాజకీయ నాయకులు పదవుల కోసం ఢిల్లీకి వెళుతున్నారు. ఎక్స్, వై, జడ్‌కి ఏ పదవి ఇవ్వాలి, ఏ శాఖ ఇవ్వాలని ఢిల్లీకి వెళుతున్నారు ప్రజలు ఏమనుకుంటున్నారంటే, తమ గురించి మాట్లాడి వస్తారని అనుకుంటున్నారు. నిధులు వస్తాయని అనుకుంటున్నారు తప్ప వారి పైరవీలు జరుగుతున్నాయని అనుకోవడం లేదు. ప్రజలకు కష్టాలు తప్ప మరొకటి లేదు. ఇది ఆషామాషీగా చెప్పే అంశం కాదు. మంచి నీరుకు సంబంధించి గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు పడుతున్న అష్టకష్టాలు ప్రభుత్వాన్ని కదిలించడం లేదు. ప్రభుత్వ నిర్లక్ష్యం, నిర్దయ, రాక్షసత్వం కనబడుతోంది తప్ప ప్రజల యోగ క్షేమాలు ప్రభుత్వానికి పట్టడం లేదని మనవి చేస్తున్నాను.

మ.12.50

2004కి పూర్వం విషయాల గురించి మీరు మాట్లడతారు. మీ చర్చలలో ఎప్పుడూ మీరున్నప్పుడేం చేశారు, మీరున్నప్పుడేం చేశారని అంటారెందుకు. మేము ఓడిపోయి ఇక్కడకు (ప్రతిపక్షం) వచ్చాం. మీరేదో అద్భుతాలు చేస్తామని చెప్పి అరచేతిలో వైకుంఠం చూపి, ప్రజలను మభ్య పెట్టి అటువైపు (పాలకపక్షం)వచ్చారు. ఇప్పటికీ మాపైనే మాట్లాడుతూ, ప్రజలను ఎందుకు శిక్షిస్తున్నారని నేను అడుగుతున్నాను. మీరు అనేక వాగ్దానాలు చేశారు. తొమ్మిది గంటలపాటు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తామని అన్నారు. ఈ రోజు ఒక్క మాటైనా ఈ బడ్జెట్‌లో ఉందా? ఈ విషయాలు మాట్లాడరు. ఈ మధ్య ఫైలు పై పెట్టే తొలి సంతకం అన్నది ఫ్యాషన్ అయిపోయింది. 30కిలో ల బియ్యం ఇస్తామని అన్నారు. ప్రజల మ్యాండేట్‌ని ఇంత నిర్లక్ష్యం, ఇంత అపహాస్యం చేస్తున్న పరిస్థితి ఒక్క మన రాష్ట్రంలోనే ఉందని తెలియజేస్తున్నాను.

రాష్ట్రంలో రెండే రెండు కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఒకటి, ఉన్న సీటుని కాపాడుకోవడం, రెండు దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దు కోవడం. ఎవరికి తోచింది వారు తీసుకోండి, ఈ ప్రభుత్వం ఫ్రీ జోన్‌గా మారిపోయింది. ఈ రాష్ట్రంలో ముఖ్య మంత్రి కేవలం పేపర్‌పైనే ఉన్నారు. సూపర్ సి.ఎమ్. ఢిల్లోలో ఉంటారు. ఆజాద్ గారు వస్తే తప్ప ఇక్కడ అడుగుపడని దుస్థితి ఉంది. దీనికి కారణం నిర్లక్ష్యం కాదా. ప్రజల పట్ల మీకున్న అంకిత భావం ఏమిటని అడుగుతున్నాను. రాష్ట్రంలో ఏ వర్గం సంతోషంతో ఉందని అడుగుతున్నాను. సమ్మెల విషయానికి వస్తే, జూనియర్ డాక్టర్ల సమ్మె, కాంట్రాక్ట్ లెక్చరర్ల సమ్మె, ఆరోగ్య కార్యకర్తల సమ్మె, బి.డి., వస్త్రవ్యాపారుల సమ్మె, ఫీజు రీ ఇంబర్స్‌మెంట్‌కి సమ్మె. విద్యార్థులకు ఉపకార వేతనాలకు సంబంధించి సమ్మె. మీరు ముఖ్యమంత్రి గారి దగ్గర సొంత నిధుల కోసం సమ్మె చేస్తారు. మిమ్మల్ని బుజ్జగించడానికి ఆయన కార్యక్రమాలు చేస్తారు. జనబాహుళ్యానికి సంబంధించి ఈ ప్రభుత్వం ఏ కార్యక్రమం తీసుకొందో తెలియజేయాలని కోరుతున్నాము. మీరెంతసేపూ మీ సీట్ ని నిలుపుకోడానికే కార్యక్రమాలు జరుగుతున్నాయే తప్ప మరొకటి కాదు. ఓట్లు వేసి మిమ్మల్ని ఇక్కడ

నిలబెట్టిన ప్రజలను నిర్దాక్షిణ్యంగా ఇక్కడ వదిలేశారని నేను తెలియజేస్తున్నాను. ఈ రోజు రైతులు, ఉద్యోగస్తులు, నిరుద్యోగ యువకులు, కాంట్రాక్ట్ సిబ్బంది, బి.డి. కార్మికులు, సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను రోడ్డెక్కించిన ఘనత మీ ప్రభుత్వానికే దక్కుతుంది. ఈ రోజు చిన్న పని కావాలంటే నీటి ట్యాంక్ ఎక్కాలి, కొంచెం సమస్య ప్రభుత్వం దృష్టికి రావాలంటే, సెల్ టవర్ ఎక్కాలి. అసలు ప్రభుత్వం పనిచేస్తోందా?

(అంతరాయం)

ఐ.కె.పి. ఉద్యోగులు రోడ్డెక్కారు. మీ ప్రభుత్వంలో ఒక్క వర్గమైనా సంతృప్తికరంగా ఉందా? మీ 136 మంది ఎమ్.ఎల్.ఏ.లు మాత్రమే సంతృప్తి కరంగా ఉన్నారు. మిమ్మల్ని ఎన్నుకొన్న ప్రజలు మాత్రం ఎందుకు ఇటువంటి వారిని ఎన్నుకొన్నాం, ఈ ప్రభుత్వం ఎప్పుడు పడిపోతుందా అన్నట్లుగా ఎదురుచూస్తున్నారు.

పంటలు పండితే గిట్టుబాటు ధర రాదు. పెట్టుకోడానికి గోడౌన్స్ లేవు. అన్ని రకాలైన సమస్యలు నేడు పేరుకుపోతే, అన్నిటికీ పరిష్కారమేంటంటే, మేము ఢిల్లీకి వెళుతున్నామని చెపుతున్నారు. ఈ రాష్ట్రానికి సంబంధించిన మంత్రులు ఒక్కరైనా వారి వారి శాఖల గురించి మాట్లాడతారా? క్రాప్ హాలిడే వస్తే రైతులను ఆదుకోడానికి వీరు వెళ్లరా? గ్రామీణ ప్రాంతాల్లో కష్టాలు వస్తే, కరవు యాత్రలు మీరు చేయరా? కరవులో ప్రజలను గాలికి వదిలేస్తారా? దీనికి సంబంధించి బడ్జెట్‌లో ఒక్క మాట కూడా మీరు చెప్పరా? ఇది నిర్లక్ష్యం కాదా? ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేసినట్లు కాదా అని అడుగుతున్నాను. ప్రభుత్వంలో ఉన్న మంత్రుల మధ్య సయోధ్య ఉందేమో అనుకొంటే అదీ లేదు. చాలా దారుణం సార్. మంత్రుల్లో ఒకరికొకరికి పడదు. ఒక మంత్రి గార్ని కేబినెట్ మీటింగ్‌కి ఎందుకు వెళ్లలేదంటే 'అందులో ఏమి పెడతారో, ఏం సంతకాలు తీసుకొంటారో' అని పోలేదని చెప్పారు. ఆన్ రికార్డ్ చెప్పారు. మరో మంత్రి గారు ఏమి చెపుతారంటే, 'మా దగ్గర పదవి రావాలంటే సూట్‌కేసులతో ఢిల్లీ వెళ్లాలి' అని అంటారు. మీరు ఇక్కడ నుండి తీసుకువెళ్లే డబ్బు ఎక్కువై పోయి, అక్కడ నుండి వచ్చే సొమ్ము తక్కువగా వస్తోంది సార్. గ్రామీణ ప్రాంతాల ప్రజల కష్టాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. ఈ విషయమై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఈ బడ్జెట్ ప్రజా సమస్యలకు అద్దం పట్టలేదు. పరిష్కారం చూపలేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. బడ్జెట్‌కి సంబంధించిన గణంకాల విషయానికి వస్తే, నా దగ్గర ప్లాన్ నాన్ ప్లాన్‌కి సంబంధించిన పది సంవత్సరాల గణాంకాలు ఉన్నాయి. ప్లాన్ సైజ్ తగ్గిపోతోంది. నాన్ ప్లాన్ పెరుగుతోంది. మేము ప్రభుత్వంలో ఉన్నప్పుడు చివరగా, రూ.39000 కోట్లు బడ్జెట్ ఉండేది. నేడు రూ.1.45 లక్షల కోట్లకు పెరిగింది. మీరు మాట్లాడితే కంపేర్ చేస్తుంటారు. మీరు రూ.800లు మేము 8000 కేటాయించామని అంటుంటారు. బడ్జెట్ సైజ్ మీరు చూడండి. What is the percentage of various

priority sectors? అని నేను అడుగుతున్నాను. ఈ రోజు మీరు నాన్ ప్లాన్‌ని విపరీతంగా పెంచారు. నేను ఆర్థిక రంగ విశ్లేషణలో అంత స్ట్రాంగ్ కాదు. మా అశోకగజపతి రాజు గార్ని అడిగాను. ప్లాన్ ని కాళ్లుగా భావిస్తే, నాన్ ప్లాన్ మిగతా శరీరం వంటిది. కాళ్లను బలహీన పరుస్తున్నారు. హెల్దీ ఫ్యాట్ అవసరం కానీ, మీరు అన్ హెల్దీ ఫ్యాట్‌ని పెంచుకొంటూ పోతున్నారు. మీ బడ్జెట్ ప్రతిపాదనలను రెవ్యూ చేయాల్సిన అవసరం ఉంది. గత పది సంవత్సరాల్లో ప్లాన్, నాన్ ప్లాన్ సమానంగా ఉన్నాయి. నాన్ ప్లాన్ విపరీతంగా పెరగడం వల్ల మీరు అప్పుగా తెచ్చిన డబ్బుని కూడా విపరీతంగా వడ్డీ చెల్లించడానికి సరిపోతున్నాయే కానీ, ప్రజల అవసరాలు తీర్చడానికి క్యాపిటల్ అసెట్ పెంచుకోడానికి, తద్వారా హెల్థీ ఎకనామిక్ సిట్యుయేషన్ ఉండడానికి దోహదం చేయడం లేదని తెలియజెస్తున్నాను. మంత్రిగారు గణాంకాలు తెలుపుతూ, మేమసలు ఓ.డి. కే వెళ్లలేదని, ఒక్క సారే వెళ్లినట్లు చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వేస్ అండ్ మీన్స్‌కి వెళ్లారని అన్నారు. ప్రొవిజన్ ఉంది. మీ అర్థిక పరిస్థితి, పటిష్టత, మీరు ఏ రకంగా కార్యక్రమాలు నిర్వహించారు అన్న విషయాలు చూస్తే, ఎఫ్.ఆర్.బి.ఎమ్. చట్టం 2005 ఉంది. మీరు తప్పుడు గణాంకాలు ఇచ్చారు. Fiscal Responsibility and Budgetary Management ఈ 2005 చట్టం ప్రకారం జి.ఎస్.డి.పి.లో లోటు మూడు శాతం మించి ఉండరాదు. Debt Consolidation Relief facilityని కేంద్రం నుండి పరిమితుల లోపే తెచ్చుకొన్నట్లు చెప్పారు. ఇది దాదాపు రూ.703కోట్లు ప్రోత్సాహకాన్ని తీసుకొన్నారు. ఆ ప్రోత్సాహకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్లానింగ్ శాఖ చేసిన లెక్కల ఆధారంగా, 3.5 శాతం లోపు ఉందని, కేంద్రం నుండి డబ్బు తెచ్చుకొంటె, 2009-10లో కూడా అర్హత ఉందని చెప్పి కేంద్రాన్ని నమ్మించే ప్రయత్నం చేశారు. 12వ ఆర్థిక సంఘంకి వచ్చే సరికి వారు లోతుగా విశ్లేషణ చేశారు. విశ్లేషణ చేసి మీరు చెప్పే లెక్కలు తప్పు అని 3.5 శాతానికి మించి లోటు ఉందని, కేంద్రం 2008-09వ సంవత్సరానికి ఇచ్చిన ఏడు కోట్ల రూపాయల ఇన్‌సెన్సీటీవ్‌ని వాపస్ తీసుకొందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఇది ఆర్థికంగా మీరు పెట్టిన హెల్దీ ప్రాక్టీసా? అని అడుగుతున్నాను. ఈ లెక్కలన్నీ నేను చెపుతున్నవి కావు. రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసి మాకు ఇచ్చిన పుస్తకాల్లోంచే చెపుతున్నాను. Accounts at a glance 2010-11 page no.13 అదే విధంగా A.G. Accounts మా దగ్గర ఉన్నాయి. పేజీ నెం.13, 14, ఈ రెండింటి ప్రకారం మీరు అంతకు ముందు తప్పుడు లెక్కలు చెప్పి తెప్పించుకొన్న ఇన్‌సెన్‌టీవ్‌ని కూడా వెనక్కి తీసుకొన్నారు. నేను ఒక సెన్‌టెన్స్ చదివి వినిపిస్తాను. కేంద్ర ప్రభుత్వం మీకు ఇచ్చిన ఇన్‌సెన్టీవ్ రిటర్న్ తీసుకొన్నట్లు మీరు చూపించిన గణాంకాల్లోనే ఉన్నాయి. దీనికి మీరు ఆర్థిక శాఖ చాలా బాగా పనిచేస్తోందని మీకు మీరు కితాబు ఇచ్చుకొంటే సరిపోదు. మీరు తప్పుడు లెక్కలు చూపించారని కేంద్రం ఈ అంకెల ద్వారా ఎత్తి చూపించింది.

2008-09 GSDP ప్లానింగ్ శాఖ ప్రొవిజనల్ అంచనాల ప్రకారం రూ.3,71,229 కోట్లు. 12 ఫైనాన్స్ కమీషన్ దాన్ని అంచనా వేసింది రూ.3,34,496 కోట్లు. మీరు క్విక్‌గా వేసిన ఎస్టిమేట్ కూడా రూ. 3లక్షల77వేల346 కోట్లు. ఇది కొంచెం అంకెలు చెప్పేప్పుడు డ్రై గా ఉంటుంది. But at the same time మీ

హ్యాలోనెస్ కానీ, మీరు చేసిన mischievous interpretation of Accounts గానీ, యాక్ట్‌ని గానీ ఇవి ఎత్తి చూపుతున్నాయన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. 2011-12 సంవత్సరానికి వచ్చేప్పటికి మీరు ప్లానింగ్ శాఖకు సమర్పించింది రూ.5,67,636 కోట్లు. 12 ఫైనాన్స్ కమీషన్ చాలా క్లియర్‌గా మీ అంచనాలు తప్పు, మీరు కేవలం రూ. 5,24,256 కోట్లుకు మాత్రం పరిమితం చేస్తే, (-) రూ.43350 కోట్లు. ఈ బడ్జెట్‌ని అంతా ఎక్కడ నుండి ఫిలప్ చేస్తారు? ఈ మిస్ మ్యాచ్‌ను మీరు ఎలా గేరప్ చేస్తారు? How you are going to take up the programmes which you have already committed.

మ.1.00

సర్, అదేవిధంగా అప్పులు మరియు కేపిటల్ ఎక్స్‌పెండిచర్ గత మూడు సంవత్సరాలవి చూసినట్లయితే 2010 -11లో అప్పులు రూ.18,723 కోట్లు కాగా కేపిటల్ ఎక్స్‌పెండిచర్ రూ.11,123 కోట్లు. 2011-12లో అప్పులు రూ.26,476 కోట్లు తీసుకున్నారు.కాగా రివైజ్డ్ బడ్జెట్ ఎస్టిమేట్ ప్రకారం రూ.14,966 కోట్లు ఖర్చు పెట్టారు. అదేవిధంగా రూ.28,068 కోట్లు 2012-13లో మీరు అప్పులుగా ప్రతిపాదిస్తే బడ్జెట్ ఎస్టిమేట్స్ ప్రకారం మీరు పెట్టబోయే కేపిటల్ ఎక్స్‌పెండిచర్ రూ.19,972 కోట్లు. ఇవన్నీ మీరు ప్రవేశ పెట్టిన బడ్జెట్ పుస్తకంలోని పేజ్ నెంబర్ 15లో వున్నాయి. అంటే మీరు తెస్తున్న అప్పులు, పెడుతున్న కేపిటల్ ఎక్స్‌పెండిచర్ మధ్య మిస్ మ్యాచ్ వుంది. అందువల్ల మీరు తెస్తున్న అప్పులు పాత అప్పుల్నితీర్చడానికి పనికొస్తున్నాయి తప్ప కొత్తగా మీరేమీ చేయటం లేదని నేను చదివి వినిపించాను. ఆడిటర్ జనరల్ క్లియర్‌గా చెప్పిన అంశాలనే నేను ఉటంకిస్తున్నాను. ఇక రెవిన్యూ మిగులు అంశానికొస్తే 2010-11లో రెవిన్యూ మిగులు రూ.2,462 కోట్లు కాగా అప్పులు మీరు చెల్లించింది రూ.7,881 కోట్లు. అంటే మిగులు మీ దగ్గర తక్కువుంది. అప్పులు ఎక్కువ చెల్లించారు. ఆ గ్యాప్‌ను ఫిల్ చేయటానికి మళ్లీ కొత్త అప్పులు చేశారు. 2011-12లో రెవిన్యూ మిగులు రూ.7779 కోట్లు మీరు అప్పులు చెల్లించింది రూ.7648 కోట్లు. 2012-13లో రెవిన్యూ మిగులు రూ.4444 కోట్లు కాగా చెల్లించాల్సిన అప్పులు రూ.8,813 కోట్లు అంటే దీనివల్ల ఏమర్థమవుతున్నదంటే రెవిన్యూ మిగులు మీరు చూపిస్తున్న దానికంటే రెట్టింపు అప్పుల్ని మీరు కొని తెచ్చుకున్నారు. పైగా మీరుబ్రహ్మాండంగా చెబుతున్నారు వేస్ అండ్ మీన్స్‌కు పోము. ఓవర్ డ్రాఫ్ట్ లేవు. ఒకే ఒక్క రోజు పోయామని. వీటి అర్థం ఏమిటంటంటే కొత్త అప్పులు తెచ్చి పాత అప్పులు కడుతున్నారు తప్ప ఒక్క అసెట్ క్రియేషన్ లేదని చాలా స్పష్టంగా చెప్పగలను. ఇవన్నీ మీరిచ్చిన అధికారిక లెక్కల్లో భాగమే తప్ప కొత్తగా నేను చెబుతున్నది కాదు.

అదేవిధంగా రూ. 30000 కోట్లబడ్జెట్ నుండి దాదాపు 1.50లక్షల కోట్లకు పెరిగాము. మరి నెట్ రిజల్ట్స్ ఏమిటి? ప్రపోర్షనేట్‌గా డెవలప్‌మెంట్ కూడా పెరగాలికదా? అసెట్ క్రియేషన్ రావాలి. జనాలకు అభివృద్ధి కనపడాలి. కష్టాల్లో ప్రభుత్వం కనపడాలి. ఇవ్వాళ ప్రజలకు కష్టాల్లో ప్రభుత్వం కనపడటం లేదు.

కనుమరుగైన ప్రభుత్వం సార్, కష్టాలు మరింత పెరిగిపోయాయి. పన్నులేమో ప్రతి సంవత్సరం 30 శాతం పెరుగుతున్నాయి. ప్రభుత్వ నిర్వహణ అయితే గత సంవత్సరానికంటే రెట్టింపయ్యింది. అంటే నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌ను విపరీతంగా పెంచటమే దీనికి కారణం. కమిటెడ్ ఎక్స్‌పెండిచర్‌ను, సోషల్ సెక్టార్‌లో పెట్టే ఖర్చులను ఒకసారి చూసినట్లయితే విపరీతంగా తేడా వస్తోంది. కేపిటల్ ఎక్స్‌పెండిచర్ ఏ సంవత్సరం కూడా రు. పది నుంచి రూ.15000 కోట్లకు దాట లేదు. దీని వల్ల చాలా స్పష్టంగా కనిపించేది మనం డెట్ ట్రాప్‌లో పడిపోతున్నాం. ఎక్కడా కూడా మనం అప్పుల ఊబి నుండి బైటికి రాకుండా తలసరి అప్పును ప్రతి సంవత్సరం పెంచుతూ పోతున్నాము తప్ప ప్రయోజం శూన్యమని మనవి చేస్తున్నాను. ఇవన్నీ ఒకసారి ఆలోచన చేయాల్సిన అవసరమున్నది. ఉదాహరణకు సాగు నీటి రంగానికి మీరు పెట్టిన ఖర్చులు చూస్తే 2010 - 11లో రూ.11,123 కోట్లు కేపిటల్ ఎక్స్‌పెండిచర్ అయితే అందులో రూ.9000 కోట్లు సాగునీటిరంగానికన్నారు. 2011 - 12లో రూ.14,960 కోట్లయితే అందులో రూ.10000 కోట్లు సాగునీటికి ఖర్చుపెట్టామన్నారు. 2012 - 13లో రు.19,972 కోట్లు కేపిటల్ ఎక్స్‌పెండిచర్ కోసం ఖర్చు చేశారనుకుంటే అందులో ఇరిగేషన్‌కు రు.13,936 కోట్లు ఖర్చు చేశారన్నారు. ఎక్కడైనా నీళ్లు వచ్చాయా? ఇరిగేషన్ కార్యక్రమం క్రింద ఎక్కడైనా నీళ్లు పారాయి, రైతులు పంటలు పండించారని మనం చూపగలిగామా సార్? నేను ప్రభుత్వాన్ని ఈ మధ్య జల యజ్ఞం క్రింద రాష్ట్రంలో 2004 నుంచి నిర్మించిన ఎత్తిపోతల పథకాలు ఎన్ని, వాటికి ఎంత వ్యయం చేశారు, వాటికి ఎంత విద్యుత్ కావాలని ఒక ప్రశ్న అడిగాను. మొన్న 17వ తేదీన ఇది సభలో చర్చకు వచ్చింది. సార్, నేను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారి అటెన్షన్‌ను డ్రా చేస్తున్నాను. ఎందుకుంటే మొన్న గవర్నర్ గారి అడ్రస్‌పై జరిగిన చర్చ సందర్భంగా వారు రిప్లై ఇచ్చేటప్పుడు వీటన్నిటికీ పవర్ ఎక్కడుందని నేను ముఖ్యమంత్రి గారినడిగితే అన్నీ వున్నాయిలే అని ఒక్క స్వీపింగ్ పదం వాడారు. నేను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. 28 ఎత్తిపోతల పథకాలకు గాను మీరు రూ.98. 448 లక్షల కోట్లు ఖర్చు పెట్టబోతున్నారు. దానికి 5,766 మెగావాట్లు పవర్ కావాలి. వేరీజ్ ద పవర్? దాని కోసం మీరు తీసుకున్న కార్యక్రమం కాని చొరవ కాని ఏమిటి? ఈ బడ్జెట్‌లో ఏమైనా ఎలకోషన్ వుందా? ఈ 28 ఎత్తిపోతల పథకాలకు రు. లక్ష కోట్లు ఖర్చుపెట్టబోతున్నారు. సార్, ప్రభుత్వం దీనికి నిర్దిష్టంగా సమాధానం చెప్పాలి. ఒకవైపు ఇరిగేషన్‌కు వేల కోట్లరూపాయలు బడ్జెట్‌లో చూపిస్తున్నారు. కాని పెట్టాల్సిన చోట మీరు ఖర్చు పెట్టకుండా ప్రజల్ని మభ్యపెడుతున్న పరిస్థితి వుంది. అదేవిధంగా బడ్జెట్ కేటాయింపులు ఒక లాగా, రిలీజెస్ ఒకలాగా వుంటాయన్న దానికి ఒక ఉదాహరణ చెబుతాను.2008-09లో వైద్య ఆరోగ్యశాఖ బడ్జెట్‌లో 13 శాతం మిగులు వుంది. ఖర్చు పెట్టలేదు. అదేవిధంగా 2009-10లో కూడా 15 శాతం ఖర్చు కాకుండా మిగులు వుంది.2010-11లో 9 శాతం వుంది. అలాగే ఇరిగేషన్ మరియు మైనర్ ఇరిగేషన్ రంగాలలో అలార్మింగ్ ఫిగర్స్. మిగిలిపోయాయి. అందుచేత ఆర్థిక శాఖా మంత్రి గారు దీని మీద దృష్టి పెట్టాలి. 2008-09లో మీరిచ్చిన బడ్జెట్ వివరాల ప్రకారం సాగు నీటి రంగానికి కేటాయించిన బడ్జెట్‌లో 39 శాతం మిగులే. అంటే ఖర్చు పెట్టలేదు. 2009-10లో 22 శాతం

ఖర్చు పెట్టలేదు. 2010-11లో 28శాతం వుంది. మైనర్ ఇరిగేషన్‌లో కూడా 57 శాతం మిగులు వుంది. 2008-09లో రు.10910 కోట్ల బడ్జెట్‌కు గాను 42 శాతం మిగులు. 2010-11లో 46 శాతం మిగులు వుంది. కారణమేమంటే మార్చి నెల ఆఖరులో విడుదల చేస్తారు. మళ్లీ మార్చి 31 వతేదీన విత్‌డ్రా చేసుకుంటారు. అందువల్ల ఇవన్నీ కాగితాల మీద చూపించే అంకెలే తప్ప జనాల్ని మభ్య పెట్టే అంకెలే తప్ప వాస్తవంగా కాలువల్లో నీరు పారించే నిధులు కావు. మొబిలైజేషన్ అడ్వాన్సులిచ్చి మళ్లీ పట్టించుకోకుండా గాలికొదిలేయటం వల్లనే ఇంత బడ్జెట్‌ను ఆర్థిక సంవత్సరం చివరలో విడుదల చేసినట్లు చూపడం తరువాత మళ్లీ నిలుపుదల చేసుకోవటం. వీటన్నిటికీ ఆర్థిక శాఖ మంత్రి గారిని చెప్పమనండి నేను కోట్ చేస్తున్నది కూడా మీరిచ్చిన 2010-11 బడ్జెట్ పుస్తకంలోని పేజ్ నెంబర్ 35లోవే. కావాలంటే నేను మళ్లీ చదవమంటే చదువుతాను. మీరు బడ్జెట్ కేటాయించినట్లు చూపడం, ఖర్చు పెట్టకుండా మిగిలించుకోవడం. అది కూడా సోషల్ సెక్టార్లకు అంటే ఇరిగేషన్ మరియు ఆరోగ్య శాఖ వంటి ప్రధానమైన శాఖలకు కమిటెడ్ ఎక్స్‌పెండిచర్ చేయకపోవడం వంటివి ప్రధానంగా కనిపిస్తున్నాయి. ప్రజలకేమో చిన్న చిన్న పప్పు బెల్లాల వంటివి పంచిపెడుతూ మీరేమో పౌడర్లు, స్నో వంటి కాస్మెటిక్స్ కోసం ఖర్చు చేస్తున్నట్లు జనంలో వున్న మాట. అంటే మీరు కమిటెడ్ ఎక్స్‌పెండిచర్‌ను ప్రజలకుపయోగపడే సోషల్ సెక్టార్‌లో ఖర్చు చేయడం లేదని నేను ప్రధానంగా మీ ప్రభుత్వం పై చేస్తున్న ఛార్జ్ అని మనవి చేస్తూ దీనికి ఆర్థిక మంత్రి గారు తగిన సమాధానం చెప్పాలని డిమాండ్‌చేస్తున్నాను.

(ఈ సందర్భంగా అధికార పక్ష సభ్యులు శ్రీ ఆనం వివేకానంద రెడ్డిచే అంతరాయం )

ఇది మీరు వాడిన పదాలే. సార్, ముఖ్యమంత్రి గారుపాత తెలుగు సినిమాల్లో రాబిన్‌హుడ్ మాదిరిగా హీరో ధనవంతుల దగ్గర దోచుకొని పేదవారికి పంచినట్లుగా మేం ధనవంతులకు మాత్రమే పన్నులు వేస్తున్నాము తప్ప పేద ప్రజలకు వేయటం లేదని ఒక మాట చెప్పారు. కాని వాస్తవాలు దానికి భిన్నంగా వున్నాయి. కావాలంటే గణాంకాలు చదువుతాను. ధనవంతులు కట్టే ఇన్‌కంట్యాక్స్, ప్రాపర్టీ ట్యాక్స్, ఆస్తి పన్ను, వస్తువుల పన్నులు, సేవల పన్నులు తదితర పన్నుల వంటివిచూస్తే మనకు 2010 - 11లో రు.60,376 కోట్లు వస్తే చిన్న వాళ్ల నుంచి పప్పులు, ఉప్పులు తదితరాల నుంచి వసూలు చేసినపన్నులు రు. 46,607 కోట్లున్నాయి. అంటే మీరు చెబుతున్న రాబిన్‌హుడ్ తరహా పాత తెలుగు సినిమా స్టోరీ శుద్ధ తప్పు అని చెప్పడానికి ఈ అంకెలు సరిపోవా అని నేను అడుగుతున్నాను.

మ. 1.10

ఈ రోజు మీరు చెబుతున్న తీరు పాత తెలుగు సినిమా కాని, రాబిన్ హుడ్ స్టోరీలాగ ఉందనేది శుద్ధ తప్పని చెబుతున్నాను. ఈ పాలసీల వల్ల సంపన్నులు మరింత సంపన్నులుగా మారుతున్నారని, బీదల మీద పని భారం మోపుతున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. ఈ ఫిగర్స్ అన్నీ నేను చెప్పేవి కాదు సర్. ఇవన్నీ మీ పుస్తకాల ద్వారా శాసనసభలో పెట్టినవే. బియ్యం, పప్పు, ఉప్పు, పంచదార, కిరోసిన్, వస్త్రాలు, మందులను కూడా వదలి పెట్టలేదు.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిః మా ట్యాక్సేషన్ పాలసీ కూడా తేనెటీగ పువ్వుల నుండి తేనెను ఎలా తీసుకుని తేనెపట్టు చేస్తుందో అదే మాదిరిగా మేము చేస్తున్నాము తప్ప ఎవరినీ పీడించడం లేదు. మేము పేదవారికి ఇబ్బంది లేకుండా చేస్తూ సంక్షేమ కార్యక్రమాలు ఒక పక్క కొనసాగిస్తూ, మరొక పక్క కొత్త ప్రోగ్రామ్స్ చాలా తీసుకురావడం జరిగింది. ఇవన్నీ పేదలకు ఉపయోగపడే విధంగా చేయడం జరుగుతుంది.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావుః ముఖ్యమంత్రిగారు చాలా చక్కగా చెప్పారు. పువ్వు మీద తేనెటీగ సున్నితంగా పువ్వు చెడిపోకుండా, పుప్పొడి పడకుండా ఏ రకంగా తేనెను పీలుస్తుందో ఆ విధంగా మనుష్యులకు తెలియకుండా జేబుల నుండి తీసుకుంటున్నారని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు సర్.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిః ఎటువంటి ఇబ్బంది లేకుండా పువ్వు చెడిపోకుండా పువ్వుకు ఇబ్బంది లేకుండా ఎలా తేనెను తీసుకుంటుందో అలాగే పేదవారికి ఇబ్బంది లేకుండా ట్యాక్సేషన్ చేసి పేదవారికి సంక్షేమ కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. వారి ఇంటర్ప్రిటేషన్‌లో ప్రాబ్లమ్ ఉంది. అందుకే మీరు ఆ పక్క కూర్చున్నారు, మేము ఈ పక్క కూర్చున్నాము. మీ మైండ్‌సెట్ మార్చుకోవాలి. రైతులకు సంబంధించిన సంక్షేమ కార్యక్రమాలు ఈ ప్రభుత్వం పెద్దయెత్తున చేస్తుంది. ట్యాక్సేషన్‌కు సంబంధించి ఖచ్చితంగా రెవిన్యూ ఉన్నప్పుడే ఈ సంక్షేమ కార్యక్రమాలు కొనసాగించగలము. సున్నితంగా ఇబ్బంది లేకుండా పేదవారి నుండి ట్యాక్స్ కలెక్ట్ చేసి సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు పెడుతున్నాము.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా ట్యాక్సేషన్‌కు కూడా లిమిటేషన్ ఉంటుంది. రేషనలైజ్ చేసి ఒక పద్ధతి ప్రకారం ట్యాకేషన్ వేస్తే ఇబ్బందులుండవు. పేదవాడిని చితక్కొట్టే పద్ధతిలో చేస్తే సమస్యలు వస్తాయి. ఈ రాష్ట్రంలో ఎంత ట్యాక్సేషన్ వేస్తున్నారో అంత అవినీతి జరుగుతుందనేది మరచిపోతున్నారు. వారు చెప్పినట్లుగా ఎవరికీ నొప్పి తగలకుండా వారిని త్రాగించి మత్తులో పెట్టి మొత్తం లాక్కునే పరిస్థితికి వచ్చారు. పేదవాడి బలహీనతను ఆసరాగా తీసుకొని వారి నుండి ఎక్కడికక్కడ లాగేసే పరిస్థితి ఉంది. మద్యానికి సంబంధించి రూ.18000ల కోట్లలో

అవినీతి రూ.15000 కోట్లు అధ్యక్షా. ఇదొక బంగారు బాతు గుడ్డు సామెతలాగా ఉంది. బంగారు బాతు రోజుకొక బంగారు గుడ్డు పెడుతుంటే ఒక దురాశాపరుడు దానిని కోస్తే గుడ్లు ఎక్కువ వస్తాయని కోశాడు, అప్పుడు బాతు చనిపోయింది, గుడ్లు పోయాయి, అతను రోడ్డు మీద పడ్డాడు. మీ ట్యాక్సేషన్‌కూడా భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో హయ్యెస్ట్ ట్యాక్సేషన్ ఉంది. అలాగే హయ్యెస్ట్ అప్పు కూడా మన రాష్ట్రంలో ఉంది. ఈ రెండూ మీ జేబులలోకి తప్ప సంక్షేమానికి ఖర్చు పెట్టలేదు. ఆ లెక్కలు మా చంద్ర శేఖర్ రెడ్డిగారు చెబుతున్నారు.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిః ఒక లైటర్‌వీన్ కామెంట్ కూడా భరించలేని పరిస్థితిలో ఉంటే I can only pity them.

శ్రీ రావుల చంద్ర శేఖర్ రెడ్డిః ఈ సందర్భంగా నాకు ఒక ఫ్రేజ్ గుర్తుకు వస్తుంది. If you are not in a position to convince the people, try to confuse them. జరిగింది అదే సర్. కన్విన్స్ చేయలేరు కాబట్టి కన్‌ఫ్యూజ్ చేస్తున్నారు. నిజంగా మీరు పన్నులు వేసి పేదవారిని పిండుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 2004లో పెట్రోల్ ధర రూ.40 లుంటే ఈ రోజు రూ.73 లు ఉంది. దేశంలో ఎక్కడైనా ఇంత ధర ఉందా? అని ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. డీజిల్ ధర 2004లో రూ.25 ఉంటే ఇప్పుడు రూ.48.08 ఉంది. దేశంలో ఎక్కడైనా ఈ ధరలున్నాయా? Highest taxation on petrol and diesel is only in Andhra Pradesh. కాంప్లెక్స్ ఎరువులు 2004లో రూ.250 నుండి రూ.300 వరకు ఉంటే ఎనిమిది సంవత్సరాలలో రూ.500 నుండి రూ.800 వరకు వేరియస్ బ్రాండ్స్ మీద పెరిగింది. అంటే 175 శాతం పెరిగింది. బిపిటి విత్తనాలు 30 కిలోలు రూ.360 నుండి రూ.390కి వచ్చేవి కాని ఇప్పుడు అవి రూ.750 నుండి 930కి పెరిగాయి. ఈరోజు రవాణా రంగం చాలా కీలకమైంది. వ్యవసాయానికి కీలకం గ్రామీణ ప్రాంతాలకు రవాణాకు సంబంధించి రూ.300 నుండి రూ.350లు ఉంటే ఈ రోజు రూ.600 నుండి రూ.700 అంటే వంద శాతం పెరిగింది. దాని ప్రకారం మద్దతు ధర తీసుకుంటే రూ.560లుంటే ఇప్పుడు రూ.1030కి 78 శాతం పెరిగింది. పెట్రోల్, డీజిల్, ఫెర్టిలైజర్ ఇతర అన్ని అంశాలు 120 శాతం నుండి 200 శాతం వరకు పెరిగితే రైతులకు వచ్చేసరికి 74 శాతం నుండి 75 శాతం పెరుగుతాయి. కాకులను కొట్టి గ్రద్దలకు వేస్తున్నట్టుగా ఈ ప్రభుత్వం చేస్తుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః దయచేసి కూర్చోండి. ఇంతసేపు మాట్లాడితే ఎలా? చాలామంది మాట్లాడాలి.

శ్రీ రావుల చంద్ర శేఖర్ రెడ్డిః లక్షా నలభై అయిదు వేల కోట్ల బడ్జెట్ గురించి 45 నిమిషాలు అయినా మాట్లాడకపోతే ఎలా? నేను చెప్పే దానిలో తప్పులుంటే చెప్పమనండి , కరెక్ట్ చేసుకుంటూను.

పొగిడితేనే బాగుంటుందని భావిస్తే అన్యాయం సర్. విమర్శను జీర్ణం చేసుకోవాలి. సద్విమర్శ సర్. బడ్జెట్‌లో చాలా కొటేషన్స్ చెప్పారు. మూడు చెట్లు నాటాలని, ఒక చెట్టు నీడకు, ఒక చెట్టు అందానికి, ఒక చెట్టు పండ్లకు ఆహారానికి అని చెప్పారు. చెట్లన్నీ మీరే కొట్టి వేస్తున్నారు, తింటున్నారు కాని ప్రజలకు ఏమి ఉంచడం లేదని మేము చెప్పాలి కదా సర్. చాలా మంది ముఖ్యమంత్రిగారిని కిరణ్ కుమార్ రెడ్డి గారి ప్రభుత్వం, కిరణ్ కుమార్ రెడ్డిగారి ప్రభుత్వం అని పొగడడానికి ప్రయత్నం చేస్తున్నారు. పొగడ్త అనేది మూడు కాళ్ల కుర్చీలాంటిది సర్. విర్రవీగి వెనుకకు ఒరిగితే అది క్రిందకు పడవేస్తుంది సర్. ఆ మాట నేను చెప్పడం లేదు, మహాత్మగాంధీగారు చెప్పారు. ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రిగారిని పొగుడుతున్నారు. బాగుంది. గత ఏడు సంవత్సరాల ప్రభుత్వాలు ఎవరివి? అవి మీవి కావా? ఆ పాపాన్ని, ఆ శాపాన్ని మీరు మోయరా? రూ.లక్ష కోట్లు దోపిడీ చేసిన ఆయన ఓదార్పు పేరుతో ఊర్లు తిరుగుతుంటే చేష్టలుడిగి పోయి మా మీద పడతారేమిటి సర్? ఈ సందర్భంగా మీరు పెట్టే ఖర్చులను ఒకసారి తీసుకుంటే పబ్లిసిటీ మీద విపరీతంగా ఖర్చు పెడుతున్నారు.

మన ముఖ్యమంత్రిగారు క్రికెట్ ప్లేయర్, కెప్టెన్ కూడా. ఇండియన్ క్రికెట్ టీమ్‌లాగానే ఉంది అతని పరిస్థితి కూడా. అడ్వర్టయిజ్‌మెంట్సు ఎక్కువ, ఆడడం తక్కువ, మనది కూడా అదే పరిస్థితి సర్. అసెంబ్లీకి వచ్చేటప్పుడు క్రికెట్ మ్యాచ్ టివిలో చూసి వచ్చాను, ఆఖరి మ్యాచ్ కూడా ఓడిపోయేలా ఉంది. ప్రభుత్వంలో అడ్వర్టయిజ్‌మెంట్సు తప్ప వాస్తవంగా ఏమి కనిపించడం లేదు. అడ్వర్టయిజ్‌మెంట్సు మీద మీరు ఖర్చు పెడుతున్న గణాంకాలు చూడండి. హోర్డింగ్సు, బ్యానర్సు మీద విపరీతంగా ఖర్చు పెడుతున్నారు. రూపాయికి కిలో బియ్యం ఇస్తే రూ.100 కోట్ల పబ్లిసిటీ ఖర్చు . పబ్లిసిటీకి ఖర్చు పెట్టాలి కాని ఎక్కువ పెడితే వెగటు వేస్తుంది. సినిమాలలో రూపాయి కిలోబియ్యం, జల ప్రభ అని రకరకాలుగా పబ్లిసిటీ చేస్తున్నారు.

మ.1.20

కాని అది ఎంత మందికి వెళ్తుందో అనలైజ్ చేసే ప్రయత్నం చేయండి. ఎంత ఖర్చు పెడుతున్నాము, దాని వల్ల ఎన్ని కుటుంబాలకు సహకారం చేసే ప్రయత్నం చేస్తున్నామో చూడవలసిన అవసరం ఉంది. గ్రామ పంచాయతీ డబ్బులను ఖర్చు చేయకుండా ఫ్రీజ్ చేస్తున్నారు. 15.12.2011న ఒక ఆర్డర్ ఇచ్చారు. గ్రామ పంచాయతీల దగ్గరున్న డబ్బులను ఎ ఖర్చు పెట్టడానికి వీలు లేదని, అత్యవసరం వస్తేనే ఖర్చు పెట్టాలని - however all expenditure towards civil work shall be deferred అని చెబుతున్నారు. This is your order, dated 15.12.2011. గ్రామ పంచాయతీల వాళ్లు, ఏదో వాళ్ల పనులు చేసుకొని డబ్బు పోగుచేసుకుంటుంటే దానిని కూడా ఫ్రీజ్ చేస్తూ మేము వేస్

అండ్ మీన్స్‌కి వెళ్లము, ఓవర్ డ్రాఫ్టకి వెళ్లము, పి.డి అకౌంట్‌లో వేసుకుంటున్నారు, చెల్లింపులు ఉండవు అని చెబుతున్నారు. ఇది కూడా ఒక మేనేజ్‌మెంటేనా? సమీక్ష చేయరా? ఒక వైపు ప్రభుత్వ భూములను అమ్మకం చేసి ఆదాయాన్ని పెంచుకుంటున్నారు, ఎక్సైజ్ శాఖ నుండి 18-20 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చే విధంగా మీరు చూసుకుంటున్నారు. ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుంది. మీరు సంక్షేమ కార్యక్రమాల కోసం ఎంత డబ్బును ఖర్చు పెడుతున్నారు? మద్యం మీద మీరు సంపాదించే డబ్బు కంటే తక్కువ డబ్బు సంక్షేమం కోసం ఖర్చుపెట్టి బ్రహ్మాండమైన సంక్షేమం చేస్తున్నామని, దానికి కోట్ల రూపాయలతో ప్రచారం చేసుకుంటే ప్రజలు హర్షించరు సార్. మాటి మాటికి ఇక్కడ ఉండే వాళ్లు అక్కడికెళ్లి కూర్చున్నారని చాలా సందర్భాలలో చెప్పారు. ప్రజల సమస్యలను ప్రతిబింబించడానికి వాక్ అవుట్ చేస్తున్నాము. వాకవుట్ అనేది ప్రజాస్వామ్యంలో భాగం. ప్రజా సమస్యలను వాక్ అవుట్‌లో రిఫ్లక్ట్ చేస్తున్నాము. లోగోం కా దర్ద్ కా ఆవాజ్ దేనే కేలియే యహా ఆయా హై హం. మీరు అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. నేను పొగడ్త కోసం చెప్పడం లేదు. దర్ద్ అంటే బాధ. బహుశః వాళ్లకు అది సంతోషంగా అనిపిస్తోందేమో నాకు తెలియదు. మీరు మంచి మిమిక్రీ ఆర్టిస్ట్. మంత్రి పదవి పోయినా మీకు ఇంకో వ్యాపకం ఉంది. మాకు ఇంకొకటి లేదు. నిన్నటికి నిన్న స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌కి సంబంధించి ............

శ్రీ ఇ. ప్రతాప్ రెడ్డి : అధ్యక్షా, మిమిక్రీ ఆర్టిస్ట్ ఎవరో, ఆర్టిస్ట్ ఎవరో రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ తెలుసు. ఎప్పుడు ఏమి మాట్లాడాలో ఏ ఎండకి ఏ గొడుగు పట్టాలో వారికి తెలుసు. కర్మ కొద్ది వారు వారి లీడర్‌షిప్‌లో పనిచేస్తున్నారు. వారికి అంటిందో లేదో నాకు తెలియదు. వారు అనే ముందు మేము ఏ మిమిక్రీ చేసామో ఆలోచించాలి. కల్చరల్ యాక్టివిటీస్ జరుగుతున్నాయి. మాకంటే ఎక్కువ వాళ్లే పాల్గొంటున్నారు. ప్రజా జీవితంలో కూడా నటిస్తున్నారు. ఇది నేను చెబుతుంది కాదు. స్వయంగా ఎన్.టి. రామారావు గారే చెప్పారు.

శ్రీ రావుల చంద్రశేఖర రెడ్డి : సార్ నేను దురుద్దేశంతో మాట్లాడ లేదు. ఆయనకున్న ట్యాలెంట్‌ను చెప్పే ప్రయత్నం చేసాను. స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌కి సంబంధించి, ఆ సంస్థల గౌరవ అధ్యక్షుడైన ఏ.ఆర్.కె. రెడ్డి అనే ఆయన ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఆ కార్యదర్శికి పేపర్లు ఇచ్చారు. పదిహేను రోజులలో మీరు పవర్ కట్ ఎత్తివేయకపోతే, మొత్తం పరిశ్రమలు నిలిచిపోతాయని అన్నారు. ప్రభుత్వ పనితీరుకు ఇంతకంటే నిదర్శనం ఏమి కావాలని అంటున్నాను. చిన్న తరహా పరిశ్రమలు ఉండబట్టే, వేల మంది కార్మికులు అందులో పనిచేస్తున్నారు. ఆ కార్మికులు ఇప్పుడు రోడ్డున పడతారు. ఆ ఘనత, గొప్పతనం మీది అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. పవర్ కట్స్ పేరు మీద చిన్న తరహా పరిశ్రమలను మూసి వేసే పరిస్థితికి తెస్తున్నారు. పెద్ద వాళ్లకు రకరకాల రాయితీ ఇచ్చుకుంటూ వెళ్తున్నారు. బీర్ తయారు చేయడానికి ఇరవై నాలుగు గంటలూ అనుమతి ఇస్తున్నారు. ఎవరిని ఉద్ధరించడానికి ఇస్తున్నారు? 24X7, ఇరవై నాలుగు గంటలు బీర్ దొరుకుతుంది గాని, నీరు దొరకడం

లేదు. ఎవరికి ఉపయోగ పడే కార్యక్రమాలు ఇవన్నీ? ప్రజల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఏమి చెప్పారు? దశల వారీగా మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తామని అన్నారు. ఇప్పుడు దశల వారీగా మద్యాన్ని ఉధృతంగా పెంచుతూ పోతున్నారు. దయాకర్ రావు ఇంతకు ముందు ఒక సందర్భంలో చెప్పారు. రైతు పడిన ఇబ్బందిని గురించి ఆయన చెప్పారు. కొత్త సభ్యులు విన్నారో లేదో! ఒక రైతు ఫెర్టిలైజర్ కోసం లైన్‌లో నిలబడితే ఆయన పర్స్‌ను కొట్టేసారు. తరువాత ఆయన బస్‌స్టాండ్‌లో కూర్చొని ఏడుస్తుంటే, ఒక యువకుడు వచ్చి ఆ రైతుకు వంద రూపాయలు ఇచ్చి, అన్నం పెట్టించి, బస్ టికెట్ తీసి ఆయన్ని ఊరికి పంపించాడు. ఆ రైతు ఊరికెళ్ళగానే ఆ యువకుడి గురించి గొప్పగా చెప్పుకున్నాడు. కొట్టేసింది ఆ యువకుడని పాపం ఆ రైతుకు తెలియదు. అలా ఈ ప్రభుత్వం కూడా ప్రజల డబ్బును కొట్టేసి సంక్షేమ రూపంగా ఇస్తున్నారు. సమీక్ష చేయమని నేను అడుగుతున్నాను. మైన్స్ విషయంలో దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో భుములను కొల్లగొడుతున్నారు. స్పెషల్ ఎకనామిక్ జోన్స్ ఎక్స్‌ప్లాయిటేషన్, ఎలిమినేషన్ జోన్లుగా మారాయి. రైతులను ఎలిమినేట్ చేస్తున్నారు. వాటి మీద సమీక్ష చేయవలసిన అవసరం ఉంది. లోప భూయిష్టమైన ఆర్థిక విధానాలతో ఉన్నాము. రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉందని తెలియజేస్తున్నాను. మీరు అక్కడ కూర్చున్నప్పుడు రకరకాల చిట్టీలు మీకు అధికారులు అందిస్తున్నారు. మేమున్నప్పుడూ అలాగే ఇచ్చేవారు. కొంచెం విచక్షణను యూజ్ చేయండి. ఫ్లాష్ న్యూస్‌ల పేరుతో రకరకాలుగా చెబితే మీకు శోభనివ్వదు. డెఫినెట్‌గా మీరు ప్రజల వద్దకు వెళ్లాలి. మా నాయకుడు కరవు వచ్చినప్పుడు 23 జిల్లాలలో పర్యటించారు. విద్యార్థుల కోసం రోడ్డెక్కారు. జనంలో చంద్రబాబు నాయుడు గారుంటే, ఏ.సి రూమ్‌లో ప్రభుత్వం ఉంది. మాటిమాటికి నిందలు వేయడం ఏమీ బాగోలేదు.

డా.ఎస్. శైలజా నాథ్ (ప్రాథమిక విద్యా శాఖ మంత్రి): అధ్యక్షా, రావుల చంద్ర శేఖర రెడ్డి గారి ప్రసంగం కొనసాగుతోంది. ఆయన ఉత్సాహంగా మాట్లాడుతున్నారు. బాబు గారు పెద్దలు, వారు తిరగాలి. రైతులకు చేసిన అన్యాయ పరిపాలనకి ఆ పాప పరిహారానికి వారు తిరగాలి. ఇంకా తిరగాలి. వ్యవసాయం దండగని, ఈ రాష్ట్రంలో వ్యవసాయాన్ని నట్టేట ముంచేసిన పాపానికి వారు తిరగాలి. వారి కాలంలోనే ప్రభుత్వ విద్యకు గ్రహణం పట్టింది. కొత్త రెసిడెన్షియల్ స్కూల్‌ని పెట్టించలేదు, ఒక్క హాస్టల్‌ని నిర్మించలేదు, మెస్ ఛార్జీలను కూడా పెంచలేదు. ఆ పాప పరిహారం కోసం తిరగవలసిందే. ఏ ఇజం లేదు టూరిజం తప్ప అని అన్నారు. కొత్త ఇజాన్ని ప్రచారం చేస్తూ, కోటాను కోట్ల ప్రజా జీవితాలతో ఆడుకున్న పాప పరిహారానికి తిరగవలసిందే. అక్కడ కూర్చున్నందుకు తిరగవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ) : అధ్యక్షా, మంత్రి గారు లెస్తే, ఏదో పాజిటీవ్ సజెషన్స్ ఇస్తారని అనుకుంటే అన్ ఛారిటబుల్ రిమార్క్స్ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రజలు ఏమంటున్నారో ఈ శాసన సభ సాక్షిగా

ప్రభుత్వం వినాలి.  ఆపద వస్తే అన్న లాగ, కష్టం వస్తే కొడుకులాగ ఆదుకోడు ఏ నాయకుడు చంద్రబాబు లాగ అని రాష్ట్ర ప్రజలు చెబుతున్నారు. అనంతపురం జిల్లాకి కరవు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి గారు వస్తే,  ఆయన అరగంటలో, హెలికాప్టర్ నుండి డాయాస్ ఎక్కి, డాయాస్ మీద నుండి హెలికాప్టర్ ఎక్కి ఢిల్లీకి వెళ్లిపోయారు.  అనంతపురం రైతులలో ఒక్కరినైనా పలకరించారా అని వారిని, శైలజానాథ్ గారిని అడుగుతున్నాను. ** • ఈ శాసన సభ వేదికగా ఇట్లాంటి మాటలు మాట్లాడడం పద్ధతి కాదు. చంద్రబాబు నాయుడు గారు వ్యవసాయం దండగని అన్నారని మాట్లాడారు. ఏ రోజు, ఎక్కడ, ఎవరితో అన్నారో ఈ శాసన సభ వేదికగా చెప్పాలని నేను సవాల్ చేస్తున్నాను.  ఇప్పటికైనా మీ పద్ధతిని మార్చుకోండి. చంద్రశేఖర రెడ్డి గారు చెప్పిన సలహాలను, సూచనలను constructive criticism గా తీసుకోవాలి. ఇవ్వాళ ప్రజలు మద్యానికి బానిసలవుతున్నారని వారు అన్నారు.  ఈ ప్రభుత్వమే మద్యానికి బానిస అయ్యిందని, మద్యం ముడుపులకు మంత్రులు బానిసలవుతున్నారని చెబితే దానిని జీర్ణించుకోలేక, మార్చుకోలేక ఆయన మీద, మా నాయకుడి మీద ఎదురుదాడి చేస్తున్నారు. ఈ పద్ధతి మంచిది కాదు.

మ.1.30

డా.ఎస్.శైలజానాథ్: అధ్యక్షా, అనంతపురం జిల్లాల్లో మొవ్వకుళ్లు తెగులు వస్తే తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మోనోక్రోటోఫాస్ పురుగుమందు పంపిణీ చేసిన విషయం బహుశా కేశవ్ గారు మరిచిపోయి ఉంటారు. ఇటీవల ప్రకటించిన ఇన్‌పుట్ సబ్సిడీకి రూ.280 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది.  కేశవ్ గారు ఒక మాట చెప్పారు.  కిరణ్‌కుమార్ రెడ్డిగారి ప్రభుత్వం అనంతపురం జిల్లా సమస్యల పట్ల శాస్త్రీయంగా అధ్యయనం చేయించే ప్రక్రియ చేపట్టడంతో బాటు ఈ బడ్జెట్‌లో ఇన్‌పుట్ సబ్సిడీకి రూ.200 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది.

(అంతరాయం)

మద్యం కిక్కు మాకు కాదు, రాత్రింబవళ్లు మద్యం గురించి ఆలోచించి ఆలోచించి కిక్కు ఎక్కువై ప్రజాధనం, ప్రజా సమయం వృథా చేస్తూ ఇపుడు మీరు సాగించే ఆ ప్రక్రియ మాకు తెలుసు, రాష్ట్ర ప్రజలకు తెలుసు.  ఇదొక్కటే కాదు చెప్పవలసినవి చాలా ఉన్నాయి.  వ్యవసాయదారుల పట్ల వీరు చూపించే అత్యంత ఘోరమైన ప్రవర్తన, విద్యార్థుల పట్ల వీరు చూపించే ప్రేమ వెరసి మీ పరిపాలన ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి తెలుసు.  నిస్సంకోచంగా,** • ......... (మైక్ కట్ చేయబడింది).

(అంతరాయం)

• Expunged as ordered by the Chair
• Expunged as ordered by the Chair

MR.DEPUTY SPEAKER: Chandrasekhar Reddy garu, please leave it at that.

(తెలుగుదేశం సభ్యులు శ్రీ పి.కేశవ్‌కు మైక్ ఇవ్వాల్సిందిగా కోరసాగారు)

I cannot give you the mike.

(అంతరాయం)

మీరు మాట్లాడాలనుకున్నది చంద్రశేఖర్ రెడ్డి గారు మాట్లాడతారు. Chandrasekhar Reddy garu, please conclude.

(అంతరాయం)

మీ పార్టీకి చెందిన సభ్యులకే మైక్ ఇస్తున్నారు. మీ తరపున చంద్రశేఖర్ రెడ్డి గారు మాట్లాడతారు.

(అంతరాయం)

Please take your seat.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిః అధ్యక్షా, వాస్తవంగా, ఆరోగ్యకరంగా చర్చ జరగాలంటే ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతుంటే మంత్రులు జోక్యం చేసుకోరాదు. మంత్రులు మాట్లాడినపుడు మాపై ఆరోపణలు చేసినపుడు రిజాయిండర్ కోసం మాలో ఒకరికి అవకాశమివ్వాలి. మేం మొన్న కూడా చూశాం. ప్రధాన ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతున్నప్పుడు 17మందికి మైక్‌లు ఇచ్చారు. అంత సేపు ఎగ్జాస్ట్ అవుతుంది. ఆరోగ్యకరమైన చర్చ జరగాలంటే ప్రభుత్వం సహకరించాలి. శైలజానాథ్ గారు మాట్లాడుతూ సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. అందుకే కేశవ్ గారికి రిజాయిండర్ ఇవ్వడానికి ఒక నిమిషం అవకాశమివ్వమని కోరాం. మైక్ ఇచ్చినపుడే వాస్తవాలు జనాలకు తెలుస్తాయి.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః మీరు కంక్లూడ్ చేయండి. Afterwards I will think about it.

(అంతరాయం)

ఇలా అయితే సభను నడుపుకోలేం. బడ్జెట్ పైన చాలా మంది ఇతర పార్టీలకు చెందిన సభ్యులు మాట్లాడవలసిన వారున్నారు. వారు కూడా చర్చలో పాల్గొనవలసి ఉంది.

(అంతరాయం)

వారు చెప్పాలనుకున్నది చెప్పారు. వారికి మైక్ ఇచ్చాను. చంద్రశేఖర్ రెడ్డి గారూ, మీరు మాట్లాడండి.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిః అధ్యక్షా, అనంతపురం జిల్లాకు సంబంధించి ఆ జిల్లాలో ఇన్‌పుట్ సబ్సిడీ పద్ధతిని తీసుకొచ్చి ప్రజలకు తెలియజేసింది ఎవరు సార్? తెలుగుదేశం ప్రభుత్వం, చంద్రబాబు నాయుడు గారు కాదా అని అడుగుతున్నాను. అనంతపురం జిల్లాకు సోనియా గాంధీ గారిని తీసుకొచ్చి చనిపోయిన 22కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.20000 చొప్పున ఇచ్చినది ఎవరు? ఆ తరవాత ఇన్ని సంవత్సరాల తర్వాత వందలు, వేలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకొంటే ఒక్కసారి కూడా అమ్మ కదలి రాలేదే? ఇక్కడికి వచ్చి చూడలేదే? ఇపుడు అనంతపురం జిల్లా గుర్తుకు రాదే? హెలికాప్టర్లు ఎగరవు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః సభలో లేనివారి గురించి ఎందుకు మాట్లాడతారు?

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిః అధ్యక్షా, ఒక వేలు ఇతరులను చూపిస్తే నాలుగు వేళ్లు మననే చూపిస్తాయి. మమ్మల్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలి సార్.

(డా.ఎస్.శైలజానాథ్‌చే అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః మంత్రి గారూ, కూర్చోండి. చంద్రశేఖర్ రెడ్డి గారూ, కంక్లూడ్ చేయండి.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిః అధ్యక్షా, నేను కూడా పార్లమెంటు సభ్యునిగా గతంలో ఉన్నాను. నేను ఇవతల రాజ్యసభలో ఉంటే అవతల లోక్‌సభలో యువ నాయకుడు ఉపన్యసిస్తూ మహారాష్ట్రలో కళావతి గురించి చెప్పారు. ఆయన చూసి వచ్చిన తరవాత అదే ప్రాంతంలో ముగ్గురు చనిపోయారు. మరలా ఎవరూ ఆవైపు వెళ్లలేదు. కాంగ్రెస్ ప్రభుత్వాలున్న చోట జరిగే అనర్థాలు ఢిల్లీకి కనపడవు. ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న చోట హెలికాప్టర్లలో తిరుగుతారు. గిరిజనుల వెతలను చూడడానికి, రైతుల కష్టాలను చూడడానికి ఈ 8 సంవత్సరాల కాలంలో ఒకరంటే ఒకరు కూడా దేశంలో కష్టనష్టాలు చూడడానికి ఎందుకు రాలేదని ప్రశ్నిస్తున్నాను. ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు కాబట్టి ఇన్‌పుట్ సబ్సిడీ గురించి మాట్లాడాలి. 2009-10 లో వరదలు వచ్చినపుడు ఐదెకరాల పైన ఉన్న రైతులకు పంపిణీ కార్యక్రమం కేవలం సగం మాత్రమే ఇస్తూ ఇపుడు చేపడుతున్నారు. రెండు సంవత్సరాల తర్వాత సగం ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తామని చెబుతున్నారు. ఆర్థిక శాఖ మంత్రి గారు గానీ, వ్యవసాయ శాఖ మంత్రిగారు కానీ ఈ అంశంపైన మాట్లాడతారేమోనని ఎదురు చూశాను, వారి నుంచి మాట వస్తే రైతులు ఊరట పొందుతారని చూశాను. 2009-10వరదల సమయంలో ప్రకటించిన ఇన్‌పుట్ సబ్సిడీని ఇపుడు సగం

మాత్రమే పంపిణీ చేయడంలో ప్రభుత్వ ఉద్దేశమేమిటి? దానిని ప్రహసనంగా ఈ ప్రభుత్వం మార్చివేసింది.

MR.DEPUTY SPEAKER: Chandrasekhar Reddy garu, please conclude.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిః అధ్యక్షా, నీటిపారుదల ప్రాజెక్టుల విషయానికొస్తే, శ్రీశైలం ప్రాజెక్టు నిర్మించి ఇన్ని సంవత్సరాలైన తర్వాత నిర్వాసితులకు ఉపాధి కోసం ప్రభుత్వం జీవో నంబరు 98 జారీ చేసింది. కానీ ఇప్పటికీ నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వలేదు. నిర్వాసితుల పిల్లలు కూడా ముసలివారైపోయారు. శ్రీశైలం ప్రాజెక్ట్ ద్వారా వెయ్యి మెగావాట్లు విద్యుదుత్పత్తి చేస్తామన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలోని శ్రీశైలం సమీపంలోని 56 గ్రామాలు ముంపుకు గురైతే వెయ్యి మెగావాట్ల చీకటి ఆ గ్రామాలలో ఉంది తప్ప ఒక ఉద్యోగం గానీ, ఒక్క ఉపాధి గానీ, పునరావాసం గానీ జీవో నంబరు 98 ద్వారా ప్రభుత్వం అంగీకరించిన ప్రకారం ఇప్పటికీ అమలు చేయలేదని ప్రభుత్వ దృష్టి తీసుకొస్తున్నాను.

మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 65 సంవత్సరాలైంది. కనీసం ఇపుడైనా ఒకసారి సమీక్ష చేయండి. మన రాష్ట్రంలో అక్షరాస్యత 63 శాతం ఉంది. దీనికి మనమంతా సిగ్గుపడాలి. 65 సంవత్సరాలైన తర్వాత కూడా 63 శాతం అక్షరాస్యత ఉన్నందున మన ప్రభుత్వాన్ని ఏమనాలి? తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 19 శాతం అక్షరాసత్య పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. స్వాతంత్ర్యం వచ్చిన 65 సంవత్సరాల తర్వాత కూడా మన రాష్ట్రంలో అక్షరాస్యత 63 శాతం ఉంటే దేశానికి మంచిది కాదు. దయచేసి మీరు ప్రవేశపెడుతున్న కార్యక్రమాలను సమీక్షించండి. మీరు కేటాయిస్తున్న నిధులు సక్రమంగా వినయోగమవుతున్నాయా లేదా అని సమీక్షించండి. అక్షరాస్యత చాలా తక్కువ ఉన్న జిల్లాలలో అక్షరాస్యత పెంచిన మిగిలిన జిల్లాలతో సమానంగా తీసుకురావడానికి దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఇవన్నీ నిర్మాణాత్మకమైన సూచనలు. మనసుంటే మార్గముంటుంది కాబట్టి ఆలోచన చేయండి. జవహర్ బాల ఆరోగ్య పథకం గురించి మొన్ననే మాట్లాడాము. 69 లక్షల మంది పిల్లలకు పరీక్షలు చేయిస్తే దాదాపు 20 శాతం మంది పిల్లలు చిన్న పెద్ద రుగ్మతలతో బాధపడుతున్నారని ప్రశ్నోత్తరాల సందర్భంగా చెప్పాం. ఈ విషయమై ఒక సారి సమీక్షించండి. బాలలు ఎందుకు ఆ విధంగా అనారోగ్యానికి గురవుతున్నారని ఒకసారి సమీక్షించండి.

గిరిజన ఆశ్రమ పాఠశాలలో 2005వరకు గిరిజన బాల రక్షా పథకం గతంలో ఉండేది, ఇపుడు రద్దయింది. ఆ పథకం అమలులో ఉందో, రద్దు అయిందో లేక దేనిలోనైనా విలీనం చేశారో తెలియదు. ఆశ్రమ పాఠశాలల్లో పిల్లలు అనారోగ్యానికి గురైతే ప్రిన్సిపాల్ సొంత డబ్బులు పెట్టుకొని ఆసుపత్రులకు

తీసుకవెళ్లాలి. రెఫరెల్ ఆసుపత్రులకు వెళితే మందులకు అయ్యే వ్యయం ఎవరు భరించాలి? ఆ పిల్లల పరిస్థితి ఏమిటని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలల్లో (బెల్) నేను తిట్లడం లేదు, పంతాలకు వెళ్లడం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః మీకిచ్చిన సమయాన్ని ఉపయోగించుకోండి.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిః అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం నుంచి ఎస్సీ, ఎస్టీలకు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కేటాయిస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా వినియోగించడం లేదు. ఇటీవల ముఖ్యమంత్రి గారు రాజీవ్ యువకిరణాలు అనే కొత్త కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం 15 లక్షల ఉద్యోగాలను ఈ కార్యక్రమం ద్వారా ఇస్తామని చెబుతున్నారు. ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమమా? ఈ కార్యక్రమంలో శిక్షణ ఇప్పించడం కోసం డిఆర్‌డిఏ నిధులను మళ్లిస్తున్నారు.

మ.1.40

నా అభియోగం ఏమిటంటే I charge the Government that you are transferring the DRDA funds to Hyderabad. ఇది కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు గానీ, గైడ్‌లైన్స్‌కు గానీ విరుద్ధం. I will quote the order. This message No.1540 FCRT, Finance 2011, dated 21.11.2011 దీంట్లో క్లియర్‌గా it is to inform that the Government Memo No.14116, dated 18.11.2011 issued permission to make the following transactions to introduce the EFM system to SGSY and for utilisation of funds for Job Oriented Training Centre under Rajeev Yuva Kiranalu. రాజీవ్ యువ కిరణాలు అనేది రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమం. కేంద్రం డిఆర్‌డిఏ లకు నేరుగా ఇచ్చే నిధులను మీరు డైవర్ట్ చేస్తున్నారు.

శ్రీమతి వి.సునీతా లక్ష్మారెడ్డి : అధ్యక్షా...

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిః నేను మాట్లాడాక మీరు మాట్లాడండి. నేను పూర్తి చేసిన తరువాత మీరు మాట్లాడితే మంచిది. ఎందుకంటే ప్రజలకు విషయాలు తెలియాలి కదా?

శ్రీ డి.శ్రీధర్‌బాబు: సర్,

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిఃసార్, మొన్ననే మీ గురించి కేశవ్ గారు చెప్పారు. You are very smart but యాక్టివిటీస్ కూడా ఆ స్థాయిలో ఉండాలని కోరుకుంటున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : చంద్రశేఖర్ రెడ్డి గారూ మీరు ఛైర్‌ని అడ్రస్ చేస్తూ మాట్లాడండి. దయచేసి తొందరగా ముగించండి.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి : సార్, నేను జిల్లా పేరు చెబితే బాగుండదు గానీ ఒక జిల్లాకు కేంద్ర ప్రభుత్వం రూ.5.25 కోట్ల నిధులిచ్చింది. దాంట్లో నుంచి మనం హైదరాబాద్‌కు రప్పించిన డబ్బు రూ.4.11 కోట్లు. కేంద్ర ప్రభుత్వం డిఆర్‌డిఏలకు ఎందుకు నిధులిస్తున్నదంటే నేరుగా డిస్ట్రిక్ట్ రూరల్ ఏజెన్సీల ద్వారా జిల్లాలో ఉండే పేదరికాన్ని దృష్టిలో పెట్టుకుని, ఆ జిల్లాలో ఉండే జనాభాను దృష్టిలో పెట్టుకుని నిధులిస్తే మీరు హైదరాబాద్‌కు ఫ్యాక్స్ మెసేజ్‌ల ద్వారా డబ్బును ట్రాన్స్‌ఫర్ చేయించుకోవడం ద్వారా ఏమి సంకేతాలు ఇస్తున్నారు? ఇది కేంద్ర ప్రభుత్వం పెట్టిన గైడ్‌లైన్సుకి విరుద్ధం, భిన్నం. You are violating the Central Government conditions అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

సార్ నిధుల డైవర్షన్ గురించి తగిన విధంగా వివరించాల్సిన అవసరం ఉంది. రాజీవ్ యువ కిరణాల పేరుతో మీరు జిల్లాల నుంచి మనీ ట్రాన్స్‌ఫర్ ద్వారా ఇక్కడకు తెప్పించడం సహేతుకం కాదు. తక్షణం ఆపాల్సిన అవసరం ఉంది. మహబూబ్‌నగర్ లేదా అనంతపూర్ లేదా వెనుకబడిన విజయనగరం, విశాఖపట్టణం జిల్లాల నుంచి మీరు నిధులను ఇక్కడకు రప్పించి ప్రపోర్షనేట్‌గా ఆ జిల్లాల వాళ్లకు కూడా ట్రైనింగ్ ఇవ్వాలి. ఒకవేళ ఆ ట్రైనింగ్ ఇస్తే నిజంగానే ఉపాధి లభిస్తుందా? ఒకవేళ ఉపాధి లభిస్తే మీరు ఆ జిల్లాల్లో SGSY క్రింద గ్రౌండ్ చేసిన యూనిట్లు ఏమవుతాయి? చివరకు డిఆర్‌డిఎ లో డిఫంక్ట్ అవుతాయి. జిల్లాకు సంబంధించిన గ్రామీణాభివృద్ధి సంస్థల నిధులను మీరు హైదరాబాద్‌కు డైవర్ట్ చేయడం వలన you are making them defunct. రాబోయే రోజుల్లో......

MR.DEPUTY SPEKAER: Chandra Sekhar Reddy garu, please conclude.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి : సార్ ఇది చాలా వాలిడ్. సార్ మేము ఎప్పుడన్నా ప్రశ్నించినప్పుడు బడ్జెట్ మీద చర్చ జరిగేటప్పుడు మాట్లాడండి అని చెబుతారు. ఇప్పుడు మాట్లాడుతుంటే వద్దని అంటున్నారు. ఎట్లా సార్?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : నేను వద్దని అనడం లేదు. కానీ మనం అనుకున్న సమయం లోపల చెప్పగలగాలి.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి : సార్, నాకిచ్చిన సమయంలో మీరు డిడక్షన్స్ తీసివేస్తే I am well within my own limits. I will conclude.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : మీ పార్టీకి 40 నిమిషాల సమయం ఇచ్చాం. మీ పార్టీ తరపున ఇద్దరు సభ్యులు మాట్లాడతారని ఇచ్చారు. కానీ మీకే 40 నిమిషాల సమయం దాటిపోయింది. ఇంకో సభ్యుడికి నేను అవకాశం ఇచ్చే పరిస్థితి లేదు.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి : సార్ ఈ సందర్భంగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నదేమంటే ఈ విధంగా నిధుల డైవర్షన్ వల్ల ఆయా జిల్లాల్లో కార్యక్రమాలు కుంటుపడతాయి. ఆ జిల్లాల్లో పేదరికాన్ని దృష్టిలో పెట్టుకుని ఇచ్చిన నిధులను డైవర్ట్ చేయడం వల్ల బీదలు మరింత బీదలవుతారు. దీన్ని ఆపవలసిన అవసరం ఉంది. సమీక్ష చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : చంద్రశేఖర్ రెడ్డి గారు, ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి : అధ్యక్షా, నేను చెప్పే అంశాలను సమీక్ష చేయాలని అంటున్నాను. సార్, నేను చెప్పింది ఒక్కటైనా అబద్ధమని మీరు భావిస్తే, నేను కోట్ చేసిన డాక్యుమెంట్లను మీరు తప్పని భావిస్తే మీరు వేసే ఏ శిక్షకైనా నేను రెడీ. I am speaking from the Government papers, authenticated documents, if necessary I will pass it on to you and I stand by. నేను తప్పుగా మాట్లాడినట్లు మీరు భావిస్తే నేను ఏ శిక్షకైనా సిద్ధం. ఈ సందర్భంగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను, ఈ రాష్ట్రంలో అనిశ్చిత పరిస్థితి ఉంది. ప్రత్యేకించి నిధుల విడుదలలో అనేక లోపాలున్నాయి. జిల్లాల మధ్య అసమానత, ప్రాంతాల మధ్య అసమానత ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైలెంట్ స్పెక్టేటర్స్‌గా ఉండజాలవు. తెలంగాణా అంశానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం సత్వరం నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా దీనికి చొరవ చూపాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో అనిశ్చితి పరిస్థితులు నెలకొనడం ఎవరికీ మంచిది కాదు. సత్వరం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను.

నియోజక వర్గాల నిధులకు సంబంధించి, ఇళ్లకు సంబంధించి అనేక అంశాలను మేము లేవనెత్తాం. దీనిమీద ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి. ఎందుకంటే ఆయా నియోజక వర్గాల్లో సమగ్ర అభివృద్ధి జరగడం ద్వారా జిల్లాల్లోనూ, రాష్ట్రంలోనూ ఒక ఆరోగ్యకరమైన వాతావరణం జరుగుతున్నదనే పేరు రావలసిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను నియోజక వర్గాలకు పంపిణీ చేసినప్పుడు గానీ, నియోజక వర్గాల మధ్య అభివృద్ధిని ఐడెంటిఫై చేసినప్పుడు గానీ సమదృష్టి , సమ న్యాయం చేయవలసిన అవసరం ఉందని నేను ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కేంద్రం నుంచి మనకు రావలసిన నిధులు రాకుండా ఆగిపోతున్నాయి. ఉదాహరణకు పిఎమ్‌జిఎస్‌వై (ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన) నిధులకు సంబంధించి మూడు సంవత్సరాల నుంచి మన రాష్ట్రానికి ఒక్క

రూపాయి కూడా నిధులు రాలేదు. మనకు అక్కడ 32 మంది ఎంపీలున్నారు. ఇక్కడా, అక్కడా మీరే అధికారంలో ఉన్నారు. మూడు సంవత్సరాలుగా ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజనకు ఒక్క పైసా కూడా నిధులు రాకపోవడం మీ వైఫల్యం కాదా అని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం)

సార్, మేము చక్రం తిప్పిన మాట వాస్తవం. కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ వచ్చినా, యునైటెడ్ ఫ్రంట్ వచ్చినా, ఎన్‌డిఏ వచ్చినా మేము చక్రాలు తిప్పడం వల్లనే వచ్చింది. రేపు రాబోయే రోజుల్లో కూడా మేమే చక్రాలు తిప్పుతామనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. చక్రం తిప్పడం ద్వారా రాష్ట్రానికి మంచి జరుగుతుంది. ఆ చక్రం తిప్పడం ద్వారా రైతుల అప్పులను మాఫీ చేయించాం. చక్రం తిప్పడం ద్వారా హైదరాబాద్ ఇంటర్నేషనల్ పటంలో వచ్చింది. ఇవాళ మీరు వచ్చిన తరువాత జనం హైదరాబాద్‌కు రావడానికి భయపడే పరిస్థితి వచ్చింది. అమెరికా లాంటి దేశాల వాళ్లు హైదరాబాద్‌కు వెళితే at your own risk అని నెట్‌లో పెడుతున్నారు. అటువంటి పరిస్థితి ఈ రాష్ట్రానికి వచ్చింది. ఇది మీ ఎఛీవ్‌మెంటు. నేను కాదనను.

MR.DEPUTY SPEAKER: Chandrasekhar Reddy garu, please conclude.

SRI RAVULA CHANDRASEKHARA REDDY: Sir, I will conclude after including some more things. మీరు నాపట్ల సానుభూతిగా ఉండాల్సిన అవసరం ఉంది. సార్, వ్యవసాయ రుణాలకు సంబంధించి నేను చాలా రోజులుగా చాలా సమావేశాల్లో అడిగాను. చిన్న, సన్నకారు రైతులు ఈ క్రెడిట్ నెట్‌లోకి ఇంకా రావడం లేదు. ప్రైవేట్ మనీలెండర్స్ దగ్గరకి వెళుతున్నారు. మీరు రైతుల ఆత్మహత్యలను ఒక్కసారి పరిశీలిస్తే ఎక్కువ శాతం చిన్న,సన్నకారు రైతులు. ఎస్సీ, ఎస్టీ రైతులే. వీళ్లు ప్రైవేట్‌గా అప్పులు తీసుకుంటున్నారు. మనం దీన్ని కంట్రోల్ చేయాలంటే వీళ్లందరికీ బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించాల్సిన అవసరం ఉంది. నేను ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను, ఒక్కసారి సమీక్ష చేయండి. ఈ సమీక్షలో చిన్న, సన్నకారు రైతులు, ఎస్టీ, ఎస్సీ రైతుల్లో ఎంత మందికి అప్పు దొరుకుతుందనేది కూడా సమీక్ష చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కోరుతున్నాను.

ఉస్మానియా హాస్పిటల్ గురించి నేను ప్రత్యేకించి ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వస్తున్నాను. రూ.200 కోట్లతో ఒకసారి టెండర్లు పిలవాలని నిర్ణయించారు అది చివరి దశలో నిలిచి పోయింది. పాత బిల్డింగు అయిపోయింది. ప్రత్యేకించి తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన అనేక మంది రోగులు ఉస్మానియా, గాంధీ హాస్పిటల్స్‌కు వెళతారు. గాంధీ హాస్పిటల్ తెలుగుదేశం పార్టీ హయాంలో కొత్తగా నిర్మాణం జరిగింది. ఉస్మానియా హాస్పిటల్ పాత పడిపోయింది. దాన్ని హెరిటేజ్ బిల్డింగు క్రింద డిక్లేర్

చేస్తూ దానికి అవసరమైన మరమ్మత్తులు చేయాల్సిన అవసరం ఉంది. మంత్రులెవరైనా వీలు చూసుకుని ఆ హాస్పిటల్‌ని చూసి వస్తే దాని దుస్థితి, పరిస్థితి అర్థమవుతుంది. ఉస్మానియా హాస్పిటల్‌లో ఇవేళ రోగులకున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మీరు ఇస్తామన్న రూ.200 కోట్లతో పని ప్రారంభం అయ్యేటట్లు చూడవలసిన అవసరం ఉంది. దాని గురించి ఒక్క మాట కూడా బడ్జెట్‌లో కనబడలేదు. అలాగే భువనగిరికి చెందిన నిమ్స్ హాస్పిటల్ పరిస్థితి కూడా ఏ దశలో ఉందో రిఫ్లెక్ట్ చేయని పరిస్థితిని మనం చూస్తున్నాం. ఇవన్నీ ఒక వైపు అయితే ప్రభుత్వ పరంగా వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి మీరు పెద్ద యెత్తున రకరకాల కార్యక్రమాలు తీసుకు వచ్చారు. వాటిని అమల్లోకి తీసుకు రావడానికి ఈ బడ్జెట్‌లో ఎక్కడా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాల్సిన నిధులను కేటాయించడం లేదనే అభియోగాన్ని నేను మోపుతున్నాను. With all the documents at my disposal. అనేక కేంద్ర ప్రభుత్వ పథకాలకు మీరు ఇవ్వాల్సిన మ్యాచింగ్ గ్రాంట్స్‌ను మీరు ఇవ్వలేదు. మీరు సమయం ఇవ్వడం లేదు కాబట్టి నేను చెప్పలేకపోతున్నాను.

నేను ఆర్థిక శాఖా మంత్రి గారిని కోరేదేమంటే కేంద్ర ప్రభుత్వ పథకాలను ఒక్కసారి సమీక్ష చేయండి. వాటిల్లో మీరు పెట్టాల్సిన మ్యాచింగ్ గ్రాంట్స్‌ను పెట్టకుండా నిలిచిపోయిన వాటి గురించి మీరొక్కసారి చెప్పవలసిన అవసరం ఉంది. ఇదే సమయంలో 104, 108 ఉద్యోగులు ఇంకా రకరకాల వాళ్లు సమ్మెలు చేస్తున్నారు.

మ.1.50

అక్కడుండే మిత్రులను కూడా నేను కోరుతున్నాను. Have patience. చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతుంటే మీరు మంత్రుల పక్కన నిలబడి 20 20 420 అని పట్టుకున్న ప్లకార్డులు కూడా మాకు కనిపించడం లేదు. మీరు మంత్రుల పక్కన నిలబడి ఎవర్ని అంటున్నారో కూడా తెలియని స్థితి వుంది. ఇట్లాంటి బిహేవియర్ వల్ల మనల్ని మనమే తగ్గించుకుంటున్నామనే విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో పేద ప్రజలకు పనికొచ్చే ఏ ఒక్క కార్యక్రమాన్ని కూడా మీరు నిర్దిష్టంగా చెప్పలేకపోయారు. పాత పథకాలను కొనసాగించే కార్యక్రమంలో ఆన్ గోయింగ్ స్కీమ్స్ అన్నీ ఎన్‌పిఎస్‌గా మారబోతున్నాయి. ఉదాహరణకు నీటి పారుదల ప్రాజెక్టులున్నాయి. నేను ఇంతకుముందు చదివాను. 28 ప్రాజెక్టులు, లక్ష కోట్లు ఖర్చు, 7,500 మెగావాట్ల పవర్ జనరేట్ అవుతుంది. ఒకవేళ ఈ ప్రాజెక్టులు పూర్తైనా పవర్ సింక్రనైజేషన్ చేయకపోతే డిఫంక్ట్ అవుతాయి. అదేవిధంగా చివరిగా రిమోట్ అండ్ ఇంటీరియర్ ఏరియా డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (రెయిడ్) అనే కార్యక్రమం కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం. ఇందులో మహబూబ్‌నగర్ గాని, అనంతపురం జిల్లాలను

గాని చేర్చలేదు. ఇంతకు ముందు రెండు జిల్లాలుంటే, అదనంగా 6 జిల్లాలు చేర్చారు. ఆ 6 జిల్లాలకు తోడు ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ గాని, అనంతపురం గాని చేర్చడానికి ఏ గైడ్‌లైన్స్ అడ్డం వసున్నాయి.

శ్రీ గండ్ర వెంకటరమణా రెడ్డిః రిమోట్ ఏరియాస్ వేరు, ఆ 6 జిల్లాలు వేరు.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిః సేమ్.. సేమ్.. చీఫ్ విప్ గారూ.. రెండూ ఒక్కటే. ముందు ఖమ్మం వచ్చింది, తరువాత ఆదిలాబాద్ వచ్చింది. ఆ తరువాత 6 జిల్లాలు వచ్చాయి. ముఖ్యమంత్రి గారిని నేను ప్రత్యేకంగా కోరేది మైదాన ప్రాంతాలు లేకపోతే రిమోట్ ఏరియాస్ ప్రోగ్రాంలో మహబూబ్‌నగర్ జిల్లా చేర్చబడలేదు. మహబూబ్ నగర్ పేదరికంలో వుంది. Left wing extremism అనేది నాకు ఐడియా వుంది సార్.

శ్రీ గండ్ర వెంకటరమణా రెడ్డి:అధ్యక్షా, ఒక్క నిమిషం ........

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః వారు కంక్లూడ్ చేస్తున్నారు. కంక్లూడ్ చేసిన తరువాత మీరు మాట్లాడండి. చంద్రశేఖర్ రెడ్డి గారూ.. మీరు కంక్లూడ్ చేశారా? I think you have concluded. మీరు కంక్లూడ్ చేశారు కదా?

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిః సార్, జిల్లాల మధ్య అసమానతలు రావడానికి, అర్హత గలిగిన జిల్లాలను ఎంపిక చేయకపోతే అసంతృప్తికి దారితీస్తాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మహబూబ్ నగర్ జిల్లా వైశాల్యంలో గాని, పేదరికంలో గాని, లిటరసీలో గాని ఇతరత్రా కూడా అన్ని రకాలుగా కేంద్ర ప్రభుత్వం పెట్టిన గైడ్‌లైన్స్‌లో ఫిటిన్ అవుతుంది. అట్లాగే అనంతపురం జిల్లా కూడా అందులో ఫిటిన్ అవుతుంది. ఈ రెండు జిల్లాలే కాకుండా మిగతా జిల్లాలను కూడా తీసుకురావాల్సిన అవసరం వుంది. కేంద్ర ప్రభుత్వం దగ్గర మీకున్న పలుకుబడిని ఉపయోగించి ఈ జిల్లాలకు ఆ నిధులు వచ్చేటట్లు చేయమని విజ్ఞప్తి చేస్తూ, ఈనాడు బడ్జెట్ ప్రతిపాదనలన్నింటినీ కూడా మరొక్కసారి సమీక్ష చేయండి. పేదల ఇళ్ల నిర్మాణ కార్యక్రమం నిలిచిపోయింది. లిటరల్‌గా అక్కడ కార్యక్రమాలు నిలిచిపోయాయి. ఐఏవై ఫండ్స్‌ను ఇందిరమ్మకు డైవర్ట్ చేశారు. ఇందిర జలప్రభ లోపభూయిష్టంగా వుంది. వాటర్‌షెడ్ పథకాలకు సంబంధించి ఇబ్బందులున్నాయి. ఫైనల్‌గా గ్రామీణ ప్రాంతాలకు లైట్లిస్తే చూసేవాడు లేడు, నీళ్లిస్తే చూసేవాడు లేడు. స్థానిక సంస్థలకు ఎన్నికలు లేవు. గ్రామ పంచాయతీలు, మండలాలు, జిల్లా పరిషత్‌లు, మున్సిపాలిటీలకు పోతే స్పెషల్ ఆఫీసర్లు వున్నారు. కోపరేటివ్...

MR. DEPUTY SPEAKER: Please conclude....You need to respect the Chair also. I have been repeatedly appealing you to conclude. చంద్రశేఖర్ రెడ్డి గారూ... కంక్లూడ్ చేయండి.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిఃసార్, మీరూ.. లోకల్ బాడీస్ నుండి వచ్చారు, నేనూ సర్పంచ్‌ల నుండి వచ్చాను. స్థానిక సంస్థలకు ఎన్నికలు లేవు సార్. ఊళ్లలో ఎవ్వర్ని అడగాలో, ఏం అడగాలో తెలియని పరిస్థితి. ఒకవైపు వాళ్ల డబ్బు మీద ఫ్రీజ్ వుంది. ఎన్నికలు లేవు. గ్రామీణ ప్రాంతాలలో అనేక రకాల ఇబ్బందుల్లో ప్రజలు ఇవాళ వుంటే, వాటికి ఎన్నికలు జరపకుండా ఆర్డినెన్స్‌ల ద్వారా మనం కాలపరిమితిని పెంచుతూ పోతున్నాం. ప్రజాస్వామ్య హక్కైన ఎలక్టెడ్ రిప్రజెంటేటివ్స్‌ను మనం ఉంచకుండా తీసేసి, ఆదర్శ రైతులని మాత్రం కొత్తగా 10 వేల మందిని మనం నియామకం చేయబోతున్నాం. వీళ్లెవరు సార్? ఈ ఆదర్శ రైతులను తక్షణం తొలగిస్తే తప్ప గ్రామీణ ప్రాంతాలలో రైతులకు మంచి జరగదని తెలుపుతూ, బడ్జెట్ ప్రతిపాదనలకు సంబంధించి మాకు అసంతృప్తి వుంది కాబట్టి సంపూర్ణంగా మద్దతు తెలపడం లేదనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తూ, అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి(మహిళాభివృద్ధి, శిశు, వికలాంగుల సంక్షేమ శాఖా మంత్రి)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు పెద్దలు చంద్రశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఎస్‌జిఎస్‌వై నిధులను డైవర్ట్ చేయడం జరిగిందని చెబుతున్నారు. వాస్తవంగా ఎస్‌జిఎస్‌వై అనేవి కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులు. వాటిల్లో రెండు కాంపొనెంట్స్ వుంటాయి. ఒకటి ఎస్‌జిఎస్‌వై నిధులు, రెండవది స్పెషల్ ఎస్‌జిఎస్‌వై. ఎస్‌జిఎస్‌వై క్రింద వుండే ఫండ్స్ అన్నీ ఇండివిడ్యువల్‌గా లోన్లు ఇవ్వడానికి ఉపయోగిస్తాము. రెండవది స్పెషల్ ఎస్‌జిఎస్‌వై క్రింద వుండే నిధులను కేవలం ట్రైనింగ్‌కు మాత్రమే వాడతారు. ఆ ట్రైనింగ్ అంటే ఏమిటంటే వివిధ జిల్లాలకు సంబంధించిన వాటిని ఇక్కడ నుండే మనం వారికి అలొకేట్ చేయడం జరుగుతోంది. ఈ రోజు ప్రభుత్వం ప్రధానంగా తీసుకున్నటువంటి సబ్జెక్టు రాజీవ్ యువకిరణాలు. మన గౌరవ ముఖ్యమంత్రి గారు రానున్న రెండేళ్లలో 2014-2015 నాటికి 15 లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. దానికి సంబంధించిన ట్రైనింగ్‌ని డీసెంట్రలైజ్ చేయడం జరుగుతోంది. అందుకనే ఈ ఫండ్స్ అన్నీ కూడా ఒకే దగ్గరకు తీసుకువచ్చి, ఏ డిపార్టుమెంటుకు సంబంధించిన ఫండ్స్ ఆ డిపార్టుమెంటుకే ఇవ్వడం జరుగుతుంది. ఆ విధంగా మళ్లీ ఎస్‌జిఎస్‌వై క్రింద వచ్చే ట్రైనింగ్ కాంపొనెంట్ మాత్రం మనం వాడుకుంటున్నాం. దీనివల్ల జిల్లాల్లో జరిగే ట్రైనింగ్ ప్రోగ్రామ్స్‌కు ఎటువంటి ఇబ్బంది లేదని స్పష్టంగా తెలియజేస్తున్నాను. ఎందుకంటే మనకు ట్రైనింగ్ పార్టనర్స్ ఉన్నారు. అదేవిధంగా సొంత ట్రైనింగ్ కోర్సెస్ ఉన్నాయి. ఆ విధంగా జిల్లాలకు సంబంధించి ఈ ట్రైనింగ్ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందని మీ ద్వారా గౌరవ

సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ రోజు ప్రభుత్వం దీనికి వున్న ప్రాధాన్యతని గుర్తించి గ్యాప్ ఫండ్ క్రింద 2011-2012 సంవత్సరానికి రూ.50 కోట్లు శాంక్షన్ చేయడం జరిగింది. అంతేగాకుండా 2012-2013 సంవత్సరానికి దాదాపు రూ.770 కోట్లు కేటాయించిన ఘనత కూడా ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వానిదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. DEPUTY SPEAKER: You have concluded. Please sit down. Sailajanath Garu. Only clarification. only education వరకే మీరు అడగండి. Don't go beyond that.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిః మంత్రి గారు చెప్పిన వివరాలు సత్యదూరం సార్.

డా. ఎస్. శైలజానాథ్ ః అధ్యక్షా, లిటరసీ గురించి చంద్రశేఖర్ రెడ్డి గారు మెన్షన్ చేశారు. లిటరసీ రేటు....

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డి : సార్, ఒక్క నిమిషం అవకాశమివ్వండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః చంద్రశేఖర్ రెడ్డి గారూ... మీరు అడిగిన దానికే గౌరవ మంత్రి గారు సమాధానాలు చెబుతున్నారు. దయచేసి చెప్పనివ్వండి.

డా. ఎస్. శైలజానాథ్ ః అధ్యక్షా, లిటరసీ రేట్ గురించి మాట్లాడారు. నేను స్పష్టంగా అందరికీ అప్పీల్ చేస్తున్నాను. మీ ద్వారా నరేంద్ర కుమార్ గారిని కోరుతున్నాను. కొంచెం వారు వూరికే వుంటే బాగుంటుంది సార్. గత 10 సంవత్సరాల్లో పది శాతం లిటరసీ రేట్ పెంచితే, అది ఇప్పుడు 65 శాతానికి వచ్చింది. నేను కోరుకున్నది ఒక్కటే. ఎందుకో గతంలో ప్రభుత్వాలు కూడా... ఉదాహరణకు ఒక మాట చెప్తాను. ఒకానొక రోజున కొన్ని జిల్లాలను సంపూర్ణ అక్షరాస్యత సాధించిన జిల్లాలుగా అనౌన్స్ చేశారు. కానీ ఈరోజున అవి సంపూర్ణ అక్షరాస్యత లేని జిల్లాలుగా వున్నాయి. వివరాల్లోకి పోదల్చుకోలేదు. But, one thing is there. గవర్నమెంట్ కష్టపడుతోంది. గతంలో ఎప్పుడూ దానికున్న స్టైస్ చూపించలేదు. కేవలం పేపర్ల మీద, లెక్కల మీద బయటపడ్డాయి. రెండు జిల్లాలను పూర్తి స్థాయిలో సంపూర్ణ అక్షరాస్యత సాధించిన జిల్లాలుగా ప్రభుత్వం ప్రకటించింది. అయినప్పటికీ అవి కూడా ఖాళీగా వున్నాయి. నేను ఎలిగేషన్స్ చేయడం లేదు. చంద్రశేఖర్ రెడ్డి గారికి ఇంకొక మాట చెప్పాలనుకుంటున్నాను. నేను మంత్రినైన తరువాత ఈ లిటరసీ ఫైలు చూసిన తరువాత, మహబూబ్‌నగర్ జిల్లాలో గట్టు మండలం చాలా తక్కువ లిటరసీ రేటు వున్న మండలంగా అక్కడ నమోదయ్యింది. నిజంగానే బహుశా చంద్రశేఖర్ రెడ్డి లాంటి గొప్ప వాళ్లున్న ఆ మండలంలో ....

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిః మంత్రి గారి మండలంలో....

DR. S.SAILAJANATH: I am very thankful. కాకపోతే మా కంటే ముందు మీరు పరిపాలించారు కాబట్టి నేను మీ గురించి మాట్లాడుతున్నాను. మహబూబ్ నగర్ గురించి ప్రేమగా మాట్లాడుతున్నారు కదా. ఎందుకు గత కాలంలో గట్టు మండలంలో అక్షరాస్యత తక్కువగా వుందని ఒక్క సైంటిఫిక్ స్టడీ కూడా జరగలేదు. మేం అధికారంలోకి వచ్చిన తరువాతనే ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారు ఎడ్యుకేషన్ పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టారు కాబట్టే, దాన్ని సైంటిఫిక్‌గా ఎవాల్వ్ చేయించాం. వూరికే సత్యదూరమైన విషయాలు మాట్లాడటం మంచిది కాదు. అనంతపురం జిల్లాలో రూ.600 కోట్లు ఇన్సూరెన్స్ ఇచ్చినా, ఈ సంవత్సరం రూ.254 కోట్లు ఇచ్చింది కూడా మేమే.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః చంద్రశేఖర్ రెడ్డి గారూ... లిటరసీ గురించి ప్రభుత్వ పరంగా మీరు తీసుకుంటున్న చర్యల గురించి చెప్పండి.

డా. ఎస్. శైలజానాథ్ ః అధ్యక్షా, రైతు కరువు యాత్రల గురించి నేను స్పష్టంగా చెప్పాలి. రైతు కరువు యాత్రలు ఈవిధంగా వున్నాయి. ఏమిటంటే అక్కడ పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు వేసుకుంటారు, దారి పొడవునా క్రాకర్స్ కాల్చుకుంటారు, పెద్ద ఎత్తున నినాదాలు చేసుకుంటూ పోతారు. ఆఖరికి పార్టీ కార్యకర్తల మీటింగ్‌లు పెట్టుకుని రాజకీయాలు మాట్లాడుకుంటారు. బహుశా నేను అనుకుంటున్నాను. రైతులను మోసం చేసే తెలుగుదేశం పార్టీ, దాని పాలసీలు, ప్రజాభిమానాన్ని సంపాదించుకోవడంలో పడే కష్టంలో నిజాయితీ లేదు కాబట్టి ఆ పేరు మీద జిల్లాల్లో తిరగడం, తిరిగి తమ పార్టీ కార్యకర్తలతో మాట్లాడుకోవడానికి అవకాశంగా ఉపయోగించుకున్నారే గాని, వీళ్లు రైతుల పట్ల చూపించే ప్రేమ దొంగ ప్రేమని, మొసలి కన్నీరని చెప్పడానికి వేరే సాక్ష్యాలు అవసరం లేదు, అది రాష్ట్రమంతా చెప్పుకుంటున్నారు.

మ.2.00

శ్రీ డి.నరేంద్ర కుమార్ ః అధ్యక్షా, మంత్రులు మాట్లాడేటప్పుడు చాలా బాధ్యతగా మాట్లాడాలి. కళ్లుండి చూడలేని, చెవులుండి వినలేని కబోది ప్రభుత్వం ఉంటే ఏమి చేయాలి? తెలుగుదేశం పార్టీ పరంగా పోరుబాట అనే కార్యక్రమాన్ని చంద్రబాబు నాయుడు గారు తీసుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కరువు జిల్లాలను పర్యటించి, ఎక్కడైతే పంటలు ఎండిపోయిన రైతులు ఉన్నారో, ఆ ప్రాంతాలకు వెళ్లినప్పుడు మా జిల్లాతో సహా, ఆయా ప్రాంతాల రైతులు చెప్పారు. బ్రహ్మాండంగా సాగర్ డ్యామ్‌లో నీళ్లున్నాయి, శ్రీశైలంలో నీళ్లున్నాయి, ఆ నీళ్లన్నీ సముద్రంలో కలుస్తాయి. ఆ నీళ్లు గనుక మా పొలాకు ఇచ్చి ఉంటే,

బ్రహ్మాండమైన పంట మా చేతికి వచ్చేది.  చివరి భూముల్లో ఉన్న పొలాలకు నీళ్లు ఉండి ఇవ్వలేని దౌర్భాగ్యమైన పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం ఉండి.. మమ్ముల్నా విమర్శిస్తే ఎలా సార్?  మేము బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా ఆయా కరువు ప్రాంతాలకు వెళ్లి అక్కడి రైతులను పరామర్శిస్తే..  అధ్యక్షా.. ఇంత మంది మంత్రులున్నారు..  బ్రహ్మాండమైన అడ్వర్‌టైజ్‌మెంట్లు చేస్తున్నారు, చెప్పమనండి..  ముఖ్యమంత్రి గారు ఏ జిల్లాలోనైనా కరువు ప్రాంతాల్లో పర్యటించి ఒక్క రైతును పలకరించి, వారికి మనోధైర్యాన్నిచ్చే విధంగా.. ఇదిగో నా ప్రభుత్వం ఉందని, ఒక్క మాట ఈ ముఖ్యమంత్రి ఎందుకు చెప్పలేదని మేము ప్రశ్నిస్తున్నాము.  మీరా మమ్మల్ని విమర్శించేది, మొసలి కన్నీరు కారుస్తూ, రైతుల కోసమని ఇక్కడుండి మీరు మాట్లాడతారు, మమ్మల్ని విమర్శిస్తారా, ఇది సరైన విధానం కాదు.  బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా మేము మీకు సలహా ఇచ్చినప్పుడు అవి తీసుకోవాలి.  మంత్రి గారు ఇందాక ఎడ్యుకేషన్ గురించి చెప్పారు. మేము అడిగేదేమంటే, 1994 నుంచి 2004 వరకు తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలో ఉంది. 1989-1994  మధ్య మీ యొక్క కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది, అప్పుడు చదువు గురించి మీరేమి చేశారో చెప్పండి.  చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి వచ్చిన తర్వాత విద్య మీద ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టి కార్యక్రమాలను రూపొందించడం వలన, బ్రిడ్జ్ స్కూల్స్ పెట్టడం వలన, డ్రాపవుట్స్ మీద ప్రత్యేకమైన కార్యక్రమాలను రూపొందించి ముందుకు పోయారు కాబట్టి ఈ మాత్రమైనా అక్షరాస్యత మన రాష్ట్రంలో ఉంది.

(అంతరాయం)

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు (విశాఖపట్నం-దక్షిణం) : అధ్యక్షా, మన రాష్ట్ర ఆర్థిక శాఖామాత్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారు 2012-13 వార్షిక బడ్జెట్‌ను మొన్న ప్రవేశపెట్టడం జరిగింది.  అందులో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి గారు ఈ రాష్ట్ర అభివృద్ధి మీద, సంక్షేమ కార్యక్రమాల మీద, యువతకు ఉపాధి అవకాశాల మీద, తాడిత పీడిత వర్గానికి చెందిన ప్రజానీకం యొక్క ఆర్థిక స్థితిగతులను మెరుగు పరచడానికి, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ వర్గాలకు చెందిన అభివృద్ధి కార్యక్రమాల్లో ఒక రకమైన మార్గాన్ని అన్వేషించి, మహిళలకు భద్రతను కల్పించే  ఒక చక్కటి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు.  కానీ, దురదృష్టమేమంటే, ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడానికి ముందు గవర్నర్ గారి ప్రసంగానికి అనేక రకాల అవరోధాలు కలగడం, ఒక బాధ్యత కలిగిన ప్రతిపక్షం, శాసన సభ వ్యవస్థకు కొన్ని ఆటంకాలను తీసుకురావడమే కాకుండా, భవిష్యత్ తరాలకు, ఒక తప్పుడు సాంప్రదాయాన్ని ఆ నాడు అందించింది.  పోనీ తప్పులు చేయడమనేది ప్రతి మనిషికి సహజం, కానీ ఆ తప్పుని సరిదిద్దుకొని, శాసన సభలో అడుగుపెట్టి,  గవర్నర్ గారి ప్రసంగం కొనసాగించేందుకు అవకాశమేమైనా ఇస్తారా అంటే అది కూడా రెండు రోజుల పాటు అనేక రకాలుగా ఆటంకాలను కలిగించారు.  మద్యం మీద చర్చలు గానీ,  ప్రతి చర్చలు గానీ – ఈ ముఖ్యమంత్రి నియంతగా ఉన్నాడు,

ఒప్పుకోడు, మద్యం మీద చర్చకు ఆయన అవకాశం ఇవ్వరూ.. అనే నినాదాలతో ప్లకార్డులను ప్రదర్శిస్తూ ఆటంకాలను కలిగించారు. కానీ, ఈ ముఖ్యమంత్రి ఒక ప్రజాస్వామ్య వాది గనుక, ఈ శాసన సభ వ్యవస్థ మీద సంపూర్ణమైన నమ్మకం ఉన్న కుటుంబం నుంచి వారు వచ్చారు గనుక, ముఖ్యమంత్రి గారు చర్చకు సిద్ధమే అని ఆయన మాట్లాడటం, దాని తర్వాత తొమ్మిదిన్నర గంటల పాటు చర్చలు జరపడం జరిగింది. దాని తర్వాత ఫలితాల గురించి నేను మాట్లాడను.

కానీ, సభ్యులు శ్రీ రావుల చంద్రశేఖర రెడ్డి గారు మద్యం మీద చర్చ సందర్భంలో మాట్లాడారు. ఆయన పార్లమెంటు నుంచి శాసన సభకు వచ్చారు. పార్లమెంటు విధానాల మీద వారికి సంపూర్ణమైన అవగాహన ఉంది. విప్‌గా నా మాదిరిగా క్రొత్తగా వచ్చిన శాసన సభ్యులకు, ఇక్కడ వారు చీఫ్ విప్‌గా కూడా పని చేసారు, నేను విప్‌గా ఉన్నాను గనుక మాకు మంచి పాఠాలు నేర్పి సభలో ఏ రకమైన సాంప్రదాయాలను పాటించాలి, ఈ సభలో ఉన్న వ్యక్తుల గురించే మాట్లాడాలి, సభలో లేని వ్యక్తుల గురించి మాట్లాడకూడదని గతంలో నాతో వారు చెప్పారు, నిజమే మాట్లాడకూడదని, నా తప్పుని నేను తెలుసుకొని, ఆ రోజు నుండి ఈ రోజు వరకు నేను సభలో లేని వ్యక్తుల గురించి ఎప్పుడూ మాట్లాడలేదు. ఎక్కడో ఢిల్లీలో ఉన్న త్యాగాల కుటుంబం నుండి వచ్చిన సోనియా గాంధీ గారి గురించి, వారి తనయుడు రాహుల్ గాంధీ గారి గురించి, ఈ రోజు యువతలో ఒక ఉత్సాహాన్ని రేకెత్తించి, భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచే వ్యక్తిని గురించి తప్పుగా మాట్లాడే విధానాన్ని ఎంచుకోవడం అది అప్రజాస్వామ్యకం, ఇది మోస్ట్ అన్-పార్లమెంటరీ విధానమని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

రెండవ విషయం, ఆనం రామ నారాయణ రెడ్డి గారు ప్రవేశ పెట్టిన బడ్జెట్, నిజమే ఆయన చాలా కష్టపడే ఈ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. ఈ రాష్ట్రంలో ఉన్న ఆర్థిక పరిస్థితులన్నింటి గురించి ఆయన ఆలోచన చేసి, ముఖ్యమంత్రి గారు, ఆర్థిక శాఖా మంత్రి గారు, అధికారులు చాలా తర్జనబర్జన పడి తయారు చేసి ఉంటారు. ఎందుకంటే ఇంత భారీ బడ్జెట్‌ను పెట్టడం, చాలా కష్టతరమైనది. ఒక సంక్లిష్టమైన ఆర్థిక మాంద్యంలో ఈ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారంటే, దీనికి ధైర్యం కావాలి. దీనికొక ఆత్మ విశ్వాసం కలిగిన నాయకుడు ఉంటేనే, చేయగలుగుతారని ప్రతి ఒక్కరు భావించి, ఆర్థిక శాఖా మంత్రి గారు, ముఖ్యమంత్రి గారు, ఏ రకమైన భావాలతో ఉన్నారో, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధంగా పేద వర్గాల ప్రజానీకానికి జవాబుదారీగా పని చేస్తుందో, దానికి అనుగుణంగానే ఆర్థిక శాఖ మంత్రి వర్యులు ఈ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టడం జరిగింది. గతంలో కూడా మనం చూశాం, గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బడ్జెట్ ప్రవేశపెట్టే వారు, అప్పుడ నిధులు తక్కువ, పథకాలు ఎక్కువగా ఉండేవి. ఏదో గరిటెడు నూనిచ్చి ' అత్తగారు నెత్తికి - మామ గారి జుట్టుకి - మంగలి వాడి కత్తికి - దీపం ఒత్తికి ' సరిపెట్టుకోమన్నట్లుగా ఆయన నిధులను మంజూరు చేసే వారు. నిధులు తక్కువగా ఉండేవి, మొత్తం పథకాలన్నీ అమలు చేయమనే వారు, అధికారులు తెల్లమొకం వేసుకొని ఉండే పరిస్థితి ఆరోజున ఉండేది.

కానీ, ఈ రోజు ఆ రకంగా లేదు. ఒక అవగాహనతో, ఒక ఆలోచనతో, ఇదిగో ఇన్ని నిధులు ఉన్నాయి, ఈ పథకాలను మనం ప్రవేశ పెట్టాలి, ఈ పథకాన్ని మనం ప్రవేశ పెట్టగలమా! ఇదిగో రూపాయికి కిలో బియ్యం పథకం పెట్టాము, రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్నీ ఆ రోజున ప్రవేశ పెడితే, ఈ మహానుభావుడు రద్దు చేశాడు, కానీ మరలా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దానిని పునరుద్దరించాం, అయినా సరిపోవడం లేదు, వారి ఆర్థిక స్థితిగతులు మెరుగు పరిచేందుకు, ధరలు భయంకరంగా పెరిగిపోయిన పరిస్థితుల్లో మనం వారికి ఉపశమనం కలిగించాలి, ఇన్ని వేల కోట్లు అవుతుందని, దీనికి కావలసిన కసరత్తు చేయండి, దీనికి కావాల్సిన నిధులు కేటాయించే కార్యక్రమం మనం చేయాలని, ఆ రకమైన భావనతో ముఖ్యమంత్రి గారు చెప్పిన వెంటనే, దానికి కావాల్సిన కసరత్తు చేశారు. వడ్డీ లేని రుణాలను మహిళలకు ఇవ్వడమనేది చాలా కష్టతరమైన వ్యవహారం. అసలు వడ్డీ లేకుండా రుణం ఎట్లా ఇవ్వగలం? అందరూ ముక్కు మీద వేలేసుకున్న పరిస్థితులు అటువంటి పరిస్థితుల్లో కూడా ముఖ్యమంత్రి గారు, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి గారు వడ్డీలేని రుణాలను రైతులకు ఇచ్చిన ఘనతను గురించి ఈ బడ్జెట్ చర్చలో మననం చేసుకోవాల్సిన అవసరం ఉంది. మన చంద్రబాబు నాయుడు గారు రైతు పోరు యాత్రని పెట్టారు. ఆయన ఎందుకు ఆ పోరు యాత్ర పెట్టారో ఈ రోజు వరకు ఎవరికీ అర్థం కావడం లేదు. అంటే చాలా మంది అనుకున్నారు, నిజమే తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఆ రోజు రైతులకు న్యాయం జరిగింది, రైతు నిలిచాడు, శుభ్రంగా బట్టకట్టుకున్నాడు, గోచీ పెట్టుకోలేదు, కానీ ఈ రోజు ఏంటి పరిస్థితి అని ఒక్కసారి ఆలోచన చేస్తే, ఆ రోజు ఒంటి మీద చొక్కా కాదు కదా.. గోచీ కూడా లేనటువంటి పరిస్థితిలో ఆ రోజు నడిరోడ్డు మీద రైతును నిలబెట్టితే, ఈ రోజు ఈ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుకు అండగా నిలిచి, వడ్డీ లేని రుణాలను ఇచ్చినందుకు ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేసిందా లేదా అని తమరి ద్వారా గౌరవ సభ్యులను అడుగుతున్నాను.

మ.2.10

అదే విధంగా వారి పాలనలో మహిళలకు ఏం చేశారు? వారి పాలనలో మహిళలకేమైనా భద్రత కల్పించారా? మహిళలకేమైనా అత్యున్నత పదవులు కల్పించారా? ఒక పట్టానేమైనా ఇచ్చారా లేదంటే వారు కట్టుకోవడానికేమైనా గుడ్డ ఇచ్చారా అని అడుగుతున్నాను. వారు ఉండటానికి నీడనిచ్చే పరిస్థితి ఉన్నదా? కానీ మహిళలకు వడ్డీ లేని రుణాలిచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కింది. దానికి కావలసిన నిధులు మన ఆర్థిక శాఖా మంత్రిగారు ఈ బడ్జెట్‌లో కేటాయించారంటే దానిని ఎందుకు హర్షించలేకపోతున్నారని నేను అడుగుతున్నాను.

పెద్దలు చంద్రబాబు నాయుడు గారు మాట్లాడేటప్పుడు వారి ప్రభుత్వంలో చాలా పెద్దఎత్తున అభివృద్ధి జరిగిందని, నీతి నియమాలతో పని చేశారని, ప్రజాస్వామ్యం గురించి చెబుతుంటే నాకు గయోపాఖ్యాణంలో ఒక పద్యం గుర్తుకొస్తుంది. ఎందుకంటే పద్నాలుగు భువనాలు వెతికినా తల దాచుకునేందుకు నిలువ నీడ లేదన్నట్లుగా ఆయన పాలనలో ఎక్కడైనా ప్రజాస్వామ్యం గాని, నీతి నియమాలు గాని లేదంటే పేదవారి గురించి ఆలోచించే కార్యక్రమం ఎక్కడైనా ఉందా అని నాకనిపిస్తుంది. ఈ ప్రభుత్వం నలభై రోజుల బడ్జెట్ సమావేశాలను నిర్వహించాలని ప్రకటించింది. స్పీకర్ గారు అన్ని పార్టీలకు సంబంధించిన సభ్యులను కాల్‌ఫర్ చేశారు. రాష్ట్రంలో ఎన్నో రకాలైన సమస్యలుంటే ఆ సమస్యలన్నింటిని ప్రక్కకు పెట్టి అనేకమైన కొత్త సమస్యలను తీసుకొచ్చి ఉన్న సమస్యలకు పరిష్కార మార్గాలను అన్వేషించే ప్రక్రియకు పాల్పడకుండా తప్పుదోవ పట్టించే విధానం మంచిదా అని అడుగుతున్నాను. లక్షా పన్నెండు వేల ఉద్యోగాల జాతరకు నోటిఫికేషన్‌నిచ్చి దానికి కావలసిన కార్యక్రమం ఈ ప్రభుత్వం కొనసాగిస్తుంటే దానికి కూడా ఒక తప్పుడు సంకేతాన్నిచ్చి ఈ ప్రభుత్వం చెయ్యలేదు, ఈ ముఖ్యమంత్రి చెయ్యలేరని ఆత్మ విశ్వాసం సన్నగిల్లే విధంగా మాట్లాడం మంచి పద్దతా అని అడుగుతున్నాను. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చెయ్యలేదు, భవిష్యత్తులో కూడా చెయ్యలేదు. కానీ ఇప్పుడు చేస్తున్న ఈ ప్రభుత్వానికి ఎందుకు మోకాలు అడ్డు వేస్తున్నారని అడుగుతున్నాను.

ఇక రాజీవ్ యువకిరణాలంటే వారికి అవహాస్యమైపోయింది. రాజీవ్ యువ కిరణాలకు సంబంధించి ఒక ఉద్యోగ యంత్రాంగాన్ని పెట్టి, దానికొక జవాబుదారీతనాన్ని పెట్టడం మూలంగా ఎక్కడెక్కడి వారికో ఉద్యోగావకాశాలు వస్తున్నాయి. గ్రామాలలో చుదువుకున్న వారికి నాణ్యత లేదని, నిపుణత లేదని వాళ్లను పక్కకు పెట్టే పరిస్థితులలో ప్రభుత్వమే బాధ్యత తీసుకొని, ట్రైనింగ్‌నిచ్చి వాళ్లకు సరైన నైపుణ్యతా లక్షణాలను కల్పించి ఉద్యోగావకాశాలు కల్పిస్తుంటే హర్షించడానికి బదులుగా భూతద్దంలో పెట్టి తప్పులెంచే ప్రక్రియకు పాల్పడటం మంచి పద్దతా అని అడుగుతున్నాను.

మహిళలకు శ్రీనిధి అనే బ్యాంకు పెట్టారు. దీని గురించి ముఖ్యమంత్రి గారిని రాష్ట్రంలోని ప్రతి ఒక్క మహిళ కూడా అభినందిస్తున్నది. అంతే కాకుండా వారికి శ్రీ శక్తి భవనాలను కూడా ఏర్పాటు చేసి భవిష్యత్తులో మీరొక ప్రణాళికా బద్ధంగా మీ మీ సంఘాలనన్నింటి అభివృద్ధి చేసుకోవాలని చెప్పడం జరిగింది. మహిళల ఆత్మ విశ్వాసం పెంచుకునే విధంగా భవిష్యత్ తరాలకు ఇదొక ఆదర్శంగా ఉండే విధంగా చేస్తుంటే దానిని కూడా అపహాస్యం చేస్తున్నారు. ఏదో పథకం పెట్టాం గానీ నిధులు లేవనే విధంగా కాకుండా దానికి కూడా మా ఆర్థిక శాఖా మంత్రిగారు నిధులు కేటాయించారు.

రచ్చబండ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు. రచ్చబండ పేరు మీద ముఖ్యమంత్రి గారు ప్రజల్లోకి వెళ్లి అక్కడే రేషన్ కార్డులిస్తున్నారు కాబట్టి ప్రజలు ఎగబడుతున్నారు గనుక దీనిని ఏదో ఒక రకంగా ఆటంకం కల్గించాలనే ఉద్దేశంతో అడ్డుపుల్లలు వేస్తున్నారు. రచ్చబండకు వెళ్లి ఏదో ఒక మీటింగ్ పెట్టుకొని జనాలను పిల్చుకొని నాలుగు ఉపన్యాసాలు చెప్పడం కాకుండా ముఖ్యమంత్రి గారు స్వయంగా ఈ నియోజక వర్గానికి ఎన్ని రేషన్ కార్డులొచ్చాయి, ఎంత మంది జనాభా ఉన్నారు, ఎంత మంది వృద్దులున్నారు, వారికి పెన్షన్ వస్తుందా లేదా అనే వివరాలు తెలుసుకొని వారికి కావలసిన నిధులను కేటాయించడానికి ఈ బడ్జెట్‌లో ప్రయత్నం చేశారని తెలియజేస్తున్నాను.

పట్టణ ప్రాంతాలన్నీ అభివృద్ధి జరగాలంటే నిధులు కావాలి. నిధులు కావాలంటే రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులను కేటాయించాలి. అట్లాగే అక్కడున్న మున్సిపాలిటీలు గాని, కార్పోరేషన్‌లు గాని పన్నుల రూపంలో వచ్చే నిధులతో అక్కడ అభివృద్ధి చేయాలి. ఎన్ని నిధులొచ్చినా సరే అక్కడ సరైన ప్రణాళికా బద్దంగా అభివృద్ధి జరగాలంటే కష్టతరమైన పరిస్థితి. అందుచేత కేంద్ర ప్రభుత్వం మన్మోహన్ సింగ్ గారు ప్రవేశపెట్టిన జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ గృహ నిర్మాణ పథకం నుంచి కోట్లాది రూపాయలను ఈ రాష్ట్రానికి తీసుకొచ్చి ఇక్కడుండే పట్టణాలకు, కార్పోరేషన్‌లకు, గ్రేటర్ విశాఖకు, గ్రేటర్ హైదరాబాద్‌కు, విజయవాడ, రాజమండ్రి, తిరుపతి మరియు తెలంగాణలో ఉండే ఇతర ప్రాంతాలకు కూడా అనేక రకాలైన బి.ఆర్.పి.ఎస్ రోడ్లు గాని ఫ్లై ఓవర్స్ గాని, కెనాల్స్ ఆధునీకరణ గాని పేదవాడు ఉండేటందుకు ఒక ఇల్లు కట్టుకునే కార్యక్రమం గాని రాష్ట్రంలో అమలు జరుగుతున్నాయి.

ఏ ఉద్దేశంతో అయితే ఆ రోజు ఇందిరా గాంధీ గారు గాని అంతకు ముందున్న ప్రధాన మంత్రులు గాని ఇప్పుడున్న ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ గారు గాని కొన్ని పథకాలను ప్రవేశపెట్టారో ఆ ఉద్దేశాలను ఈ రష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తున్నది. ముఖ్యంగా NREGS చాలా బృహత్తరమైన కార్యక్రమం. భారతదేశంలో ఇతర రాష్ట్రాలతో పోల్చి చూసినప్పుడు ఈ రాష్ట్రంలో జరుగుతున్న తీరును చూసి వారందరూ అభినందిస్తున్నారు. ఎందుకంటే ఇదొక ప్రణాళికా బద్దంగా పట్టణాలలో కాకుండా గ్రామీణ ప్రాంతాలలో ఉండే ప్రజలు పట్టణాలకు వలసలు రాకుండా అక్కడే వారికి ఉపాధి ఉండే విధంగా తీర్చిదిద్ది కొన్ని నిర్ధిష్టమైన కార్యక్రమాలు జరుగుతూ వారి ఆర్థిక స్థితిగతులను మెరుపర్చడంతోపాటు వారి కుటుంబాలకు అండదండగా ఉండే కార్యక్రమాలు జరుగుతున్నాయనే విషయాన్ని కూడా గుర్తు చేసుకోవాలి.

చంద్రబాబు నాయుడు గారు ఇ - సేవ కార్యక్రమాన్ని నేనే మొదలు పెట్టానని చెప్పారు. ఆయన ఇ - సేవ పెట్టారో ఆయన సేవ పెట్టారో, మా సేవ సెట్టారో నాకైతే తెలియదు గాని ప్రతీది నేనే పెట్టానంటారు. ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ గారు ఇందాక స్పీకర్ గారి దగ్గరికొచ్చి టైమంతా మా

నాయకుడికే ఇచ్చారు, మాకివ్వడం లేదని కంప్లైంట్ చేశారు. మీ నాయకుడు మీరు మాట్లాడటానికెక్కడ సమయం ఇస్తారు? ఆయనే పూర్తి సమయం తీసుకుంటారు. మీకొక నిమిషం సమయం కూడా మాట్లాడటానికి అవకాశం రాదు. మీ నాయకుడు సభలో లేనప్పుడు మీకు అవకాశం రావాలి తప్ప ఆయన సభలో ఉన్నప్పుడు ఆయనే చక్రవర్తి, ఆయనే రాజు, ఆయనే బంటు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుడు శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ నుంచి అంతరాయం )

అధ్యక్షా, నేను అప్రజాస్వామ్య బద్ధంగా మాట్లాడటం లేదు. నేను ప్రజాస్వామ్య బద్ధంగానే మాట్లాడుతున్నాను.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుడు శ్రీ మస్తాన్ వలీ నుంచి అంతరాయం )

శ్రీ డి. నరేంద్ర కుమార్ః అధ్యక్షా, మస్తాన్‌వలీ గారు కొత్తగా వచ్చారు. వారు కొంచెం ఎగిరెగిరి పడకుండా కూర్చుంటే బాగుంటుంది. మన విప్ గారు నేనేదో స్పీకర్ గారి దగ్గరికెళ్లి మా నాయకుడికి మాట్లాడటానికి సమయం ఇస్తున్నారు, మాకివ్వడం లేదని కంప్లైంట్ చేశానని చెబుతున్నారు. మేం నిన్న కూడా స్పీకర్ గారిని కలిశాం. మొన్న జరిగిన చర్చలో భాగంగా అధికారంలో ఉన్న మంత్రుల మైకులన్నీ వారు నిలబడగానే సైమల్టేనియస్‌గా ఆన్ అవుతున్నాయి. మేమెంత మంది సభ్యులం కోరినా కూడా మాకు అవకాశాలివ్వడం లేదు కాబట్టి మా అవకాశాలు మాకిప్పించమని కోరాం. అదే విధంగా ఈ రోజు ఉదయం కూడా స్పీకర్ గారిని కోరిందేమిటంటే మేం సభ నడవటానికి బాధ్యత కల్గిన ప్రతిపక్షంగా మా సంపూర్ణమైన సహకారాన్నిస్తాం. రాష్ట్రంలో ప్రజా సమస్యలు చాలా ఉన్నాయి. కరవు, కరెంట్ కోత వంటి రైతులకు సంబంధించిన సమస్యలున్నాయి కాబట్టి మా పరంగా ఇష్యూస్ ఏవైతే ఉన్నాయో అవి షార్ట్ డిస్కషన్ క్రింద తీసుకుంటారా, 344 తీసుకుంటారా ఏ విధంగానైనా సభలో చర్చ జరిగే విధంగా చూస్తే మా సంపూర్ణమైన సహకారాన్ని అందిస్తామని చెబితే విప్‌గారేమో నేనేదో స్పీకర్ గారి దగ్గరికెళ్లి మా నాయకుడికి మాట్లాడటానికి అవకాశం ఇస్తున్నారు మాకు ఇవ్వడం లేదని మాట్లాడినట్లుగా ఆయన సభలో చెప్పారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాకున్న బాధ్యతలను మేం నిర్వర్తించాల్సి ఉంటుంది కాబట్టి ఖచ్చితంగా మా పాత్ర మేం పోషించడం జరుగుతుంది. దీని గురించి మా నాయకుడు కూడా స్పష్టంగా చెప్పిందేమిటంటే సభ జరగాలి, సభలో ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ సభ వేదిక కావాలన్నది వారి కోరిక. తప్పనిసరిగా ప్రభుత్వానికి సహకరించడానికి మేం సిద్ధంగా ఉన్నామని స్పీకర్ గారికి చెప్పాం, అదే విధంగా మేం సహకరిస్తామని తెలియజేస్తున్నాను.

మ.2.20

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: గండ్ర వెంకట రమణా రెడ్డి గారు మాట్లాడండి.

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి(భూపాలపల్లి): అధ్యక్షా, ఇప్పుడు వాస్తవాలు చెబితే, నరేంద్ర కుమార్ గారికి ఇబ్బందులు ఉండొచ్చు. ఎందుకంటే, సభలో ఎప్పుడైనా, ఏ సందర్భమొచ్చినా, అంత మంది శాసనసభ్యులు ఉన్నాగానీ, మైక్ తీసుకోవడంలో సరే వారు చెప్పారో, లేదో గానీ ఎక్కువ సమయం పాపం వాళ్ల లీడర్ గారే తీసుకుంటారు.

కాబట్టి వారి పట్ల నమ్మకం లేకుండా, వారి నాయకుడి మాటలకేమి అభ్యంతరం లేదు గానీ, సభ్యులు మాట్లాడేటప్పుడు, ప్రతి చిన్న విషయాన్ని ఉదాహరణగా తీసుకుంటే కూడా, ప్రతి సారి మైక్ అడగడం, మాట్లాడేందుకు ప్రయత్నించడమనేది సరైనది కాదు. మా గౌరవ సభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ద్రోణంరాజు శ్రీనివాసరావు గారు మాట్లాడండి.

(ట్రెజరీ బెంచ్ వైపు నుంచి శ్రీ షేక్ మస్తాన్‌వలి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని తన స్థానంలో నిల్చొని కోరారు)

మాట్లాడండి, మస్తాన్‌వలి గారు.

శ్రీ షేక్ మస్తాన్‌వలి (గుంటూరు-తూర్పు): అధ్యక్షా, మేమైతే రాజకీయాల్లో ఒక ఇరవై ఐదు సంవత్సరాల నుంచి విద్యార్థి ఉద్యమాల్లో, యువజన ఉద్యమాల్లో కాంగ్రెస్ జెండా పట్టుకుని, గుండె ధైర్యంతో ఈ రాష్ట్ర ప్రజలకు, రాష్ట్ర ప్రతి ప్రజానీకానికి, ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీ వర్గాలకందరికీ అండదండగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ జెండాతో, ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చాం. పార్టీ నిర్ణయించిన ప్రకారం మొట్టమొదటి సారిగా సభకు వచ్చాం. కానీ, ఒక ఉప్పెన లాగో, లేక సునామీ లాగో మేము రాజకీయాల్లోకి రాలేదు. అయినా నేను చెప్పే ప్రయత్నమేమిటంటే, ఇంత పెద్ద రాష్ట్రానికి రూ.1,45,000 కోట్ల బడ్జెట్‌కు సంబంధించిన చర్చ సభలో జరుగుతుంటే, తెలుగు దేశం పక్షాన మాట్లాడేటటువంటి అవకాశం మీరు కల్పించారు. వాళ్లు మాట్లాడారు. అభూత కల్పనలన్నీ ఒక నాటక రూపంలో తీసుకువచ్చి చెప్పినటువంటి పరిస్థితి. మాట్లాడినంత సేపు ప్రతిపక్షనాయకులు ఇక్కడ సభలో కూర్చొని, ఆ నీవు మాట్లాడు, నీవు మాట్లాడు అనేటటువంటి ప్రొవొకేటివ్ పద్ధతిలో మాట్లాడారు. మాట్లాడిన తరువాత, ఇవాళ మా వాళ్లు మాట్లాడేటటువంటి పరిస్థితులు జరుగుతుంటే, వాళ్లకు ఇవాళ రాష్ట్ర బడ్జెట్ మీద ఎంత చిత్తశుద్ధి ఉందో ఒకసారి ఆలోచన చేయాలి. మాట్లాడిన వెంటనే, వెంటనే ప్యాకప్

చెబుతారు. సినిమా స్టూడియో లాగా, ఈయన గారు సినిమా సెట్టింగ్ లాగా, సినిమా డైరెక్షన్ లాగా ఓ.కె. అంటే, సభకు రావడం ప్యాకప్ అంటే బయలుదేరి వెళ్లడం. ఈ రకమైనటువంటి ఆలోచనతో ఈ రాష్ట్ర ప్రభుత్వం పట్ల వాళ్లకున్న చిత్తశుద్ధి, వాళ్లకున్నటువంటి ఆలోచనా విధానం, వాళ్ల నాయకుడికున్నటువంటి విధానం ఏమిటనేది తెలుస్తుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ద్రోణంరాజు శ్రీనివాసరావు గారు, బడ్జెట్‌పై మాట్లాడండి.

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాసరావు: అధ్యక్షా, ఎవరికైనా శని పడితే, శని మంత్రం పఠిస్తే, శని పోతుందని చాలా మంది పెద్దలు చెబుతుంటారు. అలాగే, ఎనిమిది సంవత్సరాలు, ఆ రోజు, 1995వ సంవత్సరం నుంచి 2004వ సంవత్సరం వరకు ఈ రాష్ట్రానికి శని దశ నడిచిందనే సంగతి ప్రతి ఒక్కరికీ తెలుసు. 2004వ సంవత్సరం నుంచి నిజంగా చెప్పాలంటే స్వర్ణయుగమే ఈ రాష్ట్రంలో ప్రారంభమైంది. ఈనాటి వరకు కూడా అది కొనసాగుతోంది. దానికి ప్రధానమైనటువంటి కారణం, ఎప్పుడు లేని విధంగా ఈ రాష్ట్రంలో కొన్ని నిర్దిష్టమైనటువంటి అభివృద్ధి కార్యక్రమాలు ఈ రాష్ట్రంలో జరిగాయి. ముఖ్యంగా వడ్డీ లేని ఋణాలు. అందుకోసం రూ.1,075 కోట్ల ఋణాలను అర్హులైన వారందరికీ కూడా మంజూరు చేయాలని బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తే, అందులో రూరల్‌కు రూ.550 కోట్లు, అర్బన్‌కు రూ. 150 కోట్లు, అట్లాగే ఫార్మర్స్‌కు అందులో నుంచి రూ.375 కోట్లు, అట్లాగే పావలా వడ్డీ క్రింద రూ.200 కోట్లు నిధులు కేటాయించిన సంగతిని కూడా రాష్ట్ర ఆర్థిక శాఖామాత్యులు వారి ప్రసంగంలో చెప్పడం జరిగింది. ముఖ్యంగా యువకులకు సంబంధించి, వాళ్లకు extra curricular activities ఉండాలనే ఉద్దేశంతో, వాళ్లకు క్రీడా వికాసం ఉండాలని, వాళ్లు మానవ వికాసం కూడా పొందాలనేటటువంటి ఒక ఉద్దేశంతో, అన్ని నియోజకవర్గాల్లో కూడా స్టేడియం నిర్మాణం చేయాలని, అక్కడ యువకులు ఆటలు ఆడుకునేందుకు గానీ, లేదా వివిధ కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు వీలుగా నిర్మాణం నిమిత్తం బడ్జెట్‌లో రూ.200 కోట్లు కేటాయించిన సంగతిని ఇప్పుడున్నటువంటి ప్రతిపక్షం ఎందుకో వాళ్లు ప్రశంసించలేనటువంటి పరిస్థితిలో ఇవాళ ఉందని మాత్రం నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అంతేగాకుండా, ఇవాళ వెల్ఫేర్ ప్రోగ్రామ్స్‌కు 2011-12వ సంవత్సరానికి గాను రూ.1,932 కోట్లు కేటాయిస్తే, ఈ సంవత్సరం దాదాపుగా రూ. 2,186 కోట్లు ఈ ఆర్థిక శాఖామాత్యుల వారు బడ్జెట్‌ను కేటాయించారంటే, అది కూడా అభినందించదగ్గ విషయమని నేను భావిస్తున్నాను. అంతేగాకుండా construction of R&B Roads కు రూ. 2,054 కోట్లు గత 2010-11వ సంవత్సర బడ్జెట్‌లో కేటాయిస్తే, ఇప్పుడు దాదాపు రూ.3,210 కోట్లు నిధుల క్రింద ఈ ప్రభుత్వం కేటాయించారు ఆర్థిక శాఖామాత్యులు. అంతేగాకుండా ఇవాళ ఇతర రంగాలకు కూడా మన ఆర్థిక శాఖామాత్యులు బడ్జెట్‌లో అనేకమైనటువంటి నిధులను కేటాయించారు. ఆ కోవలో బి.సి. వెల్ఫేర్‌కు గానీ, స్కాలర్‌షిప్స్ అండ్

ట్యూషన్ ఫీజు రీఎంబర్స్‌మెంట్ విషయంలో రూ. 2,999 కోట్లు గత 2010-11 సంవత్సరంలో కేటాయిస్తే, ఈ సంవత్సరం రూ. 3,820 కోట్ల రూపాయలు కేటాయించిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కిందని మాత్రం నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అట్లాగే బి.సి. వెల్ఫేర్‌కు గతంలో రూ.1,310 కోట్లు కేటాయిస్తే, ఈ సంవత్సరం రూ. 1,812 కోట్లు కేటాయించిన సంగతి ఉంది. అట్లాగే మైనారిటీ వెల్ఫేర్‌కు గతంలో రూ. 250 కోట్లు కేటాయిస్తే, ఈ సంవత్సరం రూ. 367 కోట్లు కేటాయించారు. అట్లాగే గతంలో ట్రైబల్ వెల్ఫేర్‌కు రూ. 212 కోట్లు కేటాయిస్తే, ఇప్పుడు రూ. 471 కోట్లు కేటాయించిన సంగతి మరి ఎందుకో ఇప్పుడున్నటువంటి ప్రతిపక్షం అభినందించేందుకు ముందుకు రాలేకపోతోంది. అట్లాగే మిడ్ డే మీల్ ప్రోగ్రామ్‌కు కూడా గతంలో రూ. 372 కోట్లు కేటాయిస్తే, ఇప్పుడు రూ. 477 కోట్లు కేటాయించి, దాన్ని ప్రాధాన్యత రంగం క్రిందకు తీసుకుని, ఎవరైతే పౌష్టికాహారం లేకుండా, సరైనటువంటి విద్యనభ్యసించకుండా ఉన్నారో, అటువంటి వారికి సరైనటువంటి నిధులు కేటాయించి, వాళ్ల అవసరాలను తీర్చాలనే ఉద్దేశంతో ఈ ప్రభుత్వం అందుకు నిధులు కేటాయించే కార్యక్రమాన్ని చేసింది. అట్లాగే, వై.ఎస్.ఆర్. అభయ హస్తం పథకానికి కూడా గడచిన కాలంలో రూ. 220 కోట్లు కేటాయిస్తే, ఇప్పుడు రూ. 330 కోట్లు కేటాయించారు. అట్లాగే క్రాప్ ఇన్సూరెన్స్ పథకానికి గత సంవత్సరం బడ్జెట్‌లో రూ.4 కోట్లు కేటాయిస్తే, ఈ సంవత్సర బడ్జెట్‌లో రూ. 300 కోట్ల నిధులు కేటాయించిన సంగతిని కూడా ఇవాళ మనం గుర్తించవలసిన అవసరం ఉంది. అట్లాగే మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టుకు కూడా రూ.300 కోట్లు 2010-11వ సంవత్సరానికి కేటాయిస్తే, ఇప్పుడు రూ.471 కోట్లు కేటాయించినప్పటికీ కూడా ప్రతిపక్షం సరైనటువంటి రీతిలో స్పందించలేకపోవడం దురదృష్టం. రాజీవ్ యువ కిరణాల పథకానికి కూడా గత సంవత్సరం రూ. 10 కోట్లు కేటాయిస్తే, ఈ సంవత్సరం దానికి ఎక్కువ ప్రాధాన్యత రంగం క్రిందకు తీసుకుని 21వ శతాబ్ధంలో యువతకు పెద్దయెత్తున ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో దాదాపు రూ.150 కోట్లు కేటాయించిన సంగతి కూడా ఇవాళ నిజంగా ప్రతి ఒక్కరు కూడా ఇప్పుడున్నటువంటి ప్రభుత్వాన్ని అభినందిస్తున్నారు.

అట్లాగే పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవెలప్‌మెంట్‌కు రూ. 4,953 కోట్లు గతంలో కేటాయిస్తే, ఈ సంవత్సరం రూ. 5,855 కోట్లు కేటాయించిన సంగతిని కూడా ఇప్పుడున్నటువంటి ప్రతిపక్షం సరైనటువంటి రీతిలో ఈ సభకు వివరించడంలో విఫలమైందని మాత్రం నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అట్లాగే ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుకు గానీ, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటుకు గానీ, ట్రాన్స్‌పోర్ట్, రోడ్డు మరియు భవనాల శాఖకు గానీ, ఇవాళ Youth Advancement and Tourism Departmentకు గానీ, Animal Husbandry & Fisheries Department తదితర రంగాలకు కూడా పెద్దయెత్తున నిధులను కేటాయించడం జరిగింది. గత సంవత్సరం Animal Husbandry and Fisheries Departmentకు రూ. 370 కోట్లు కేటాయిస్తే, ఇప్పుడు రూ.504 కోట్లు కేటాయిస్తే, ఇవన్నీ కూడా ప్రతిపక్షం మరచిపోయింది. ఎంత సేపు కూడా వాళ్లకు

ఈ ప్రభుత్వం మీద బురద జల్లే విధంగా, ఈ ప్రభుత్వం మీద ఏదో ఒక రకంగా నిందారోపణలు చేయాలనే ఉద్దేశంతో, ఇది పనికి రాని బడ్జెట్, పనికి రాని ప్రభుత్వమని, పనికిరానటువంటి ఎమ్మెల్యేలు, ఈ ప్రభుత్వం మైనారిటీలో పడిపోయిందని, లేదా ఎందులోనో పడిపోయిందనేటటువంటి ఉద్దేశమే ప్రతిపక్షాలకు ఉంది. కానీ, ఎందులో పడిపోయినా సరే, మీరు మాత్రం అక్కడే ఉంటారు, మేము మాత్రం ఇక్కడే ఉంటామన్నది పైన తథాస్థు దేవతలు చెప్పారు. ఎందుకనంటే, వారు ఎందుకో మరి అధికారం లేకపోతే, భరించలేకపోతున్నారో, లేదా ఒకే జిల్లా వాసి ఇక్కడ కూర్చున్నారనేటటువంటి ఓర్వలేనితనమో, నాకు తెలియదు కానీ, నేను కామెంట్ చేయడానికి, నా వయసులో వారి కంటే చిన్న వాడిని కనుక వారి స్థాయిలో వెళ్లలేను. ఎందుకంటే, ఈ రాష్ట్ర ప్రతిపక్షనాయకులు, వారు మాట్లాడుతుంటారు. వారు మాట్లాడుతున్నప్పుడు నాకు ఎప్పుడు కూడా వారి మాటాలను వినాలనేటటువంటి ఆతృత ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే, అందులోని ఏదైనా విషయమైనా ఈ సభకు ఉపయోగపడుతుందా? ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికేమైనా ఉపయోగపడుతుందా, అని ఆలోచిస్తాను. ఎక్కడ కూడా అటువంటి నిర్ధిష్టమైనటువంటి కార్యక్రమాలు గానీ, నిర్ధిష్టమైనటువంటి సూచనలు గానీ, నిర్ధిష్టమైనటువంటి సలహాలు గానీ, ఈ ప్రభుత్వానికి కావల్సినటువంటి శక్తిని గానీ, లేదా ఈ పథకాలు ప్రవేశపెట్టారు, ఇవన్నీ కూడా లోపభూయిష్టంగా ఉన్నాయి, ఇవన్నీ పనికి రావు, మీరు గ్రూప్-1 నోటిఫికేషన్ ఏపిపీయస్సీ ద్వారా ఉద్యోగాల భర్తీకి ఇచ్చారు, ఎందుకు మీరు ఉద్యోగాలు ఇవ్వడం, యువకులు రోడ్డు మీద తిరుగుతూ, చిప్ప పట్టుకుని అడుక్కుతింటుంటారు, మనమెందుకు వాళ్లను గురించి పట్టించుకోవడం, మహిళ గురించి ఆర్థిక శాఖ మంత్రి ఏవో నిధులు కేటాయించారు, ఆ నిధులెందుకు అనేటటువంటి విధంగా వారి ఆలోచన ఉంది తప్ప, నిర్ధిష్టంగా ఆర్థిక శాఖ మంత్రి గారు ఇన్ని నిధులు కేటాయించారు, ఈ నిధుల్లో ఈ పథకం ఎట్లా కొనసాగుతుంది, ఈ నిధులు సరిపోవు కదా! లేదు ఈ రంగానికి అసలు నిధులే కేటాయించలేదు, అని ఆ రకమైనటువంటి ఒక సలహా గానీ, సూచన గానీ ప్రభుత్వానికి వారి ద్వారా రావడం జరగలేదు. అదే విధంగా గవర్నర్ గారి ప్రసంగంలో కూడా, దాదాపు ఎంత సేపు వారు మాట్లాడారో మాకు తెలియదు.కానీ, ఈ సభలో సరైనటువంటి రీతిలో ఒక మార్గదర్శకమైనటువంటి, నిర్మాణాత్మకమైనటువంటి సలహాలు గానీ, సూచనలు గానీ ఇవ్వడంలో ప్రతిపక్షం విఫలం చెందిందని మాత్రం నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు ఇవాళ ఈ ప్రభుత్వాన్ని నడుపుతున్నారంటే, ఇది చాలా కష్టతరమైనటువంటి పాలన. ఎందుకనంటే, ఆర్థికంగా నిధులుంటేనే ఈ ప్రభుత్వాన్ని నడుపగల్గే టటువంటి శక్తి ఉంటుంది. ఒక ప్రక్క ఆర్థిక మాంద్యం, ఉన్నదాంట్లో వనరులను సమకూర్చుకోవాలి. ఆ వనరులను సమకూర్చుకుంటూ, ప్రతి రంగానికి నిధులు కేటాయిస్తూ, అవసరమైనటువంటి సంక్షేమ పథకాలు, ఎక్కడున్నాయి అధ్యక్షా. భారత దేశం మొత్తం మీద ఇన్ని సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నటువంటి రాష్ట్రం ఎక్కడైనా ఉందా? ప్రతి ఒక్కరు కూడా ముక్కు మీద వేలు వేసుకొంటున్నారు. అందులో ప్రధానమైనది, ఆరోగ్య శ్రీ పథకం. ఆ పథకాన్ని నడపడం ఎంతో కష్టం. అట్లాగే విద్యార్థుల ఫీజు రీఎంబర్స్‌మెంట్ పథకం. అది నడపడం కూడా చాలా కష్టం. ఇవాళ పావలా వడ్డీ

ఋణం. అది కూడా లేకుండా రైతులకు ఇవాళ వడ్డీ లేనటువంటి ఋణాలు. వడ్డీ లేనటువంటి ఋణాలు రైతులకు గానీ, లేదా ఇతర కార్యక్రమాలకు గానీ, ఇవన్నీ నడపడమనేది ఒక శక్తికి మించినటువంటి భారమైనా సరే, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కాబట్టి నడుపుతున్నాం.

మ.2.30

అధ్యక్షా, కాంగ్రెస్ కార్యక్రమాలు, సిద్ధాంతాలు, ప్రణాళిక ఇవన్నీ కూడా మనకు పూర్వం వారు అందించిన సంపద. కాంగ్రెస్ పార్టీ అప్పటి నాయకులు, శ్రీ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, శ్రీమతి ఇందిరా గాంధి మొదలైన వారు అందించారు. ఈనాటి నాయకులు ప్రభుత్వాన్ని చక్కగా ముందుకు నడపాలని ప్రణాళికా బద్ధంగా నడపాలని అన్ని రంగాలలో ప్రాధాన్యతను ఇస్తూ, ప్రభుత్వాన్ని ముందుకు తీసుకువెళుతున్న ప్రతి ఒక్కరూ కారకులు. మొన్నటి చర్చ చూసిన ప్రతి ఒక్కరూ ఈనాడు ముక్కు మీద వేలు వేసుకుంటున్నారు. మద్యం మీద చర్చ జరిగింది ఎంత సేపు జరిగిందంటే, తొమ్మిదిన్నర గంటలు జరిగింది. అందరూ, తమరి ఓపికకు మెచ్చుకోవాలన్నారు. కుర్రవాడయినా చాలా ఓపికగా సహనంతో ఉన్నారని చెప్పారు. తమరిని కూడా వారు వదిలి పెట్టలేదు. అక్కడి నుండి వారు తమరిని బెదిరిస్తూ ఉంటే, తమరు తట్టుకోగలరు, ముఖ్యమంత్రి గారిని బెదిరించినా వారూ తట్టుకోగలరు ఎందుకంటే వారి జిల్లా వాసి కాబట్టి ఆయనకు వారి గురించి అంతా తెలుసు. కానీ మాలాంటి వారు తట్టుకోలేరు. మేము బెదిరిపోయాము.

( అంతరాయం )

శాసన సభలో మద్యం మీద చర్చ అయిన తరువాత మా నియోజకవర్గానికి వెళితే అప్పుడు వారి దయ వల్ల నా గొంతు పోయింది. నా భార్య, పిల్లలు , నియోజక ప్రజలు ఏమి మీ గొంతు పడిపోయిందని అన్నారు. దానికి మూల్యం చెల్లించుకోవలసినది చంద్రబాబునాయుడు, వారి పార్టీ వారు. వారంతా దుర్భాషలాడుతుంటే మా శాసన సభ్యులు, మంత్రులు, ముఖ్యమంత్రి మీద ఇష్టం వచ్చినట్లు తిడుతూ ఉంటే అది భరించలేక అయ్యా, ఆపండని గట్టిగా అరవడం వల్ల ఈ విధంగా అయింది. మేము చేసిన నేరమా ఇది? ఏదయినప్పటికి దానిని ఒక పీడ కలగా భావిస్తున్నాము. అది ప్రస్తావించ కూడదు.

ఏదయినప్పటికీ ఈ రోజు రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తీరు చూసాము. రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి ఆరడుగుల ఎత్తు, విశాలమైన హృదయం, సున్నితమైన మనస్సు కలవారు ప్రవేశపెట్టడం జరిగింది. ఆ రోజు బడ్జెట్‌ను ప్రవేశ పెట్టినప్పుడు చూసాము. అంతకు ముందు రోజు రాత్రి ఒక తప్పుడు వార్త

వచ్చిందని మానసికంగా కుమిలిపోయినా మరునాడు సభలో ఆయన ఆత్మ స్థైర్యంతో ముందుకు వచ్చి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

ఈ రాష్ట్రంలో 2012-2013వ సంవత్సరంలో అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా ఆ బడ్జెట్ పని చేసింది. ప్రతి విషయంలో అంటే అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ వచ్చారు. మిల్క్ మిషన్‌కు రూ.6,200 కోట్లు కేంద్ర ప్రభుత్వం ఇస్తే, ఈ సంవత్సరం మన ప్రభుత్వం రూ.50 కోట్ల నిధులు కేటాయించారు. పట్టణ ప్రాంతాలలో, గ్రామీణ ప్రాంతాలలో అరకు, పాడేరు మొదలగు గిరిజన ప్రాంతాలలో, తెలంగాణాలో ఎక్కడెక్కడ గిరిజన ప్రాంతాలున్నాయో అక్కడ ప్రజల జీవన విధానాలలో పలు రకాల మార్పులు తీసుకురావడం జరిగింది. వారికి కావలసిన నిధులు కేటాయించే కార్యక్రమానికి ప్రణాళికా బద్ధంగా వారు నిధులు కేటాయించారు. పట్టణ ప్రాంతాలలో నీరు లేని పరిస్థితిలో వారిని ఆదుకోవడానికి ప్రణాళిక సిద్ధం చేసారు. పేవ్‌మెంట్ మీద పడుకోకుండా ఉండేందుకు ఇళ్ల కార్యక్రమాలకు నిధులు కేటాయించారు. ఇళ్లకుగాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి సబ్సిడీ ఇచ్చే కార్యక్రమం పెట్టి నీరు అందించే కార్యక్రమాలు చేపట్టారు.

గడచిన మూడు సంవత్సరాలలో చేయలేని కార్యక్రమాలను ముందున్న రెండు సంవత్సరాలలో చేయాలని ఒక పద్ధతిగా ప్రభుత్వాన్ని నడపాలని అనుకున్నారు. ఎన్ని ఆటంకాలు వచ్చినా పద్ధతిగా నడిపే వ్యక్తి మీద అనేక రకాల నిందలు, ఆరోపణలు వస్తున్నాయి. మొన్ననే ప్రతి పక్షం వారు యువ తరంగం అనే కార్యక్రమం మొదలు పెట్టారు. అది అందరికి తెలుసు. ఈ ముఖ్య మంత్రి గారు యువకుల గురించి ప్రత్యేకమైన శ్రద్ధ చూపిస్తున్నారు. రాజీవ్ యువ కిరణాలు, ఉద్యోగ జాతర మొదలైన కార్యక్రమాలతో యువకుల విశ్వాసాన్ని చూరగొన్నారు. ఏ విధంగా అయినా యువకులలో ఆత్మ విశ్వాసాన్ని కోల్పోయే కార్యక్రమాన్ని చేయలనే ప్రతి పక్షం వారు ఆ కార్యక్రమం చేశారు తప్ప మరొకటి కాదు. యువ తరంగాల కార్యక్రమం కోసం విశాఖ పట్టణానికి వారు వచ్చారు. మేము కూడా చూసాము. వారు ఏమి మాట్లాడారంటే, గడచిన 8 సంవత్సరాల పాలనలో ఇంత మందికి ఉపాధి అవకాశాలు కల్పించాననీ, ఈ ప్రభుత్వం ఇంత మందికి ఉపాధి కల్పించలేక పోయిందని చెప్ప లేదు. యువకులను చక్కగా మంచి పౌరులుగా తీర్చి దిద్దాలని ముందుకు వెళ్లండని చెప్పలేదు. ఇటువంటి ఉపోద్ఘాతం చెప్పలేదు. వారిని రాజకీయాలలోకి రమ్మని ఆహ్వానించారు. యువకులు రాజకీయాల్లోకి ఎప్పుడు రావాలి. చదువు పూర్తి అయిన తరువాత వారి కాళ్ల మీద వారు నిలబడిన తరువాత ఆత్మ విశ్వాసం పెంచుకున్న తరువాత ఈ రాష్ట్రం, దేశం గురించి ఆలోచించే కార్యక్రమం చేయాలి. అప్పుడు రమ్మని వారిని ఆహ్వానించాలి. వారు అప్పుడు రావాలి. చదువు పూర్తయిన తరువాత వారి కాళ్ల మీద వారు నిలబడిన తరువాత, వారిలో ఆత్మ విశ్వాసం పెరిగిన తరువాత ఈ రాష్ట్రం, దేశం గురించి ఆలోచించే శక్తి వస్తుంది. అప్పుడు రావాలని చెప్పలేదు. 2014వ సంవత్సరంలో ఎన్నికలు వస్తాయి. అప్పుడు నాకు అండగా ఉండండని , నన్ను

ముఖ్యమంత్రిగా కూర్చోపెట్టండని ఆ విధమైన ప్రసంగాలు చేశారు తప్ప మరొకటి కాదు. నిర్దిష్టమైన ఆలోచనలు, ప్రభుత్వానికి ఏదైనా సూచించే కార్యక్రమాలు చెప్ప లేదు. తెల్లవారితే ఏదో ఒక రకంగా ఈ ప్రభుత్వం మీద నింద వేయడం తప్ప మరొకటి లేదు. ఈ కార్యక్రమానికి ఇన్ని వేల కోట్లు కేటాయిస్తున్నారు, పేదరిక నిర్మూలన జరగడం లేదు, ఈ విధంగా చేయాలని, ఇన్ని వేల కోట్లు రహదారులకు కేటాయిస్తున్నారు, అయినా కూడా మౌలిక సదుపాయాలు సరిపోవడం లేదని దానికి సంబంధించిన సలహాలు ప్రభుత్వానికి తెలియచేయడంలో ప్రతి పక్షాలు విఫలం చెందాయి.

ఎవరు ఎన్ని ఆటంకాలు, అవరోధాలు కల్పించినా మా ప్రభుత్వం, ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖా మంత్రి, కాంగ్రెస్ పార్టీ తప్పకుండా ప్రజలకు ఎన్నికల వాగ్దానం ఏమి ఇచ్చిందో ఏ లక్ష్య సాధన కోసం చేసిందో వాటిని చేస్తుంది. తాడిత పీడిత వర్గాల, హరిజన, గిరిజన వర్గాల, మహిళల, యువకుల, రైతుల, కార్మికుల అందరి పక్షాన ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది. వారి జీవితాల్లో మంచి వెలుగును నింపేందుకు ఈ ప్రభుత్వం కృషి చేస్తుంది. ఆ విధంగా ఉపయోగపడే రీతిలో ఈ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు తప్ప వేరే విధంగా కాదు. ఈ ప్రభుత్వ విధానం లోప భూయిష్టంగా ఉందనీ, మరొక విధంగా ఉందని వారు చెప్పినట్లుగా మేమూ, మా పద్ధతి లేదు. ఎవరికీ ఈ ప్రభుత్వం భయపడదు. తప్పు చేసినప్పుడు భయపడాలి. మా ప్రభుత్వం, మా ముఖ్యమంత్రి తప్పు చేయరు. మా పార్టీ నాయకులు సోనియా గాంధి, ప్రధాన మంత్రి మన్‌మోహన్ సింగ్ గారి ఆధ్వర్యంలో ఈ ప్రభుత్వం కీలక పాత్ర వహిస్తూ, జవాబుదారీతనంతో పాలన కొనసాగిస్తూ ముందుకు పోతున్నది.

మ.2.40

` భవిష్యత్‌లో కూడా ఆ రకంగానే చేస్తామని చెపుతున్నాను. ప్రజలు ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తూ ఉండాలని కోరుకొంటున్నారు. ఆ పార్టీ, ఆ ప్రభుత్వం వద్దని, ఈ ప్రభుత్వమే కావాలని, ఈ ప్రభుత్వంలోనే ప్రజాస్వామ్యం ఉందనీ, ఇందులో నీతి నియమాలు కొన్నైనా ఉన్నాయని, ఆ ప్రభుత్వంలో అసలు లేవని, ఆ పార్టీలో నియంత పాలన సాగిందనీ, నియంత రాజు పాలన సాగిస్తున్నాడు అని అనుకొంటున్నారు. ప్రజాస్వామ్యయుతంగా పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో ఆర్థిక శాఖ మంత్రి గారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ఇది ప్రజలకు చక్కగా ఉపయోగపడగలదని ఆశిస్తున్నాను.

శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ (పిఠాపురం) : అధ్యక్షా, 2009వ సంవత్సరంలో ఈ శాసన సభకు ఎన్నికైన తరువాత నూతనంగా ఎన్నిక కాబడిన సభ్యులు గానీ, కొత్త సభ్యులు గానీ అనేక సంఘటనలను చూడడం జరిగింది. అనేక అననుకూల పరిస్థితులు, రకరకాల రాజకీయ కారణాల వల్ల గానీ, ఉద్యమాల

వల్ల గానీ, ముఖ్యమైన వ్యక్తులు మరణించడం వల్ల కానీ, అనేక పరిస్థితులు ఏర్పడడంతో, గ్రామాల్లో నియోజకవర్గాల్లో తిరిగినప్పుడు ప్రజలకు ఏ విధంగా సమాధానం చెప్పాలి, పేద వారు పెన్షన్ కోసమో, ఇల్లు కోసమో, రేషన్ కార్డు కోసమో వస్తే ఏ విధంగా సర్ధి చెప్పాలో మాకు సమాధానంలేని ప్రశ్నగా ఉండేది. గౌరవ కిరణ్‌కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత 'రచ్చబండ' కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

(అంతరాయం)

నేను కూడా పంచాయితీ నుండి పార్లమెంట్ వరకు వెళ్లాను. నేను ప్రతి పర్యాయమూ ఛైయిర్‌నే అడ్రస్ చేసి మాట్లాడుతుంటాను. సభ్యులు కూడా వారిని అడ్రెస్‌చేసే మాట్లాడాలి. నేను అన్ని గ్రామాలు తిరగడం జరిగింది. మొదటి రచ్చబండ కార్యక్రమంలో అప్లికేషన్స్ తీసుకొన్నప్పుడు, లక్షలాది మంది అప్లికేషన్స్ పెట్టుకొన్నారు. ఆనాడు అందరూ అనడం జరిగింది. ' ఈ రిప్రజంటేషన్స్ అన్నీ కట్టలుగా తీసుకువెళ్లి ఎక్కడో డిస్‌పోజ్ చేస్తారు, వీటివల్ల వచ్చే లాభం లేదు, ఏ కొద్ది మందికో ఇస్తారు, దీని వల్ల ఎవరికీ ఉపయోగం లేదు, ఇది కేవలం రచ్చ చేయడానికే తప్ప దీనివల్ల ప్రయోజనం ఉండదు' అని అన్నారు. అప్లై చేసుకొనే వార్ని కూడా డిస్‌కరేజ్ చేయడం జరిగింది. ఆనాడు ఎవరైతే అప్లికేషన్స్ పెట్టలేదో వారే చెపుతున్నారు. ' మేము కొంత మంది మాటలు విని అప్లికేషన్స్ పెట్టుకోకపోవడం వల్ల మాకీనాడు రేషన్ కార్డు రాకుండా పోయింది' అని అనుకొంటున్నారు. దీనికి సంబంధించి నా దగ్గర సాక్ష్యాలు ఉన్నాయి. ఆనాడు ఎవరైతే ప్రభుత్వం చేస్తుందని నమ్మకంతో అప్లికేషన్స్ పెట్టుకొన్నారో వారందరి అప్లికేషన్స్‌ని అధికారుల ద్వారా పర్యవేక్షణ చేసి వాటన్నిటిని అతి తక్కువ సమయంలో రేషన్ కార్డులు, హౌసింగ్, పెన్షన్స్ వంటివి ఇవ్వడం జరిగింది.

(అంతరాయం)

మీకు బాధ ఉండవచ్చు. రూ.75ల పెన్షన్‌ని రూ.200లకు పెంచడం వల్ల బాధ మీకుంటే ఉండవచ్చుగాక. ప్రభుత్వం మాత్రం కచ్చితంగా రూ.200లు పెన్షన్‌గా ఇవ్వాలని, లక్షలాది మందికి పెన్షన్స్ ఇవ్వడం జరుగుతోంది. గతంలో పెన్షన్ విధానం ఏవిధంగా ఉందో మనందరికీ తెలుసు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అనేక సమస్యలను పరిష్కరించడానికి ఈ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోంది. రాష్ట్రంలో 30 లక్షల రేషన్ కార్డులను అదనంగా ఇవ్వడమే కాకుండా, కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని 'కిలో రూపాయి బియ్యం' పథకంగా మార్చిన ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డిని అభినందిస్తున్నాను. ఈ పథకం పేద వారి ఆకలి తీర్చడానికి ఆసరాగా ఉంటుందని తెలియజేస్తున్నాను.

రేషన్ కార్డు ఉంటేనే స్కాలర్ షిప్ వస్తుంది, పెన్షన్ వస్తుంది. ఒక రేషన్ కార్డు ఉంటేనే ఇళ్ల పట్టా వస్తుంది, గృహనిర్మాణం వస్తుంది, ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ వస్తుంది, అంగన్ వాడీల్లో లక్ష రూపాయలు వస్తాయి, ఒక రేషన్ కార్డు ఉంటేనే ఆరోగ్యశ్రీ పథకం వర్తిస్తుంది, అన్నిటికీ రెషన్ కార్డు లింకై ఉంది. ఈ రేషన్ కార్డు ఉంటేనే పేద కుటుంబానికి లక్షలాది రూపాయల వరకు ప్రభుత్వం ఖర్చు చేయాల్సి ఉంటుంది. గతంలో రేషన్ కార్డుని తగ్గించే విధానాన్ని చూశాం కానీ, లక్షలకు లక్షలు రేషన్ కార్డులను జారీ చేసిన ప్రభుత్వం ఇదని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

వెనుకబడిన కులాల సంక్షేమం విషయానికి వస్తే, విశ్వ బ్రాహ్మణ, నాయీ బ్రాహ్మణ, కుమ్మరి, కమ్మరి, నేత, గీత, చేనేత వర్గాల వారందరికీ కూడా న్యాయం చేయాల్సిన అవసరం ఉంది. ఒడ్జెట్ లో చూపించిన అలకేషన్స్ ఇంకా కొంచెం పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కుల వృత్తులు, చేతి వృత్తుల వారు ఎవరైతే ఉన్నారో వారికి మరింత చేయూత సహకారం అందించాలని కోరుతున్నాను. అన్ని సొసైటీల అభివృద్ధి నిమిత్తం కోట్లాది రూపాయలను బడ్జెట్‌లో చూపించడం జరిగింది. బి.సి. కార్పోరేషన్‌కి రూ.3000 కోట్లను కేటాయించడం జరిగింది. అదే విధంగా ఎస్.సి., ఎస్.టి. కార్పోరేషన్స్‌కి కూడా కేటా యించడం జరిగింది.

ఈ సభ ద్వారా మీకు కూడా హృదయపూర్వక అభివందనలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వ పరి పాలన ఏ విధంగా అయితే, రచ్చ బండ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఉపయోగ పడిందో, అలాగే నూత నంగా శాసనసభకు ఎన్నిక కాబడిన శాసనసభ్యులను గిరిజన ప్రాంతాలకు తీసుకువెళ్లి, గిరిజనుల సమ స్యలను మా అందరికీ తెలియజేయడం ద్వారా, గిరిజన ప్రాంతంలో ఉండే గిరిజనులకు ఉపయోగపడడం ద్వారా శాసనసభ్యులకు ఓరియంటేషన్ ప్రోగ్రామ్స్ నిర్వహించారు. ఈ విధమైన కార్యక్రమం దేశంలో ఇటు అసెంబ్లీలో గాని, అటు పార్లమెంట్‌లో గానీ, అంతర్జాతీయంగా కూడా ఎప్పుడూ ఎక్కడా జరగలేదు. ఈ విధంగా ఓరియంటేషన్ క్లాస్‌లు ఇప్పించిన ఘనత మీకే దక్కుతుంది. దీనికి మేమంతా గర్వ పడు తున్నా మని చెప్పడానికి సంతోషిస్తున్నాం.

రైతులకు సంబంధించిన అనేక అంశాలు చాలా మంది సోదరులు సభలో ప్రస్తావించారు. ఇన్ పుట్ సబ్సిడీ పెంచడం కానీ, రైతు సంఘాలకు వడ్డీ లేని ఋణాలు గానీ, రైతులకు సంబంధించిన పరిక రాల విషయంలో గానీ, రైతులకు సంబంధించిన అన్ని విషయాల్లో చేయూత ఇవ్వడానికి ఈ ప్రభుత్వం కృ షి చేస్తున్నదని బడ్జెట్‌లో తెలియజేశారు. రైతులకు సంబంధించిన ఒక విషయం మీ ద్వారా ముఖ్యమంత్రి గార్కి తెలియజేస్తున్నాను. రైతుకి మేలు జరిగే విధంగా మీరు వడ్డీ లేని ఋణాలు గానీ, ఇన్‌పుట్ సబ్సిడీ పెంచడం గానీ, వారికి ఏదైనా కష్టం వస్తే ఆదుకోవడం గానీ, అన్నిటిలో మహిళా సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో ఒక మండలానికి ఒక కొనుగోలు కేంద్ర

మాత్రమే ఉండేది. అంటే ఒక నియోజకవర్గంలో మూడు కేంద్రాలు మాత్రమే ఉండేవి. కానీ ఈ రోజు ఒక నియోజకవర్గంలో దాదాపు 38 కొనుగోలు  కేంద్రాలు రావడం వల్ల రైస్ మిల్లర్స్ అంతా ఈ ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ముందుకు వచ్చి రైతులందరికీ చేయూత ను ఇవ్వడం జరిగింది.

మ.2.50

పరిస్థితిని ఇంకా సానుకూలంగా ఆలోచించవలసిన అవసరం ఉన్నది. ఎందుకంటే పెరిగిన పెట్టుబడి వ్యవస్థ, ఈ పెట్టుబడి ఎప్పుడైతే పెరిగిపోతున్నదో పురుగు మందులు కావచ్చు, ఎరువులు కావచ్చు, కూలీరేట్లు కావచ్చు ఈ విధంగా పెట్టుబడులు విపరీతంగా పెరిగి పోవడం వలన వచ్చే ఆదాయానికి రైతులు తట్టుకోలేని పరిస్థితి ఏర్పడుతున్నది. అందుకే మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను, కనీసం రూ.200 బోనస్ రైతుకు స్వయంగా అందే విధంగా చేయగలిగితే, అదే విధంగా ఎంఎస్‌పీ రేటు కనీసం రూ.1500 ఉండే విధంగా చేయగలిగితే బాగుంటుంది కాబట్టి రైతుల పక్షాన ఆలోచించండి అని ఈ సందర్భంగా మీ ద్వారా ముఖ్యమంత్రి గారికి విన్నవించుకుంటున్నాను.

చెరుకు కావచ్చు, వరి కావచ్చు, ప్రత్తి కావచ్చు ఏ పంటైనా సరే కనీసం ఎకరానికి రూ.15000 నుంచి రూ.20000 నష్టం వస్తున్నది కాబట్టి దీన్ని ప్రధానంగా దృష్టిలో పెట్టుకోమని కోరుతున్నాను. ముఖ్యంగా మహిళలకు సంబంధించి అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. అంగన్‌వాడీ దగ్గర మొదలు పెట్టి ఆంధ్రప్రదేశ్ హెడ్‌క్వార్టర్స్ వరకూ అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈరోజు మహిళలకు ఎప్పుడూ లేని విధంగా స్వయం సహాయక సంఘాల ద్వారా రూ.1000 కోట్లతో మహిళలకు బ్యాంకు లింకేజీలు పెట్టడం గానీ, అన్ని మండలాల్లో రూ.25 లక్షల చొప్పున సుమారు 1083 మండలాల్లో మహిళా శక్తి సంఘాలను ఏర్పాటు చేయడం గానీ, మహిళలకి అన్ని రకాలుగా ఇటు కొనుగోలు కేంద్రాలతో సహా అన్నింటిని మహిళలకు అప్పజెప్పడం ద్వారా మహిళా సాధికారత పెంచడానికి చాలా కృషి చేయడం జరుగుతున్నది. మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నాం, వారిని స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడటానికి అవకాశం ఇస్తున్నాం. అయితే మహిళలకు సంబంధించిన విషయాల్లో కూడా నాదొక విన్నపం ఉంది. ఎందుచేతనంటే మొన్న, నిన్న కొన్ని రోజులుగా మద్యం మీద చర్చ జరుగుతున్నది. ఏది ఏమైనప్పటికీ ఒకరి మీద ఒకరం, మన మీద మనం, మనలోనే మనం, ఒకరి ప్రభుత్వం తరువాత మరొకరి ప్రభుత్వం అనే నిందలు వేసుకోకుండా మద్యం విషయంలో తప్పనిసరిగా ఒక ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. ఎందుచేతనంటే ఇన్ని రకాలుగా మనం సహకరిస్తున్నప్పుడు ఇన్ని రకాలుగా వడ్డీ లేని రుణాలు ఇస్తున్నప్పుడు వాళ్లు పూర్తిగా పైకి ఎదగవలసిన అవసరం ఉంది. ఆర్థికంగా గానీ, అన్ని రకాలుగా కుటుంబాలు అభివృద్ధి చెందవలసిన అవసరం ఉంది. కానీ ఎక్కువ బెల్టు షాపుల

వల్ల సమాజానికి ఉపయోగపడే నిర్వీర్యం అయ్యే పరిస్థితి ఏర్పడుతున్నది. దీన్ని తప్పనిసరిగా దృష్టిలో పెట్టుకోవాలని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను.

MR.SPEAKER: Please conclude.

శ్రీమతి వంగా గీతా విశ్వనాధ్ ః సార్ మహిళల తరపున మాట్లాడాలి కదా?

మిస్టర్ స్పీకర్ ః మహిళా సంక్షేమం గురించి మరలా అవకాశం ఇచ్చినప్పుడు మాట్లాడవచ్చు.

శ్రీమతి వంగా గీతా విశ్వనాధ్ ః అధ్యక్షా, కొన్ని రిక్వెస్టులున్నాయి. రోడ్లు మరియు భవనాల శాఖకు సంబంధించి రోడ్లు గానీ, వంతెనలు గానీ చాలా వరకూ గతం కన్నా పంచాయతీ రాజ్ నుంచి ఆర్ అండ్ బి కి ట్రాన్స్‌ఫర్ చేయడం వలన చాలా రోజుల నుంచి నిధులు విడుదల కావడం తగ్గి పోవడం వలన చాలా ఇబ్బందిగా ఉన్నది. గ్రామీణ ప్రాంతాల్లో మొన్న లైలా తుఫాన్, జల్ తుఫాను సంభవించిన విషయంలో ఈ ఇబ్బంది ఉన్నది. వీటి కి ప్రత్యేకంగా ఎక్కువ నిధులు కేటాయించాలని కోరుతున్నాను. ఇంకొక విషయాన్ని నేను తెలియచేస్తున్నాను. అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించి పెండింగ్ ఫైల్సు గానీ, లేదా ఫైల్సు క్లియరెన్సు గానీ నియమానుసారం టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టి పరిపాలన చేయాలని కోరుతున్నాను. ముఖ్యంగా కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత రాజీవ్ యువ కిరణాలు పథకం ద్వారా అనేక మంది యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమనేది మహత్తరమైన విషయం. ఇందులో ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేటు ఉద్యోగాలు కలిపి 15 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడమంటే నిజంగా లక్షలాది మందికి జీవితాన్ని ప్రసాదించినట్లు అవుతుంది. కాబట్టి యువకులందరి తరపున, వారి కుటుంబాల తరపున ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఎందుచేతనంటే యువకులకి ఉపాధి అవకాశాలు లేక చదువుకొని ఎంతో మంది నిరుద్యోగులుగా ఉన్నారు. కాబట్టి అనేక డిపార్ట్‌మెంట్ల ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు కూడా కల్పించాలని కోరుతున్నారు. ఎందుచేత నంటే ఈరోజు అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. విఆర్ఒ, విఆర్ఏ పోస్టుల నియామకానికి సంబంధించి రాత పరీక్ష పెట్టడం కూడా జరిగింది. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో సెక్రటరీస్ లేకపోవడం వలన ఒక్కొక్క సెక్రటరీ ఐదారు గ్రామాలకు ఇన్‌ఛార్జ్‌గా ఉన్న పరిస్థితి ఉంది. కాబట్టి గ్రామ సెక్రటరీల విషయంలో కూడా ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టి వాటి నియామకంలో కూడా ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో కూడా నేను ప్రభుత్వానికి ఒక విన్నపం చేయదలిచాను. శాంతి భద్రతల విషయంలో కూడా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకోవడం జరుగుతోంది. నూతన పోలీస్

భవనాలకు నిధులు మంజూరు చేయడం జరుగుతోంది. పోలీస్ వ్యవస్థను పటిష్టం చేయడానికి సబితా ఇంద్రారెడ్డి గారి నేతృత్వంలో అనేక చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అయితే పెరిగిన వాతావరణం గానీ, కల్చర్ వల్ల గానీ, కొన్ని బెల్టు షాపుల వల్ల గానీ లేకపోతే ఎలక్ట్రానిక్ మీడియా వల్ల గానీ రకరకాల కారణాల వల్ల చాలా మంది మహిళల మీద దాడులు జరుగుతున్న పరిస్థితులు, చిన్న పిల్లల మీద దాడులు జరుగుతున్న పరిస్థితులున్నాయి. వీటి మీద ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టాలని నేను కోరుతున్నాను. ఈ సందర్భంగా విమెన్ ఫైనాన్స్ కార్పోరేషన్ గానీ, మహిళా కమీషన్‌ను గానీ సంవత్సరాల తరబడి నియమించకుండా ఉండటమనేది మహిళలందరికీ బాధ కలిగించే విషయం. మార్చి 8 వ తేదీన మహిళా దినోత్సవం రాబోతున్నది. తప్పకుండా వీటికి ఛైర్మన్లను నియమించి పరిపాలన చక్కగా చేయడానికి అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

ఈ సందర్భంగా నేను ఒక విషయం చెప్పి ముగిస్తాను. ఇందాకే చెప్పడం జరిగింది. ఇన్ని పథకాలు అంటే చెప్పడానికి టైము కూడా సరిపోనన్ని పథకాలు అమలు చేయడంలో తప్పనిసరిగా కొన్ని లోటుపాట్లు, ఇబ్బందులు వస్తుంటాయి. అయినప్పటికీ ఆర్థిక మంత్రి గారు చెప్పడం జరిగింది. ఆర్థిక పరిస్థితుల్లో కొన్ని ఇబ్బందులున్నప్పటికీ పేద, బడుగు, బలహీన వర్గాలకు సంబంధించిన అంశాల్లో ప్రభుత్వం ఎక్కడా రైతులకు సంబంధించి గానీ, మహిళలకు సంబంధించి గానీ ప్రభుత్వం ఎక్కడా వెనుకాడకుండా ప్రభుత్వం అన్ని కార్యక్రమాలు చేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది. బడ్జెట్‌కి సంబంధించింది కాకపోయినా చివరగా ఒక్క మాట చెప్పదలచాను. ఈ మధ్య కాలంలో రాజకీయ నాయకులుగా మనమందరం రాజకీయ రంగంలో పని చేయడం జరుగుతున్నది. రాజకీయ నాయకులంటే పార్లమెంటు సభ్యులు, శాసన మండలి సభ్యులు, సంస్థాగతంగా స్థానిక సంస్థలకు ఎన్నికైన సభ్యులే మాత్రమే కాదూ, రాజకీయ నాయకుడంటే చిన్న గ్రామాల్లో ఉండే చిన్న నాయకుడి దగ్గరి నుంచి దేశ రాజధానిలో ఉండే పెద్ద నాయకుడి వరకూ అందరు రాజకీయ రంగంలో ఉన్నవాళ్లే. కానీ ఇప్పుడు రాజకీయ రంగంలో వాడుతున్న భాష గానీ మాట్లాడుతున్న విధానం గానీ, ఒకరి మీద ఒకరు నిందులు వేసుకోవడం గానీ రాజకీయ వ్యవస్థకే మచ్చ తెచ్చే విధంగా, రాజకీయ నాయకులంటే చిన్న పిల్లలు కూడా హేళనగా మాట్లాడే పరిస్థితులున్నాయి. నన్ను చిన్న స్కూల్లో ప్లేలెట్ క్రింద వేస్తే పదవ తరగతి పిల్లలు అనడం జరిగింది. ప్లేలెట్‌లో నీకు తిట్లు రాకపోతే 40 రోజులు అసెంబ్లీ జరుగుతుంది అక్కడ వింటే అన్ని వస్తాయని అనడం జరిగింది. ఇటువంటి పరిస్థితులు దయచేసి రాకుండా ఉండే విధంగా చూడాలి. రాజకీయ వ్యవస్థలో మనమందరం పనిచేసేది ప్రజల కోసమే కాబట్టి ప్రజలందరూ మెచ్చే విధంగా మనమందరం పనిచేయాలని మరొక్కసారి విజ్ఞప్తి చేస్తూ ఈ శాసన సభలో ప్రవేశ పెట్టిన ఈ బడ్జెట్ తప్పకుండా ప్రజల సంక్షేమ కార్యక్రమాలకు, అభివృద్ధి కార్యక్రమాలకు సంపూర్ణంగా ఉపయోగ పడుతుందని ఆశిస్తూ నాకు సమయమిచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ జి.మల్లేష్ ః అధ్యక్షా, తుఫాను వచ్చి ముగిసిన తరువాత ప్రశాంత వాతావరణం నెలకొన్న సందర్భంలో ఈ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయి. ఆర్థికశాఖామాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి గారు ప్రవేశ పెట్టిన రూ.1 లక్ష 45 వేల కోట్ల బడ్జెట్ ఏదైతే ఉందో ఇది మాటలెక్కువ, పని తక్కువ బడ్జెట్ లాగా, మాయల మరాఠీ బడ్జెట్ లాగా ఉన్నది. ప్రభుత్వం వారు మాటల పొందిక బాగా చేశారు గానీ వివిధ డిపార్ట్‌మెంట్లకు కేటాయించే నిధులు ఈ రాష్ట్ర ప్రజల మనోభావాలకు అనుకూలంగా గానీ ఈ రాష్ట్రంలో ఉండే ప్రజా సమస్యలను పరిష్కారం చేసి తీరుతాయనే మాదిరిగా ఈ బడ్జెట్‌లో కేటాయింపులు లేవు. ప్రధానంగా నేను తమరి ద్వారా ప్రభుత్వానికి మనవి చేసేదేమంటే పాపం ఆర్థిక శాఖా మంత్రి గారు నాకు దగ్గర మిత్రులు. ఆయన నేను బహుశా ఒకేసారి ఈ శాసన సభలో ప్రవేశించిన వాళ్లం. ఆయన ఈ బడ్జెట్ అంకెలను చూసి ఇది నెరవేర్చే బడ్జెటా, కాదా అనే విషయం ఆయనే తేల్చుకోలేక స్పృహ కోల్పోయి మంచి నీళ్లు త్రాగే పరిస్థితి మంత్రి గారికి వచ్చింది. అలాంటి పరిస్థితుల్లో గిల్టీనెస్‌తో ఆయనకి ఇబ్బంది అయిందో లేక కారణం ఏమైనా కావచ్చు. ఆయనకి ఒక బాధ కలిగిన సందర్భం అది. బడ్జెట్ ప్రవేశ పెట్టేటప్పుడే బాధల్లో ఉన్న బడ్జెట్ ఇది.

మ. 3.00

ఈ రోజు ప్రభుత్వం అనేక ....

మిస్టర్ స్పీకర్ః మల్లేష్‌గారు వినండి. స్పృహ కోల్పోవడం కరెక్ట్ కాదు. మీరు కరెక్ట్ చేసుకోండి. Withdraw the remark and correct yourself.

SRI G.MALLESH: I will withdraw. ఏదో మా మిత్రులు కాబట్టి అలా చెప్పాను. మన రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు అనేక సందర్భాలలో శంకుస్థాపనలు, ఆర్భాటాలు చేశారు. ఇరిగేషన్ ప్రాజెక్టులకు కేటాయించిన నిధులను చూస్తే నిర్ణీత కాలంలో ఒక్క ప్రాజెక్టు అయినా పూర్తి చేయగలిగారా? ఒక్క ప్రాజెక్టును కూడా కేటాయించిన నిధులతో పూర్తి చేసే పరిస్థితి ఈ రాష్ట్రంలో లేనే లేదు. ప్రాణహిత, చేవెళ్ల, పోలవరం, దుమ్ముగూడెం, గాలేరు నగరి, తెలుగుగంగ, యాలివాగు, నీల్‌వాయి మొదలైన ప్రాజెక్టులకు వారు కేటాయించిన నిధులతో పూర్తి చేస్తారనే నమ్మకం మాకు లేదు. ఆ నిధులు సరిపోవు.

ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టుల వల్ల తెలంగాణాలోని ఏడు జిల్లాలలోని 16.45 లక్షల ఎకరాల భూమి సాగు అవుతుంది. ఆ ప్రాజెక్టుకు సంబంధించి అనేక జాగాలలో శంకుస్థాపన చేశారు. చాలా పెద్ద ప్రచారం చేశారు. దానికి నిధులు లేక వెల వెల పోతుంది. 50 సంవత్సరాలు ఈ గవర్నమెంట్ అధికారంలో ఉన్నా ఆ ప్రాజెక్టులు పూర్తి అయ్యే పరిస్థితి లేదు. ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలి. అందుకు కేంద్ర

ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలి. అవసరం అయితే ముఖ్యమంత్రిగారు, ఇరిగేషన్ మంత్రిగారు, ఆల్ పార్టీ లీడర్సు కలిసి ఢిల్లీకి వెళ్లి ఈ ప్రాజెక్టును పూర్తి చేయించవలసిన అవసరం ఉంది. ఆ విషయాన్ని ఈ ప్రభుత్వం ప్రధానంగా గుర్తించాలి. మనం అంతా నిన్న మొన్నటి వరకు అనేక ఇబ్బందులలో ఉన్నాము. ఇప్పటి వరకు ఆ సమస్య పరిష్కారం కాలేదు.

అభివృద్ధికి సంబంధించిన సమస్యల వల్ల ప్రాంతీయ అసమానతలు వచ్చాయి. ఎన్నికల సమయంలో తెలంగాణా తెచ్చేది మేమే, తెలంగాణా ఇచ్చేది మేమే అని కాంగ్రెస్ నాయకులు చెప్పారు. ప్రజలను నమ్మించి వారి నమ్మకంతో ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చారు. కాని ఇప్పుడు తెలంగాణా సమస్య మీద ఒక తీర్మానం అసెంబ్లీలో పెట్టాలంటే కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం . కాంగ్రెస్ పార్టీ ఇంకెంతకాలం ఈ ప్రజలను మోసం చేస్తుంది? సకల జనుల సమ్మె అయిపోయింది. ఈ సమస్య పరిష్కారమైందని అనుకుంటే ముమ్మాటికి తప్పు. తెలంగాణాలోని నాలుగున్నర కోట్ల మంది ప్రజలు ప్రత్యేక తెలంగాణా కావాలని మనసా, వాచా కోరుతున్నారు. దాని గురించి గవర్నర్ ప్రసంగంలో కాని బడ్జెట్‌లో కాని ఒక్క మాట ఉండదు. ఈ సమస్య ఎప్పుడు పరిష్కారం అవుతుంది. 4 కోట్ల ప్రజల సమస్య ఈ ప్రభుత్వానికి పట్టదా? ఈ విషయంలో ప్రభుత్వం ప్రత్యేకంగా సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. ఈ సమస్య పరిష్కారం కాకపోతే దాని పర్యవసానం ఈ ఉప ఎన్నికలలో చవి చూస్తారు. ఒక్క సీటు కూడా గెలవరు. ఒక్కో నియోజక వర్గానికి రు.5 కోట్లు ఖర్చు పెట్టి గెలుస్తామనే నమ్మకం మీకు ఉంటే ఉండవచ్చు కాని మీరు గెలవరని, ప్రజలు ఆ విధంగా తీర్పు ఇస్తారని తెలియ చేస్తున్నాను.

తెలంగాణాలో సింగరేణి పరిశ్రమ నాలుగు జిల్లాల్లో ఉంది. మా మంత్రిగారికి తెలుసు. అందులో లక్షా ఇరవై అయిదు వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. కాని ఇప్పుడు 65 వేల మంది మాత్రమే పని చేస్తున్నారు. దానికి కారణం ఏమిటి? మన ప్రభుత్వానికి సింగరేణి యాజమాన్యానికి ఓపెన్ కాస్ట్‌ల మీద మోజు ఎక్కువ అయింది. వాటిని తవ్వి అనేక పట్టణాలను, గ్రామాలను బొందల గడ్డలుగా మారుస్తున్నారు. వాటి బదులు అండర్ గ్రౌండ్ మైన్స్ చేస్తే కార్మికుల సంఖ్య పెరిగి, నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చే పరిస్థితి ఉంది. ఆ విధంగా చేయవలసిన అవసరం ప్రభుత్వం మీద ఉంది. ఆ విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలి.

ఒక రూపాయికే కిలో బియ్యం పథకం గురించి చెప్పారు చాలా సంతోషము. దానిని వ్యతిరేకించే సమస్య లేదు, దానిని స్వాగతిస్తున్నాము. ఒక కుటుంబానికి నాలుగైదు కిలోల బియ్యం మాత్రమే ఇస్తున్నారు. అంత తక్కువ బియ్యం ఇస్తే ఆ కుటుంబం ఎలా బ్రతుకుతుంది? కనీసం 30 కేజీల బియ్యం ఇవ్వగలిగితే బాగుంటుంది. కుటుంబ సభ్యుల సంఖ్యను బట్టి వారు బ్రతికే విధంగా బియ్యం ఇవ్వాలని కోరుతున్నాను. కేవలం ప్రచారం కోసం చేసినట్టు అయితే దీని ఫలితం శూన్యం . ఇలాంటి పథకాలు అనేక

మంది చేశారు. ఫలితం లభించ లేదు. కుటుంబంలో ఎంత మంది ఉంటే వారంతా బ్రతికే విధంగా బియ్యం ఇవ్వండి.

ముఖ్యమంత్రిగారు 15 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామన్నారు. చాలా సంతోషం . సభలో దాని మీద శ్వేత పత్రం విడుదల చేయండి. ఈ రోజు కాంట్రాక్టర్సు వద్ద ఉద్యోగాలుంటే ట్రాన్సఫరింగ్ చేసే పద్ధతిలో ఉద్యోగాలు ఇస్తే ఎలా? వారికి మినిమమ్ వేజెస్ ఇవ్వాలి. ఈ రోజు మన రాష్ట్రంలో ఐదున్నర లక్షల మంది ప్రభుత్వంలో, ప్రభుత్వ రంగ సంస్థలలో అవుట్ సోర్సింగ్‌లో పని చేస్తున్నారు. అవుట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ పద్ధతిలో ఎలక్ట్రిసిటీలో, ఆర్‌టిసిలో, మిగిలిన డిపార్ట్‌మెంట్సులో, 104, 108 లాంటి వాటిలో చాలా మంది చాలా సంవత్సరాల నుండి పని చేస్తున్నారు. వారిని పర్మినెంట్ చేయాలని లేకపోతే వారంతా అన్‌రెస్ట్‌లో ఉంటారని తెలియ చేస్తున్నాను. బాండెడ్ లేబర్ అబాలిషన్ యాక్ట్ వచ్చి చాలా రోజులైంది. ప్రభుత్వమే కొంతమందిని బాండెడ్ లేబర్‌గా వాడుకోవడం జరుగుతోంది. 'ఆశ' వర్కర్సుకు ఇచ్చే జీతం ఎంత? అంగన్‌వాడీ వర్కర్సుకు ఇచ్చే జీతం ఎంత? వారికి మినిమమ్ వేజెస్ కూడా సరిగా ఇచ్చే పరిస్థితి లేదు. ఈ ప్రభుత్వం ఉద్యోగులతో బాండెడ్ లేబర్‌గా పని చేయించుకునే విధానం మారవలసిన అవసరం ఉంది.

మ.3.10

అందువల్ల ప్రభుత్వం ఆ రకమైన చర్యలకు పాల్పడవలసిన అవసరం ఉంది. ఒక్క కొత్త పరిశ్రమ కూడా రావడం లేదు. ప్రాజెక్టుల పరిస్థితి ఆ రకంగానే ఉంది. నిరుద్యోగం పెరిగిపోతోంది. ప్రభుత్వం ఎన్ని మాటలు చెప్పినా, ఆ మాటలను అమలు పరిచే పరిస్థితి లేనట్లు కనబడుతోంది. మన రాష్ట్రానికి కిరణ్‌కుమార్ రెడ్డి గారు కొత్త ముఖ్యమంత్రి. ఆయన యువకుడు. కొత్తగా ముఖ్యమంత్రి అయినటువంటి వారికి మన కాలంలో మంచి పనులు చేయాలని ఉంటుంది. మంత్రులకు ఉంటుంది. ప్రతిపక్షాలను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోకుండా ఏక పక్ష నిర్ణయాలను తీసుకుంటే, అవి సరైన పద్ధతిలో ఇంప్లిమెంట్ కాకుండా అనర్థాలకు దారితీస్తుంది. ఇవ్వాళ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని, అనాడు వామపక్ష పార్టీలు ఢిల్లీలో, కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించి తీసుకొచ్చాము. ఎవరి భిక్ష వల్లో వచ్చింది కాదు. కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించి వ్యవసాయ కార్మికుల కోసం, గ్రామీణ శ్రమ జీవుల కోసం ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. దీపం కిందనే చీకటి ఉన్నట్లు, చీకటి శక్తులంతా కోట్ల రూపాయలను కాజేస్తున్నారు. ఎస్.సి, ఎస్.టిలకు సంబంధించిన పనులను కాంట్రాక్టర్లకు అప్పగించే విధంగా ప్రవర్తిస్తున్నారు. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ గైడ్‌లైన్స్‌కి వ్యతిరేకంగా, ప్రభుత్వం తమ ఏజెంట్ల ద్వారా పని చేయించుకునే ప్రయత్నం చేస్తోంది. ఇది మంచి పద్ధతి కాదు. దానిని మానుకోవలసిన అవసరం ఉంది. ఎస్.సి, ఎస్.టి లకు సంబంధించి స్పెషల్ కాంపొనెంట్ ఫండ్ విషయం ఒకటి ఉంది. 1980 వ సంవత్సరంలోనే శ్రీమతి ఇందిరా గాంధి గారు ప్రధాన మంత్రిగా ఉన్న కాలంలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయే దశలో ఉన్నప్పుడు వారు దళితులను,

గిరిజనులను ఆకర్షించడానికి ఈ కార్యక్రమాన్ని పెట్టింది. జనాభా ప్రాతిపదిక మీద ఎస్.సి, ఎస్.టి కాంపొనెంట్ ఫండ్‌ను విడుదల చేసి, వాళ్లకే ఇవ్వాలని నిర్ణయించారు. ఇవ్వాల్టికి, ఎస్.సి, ఎస్.టిలకు సంబంధించిన నిధులను వారికి ఖర్చు చేయడం లేదు. నోడల్ వ్యవస్థ రావాలని రాజశేఖర రెడ్డి గారు ఉన్నప్పుడు అనేక సందర్భాలలో బలమైన ఒత్తిడి తీసుకొచ్చారు. నోడల్ వ్యవస్థకు సంబంధించిన విషయంలో రెండు సార్లు జీఓలను తీసుకొచ్చినా ఆ జీఓలకు జీవం రాలేదు. ఆ పరిస్థితి కొనసాగుతోంది. ఎస్.సి, ఎస్.టిల స్పెషల్ కాంపొనెంట్ ఫండ్‌కి సంబంధించిన విషయంలో ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించాలి. జనాభా ప్రాతిపదిక మీద వాళ్లకు నిధులను విడుదల చేయవలసిన అవసరం ఉంది. ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ, వికాలంగులకు సంబంధించి బడ్జెట్‌లో అరకొర నిధులను కేటాయించారు. ఆ నిధులతో వారి సమస్యలు పరిష్కారం కావు. సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌కి సంబంధించి రోజుకు ఒక బోర్డర్‌కు పధ్నాలుగు రూపాయలు ఖర్చు పెడితే జైల్‌లో ఉన్న వారికి ముప్పై రూపాయలు ఖర్చు పెడుతున్నారు. ఇక్కడ ఉండే బదులు అక్కడికి వెళ్లిపోతే బాగుంటుందేమోననే ఫీలింగ్ వచ్చేలాగ చేస్తున్నారు. హాస్టల్‌లో విద్యార్థులకు పప్పుతో కాదు, పసుపునీళ్లతో భోజనం పెడుతున్నారు. అనేక హాస్టల్స్‌లో సరైన సమయంలో బిల్లులు రాక విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురయ్యే పరిస్థితి వస్తోంది. ఇలాంటి పరిస్థితులలో ఈ బడ్జెట్ ప్రజల ఆవర్థిక సామాజిక అవసరాలకు ప్రతిబింబించే మాదిరిగా లేదు. హాస్టల్ విద్యార్థులకు సంబంధించిన నిధులను పెంచవలసిన అవసరం ఉంది.

శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి (ఆర్థిక శాఖా మంత్రి): అధ్యక్షా, గౌరవసభ్యులు సోషల్ వెల్ఫేర్ అలాగే మిగిలిన వెల్ఫేర్ హాస్టల్స్‌లోని పిల్లలకు డైట్ ఛార్జెస్ తక్కువగా ఉన్నాయని చెప్పడంలో తప్పు లేదు. వారు వెల్ఫేర్ హాస్టల్స్‌లో ఉన్న బోర్డర్స్‌ను జైళ్లలోని ఖైదీలతో పోల్చడం సరైనది కాదు. వారికి, వీరికి తేడా ఉంది. ఇక్కడ నుండి అక్కడి వెళ్తే బాగుంటుందనే వ్యాఖ్యలు చేయడం సరైనది కాదు. సంక్షేమం విషయంలో ప్రభుత్వం అనేక రకాలైన చర్యలు తీసుకుంటోంది. డైట్ ఛార్జెస్ సరిపోవడం లేదని, సభ దృ ష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో తప్పు లేదు. జైళ్లలో ఉన్నటువంటి ఖైదీలతో పసిపిల్లలను పోల్చడం సరైనది కాదు. గౌరవసభ్యులను విత్‌డ్రా చేసుకోమనండి లేదంటే తమరైనా ఇటువంటి వ్యాఖ్యలను రికార్డుల నుండి తొలగిస్తే బాగుంటుంది.

శ్రీ గుండా మల్లేష్ : అధ్యక్షా, నా ఉద్దేశ్యం ఏమిటంటే, పసిపిల్లలను జైళ్లకు వెళ్లమని ప్రోత్సహించే వాడిని కాదు. ఆ విధంగా భావించవలసిన అవసరం లేదు. జైళ్లలో ఉండే బోర్డర్‌కి ముప్పై రూపాయలు ఖర్చుపెడుతున్నారు, హాస్టల్‌లో ఉన్న వాళ్లకు కూడా అంతే ఖర్చు పెట్టండని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

MR. SPEAKER: Correction needs to be done on what you have said earlier.

శ్రీ గుండా మల్లేష్ : హాస్టల్‌లో మౌళిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. చాలా దుర్భరమైన పరిస్థితి ఉంది. ఒక హాస్టల్‌లో స్నానాల గదులు లేక, పదవ తరగతి చదివే అమ్మాయిలు, తమ దుస్తులను అడ్డం పెట్టుకొని స్నానాలు చేస్తున్నారు. ఇంత దారుణంగా ఉంది. ప్రభుత్వ హాస్టళ్లను ఎట్లా చూడగలము సార్. ఎట్లా గౌరవంగా ఉండగలము. ప్రభుత్వమంటే ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలి. ఇలాంటి హాస్టల్స్‌లో మంచి మార్పులు తీసుకురావాలి. ఆ రకంగా ప్రభుత్వ హాస్టల్స్ పై దృష్టి కేంద్రీకరించాలి. ఎస్.సి, ఎస్.టి స్పెషల్ కాంపొనెంట్ ఫండ్‌ను అమలు చేయడానికి ప్రత్యేకమైన చట్టం తీసుకొచ్చి దానిని పకడ్బందీగా అమలుపరిచే విధంగా చూడాలి. ఈ మధ్య మన రాష్ట్రంలోని కొన్ని ప్రదేశాలలో రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహాలను కూలగొట్టారు. మన శాసన సభ ముందు అంబేద్కర్ గారి విగ్రహాలను పెట్టి మనం గౌరవించుకోవలసిన అవసరం ఉంది. ఆ విధంగా ఆలోచించాలని ప్రభుత్వాన్ని రిక్వస్ట్ చేస్తున్నాను. నిరుద్యోగ సమస్యను పరిష్కరించకపోవడం వల్ల యువతకు తప్పుడు లక్షణాలు అలవడుతున్నాయి. వారిని సరైన మార్గంలో పెట్టాలంటే వాళ్లకు ఉద్యోగావకాశాలను కల్పించాలి. నిరంతరం ఉపాధి కలిగే కార్యక్రమాలపై ప్రధానంగా చూడవలసిన అవసరం ప్రభుత్వం పైన ఉంది. ఎన్.ఆర్.ఈ.జి.ఎస్‌కి సంబంధించిన విషయంలో కేవలం అధికార పక్షాల వారికి కాంట్రాక్ట్స్ ఇచ్చి ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ గైడ్‌లైన్స్‌ను వమ్ము చేసే ప్రయత్నాలను విరమించాలని తమ ద్వారా కోరుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు-రూరల్): అధ్యక్షా, రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు అగ్రస్థానం కల్పిస్తూ పేద ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడమే ఏకైక లక్ష్యంగా పనిచేస్తున్నటువంటి గవర్నర్ నరసింహన్ గారి ఆధ్వర్యంలో, సి.యం కిరణ్‌కుమార్ రెడ్డి గారి ప్రభుత్వం చేపట్టిన, మరియు చేపట్టబోయే కార్యక్రమాల పై మాట్లాడే సందర్భంలో ఈనాడు బడ్జెను ఆమోదింపచేసే తీర్మానంలో ప్రసంగించడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. 2014 సంవత్సరం వరకూ ఈ రాష్ట్ర ప్రజల ఆశలకు, కిరణ్‌కుమార్ రెడ్డి గారి ప్రభుత్వ ఆశయాలకు, ఈ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమానికి సంబంధించిన ఒక పవిత్రమైన ఆశయంతో పనిచేసే ప్రభుత్వ సేవాభావం, సమర్ధమైన నాయకత్వం గురించి మీకు మనవిచేసుకుంటున్నాను.

నీడను ఇతరులకు కల్పిస్తూ, స్వయంగా తాను ఎండను భరిస్తూ, మధుర ఫలాలను జనాలకు అందిస్తున్నటువంటి వృక్షాల వంటి వారు సత్పురుషులని భర్తృహరి చెప్పినట్లు, తాను కష్టాలని, ఎండలో నిలిచి, ప్రజలకు సత్ఫలితాలను అందించే త్యాగమూరి మాన్యశ్రీ శ్రీమతి సోనియా గాంధి గారని తెలియజేస్తున్నాను.

మ.3.20

మా నాయకులు శ్రీ మన్మోహన్ సింగ్ గారి మార్గదర్శకంలో ప్రవేశపెట్టిన పథకాలను మరింత వన్నెకు తెస్తూ, మునుపెన్నడూ కనీవినీ ఎరగని రీతిలో..........

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)

లేదయ్యా, రామారావు, జూనియర్ రామారావు, బాలకృష్ణ...........ఇవన్నీ చెబుతా. ఎందుకలా మాట్లాడతారు?

(గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)
(శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుచే అంతరాయం)

అయ్యగారివి, నీ దగ్గర నేను నేర్చుకున్నాను. నన్ను ఎందుకయ్యా గెలకడం? మునుపెన్నడూ లేని రీతిలో, కనీవినీ ఎరగని రీతిలో ప్రగతిపథంలో ముందుకు దూసుకెళుతున్న ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారి ప్రభుత్వాన్ని గురించి పెద్దలు మన గౌరవ గవర్నర్ గారు ఇచ్చిన స్ఫూర్తివంతమైన ఉపన్యాసానికి వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. 2009 ఎన్నికల తర్వాత కొన్ని రాజకీయ అలజడుల మధ్య అనిశ్చిత వాతావరణం ఏర్పడడం దురదృష్టకరమని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః వివేకానంద రెడ్డిగారూ, మీరు ఇటు చూసి మాట్లాడండి.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః మీరే ఇచ్చింది మాకు. సహజంగా తెలుగుదేశం పార్టీలో ఎక్కువ మెటీరియల్ ఇస్తుంటారు. తెలుగుదేశంలో అలాంటి వాళ్లే ఎక్కువ. అనేక ప్రసవవేదనల తర్వాత నిండైన కిరణ్‌కుమార్ రెడ్డి గారి ప్రభుత్వం ఈ రాష్ట్రంలో పురుడు పోసుకొందని తెలియజేస్తున్నాను. పువ్వు పుట్టగానే పరిమళించునట్లు కిరణ్‌కుమార్ రెడ్డి గారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలల కాలంలోనే సోనియా గాంధీ గారి ఆశలకు ఈ ప్రభుత్వం ఊపిరి పోసిందని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

రూ.1,45,854 కోట్లతో 2012-13 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గారికి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. 10 సంవత్సరాల నాటి బడ్జెట్‌కు, నేటి బడ్జెట్‌కు మేరు పర్వతానికి ఆవగింజకు ఉన్నంత తేడా ఉందని మనవి చేసుకుంటున్నాను. ఈ బడ్జెట్ సర్వ జనామోదం పొంది, ప్రజల కోసం, ప్రజల చేత, ప్రజల కొరకు ఏర్పడిన నికార్సైన ప్రజా ప్రభుత్వం రూపొందించిన అపురూపమైన, అర్థవంతమైన బడ్జెట్ ఈ బడ్జెట్ అని తెలియజేస్తున్నాను. రూ.1,45,854 కోట్లతో 2012-13 వార్షిక బడ్జెట్‌ను అంకెల్లో, సంఖ్యలో చూసి మీరు ఎవరూ సంబర పడడంలేదు. ఈ అంకెలకు, సంఖ్యలకు వాస్తవ రూపాన్ని ఇవ్వగల దీక్షాదక్షతలు, చిత్తశుద్ధి మా ప్రభుత్వానికి ఉందని మీ అందరికీ తెలియజేస్తున్నాను. అటువంటి సంకల్ప బలం ఈ ప్రభుత్వానికి ఉంది. నిన్న విమర్శలు చేశారు, వారందరికీ నేను చెప్పేది ఒకటే. ఒక మహా నాయకుడు చెప్పిన సామెత ఉదహరిస్తాను.

(అంతరాయం)

నేను చెప్పేది వారి ద్వారా మీకు. ఎందుకంటే మీకు నేరుగా చెబితే.............

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: మీరు ఇక్కడ చూడకుండా, అటు చూస్తూ మాట్లాడితే అలా ఉంటుంది. మీరు ఇటు చూసి మాట్లాడండి.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: అధ్యక్షా, వారు నన్ను డిస్టర్బ్ చేస్తున్నారు.

MR.DEPUTY SPEAKER: No running commentary please.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: అధ్యక్షా, నేను లేచినప్పటి నుంచి చూస్తున్నాను. ఒకటే లొల్లి చేస్తున్నారు. ఒక మహా నాయకుడు చెప్పిన సామెత ఉదహరిస్తాను. The old religion said he is an atheist who does not believe in the God. The new religion says, he is an atheist who does not believe in himself. సనాతన కాలంలో మతం చెప్పిందొకటే. దైవం మీద నమ్మకం లేనివాడు నాస్తికుడు. నేటి ఆధునిక కాలంలో మతం చెప్పేదొకటే, తన మీద తనకే నమ్మకం లేనివాడు నాస్తికవాది.

(తిరిగి అంతరాయం)

అది కూడా చెబుతా. స్పీకర్ గారూ, అందువల్ల ప్రజా తిరస్కృతులు, కళ్లుండి చూడలేని కబోదులు మెదడు ఉండీ ఆలోచించలేని మేధోన్మాదులు, తమ మీద తమకే నమ్మకం లేని రాజకీయ

నాస్తికవాదులు నామ్‌కేవాస్తేగా బడ్జెట్ మీద విమర్శలు చేస్తున్నారు. అంతకు మించి ఇదేమి కాదని మనవి చేస్తున్నాను. మా జిల్లాలో ఒక సామెత ఉంది. కాకి అరుస్తుంది, కరవాడ ఎండుతుంది అని. కాకులు అరుస్తూనే ఉంటాయి, కరవాడ ఎండుతూనే ఉంటుంది. అలాగే ప్రజా రంజకమైన ఈ బడ్జెట్ మీద గిట్టనివాళ్లు, పుట్టినిల్లు మెట్టినిల్లు లేనివారు, ఎందుకూ కొరగాకుండా పోయినవారు కథలు, కహానీలు........

(అంతరాయం)

చెప్పుకుంటుంటే ప్రజలు వాటిని నమ్మరని, గుర్తుంచుకోమని తెలియజేస్తున్నాను. ఈ మధ్య ప్రధాన ప్రతిపక్ష నాయకులు బడ్జెట్ పైన విమర్శిస్తూ ఒక వ్యాఖ్య చేశారు. అన్ని రకాలుగా ప్రజారంజకమైన ఈ బడ్జెట్‌పై ఎటువంటి విమర్శలు చేయాలో తోచక, తికమకలో, మకతికలో ఆయన ఒక మాటన్నారు. మా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ-సేవను ఈరోజు మీ-సేవగా మార్చుకున్నారు. కానీ పుస్తకంలో మాత్రం ఈ-సేవ అని రాశారని ఒక మాటన్నారు. మీకు నేనొకటే మనవి చేస్తున్నాను. ఇది విమర్శా అని అడుగుతున్నాను. 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి ఏమి మాట్లాడాలో కూడా తెలియక ఏదో ఒకటి మాట్లాడాలని కసితో, కక్షతో, దుగ్ధతో, దురుద్దేశంతో, దుర్బుద్ధితో ...........

(అంతరాయం)

ఇది తెలుగు కాదా సార్. పది మంది తక్కువైనా దృతరాష్ట్రుని సంతతి నేత తన స్థాయికి చేయవలసిన విమర్శేనా ఇది అడుగుతున్నాను.

(తెలుగుదేశం సభ్యులు శ్రీ మల్లెల లింగారెడ్డిచే అంతరాయం)

బడ్జెట్ పైన ఏమి మాట్లాడాలో తెలియక......

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః వివేకానంద రెడ్డి గారూ, ఒక్క నిమిషం ఆగండి. లింగారెడ్డి గారూ, మాట్లాడండి.

శ్రీ మల్లెల లింగారెడ్డి (ప్రొద్దుటూరు)ః అధ్యక్షా, బడ్జెట్ పైన ఏమి మాట్లాడాలో, ఇపుడు ప్రభుత్వం ఏమి చెప్పింది, మేమేమి చెప్పాం, దాని మీద ఏదైనా తప్పు ఉంటే చెప్పాలి గానీ ఈ-సేవను మీ-సేవగా మీరు మార్చుకున్నారు. గతంలో మేం జన్మభూమి కార్యక్రమం పెడితే మీరు ప్రజాపథంగా మార్చుకున్నారు, రచ్చబండగా మార్చుకున్నారు. చివరికి కాంగ్రెస్ ప్రభుత్వానికి కాపీ కొట్టడం కూడా చేతకావడం లేదని తెలియజేస్తున్నాను. ఆయనేమి చెబుతున్నారు? చింతామణి నాటకంలో మాదిరి, గయోపాఖ్యానంలో మాదిరి లేకపోతే రామాంజనేయ యుద్ధంలో మాదిరి నటనలు చేసేది ఏమిటి?

వారికేమైనా ప్రియంగా ఉంటే, శ్రవణానందకరంగా ఉంటే గాంధీ భవన్‌లో వెళ్లి పెట్టుకోమనండి సార్. ఆనం వివేకానంద రెడ్డి గారంటే మాకు గౌరవమే. ఆయనను రోజుకొక వేషంలో చూడడం మాకు ఆనందమే, ఆశ్చర్యమే, వినోదమే, సంతోషకరమే. కానీ మిమ్మల్ని, మమ్మల్ని అందరినీ కూడా ఇన్ని రకాలుగా బాధించి, వేధించడం వల్ల మాకు నవ్వడానికి కూడా ఓపిక కూడా లేదు. మీరు రెలవెంట్‌గా ఉన్నదేదైనా మాట్లాడండి. ఇదంతా చూస్తుంటే, నియోజకవర్గ ప్రజలను...........

(మైక్ కట్ చేయబడింది).

మ.3.30

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, అది కూడా నా దగ్గరుంది. ఆయన్ని (శ్రీ ఎం.లింగారెడ్డి నుద్దేశించి) తొందర పడవద్దని చెప్పండి. నా దగ్గర చింతామణి నాటకం ఉంది ....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : మీరు దయచేసి బడ్జెట్ గురించి మాట్లాడండి.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : గయోపాఖ్యానం ఉంది దాంట్లో భీముడి వేషం ఉంది. వాళ్లకు ఎందుకు తొందర? నేను చెప్పేది వినండి. మీరు మేము మాట్లాడుతుంటే ఏదో ఒకటి మాట్లాడాలనే కసితో, కక్షతో, దుగ్ధతో, దురుద్దేశంతో, దుర్బుద్ధితో పది మంది తక్కువైన దృతరాష్ట్ర సంతతి నేత తన స్థాయికి చేయవలసిన విమర్శా అని నేను అడిగాను. Am I wrong? ఇంత పెద్ద బడ్జెట్‌లో రూ.1,46,000 కోట్ల బడ్జెట్‌లో ఈసేవ కి, మీసేవకి తేడా పెట్టారు. ఈ సేవకి, మీ సేవకి తేడా తెలిస్తే ఆయన అట్లా మాట్లాడరు. రెండింటికి సహస్రం తేడా ఉంది. నన్ను మీరేదో మాట్లాడి కన్‌ఫ్యూజ్ చేస్తారనే ఉద్దేశంతో నేను రాసుకొచ్చుకున్నాను. వీళ్ల నోళ్లకి భయపడి నేను రాసుకున్నాను. ఒకాయన వచ్చి మీ గుండెల్లో నిద్రపోతాను అంటాడు, మరొకాయన వచ్చి పొట్టలో పొడుస్తాను అంటాడు. ఈ భాషకి భయపడి నేను ఎక్కడ తప్పులు మాట్లాడతానో అని రాసుకొచ్చాను సార్. నాకు మీ మాదిరిగా ఎన్‌టిఆర్ ట్రస్టు ఆఫీసులో రాసిచ్చే కాగితాలు మా దగ్గర లేవు. (టిడిపి సభ్యుల నుద్దేశించి) నేనే కష్టపడి రాసుకోవాలి.

బడ్జెట్‌పై ఏమి మాట్లాడాలో తెలియక, ఏవిధమైన నిర్మాణాత్మక విమర్శలు చేయలేక మేరు పర్వతం లాంటి ఈ బడ్జెట్‌లో ఆవగింజను పట్టుకుని ఆక్రోశం వెళ్లగక్కడం చాలా విచిత్రంగా ఉంది. బడ్జెట్‌ను చూసిన ప్రతిపక్షాలకి ఏమి చేయాలో తోచలేదు. ఇటువంటి ఆవ గింజలతో రాజకీయ తాళింపులు వేయించుకుంటున్నారు సార్ వీళ్లు. కొండను తవ్వి ఎలుకను పట్టిన రీతిగా ఇది ఉంది. ఇది మా ప్రభుత్వం కాదు, కాదు. మన ప్రభుత్వం, మన ముఖ్యమంత్రి, మన ఫైనాన్స్ మినిస్టర్, గుర్తుంచుకోండి, మన

ప్రభుత్వం తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయం వడ్డీలేని రుణాల పథకం. దేశ మహిళలకు, వ్యవసాయ రంగానికి రుణాలు అందుబాటులో ఉంచడంలో మన రాష్ట్రమే అగ్రగామిగా ఉందనే మాటను మీకందరికీ సవినయంగా మనవి చేసుకుంటున్నాను. గ్రామ ప్రాంతాల్లో రూ.1075 కోట్లను వడ్డీ లేని రుణాలుగా ఇస్తున్న మన ప్రభుత్వం నిర్ణయాన్ని నిరసిస్తున్నారా అని మీద్వారా వారిని ప్రశ్నిస్తున్నాను. రైతులకు, మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చేందుకు తీసుకున్న ఈ నిర్ణయం ప్రజా కంటకమా అని మీ ద్వారా ప్రతిపక్షాలను అడుగుతున్నాను. ఇది ఒక విప్లవాత్మకమైన, ఆచరణాత్మకమైన, అనితర సాధ్యమైన, ఆదర్శప్రాయమైన పథకం. లక్ష రూపాయల వరకు వడ్డీ లేకుండా, లక్ష రూపాయల పైబడి మూడు లక్షల రూపాయల లోపల ఉన్న వాళ్లకు పావలా వడ్డీ వసూలు చేసే ఈ పథకం పనికి మాలినా పథకమా అని మీద్వారా ప్రతిపక్షాలను ప్రశ్నిస్తున్నాను.

మాది ఆశావాహక ప్రభుత్వం. మేము ఆశావాదులం. మీరు నిరాశావాదులు, నిస్పృహవాదులు అని మనవి చేస్తున్నాను. నెపోలియన్ గారు ఒక వ్యాఖ్య చెప్పడం జరిగింది. A leader is a dealer of hope.

(తెలుగుదేశం సభ్యులచే అంతరాయం)

నాకు తెలుసు సార్ వాళ్లకు ఇది అర్థం కాదు. ఈ విషయాన్ని మామూలు వ్యక్తి చెప్పలేదు నెపోలియన్ చెప్పాడు. A leader is a dealer of hope. నాయకుడు అనేవాడు ఎంత ఆశావాదిగా ఉండాలో ఈ వాక్యం స్పష్టం చేస్తుంది. ఈ సందర్భంగా నేను ఒక చిన్న......

(తెలుగుదేశం సభ్యులచే తిరిగి అంతరాయం)

స్వామి వివేకానంద గురించి కూడా చెబుతాను. నేను రాసుకున్నాను. నాకు మీ బుద్ధులన్నీ తెలుసు. చంద్రబాబు నాయుడు గారు పట్టుకున్న ఒక చిన్న మిస్టేక్ గురించి ప్రతిపక్ష నాయకులకి నేను ఒకటే మనవి చేస్తున్నాను. Don't forget the small kindness and don't remember a small false అనేది ఒక చైనా సామెత. దాని సారాంశం ఏమిటంటే చిన్న పొరపాటును మరచిపోండి, అంతకన్నా చిన్న సహాయాన్ని గుర్తు పెట్టుకోండి అని. ఎందుకంటే సహాయం చేస్తే మర్చి పోకుండా ఉండే అలవాటు మీకు లేనే లేదు. అంత పెద్ద రామారావు గారినే నిట్టనిలువుగా కొంప కూల్చారు మీరు. రైతుల కోసం ఈ ప్రభుత్వం చేసినంతగా ఏ ప్రభుత్వం పని చేసిందని నేను వారిని ప్రశ్నిస్తున్నాను. రైతులకు ఉచిత కరెంటు, వడ్డీ లేని రుణాలు, సాగునీటి పథకాలకు రూ.15,300 కోట్ల నిధులు, కౌలు రైతులకు హక్కు చట్టం ఇలా

చెప్పుకుంటూ పోతే ఇది రైతు శ్రేయోరాజ్యమని గర్వంగా చెప్పుకునే స్థితికి మేమందరం ఎదిగామని మీకు మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, గతంలో చంద్రబాబు నాయుడు గారు ఒక మాటన్నారు, మన ముఖ్యమంత్రి గారికి వ్యవసాయం అంటే తెలుసా, నాగలి అంటే తెలుసా అని అడిగారు. ముఖ్యమంత్రి అయినా, ఆర్థిక మంత్రి అయినా, నేనైనా వ్యవసాయ కుటుంబంలో నుంచి వచ్చిన వాళ్లమే. అసలు మొదట్లో మా కాంగ్రెస్ పార్టీ గుర్తు ఏమిటో తెలుసా? కాడెద్దుల గుర్తు, ఆవు– దూడ, ఇప్పుడు అభయ హస్తం అంతే గానీ మిగతా వాళ్ల మాదిరిగా కార్లో, సైకిళ్లో, ఏసీలో కాదండీ మా పార్టీ గుర్తు.

మ..3.40

వ్యవసాయమనేది మా రక్తంలో వుంది. సేద్యం, సేద్యం విలువ తెలిసిన వాళ్లం. చంద్రబాబు నాయుడు గారు కూడా వ్యవసాయ కుటుంబం నుండి వచ్చిన వాళ్లే. దాదాపు 3 ఎకరాలు సేద్యం చేస్తూ అదే కుటుంబం నుండి వచ్చిన వాళ్లే. అయితే వచ్చిన డిఫెక్ట్ అల్లా కంప్యూటర్లను నమ్ముకుని, రైతులను, వ్యవసాయ రంగాన్ని మొత్తం నాశనం చేసినటువంటి వ్యక్తి చంద్రబాబు నాయుడు గారు. ఈ మధ్య తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో...

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయిం)

అధ్యక్షా, ఈ మధ్య తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రైతు పోరుబాట అని ఒక జాతర నిర్వహించారు. ఈ రైతు పోరుబాటని ఒక  జాతరగా మొదలు పెట్టాడు. ఈ సందర్భంగా... హ్హా... హ్హా... హ్హా... ఈ సందర్భంగా నేను ఒక్కటే చెబుతున్నాను. రైతులకు, తెలుగు దేశం పార్టీకి మధ్య జాతి వైరం వుంది సార్. పిల్లి, ఎలుక ఎప్పుడూ ఒకటి కావనేది అందరికీ తెలిసిన విషయమే. అలాగే తెలుగుదేశం పార్టీని రైతులు నమ్మరు, నమ్మలేరు, నమ్మబోరు అని తెలియజేస్తునాను. మీరు తలపాగా కట్టండి. వెండి కవరింగ్ వేసిన నాగలి పట్టుకుని, దుక్కి దున్నినట్లు నటించండి. కానీ, రైతులు మాత్రం మిమ్మల్ని విశ్వసించరని సవినయంగా మనవి చేస్తున్నాను. గతంలో మీరు రైతులకు చేసిన ద్రోహమే మిమ్మల్ని వెంటాడుతుందని మాత్రం తెలియజేస్తున్నాను. ఎమర్సన్ అనే ఒక మహనీయుడు ఒక మాటన్నాడు. Most of the shadows of life are caused by his own standing in the sunshine.. మన జీవితంలో ఎక్కువ భాగం నీడ మనదే. అదే మిమ్మల్ని అనుసరిస్తుంది. మీ నీడే మీ మీద పడుతుంది, గతంలో మీరు చేసిన ద్రోహమే మిమ్మల్ని వెంటాడుతుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: కంక్లూడ్ చేయండి.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః ఇది అన్యాయం సార్. బెల్లు కొట్టమాకండి. వంద మంది కూడా లేరు వాళ్లకి మాత్రం రెండు గంటల సమయమిచ్చారు. మాకేం సార్ తగ్గిస్తారు? అంటే మీరు బెల్లు కొట్టగానే ఒక బ్రేక్ పడింది సార్. అట్లా బ్రేక్ పడనివ్వకండి సార్. ప్లీజ్ సార్. మాట్లాడటం అయిపోగానే నేను కూర్చుంటాను. మీరు రైతు పక్షపాతి అనంటే ఈ రోజు ఎవ్వరూ నమ్మే స్థితిలో లేరు. దుక్కి దున్నాలనే నటనను కూడా ఎవ్వరూ నమ్మడం లేదు. జాక్వలిన్ అనే ఒక మహనీయుడు ఒక మాటన్నాడు. You can't plough your field in your mind. మనస్సులో దుక్కి దున్నినట్లు మీరు అనుకుంటే మీరు రైతు కాలేరని మనవి చేస్తున్నాను. అందువల్లే రైతులకు మా ప్రభుత్వం చేసిన మంచిని మంచిగా చూపండి. మమ్మల్ని మెచ్చుకోకపోయినా కనీసం రైతులకు ఇంకా ఏవిధంగా మంచి చేయాలో చెప్పండి. చెయ్యకపోతే నిలదీయండి. అంతేగాని, గుడ్డి ఎద్దు వచ్చి చేలో పడ్డట్టు ఏదో తిట్టాలి కాబట్టి తిట్టారు. దానివల్ల మీ నోటి తీట తీరుతుందేమో గాని, రైతులకు మాత్రం మేలు జరగదు.

(ఈ దశలో 'సార్.. అన్ పార్లమెంటరీ మాట్లాడుతున్నారు' అని తెలుగుదేశం బెంచెస్ వైపు నుంగి వినవచ్చింది)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః మీరు మాట్లాడండి. You can carry on.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః అధ్యక్షా, నేను ఎటువంటి పరిస్థితుల్లో అన్‌పార్లమెంటరీ మాట్లాడనండి. మిమ్మల్ని మీరు రైతు బాంధవులుగా భావించుకోవద్దు. రైతు శ్రేయోభిలాషులుగా ఊహించుకోవద్దని మాత్రం మనవి చేస్తున్నాను. You can't dream yourself in a character. You must have humour in you. ఇది కూడా ఎమర్సన్ గారే చెప్పారండీ. నా మాటలు కావివి. మీకు మీరుగా క్యారెక్టర్ ఊహించుకుని, ఈ క్యారెక్టర్‌లో ఇమిడిపోయే పని చేయొద్దని మాత్రం మనవి చేసుకుంటున్నాను.

(' మహాత్మా గాంధీ గారి గురించి కూడా చెప్పండి' – అని తెలుగుదేశం బెంచెస్ వైపు నుంగి వినవచ్చింది)

గుణాత్మకంగా మనం ఒక రూపాన్ని సంతరించుకుని పోవడానికి చాలా శ్రమపడాలి. గోచీ పెట్టుకున్నంత మాత్రాన, కర్ర పట్టుకున్నంత మాత్రాన మహాత్మా గాంధీ కాలేరు. టోపీ పెట్టుకున్నంత మాత్రాన జవహర్ లాల్ నెహ్రూ కూడా కాలేరని మనవి చేస్తున్నాను. ఇందాక అడిగారండీ. స్వామీ వివేకానంద గురించి అడిగారు. అందుకే తెలియజేస్తున్నాను. మీ నాటక శైలి కూడా చెబుతున్నాను. స్వామి వివేకానంద గారు ఒక మాట చెప్పారు. నాటకంలో ఒక పిరికి వాడు భీముని పాత్ర అద్భుతంగా

పోషించాడు. అంత మాత్రాన ఆ పిరికి వాడు నిజ జీవితంలో భీముడు కాలేడు ఇది మాత్రం గుర్తుంచుకోండని మనవి చేస్తున్నాను.

ఇందాక నాటకం గురించి అడిగారు కదా. మిమ్మల్ని మీరు రైతులుగా భావించుకోవద్దు, రైతుల దగ్గర మంచి పేరు, రైతు బాంధవుడన్న కీర్తి కావాలనుకుంటే నిజాలు మాట్లాడండి, ఏం చేయాలో చెప్పండి. రైతుల కోసం అందరం కలిసి శ్రమిద్దాం, అందరం కలిసి పనిచేద్దాం. మరో బృహత్తరమైన కార్యక్రమం మా ప్రభుత్వం చేపట్టింది. నిరుద్యోగమనేది ప్రపంచవ్యాప్తంగా పాకిన జబ్బు. అభివృద్ధి చెందిన దేశాలైనా గాని, అభివృద్ధి చెందుతున్న దేశాలైనా కూడా ఈ నిరుద్యోగ భూతం కోరల్లో చిక్కుకుపోయున్నాయి. అందుకోసమే కిరణ్ కుమార్ రెడ్డి గారి ప్రభుత్వం, యువతరానికి ప్రతినిధులైన కిరణ్ కుమార్ రెడ్డి గార్ల నేతృత్వంలో, పార్టీ పెద్దలైన మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ గార్ల నిర్దేశకాలకు, మార్గదర్శకాలకు, సూచనలకు అనుగుణంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం యువత భవితకు ఆశా కిరణాల్లాంటి 'రాజీవ్ యువకిరణాలు' పథకాన్ని రూపొందించాం సార్. ఏడాదిలో 3 లక్షల ఉద్యోగాల కల్పనకు శ్రీకారం చుట్టాం. ఆ విధంగా శ్రీకారం చుట్టిన తరువాత లక్షా పదహారు వేల ఉద్యోగాలిచ్చిన ప్రభుత్వం మాది. లక్షా పదహారు వేల కుటుంబాల్లో దీపం పెట్టిన ప్రభుత్వం మా ప్రభుత్వం అని సవినయంగా మనవి చేసుకుంటున్నాను. మీరు పెట్టిన పథకాలు... అధ్యక్షా, అధ్యక్షా.... మేము అవకాశాలు వస్తాయని ఎదురు చూడలేదు. అవకాశాలు వస్తేనే ఉద్యోగాలివ్వాలనే ఒరవడిని మా ప్రభుత్వం మార్చేసింది. ఉద్యోగాల కోసం అవకాశాలను సూచిస్తున్న సమర్థవంతమైన ప్రభుత్వం మాది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ప్లీజ్ కంక్లూడ్ వివేకానంద రెడ్డి గారూ.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: ఒకాసి అనే తత్వవేత్త అన్న మాటలు ఈ ప్రభుత్వానికి వెలుగు దీపాలని మనవి చేస్తున్నాను. No great man ever thought of for opportunity.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ప్లీజ్ కంక్లూడ్ వివేకానంద రెడ్డి గారూ...

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: సగం వాళ్ళు (ప్రధాన ప్రతిపక్ష సభ్యులు) నన్ను మాట్లాడనివ్వడం లేదు సార్. ఒకపక్క భయపెడుతున్నారు సార్. గొప్పవాళ్లు ఎవ్వరూ అవకాశాలు లేవని కూర్చోలేదు సార్. అవకాశాలు కల్పించాలి, దానికి చిత్తశుద్ధి, సత్సంకల్పం అనేవే మా ప్రభుత్వానికి వున్నటువంటి మంచి లక్షణాలని మనవి చేసుకుంటున్నాను. ఇంకా మీ సంగతి చెప్పాలంటే చాలా వుంది. ప్రతి ప్రభుత్వ శాఖలో వున్న ఖాళీలను, ఉద్యోగాలను వెలికితీసి గ్రూప్-4 నుండి గ్రూప్-1 వరకు, అలాగే అటెండర్ స్థాయి వరకు ఎన్నో ఉద్యోగాలకు ప్రకటనలిచ్చాం. ఇది అందరికీ తెలిసిన విషయం. ఇది తప్పని, రాష్ట్ర ప్రభుత్వాలు

ఉద్యోగాలు కల్పించడమే నేరమన్నట్లు మాట్లాడతారా అని అడుగుతున్నాను. చంద్రబాబు నాయుడి గారి హయాంలో ప్రభుత్వ ఉద్యోగాలే దండగ అని రిక్రూట్‌మెంట్ కోసం ఔట్‌సోర్సింగ్ అనే విధానాన్ని ప్రారంభించి ప్రోత్సహించిన వ్యక్తులు. ప్రభుత్వ పనులను కూడా ప్రైవేటైజేషన్ చేశారు. 9 సంవత్సరాలు ఉద్యోగాలను పేరబెట్టి, ఇప్పుడేమో మా ప్రభుత్వం లక్షల కొలది ఉద్యోగావకాశాలు కల్పిస్తుంటే దానిపైన కూడా విమర్శలు చేస్తున్నారు.

మ.3.50

యువకులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్న మా ప్రభుత్వం పైన, బడ్జెట్ పైన, విమర్శలు చేసే నైతిక హక్కు వీరికి ఉందా? వీళ్ల మాటలు ఎవరూ నమ్మరు, మీ గతం మిమ్మల్ని భూతంలా, నీడలా, వెంటాడి తీరుతుందని మీకు మనవి చేస్తున్నాను.  రోకో జాక్లిన్ అన్న మాటలు చంద్రబాబు నాయుడు గారికి అతికినట్లు సరిపోతాయి.

A man gets his shadow less some times ----Locko Jacklin.

మీరు చేసిన పాపాలు, నీడలు.. నీడలా మీ వెంటే ఉన్నాయి, లేదంటే మీ కన్నా ముందే వస్తాయి. అందుకే  జనం మీ మాటలను విశ్వసించడం లేదు,  వినిపించుకోవడం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః వివేకానందరెడ్డి గారూ..  ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి ః మీరు చేసిన పాపాలు మిమ్మల్ని నీడలా వెంటాడుతున్నాయి,  కిలో రూపాయి బియ్యం పథకాన్ని ప్రవేశ పెడితే, హేళనగా మాట్లాడారు, దీనిని బట్టే.. పేదలంటే ప్రతిపక్షాలకు ఎంత చులకనో అర్థమవుతుంది. పేదవాడి కోసం ఒక పథకాన్ని పెడితే, ఆ పథకం సమర్థవంతంగా అమలు జరగడానికి సూచనలివ్వాలిగానీ, తప్పులు జరగనివి, తప్పులు జరిగేవి నిర్దుష్టంగా, నిర్మాణాత్మకంగా విమర్శలు చేయాలి, అంతేగాని అమ్మ పెట్టదు అడుక్కు తిన్నియదు అన్నట్లుగా ప్రవర్తించడం మంచిది కాదని మనవి చేస్తున్నాను.   ఆకలితో అలమటించే వాడికి పట్టెడన్నం పెడితే ప్రసాదంలా ఉంటుందని మనవి చేస్తున్నాను.

ఆ ప్రసాదంలో విషం చిమ్మే మాటలు రాజకీయ ఉన్మాదం అవుతుంది తప్ప మరొకటి కాదు.  మా ప్రభుత్వం కిలో రూపాయి బియ్యం పథకానికి ం ఈ ఏడాది కేటాయించిన నిధుల్లో రూ.3000/- కోట్ల పై చిలుకు కేటాయించినటువంటి నిధులు గతంలో కేటాయించి నిధుల కన్నా దాదాపు రూ.508 కోట్లు అధికమని మీకు మనవి చేస్తున్నాను.  రాజకీయాల్లో ప్రతిపక్షమంటే అధికాం పక్షాన్ని తిట్టడమే తమ పని

అనుకుంటే చాలా తప్పు.  అధికార పక్షానికి ఒకే పని పెట్టే పని, విపక్షాలకు రెండు పనులు, ఒక పనేమంటే పెట్టే సందర్భంలో పాలుపంచుకునే పని, దానిలో ఏవైనా తప్పులుంటే నిలదీయాల్సిన పని కూడా వారిదేనని మనవి చేస్తున్నాను.  ఏదైతే తప్పులుంటే నిలదీయాల్సిన పనిని, వీళ్లు విజయవంతంగా విస్మరించారు. ఈ రెండు పనులను వీళ్లు విస్మరించారు గనుక ప్రజలు వీరిని తిరస్కరించారు. అమెరికా అధ్యక్షుడు, రోనాల్డ్ రీగన్ ఒక మాట అన్నాడు.

Politics is not a bad profession. In fact, if you are succeeded,  get many rewards. If you decrease yourself, you can write a book………Ronald Reagon.

పాపం రీగన్‌కి చంద్రబాబు నాయుడు లాంటివాడు భారతదేశంలో ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాడని తెలియదు. మనస్సులో మాట అనే పేరుతో అధికారంలో ఉండగానే ఒక పుస్తకం రాసుకున్నాడు, తన రాజకీయ భవిష్యత్తుతోబాటే ఆ పుస్తకాన్ని కూడా ఆయనే మూసేశాడని మీకు తెలియజేస్తున్నాను.

రాబర్ట్ లూయిస్ అనే మహనీయుడు కూడా ఒక మాట చెప్పాడు.

Politics, is perhaps the only profession for which no profession is to be thought of necessary. .....Robert Luis.

(అంతరాయం)

ఎవరన్నా ఏదైనా చెప్పినప్పుడు గొప్పవారి మాటలే చెబుతారు, నీచనికృష్టుల మాటలు చెప్పలేరు. చంద్రబాబు నాయుడు గారి లాంటి వారి గురించి ఆయన ఈ మాటలు అని ఉంటారు.  ఆలోచన అనేది లేకుండా ఏదంటే అది మాట్లాడి చులకన కావొద్దని కోరుతున్నాను.  మా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి, ప్రజల పట్ల, ప్రజా సమస్యల పట్ల, చిత్తశుద్ధితో ఉండేటువంటి ప్రభుత్వం, అధికారంలోకి రాకుండా ఉన్నప్పుడు ఒక మాటా.. అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాట చెప్పే గారడి విద్యలు మాకు తెలియవని మీకు మనవి చేస్తున్నాను.

Finalizing second in the Olympics, you get the silver,
Finalizing second in the politics,  gets you obliged.

ఈ విధంగా ఒలంపిక్స్‌లో రెండో స్థానంలో నిలిస్తే వెండి మెడల్ వస్తుంది.  రాజకీయాల్లో రెండవసారి గెలిస్తే మతిమరుపు వస్తుంది ప్రజల్ని మరచిపోతారు అనేది ఈ సామెతకు అర్థం. కానీ మా ప్రభుత్వం ఈ సామెతకు వ్యతిరేకంగా మేము ఇంకా మంచి పనులు చేస్తున్నాం, ప్రజల్ని మర్చిపోకుండా చేస్తున్నాం, ఎనిమిదేళ్ల క్రితం మా ప్రభుత్వం శ్రీమతి సోనియా గాంధీ గారి సారథ్యంలో ప్రారంభించిన

రెండు రూపాయల కిలో బియ్యం పథకాన్ని మార్చి కిలో రూపాయికే తగ్గించి ఇస్తున్నాం, చంద్రబాబు నాయుడు గారి మాదిరి కిలో అయిదు రూపాయలు చెయ్యలేదని మనవి చేస్తున్నాను.

రైతులకు ఉచిత విద్యుత్, విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ పథకాలను కొనసాగిస్తున్నాం, రాజీవ్ ఆరోగ్య శ్రీ, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను కొనసాగిస్తున్నాం. ఉన్న పథకాలను కొనసాగించడమే కాకుండా సరిక్రొత్త పథకాలతో, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టబోతున్నాం. మా ప్రభుత్వంలో ఆత్మవిశ్వాసం ఉంది. Self trust is the first secret of success...ఇదే మా ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారికి ఉన్న ఆత్మబలం, సంకల్పం అనితరసాధ్యమని మీకందరికీ మనవి చేస్తున్నాను. ఆయన ఆశావాది.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు ' మీరు నిరాశావాది ' అని అన్నారు)

ఎప్పుడైనా ఒక్కసారైనా ఆ నోళ్లను మంచి మాటలు పలకమనండి సార్. ఎప్పుడూ ఏదో ఒక రకమైన అపశకునపు మాటలు, కక్షతో కూడుకున్న మాటలు తప్ప, ఆశాజనకమైన భవిష్యత్తు కొరకు శ్రమించేటువంటి వ్యక్తి, I hope he is walking dream of him.. ఉన్మాదంగా మాట్లాడే వారిలో మంచి చెడులు విచారించకుండా నిందలు వేసే వారిలో, దురుద్దేశపు ఆరోపణలు చేసే వారిని పట్టించుకోకుండా, అభివృద్ధిని ప్రేమించే వారు సంక్షేమాన్ని కాంక్షించే వాళ్లు, ముందుకు పోలేరని మీకందరికీ మనవి చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః వివేకానంద రెడ్డి గారూ.. ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి ః అయిదు నిమిషాలు సార్. అడ్డదిడ్డంగా మాట్లాడేవారితో వాదించకపోవడమే ఉత్తమం. అందుకే నేను వారితో వాదించడం లేదు. అదే విధంగా ఒక మహా రచయిత స్మిత్ అన్నట్లు Arguing with a fool no use that is there to you.. ఈ సామెతను గుర్తు చేసుకోవాలని మా పార్టీ నేతలకు అటు ప్రజలకు సభాముఖంగా మనవి చేస్తున్నాను. ప్రభుత్వం ఏ అభివృద్ధి పథకాన్ని ప్రారంభించిన, చావు మేళం మోగించేటువంటి ప్రతిపక్షాలకు ఇది అలవాటైపోయిది, ఈ సందర్భంగా ప్రతిపక్షాలకు నేను ఒకటి గుర్తు చేస్తున్నాను. మన తెలుగులో మద్దతుతో గద్దత్ అనే ఒక సామెత ఉంది, అదే సామెతను జేమ్స్ కొలైన్ అనే తత్వవేత్త మరో రూపంలో చెప్పారు.

You are to-day where your thoughts have brought to you is what you have talked ..James Collins.

మీ ఆలోచనలు మిమ్మల్ని ఈ స్థితికి దిగజార్చాయని మీకు సవినయంగా మనవిచేస్తున్నాను. ఇకనైనా మంచిగా ఆలోచించి, మంచిని మంచిగా ఒప్పుకోండి. అదే విధంగా ప్రభుత్వానికి అన్ని వైపుల నుండి ఆర్థిక రాజకీయ సవాళ్లు పొంచి ఉన్నా.. మన ముఖ్యమంత్రి వర్యులు మనందరి సహకారంతో చాకచక్యంగా ఎదురైన అడ్డంకులన్నీ తొలగించుకుంటూ 10 ఏళ్లకు సరిపడే ప్రజాహిత పనులను రానున్న రెండేళ్లలో నెరవేర్చడం ద్వారా మంచి ఫలితాలను సాధిస్తారని మా ప్రభుత్వం విశ్వసిస్తున్నది.

సా. 4.00

ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి గారు అన్న మాటలు ఒకసారి మీకు మనవి చేసుకుంటున్నాను. A real power of money is the power of giving it to him. దీని ద్వారా the power of people's eye lights up and brings smile to the people's faces. అది మీకెప్పుడూ లేదు. నవ్వనేదే లేదు. ఏదో తాతల ఆస్తులు పోగొట్టుకున్నట్లుగా కూర్చోవడమే. Irrespective of whether the person is educated or not, poor or rich. ఈ స్ఫూర్తితోనే ఆర్థిక శాఖామాత్యులు ఆనం రాంనారాయణ రెడ్డి గారు సాధ్యమైనంత వరకు వనరులను సమకూర్చుకొని అన్ని రంగాలకు ఇతోధికంగా కేటాయింపులు జరిపారు. 2012-13 బడ్జెట్కు సంబంధించి ప్రజల మన్నలను పొందాలని ఆశిస్తున్నాను. అదే విధంగా ప్రవేశపెట్టే రాష్ట్ర బడ్జెట్ను smarter systems for a smarter budget అనే సిద్ధాంతంతో Programme and Progress Performance based budget గా 2012-13 బడ్జెట్ను రూపొందించడం జరిగింది. ఈ సందర్భంలో పండిట్ జవహర్లాల్ నెహ్రూ "The service of India means the service of the millions that suffer with ambition. The greatest aim of our generation has been to wipe every tear from every eye, that may be beyond us. But, so long as there are tears and sufferings our work will not be over" అని చెప్పిన మాటలు నిజం చేయాలని కోరుకుంటూ అందరి సహాయ సహకారాలు అందించాలని ఈ బడ్జెట్ను మనస్ఫూర్తిగా అందరూ ఆశీర్వదించాలని కోరుకుంటూ సెలవు తీ సుకుంటున్నాను.

MR.DY.SPEAKER: Yes, Julakanti Rangareddy Garu from CPM.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

MR.DY.SPEAKER:Yes, Ravula Chandrasekhar Reddy Garu.

శ్రీ రావుల చంద్రశేఖర్ రెడ్డిః అధ్యక్షా, నేను కాంట్రవర్సీ చేయడం లేదు. నేను ఈ స్పీచ్ సందర్భంగా నేను ఆర్థిక శాఖా మంత్రి గారిని అడిగేదేమిటంటే లక్షా పదహారు వేలఉద్యోగాల భర్తీ అంటున్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా ఖాళీగా పెట్టింది కూడా ఇదే ప్రభుత్వం కదా? వాటిని భర్తీ

చేయడం కూడా గొప్ప పనా అని అడుగుతున్నాను. వివేకానంద రెడ్డి గారి స్పీచ్ సందర్భంలో ఆయన మాట్లాడింది చూస్తే, జంధ్యాల గారు ఒకసారి ఒక ఇంటికి భోజనానికి వెళ్లి బయటికొచ్చేటప్పుడు ఆ ఇంటావిడ అన్నయ్య భోజనం ఎట్లా ఉంది, కొబ్బరి చట్నీ ఎట్లా ఉందని అడిగితే బాగుంది గానీ కొంచెం కొబ్బరి కూడా వేసేదుండె అన్నారట. అట్లా బడ్జెట్ గురించి కూడా వివేకానందరెడ్డి గారు రెండు మాటలు చెప్పేదుండె. దీనికి తోడు అన్నీ ఇంగ్లీష్ సామెతలు చెప్పారు. " వట్టి మాటలు కట్టిపెట్టి గట్టి మేలు తలపెట్టవోయ్ అని గురజాడ చెప్పారు ".

శ్రీ జె. రంగారెడ్డిః అధ్యక్షా, గౌరవ ఆర్థిక మంత్రి గారు ప్రవేశపెట్టిన రూ. 1,45,856/- కోట్ల భారీ బడ్జెట్, భారీ పన్నులు, భారీ అప్పులు, భారీ కోతలు, భారీ మంత్రి గారు. భారీ మంత్రిగారు ఇంత భారీ ఎత్తున బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. మా ఊర్లో ఒక కుండలు చేసే కుమ్మరి ఉన్నాడు. ఆయనకు ఒక కొడుకు ఉన్నాడు. ఆయన ఊర్లో ఒక్కడే కుమ్మరి కావడం వల్ల మూడు, నాలుగు శేర్ల ధాన్యం తీసుకొని ఒక కుండ ఇస్తే ఊరి జనమంతా ఒక్కడే కుమ్మరి ఉండటం వల్ల అడ్డగోలుగా తీసుకుంటున్నాడని తిట్టుకునే విషయం అతనికి అర్థమైంది. అతను చనిపోయేటప్పుడు తన కొడుక్కి ఏం చెప్పాడంటే ఒరేయ్ కొడుకా ఊర్లో ప్రజలకు నా మీద చాలా చెడ్డ అభిప్రాయమున్నది. కాబట్టి నామీదున్న చెడ్డాభిప్రాయం పోగొట్టాలంటే నువ్వొక పని చేయాలని చెప్పాడు. అది ఏంటి నాయనా అని అంటే నేను శేర్ల ధాన్యంతో కుండలు అమ్మాను, నువ్వు కుండలతో ధాన్యం తీసుకొని అమ్మితే అప్పుడు జనం వీడికంటే వీడి అయ్యే మంచివాడని అనుకుంటారని చెబితే తండ్రి చనిపోయిన తర్వాత కొడుకు కుండ, కుండ ధాన్యం తీసుకొని కుండలు అమ్మేవాడట. అప్పుడు అరే వీని అయ్యనే మంచివాడుండె. శేర్లతోనే కుండలమ్మాడు. వీడేమో కుండలు కుండలే కాజేస్తున్నాడని అనుకునే వాడట. అందువల్ల పోయిన వారిని మరిపించే పద్ధతులలో పోయిన వారు పెట్టిన బడ్జెటే బాగుందేమో తర్వాత కాస్త తక్కువుందేమో, కొంచెం దగ్గరగా ఉందేమో అనిపించే పద్ధతులలో ఈ భారీ బడ్జెట్, భారీ కోతలు, భారీ అప్పులు, భారీ పన్నులతో పెట్టిన బడ్జెట్‌ను మనం చూస్తున్నాం.

వాస్తవంగా ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టేటప్పుడు ఖచ్చితంగా ఒక శాస్త్రీయత అనేది ఉండాలి, వాస్తవ పరిస్థితులకు దగ్గరగా ఉండాలి. 2008-09 సంవత్సరంలో రూ.1,00,570 కోట్ల బడ్జెట్‌ను పెట్టారు, దాంట్లో ఖర్చు పెట్టింది రూ.80,382/- కోట్లు మాత్రమే. 2009-10 సంవత్సరంలో రూ.1,05,216 కోట్ల బడ్జెట్‌ను పెట్టారు, ఖర్చు పెట్టింది రూ.85,425 కోట్లు. 2010-11 సంవత్సరంలో రూ.1,13,675 కోట్లు పెట్టారు, ఖర్చు పెట్టింది రూ.1,00,589 కోట్లు. 2011-12 సంవత్సరంలో రూ.1,28,770 కోట్ల బడ్జెట్‌ను పెడితే, ఖర్చు పెట్టింది రూ.1,29,970 కోట్లు. అంటే ఖర్చులు పది నుంచి ఇరవై శాతం కోతలు విధించడం జరుగుతున్నది. నాలుగు శాతమో, అయిదు శాతమో అంటే అర్థం చేసుకోవచ్చు. పది, పదిహేను, పద్దెనిమిది, ఇరవై, ఇరవై రెండు శాతం కోత విధించడం వల్ల వాస్తవ పరిస్థితికి దగ్గరగా లేదు.

గొప్ప కొరకు భారీగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం తర్వాత కోత విధించడం వల్ల కొన్ని వర్గాలకు, కొన్ని పనులకు అన్యాయం జరుగుతున్నది.

సా.4.10

కోత విధించడం వల్ల ఇది వాస్తవ పరిస్థితికి దగ్గరగా లేదు. గొప్ప కొరకు భారీగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం, తరువాత కోత విధించడం వల్ల కొన్ని వర్గాలకు, కొన్ని పనులకు అన్యాయం జరగడమనేది జరుగుతుంది. ఈ వాస్తవాన్ని ఎందుకు గుర్తించడంలేదని చెప్పి, ఈ సందర్భంగా గౌరవ మంత్రి గారిని నేను మీ ద్వారా అడుగుతున్నాను. ఇవాళ మన రాష్ట్రం యొక్క అప్పు ఎంతంటే, రూ.1,60,000 కోట్లు. మన అప్పు రూ. 1,60,000 కోట్లకు పెరిగింది. వడ్డీ క్రింద సంవత్సరానికి రూ. 12,000 కోట్లు కట్టవలసి వస్తోంది. అంటే, ఈ అప్పులు పెరుగుతున్నాయి, పన్నులు పెరుగుతున్నాయి. ఈ విధంగా అన్నీ పెరుగుతున్నాయి. అంటే మనకు రెవెన్యూ వచ్చేటటువంటి పద్ధతుల్లో, ఎప్పుడైనా మనం ఖర్చు చేసేటప్పుడు ప్రాధాన్యతా రంగంలో ఖర్చు చేయాలి. తరువాత మనం అనుత్పాదక రంగాలకు ఖర్చు చేస్తున్నాం. ఉత్పాదక రంగాలకు ఖర్చు చేసినట్లైతే, మళ్లీ మనం తెచ్చిన అప్పు తీర్చుకోవడానికి ఉపయోగపడుతుంది, రెండవది ఏమిటంటే, ప్రభుత్వానికి ఒక భారం అనేది కూడా తగ్గడానికి అవకాశం ఉంది. కానీ, అనుత్పాదక రంగాలకు, అధికారంలోకి రావడానికి, ఓట్లు రావడానికి, అనేక రకాల కార్యక్రమాలకు, అనేక రకాల పద్ధతుల్లో, అనేక రకాల పథకాలకు వెచ్చించి, అనేక పద్ధతుల్లో రకరకాలుగా నిధులను వెచ్చించే ఏర్పాటు చేసుకొని............

(ట్రెజరీ బెంచెస్ వైపు సభ్యుల నుంచి పేదల కొరకు పథకాలు వద్దా అనేటటువంటి మాటలు వినిపించాయి)

వద్దని కాదు, వినండి, వినండి. అందుకోసమే ప్రతి సంవత్సరం కూడా అప్పులు పెరుగుతూ పోతున్నాయి. అప్పులు తగ్గుతున్నటువంటి పరిస్థితి లేదు. ఈ పెరగడమనేది ఎక్కడి దాకా పోతుంది, తరువాత మనమేమైపోతామనే విషయాన్ని కూడా మనం ఒకసారి ఆలోచించాల్సినటువంటి అవసరం ఉంది. అందుకనే, ఉత్పాదక రంగాల మీద మనం ఖర్చు చేసినట్లైతే, మనం తెచ్చినటువంటి అప్పు గానీ, మనం ప్రజలపై వేసినటువంటి పన్నుల ద్వారా ప్రభుత్వానికి వచ్చే రెవెన్యూ గానీ, ఉత్పాదక రంగాల మీద ఖర్చు చేసినట్లైతే, సమాజానికి, రాష్ట్రానికి, ప్రభుత్వానికి ఇబ్బంది లేనటువంటి పరిస్థితి ఉంటుంది. ఆ విషయం గురించి ఎందుకు మీరు ఆలోచించడం లేదని నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. అందుకనే, దిశా నిర్దేశం లేనటువంటి బడ్జెట్‌గా ఈ బడ్జెట్ ఉన్నదే తప్ప మరొకటి కాదని నేను చెప్పదలచుకున్నాను.

ఇప్పుడు ఉపాధి కల్పన, రాజీవ్ యువ కిరణాలు అనే పేరుతో రాబోయే మూడు సంవత్సరాలలో 15 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. లక్ష మందికి ఇప్పటికే ఉద్యోగాలు కల్పించామని కూడా చెబుతున్నారు. ఇందులో కూడా నాకు ఒక కథ గుర్తుకు వస్తోంది. అదేమిటంటే, ఒక ఊరిలో ఒక పెద్ద పటేల్, మంచి మీసాలు, గీసాలు ఉన్నటువంటి పటేల్, అరె నాయన, నన్ను సర్పంచ్‌గా గెలిపించండి, ఈ ఊరిని బాగు చేస్తా, మీ అందరికీ కూడా పనులు కల్పిస్తానంటే, ఊరి జనం అంతా కలిసి ఆ పటేల్‌కు ఓట్లు వేసి గెలిపించారట. గెలిపించిన తరువాత గెలిచిన ఆరు నెలలకే అన్నీ బాగుచేస్తానని చెప్పిన సర్పంచ్ దగ్గరకు ఓట్లు వేసి గెలిపించిన గ్రామ ప్రజలంతా వెళ్లి అడిగారట. ఏమి దొర, ఏమైంది, మరి మీరు గెలిచిన తరువాత అందరికీ ఉద్యోగాలు కల్పిస్తామన్నారు, రోడ్లు వేస్తామని అన్నారు, లేకపోతే ఇండ్లు కట్టిస్తామన్నారు, ఇది, అది అన్నారని అందరూ అడిగితే, అరే బిడ్డా, అది కాదు, ఇప్పుడు వాళ్లు పెళ్లి చేసుకున్నారు కదా, వాళ్లు నేనుండబట్టే కదా పెళ్లి చేసుకున్నది, వాడు అమెరికా పోయింది, వాడు ఆ స్కూల్లో చదువుకునేది, నేనుండబట్టే కదా! నేనుండబట్టే కదా, వాడు బావి దోక్కునేది, అని చెప్పేవాడట. ఆ విధంగా ప్రజలు చేసుకున్న పనులన్నీ, ప్రభుత్వానికి సంబంధం లేకుండా, బయటి వాళ్లు చేసుకున్న పనులన్నీ కూడా మన ఖాతాలో వేసుకుని 15 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామని చెప్పడమనేటటువంటిది, మరి ఎంతవరకు కరెక్టు అని చెప్పి ఆలోచించుకోవాలి. 14 దేశాల నుండి 42 వ్యాపార ప్రతినిధులు రూ.6.48 లక్షల కోట్ల పెట్టుబడులు పెడ్తామని చెప్పారని, ఈ రకమైన ఊహల్లో, ఆ విధంగా చెప్పుకోవడమనేది జరుగుతోంది. కానీ, ఇది ప్రాక్టికల్‌గా జరుగుతుందా? ఇది ప్రాక్టికల్‌గా సాధ్యమవుతుందా? సాధ్యం కావడానికి మీరు చేస్తున్నటువంటి ప్రయత్నం ఏమిటి? అందుకే కేవలం ఏదో ప్రచారం కొరకు గొప్పల కొరకు 10 లక్షలు, 15 లక్షల ఉద్యోగాలు మేం ఇప్పిస్తున్నామని చెబుతూ, ఎవరెవరో, ఎక్కడెక్కడో పెట్టుకున్నవన్నీ మన ఖాతాలో వేసుకుని, మా ద్వారానే ఈ ఉద్యోగాలొస్తున్నాయని, మా ద్వారానే వీళ్లు బ్రతగల్గుతున్నారని, మా ద్వారానే ఈ హోటల్స్ నడుస్తున్నాయని, మా ద్వారానే ఈ బస్సులన్నీ నడుస్తున్నాయని, చెప్పుకోవడమనేది సరైనటువంటిది కాదు. కాకుంటే, మీరు ప్రభుత్వ పరంగా నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించడానికి కావల్సినటువంటి ఒక ప్రణాళిక ప్రభుత్వ పరంగా మీరు ఏమి చేయదలచుకున్నారు, వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమలను నెలకోల్పడం గానీ, తర్వాత నిరుద్యోగులకు కావల్సిన ప్రోత్సాహం ఇచ్చి, వాళ్లకు చిన్న, చిన్న ఇండస్ట్రీస్‌ను ఏర్పాటు చేయడం గానీ, ప్రభుత్వంలో ఉండే ఖాళీ పోస్టులను భర్తీ చేయడం గానీ, అటువంటివి ప్రభుత్వం చేయడం ద్వారా నిరుద్యోగులకు ఆ రకమైనటువంటి అవకాశాలు కల్పించడమనేది జరుగుతుంది తప్ప, ఇప్పుడు బయటి వాళ్లు, వంంది చేసేవన్నీ కూడా మన ఖాతాలో వేసుకుని 15 లక్షల ఉద్యోగాలు మా ద్వారా వస్తున్నాయని చెప్ప, చెప్పడమనేది ఏ మాత్రం సరైనది కాదని చెప్పదలచుకున్నాను.

ఇవాళ, జలయజ్ఞం, సార్, జలయజ్ఞం క్రింద ప్రాజెక్టులకు రూ. 15,010 కోట్లు కేటాయించారు. గత సంవత్సరం రూ. 8,459 కోట్లు కేటాయించడం జరిగింది. కానీ, దాంట్లో ఖర్చు పెట్టారా? మొత్తం కేటాయించిన డబ్బునంతా కూడా ఖర్చు పెట్టిన పరిస్థితి అనేది లేదు. అందుకనే, ఈ జలయజ్ఞం పేరుతో ఏయే ప్రాజెక్టులనైతే ప్రభుత్వం take up చేశారో, ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టులన్నీ take up చేయండి. 50, 60, 70, 80 శాతం వరకు పూర్తయినటువంటి ప్రాజెక్టులకు మిగతా అవసరం ఉన్నంత మేరకు బడ్జెట్‌ను కేటాయించి, వాటి నిర్మాణం పూర్తి చేసినట్లైతే, లక్షలాది ఎకరాలకు నీరు అందడానికి అవకాశం ఉంటుంది. అందుకనే ప్రాధాన్యతా క్రమంలో కాకుండా.........

MR. DEPUTY SPEAKER: Ranga Reddy garu, please conclude.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: మీరు ప్రాధాన్యత ఉన్నదానికి, లేని దానికి ఒకే రకంగా ఖర్చు పెట్టడం వల్ల ఆ ఉద్దేశమనేది నెరవేరదు. అందుకే, మేజర్, మీడియం, మైనర్ అనేటటువంటివన్నింటినీ కూడా అనుసంధానం చేసి, మైనర్ ఇరిగేషన్‌కు కూడా తగినంత ప్రాధాన్యం ఇచ్చి చెరువులు, కుంటలు అనేటటువంటి వాటిని కూడా మరమ్మతులు చేసి, వర్షాలు వచ్చినప్పుడు ఆ ట్యాంకులు అన్నీ కూడా నీటితో నిండడానికి కావల్సినటువంటి పద్ధతుల్లో ఒక ప్రణాళికాబద్ధంగా ప్రాధాన్యతా క్రమంలో ఈ జలయజ్ఞం ప్రాజెక్టులను take up చేసినట్లైతే, దాని వల్ల సమాజానికి, రైతులకు, బీడుపడినటువంటి భూములకు నీరు అందడానికి అవకాశం ఉంటుంది. లేకుంటే, ఈ జల యజ్ఞం పేరుతో ఖర్చు పెట్టే డబ్బంతా వృధాగా ఖర్చు పెడుతున్నాం. ఇప్పటికే, చాలా డబ్బు అవినీతి, అక్రమాలకు చోటుచేసుకోవడమనేది జరిగింది. అప్పులు తీసుకువస్తున్నాం, ప్రజలపై పన్నుల మీద పన్నులు వేస్తున్నాం, ప్రజల డబ్బు ఇది ప్రతి రూపాయి కూడా ఖర్చు పెట్టేటప్పుడు చాలా జాగ్రత్తగా ఆలోచించవల్సినటువంటి అవసరముంది. అందుకనే మీరు ఖర్చు పెట్టేటటువంటి ప్రతి పైసా కూడా అది ఉపయోగపడే పద్ధతుల్లో తగినటువంటి ప్రాధాన్యతా ఇవ్వాలని నేను ఈ సందర్భంగా చెబుతున్నాను.

MR.DEPUTY SPEAKER: Ranga Reddy garu, please conclude. రంగారెడ్డి గారు మీకు అలాట్ చేసింది ఐదు నిమిషాల సమయం. కానీ పది నిమిషాలు అయింది. దయచేసి మాట్లాడండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: ఏం సార్, రెండు నిమిషాలు కూడా కాలేదు. అప్పుడే కంక్లూడ్ అంటే ఎట్లా సార్. సరే కంక్లూడ్ చేస్తాను.

సార్, ముఖ్యమైన సబ్జక్ట్ మీద మేం మాట్లాడు తున్నాం. వ్యక్తిగతమైనటువంటి దూషణలు, ఆరోపణలు ఏమి లేవు. దయచేసి రెండు నిమిషాల సమయం ఇవ్వండి.

అధ్యక్షా, విద్యకు సంబంధించి రూ.18,863 కోట్లు కేటాయించారు. గత సంవత్సరం రూ.16,578 కోట్లు కేటాయించారు. దీంట్లో ఈ ఫీజు రీఎంబర్స్‌మెంట్ తర్వాత వాటికే ఎక్కువ ఖర్చు కావడమనేది జరుగుతున్నది. ఇప్పటికీ ఆరు దశాబ్దాలు గడచినా కూడా అక్షరస్యతా శాతం 67 శాతాన్నే మనం సాధించింది. తర్వాత పదవ తరగతికి వచ్చేసరికి డ్రాపౌట్స్ అవుతున్నారు. దీనికి కారణమేమిటి? ముఖ్యంగా మహిళలు, చాలా పెద్ద సంఖ్యలో మహిళలు డ్రాపౌట్స్ కావడమనేది జరుగుతున్నది. ఈ విద్యకు కావల్సినటువంటి ప్రాధాన్యత నిచ్చి, ఇంకా అదనంగా బడ్జెట్‌ను కేటాయించి అందరికీ విద్యను అందించాలంటే, గ్రామీణ స్థాయిలో గానీ, పట్టణాల్లోని స్లమ్ ఏరియాల్లో కానీ, కావల్సిన ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేసి, అవసరమైన టీచర్లను, సిబ్బందిని ఇచ్చి ఆ రకంగా విద్యకు తగిన ప్రాధాన్యతనిస్తే వందకు వంద శాతం అక్షరాస్యత సాధించడానికి అవకాశం ఉంటుంది. ఆ విధంగా జరగట్లేదు కాబట్టే ఇప్పటికీ కూడా 37% మంది నిరక్షరాస్యులున్నారంటే దానికి కారణం ప్రభుత్వం యొక్క వైఫల్యం తప్ప ఇంకొకటి కాదు. కాబట్టి ఇప్పటికైనా సరే దాన్ని అర్థం చేసుకుని ప్రభుత్వం విద్యకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలి.

అదే విధంగా వైద్య రంగ విషయానికొస్తే వైద్య రంగానికి రూ. 5,779 కోట్లు కేటాయించారు. దాంట్లో రూ. 900 కోట్లు ఆరోగ్య శ్రీకే కేటాయించడమనేది జరిగింది. కానీ, ఇవాళ ప్రతి వంద మందికి 30 మంది పిల్లలు చనిపోతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో, ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ప్రజలు చిన్న వయస్సులోనే రక రకాల జబ్బులకు గురై, వందకు ముప్పై శాతం మంది చనిపోవడం అనేది జరుగుతున్నది. కేవలం సరైన వైద్యం, తర్వాత పౌష్టికాహారం అందక పోవడం వల్లనే ఆ విధంగా జరుగుతున్నది. కాబట్టి పి.హెచ్.సి. గానీ, 108, 104 ఇవన్నీ కూడా బాగా సర్వీస్ చేసేటట్టుగా, తర్వాత పి.హెచ్.సి. హస్పిటల్స్‌నన్నింటిని బాగా అభివృద్ధి చేసి, అవసరమున్నటువంటి డాక్టర్స్‌ను, అవసరమున్నటువంటి మందులు సప్లై చేసి, ఏజెన్సీ ప్రాంతాల్లో గానీ, మైదాన ప్రాంతాల్లో గానీ ఆ రకమైనటువంటి వైద్య సహాయం చేస్తే బాగుంటుంది. ప్రతి సంవత్సరం కూడా, వందలాది మంది వైద్యం అందక సీజనల్ జబ్బులొచ్చి చనిపోతున్నారు. డెంగ్యూ గానీ, మలేరియా గానీ, మెదడు వ్యాపు వ్యాధి, రక రకాల జబ్బులు వచ్చిన కారణంగా సరైన వైద్యం, మందులు అందక చనిపోవడమనేది జరుగుతోంది. వాళ్లంతా పేద వాళ్లు. ఆ ప్రాణాలను పొగొట్టుకున్నాక ఏమిటి ప్రయోజనం? ఆ ప్రాణాలు పోకుండా ప్రతి సీజన్‌లో ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని గ్రామీణ ప్రాంతాల్లో, ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వ హాస్పిటల్స్‌ను బాగా అభివృద్ధి చేసి కావల్సినటువంటి వైద్యం పేద వాళ్లకు ఇవాళ అందించవల్సినటువంటి అవసరం ప్రభుత్వానికి ఉంది.

అట్లాగే, ఇవాళ త్రాగునీరు. త్రాగునీరు అందక చాలా మంది ఇవాళ అనారోగ్యానికి గురౌతున్నారు. మా నల్లగొండ జిల్లాలోనే ఇప్పటికీ 150 గ్రామాల్లో ఈ ఫ్లోరైడ్ వాటర్ ఉండడం వల్ల కాళ్లు వంకర పోవడం, నడుములు వంకరపోవడం అనేది జరుగుతున్నది. ఆ నర్రా రాఘవ రెడ్డి గారికి అదే పరిస్థితి. ఆయన ఆ వాటర్ త్రాగడం వల్లనే కాళ్లు, నడుం వంకరపోవడమనేది జరిగింది.

సా.4.20

మొత్తం 72,047 గ్రామాల్లో, 37,570 గ్రామాలకు మత్రమే ఈ రక్షిత మంచి నీరు అందించడం జరుగుతోంది. అంటే, సగం గ్రామాలకే అందిస్తున్నాము. మిగతా సగం గ్రామాలకు లేదు. వారు అడిగేవి గొంతెమ్మ కోర్కెలు కావు. మంచి నీరు మాత్రమే. ఏదో రకంగా శుద్ధి చేసిన నీరు త్రాగడం జరుగుతోందా? ప్రజలందరికి మంచినీరు కావాలి. బడ్జెట్‌లో అన్ని గ్రామాలకు రక్షిత మంచి నీరు సరఫరా చేయడానికి కావలసిన స్కీమ్స్ అందించవలసిన అవసరం ఉంది. దానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలి.

వికలాంగులు 60 లక్షల మంది ఉన్నారు. బడ్జెట్‌లో వారికి మూడు శాతం అంటే ఆ జనాభా నిష్పత్తిని అనుసరించి కేటాయించాలి. కానీ రూ.66 కోట్లు మాత్రమే కేటాయించారు. 04 శాతం మాత్రమే వారికి కేటాయించారు. రూ.1600 కోట్లు కేటాయించాలి. కొంత మందికి సర్టిఫికేటు లేదని పెన్షన్ కట్ చేశారు. 10 లక్షల మంది పెన్షన్‌కి అర్హులైనవారున్నారు. వారికి కనీసం రూ1,500 పెన్షన్ ఇస్తే, మనల్ని చూసి బాధ పడకుండా ఉండే అవకాశం కలుగుతుంది. బడ్జెట్‌లో చట్ట ప్రకారంగా మూడు శాతం వారికి కేటాయించాలి. వారికి కేటాయించింది సరిపోదు. దయచేసి వారిని సానుభూతితో చూసి, వారి నిష్పత్తి పరంగా వారికి బడ్జెట్‌ను కేటాయించాలని కోరుతున్నాను.

ఎస్‌సి,ఎస్‌టి,బిసిలకు గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం 20 శాతం పెంచారు. ఎస్‌సిలకు రూ.2,683.98, ఎస్.టిలకు రూ.1,552.69, బిసిలకు రూ.3,016.92, మైనారిటీలకు రూ.488.67 కోట్లు కేటాయించారు. అయితే జనాభా నిష్పత్తి ప్రకారంగా కేటాయింపులు జరగలేదు. ఈ వర్గాల ప్రజలు మన రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉన్నారు. వారి సంక్షేమానికి ఖర్చు పెట్టాలి. ఈ డబ్బు నుండే విద్యార్థుల ఫీజు రీఇంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ ఖర్చు పెట్టడం జరుగుతోంది. ఎస్‌సి, ఎస్‌టి,బిసి, బడుగు, బలహీనవర్గాల, మైనారిటి సంక్షేమానికి బడ్జెట్ తక్కువగా ఉంది. కేటాయించింది విద్యార్థుల ఫీజుకే ఖర్చు కావడం జరుగుతోంది. కాబట్టి జనాభా నిష్పత్తి ప్రకారంగా ఖర్చు చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

మహిళా సంక్షేమం చూసినట్లయితే మహిళల సంఖ్య జనాభాలో సగం ఉంది. వీరికి రూ.2,283 కోట్లు మాత్రమే కేటాయించారు. వీరి సంక్షేమానికి అది ఏ విధంగానూ సరిపోదు. 2010-11వ సంవత్సరంలో రూ.2,636 కోట్లు కేటాయించారు. రూ.1,377 కోట్లు ఖర్చు చేశారు. మరీ అన్యాయం. కేటాయించిన డబ్బు కూడా ఖర్చు చేయడం లేదు. 2010-11వ సంవత్సరంలో రూ.2,636 కోట్లు కేటాయించి రూ.1,377 ఖర్చు చేయడం జరిగింది. ఇది ఏ మాత్రమూ సరైనది కాదు. మహిళల ఉసురు తగల వద్దు. ఎవరి నిష్పత్తి ప్రకారంగా వారికి నిధులు కేటాయించాలి. ఎవరికి కేటాయించింది వారికే ఖర్చు చేయాలి. అటూ, ఇటూ మళ్లించరాదు. అది సరైనది కాదు. సీరియస్‌గా దృష్టిలో తీసుకోవాలి. వడ్డీ లేని రుణాలిస్తామన్నారు. వారికి రూ.1,000 కోట్లు బడ్జెట్‌లో పెట్టారు. శ్రీనిధి కార్య క్రమానికి రూ.100 కోట్లు కేటాయించారు. పదవ పంచవర్ష ప్రణాళికలో సిఫారసు చేసినట్లు మూడవ వంతు బడ్జెట్‌లో నిధులను కేటాయించవలసిన అవసరం ఉంది. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకోవాలని కోరుతున్నాను.

శాంతి భద్రతల విషయానికి వస్తే, పరిస్థితి బ్రహ్మాండంగా ఉందని చెబుతున్నారు. అలా ఏమీ లేదు. అనేక పోరాటాలు, ఉద్యమాలు ఈ విషయంలో జరుగుతున్నాయి. మర్డర్లు, ఆత్మహత్యలు, మానభంగాలు, అత్యాచారాలు, విద్యార్థుల మీద అనేక విధాలైన ఘోరాలు మనం చూస్తున్నాము. సమాజంలో అందరూ సంతోషంగా బ్రతకాలంటే పోలీసు యంత్రాంగాన్ని పటిష్టం చేసి శాంతి భద్రతలను కాపాడడానికి అందరికి రక్షణ ఉండే పద్ధతిలో ఉండాలి. నేరాలు, ఘోరాలు జరగకుండా ఉండే పద్ధతిలో తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. చివరకు ఈ బడ్జెట్‌కు సంబంధించి గౌరవ ఆర్థిక శాఖామాత్యులకు విజ్ఞప్తి, భారీ మంత్రి, భారీ బడ్జెట్ పెట్టారు. భారీ అప్పులతో, భారీ పన్నులతో బడ్జెట్‌ను పెట్టడం జరిగింది. దీనిని వాస్తవ పరిస్థితులకు దగ్గరగా, శాస్త్రీయమైన పద్ధతిలో రాష్ట్రానికి దశ, దిశ నిర్దేశించే పద్ధతిలో ఈ బడ్జెట్ కేటాయింపులు ఖర్చు పెట్టే పద్ధతి ఉంటే మన రాష్ట్రానికి ఉపయోగకరంగా ఉంటుంది తప్ప మరొకటి కాదు. ఈ విషయాలను ప్రధానంగా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొని ఆ విధంగా సవరణలు చేసి సరైన పద్ధతిలో శాస్త్రీయమైన పద్ధతిలో ముందుకుపోతూ, వెనకబడిన ప్రాంతాలకు, అక్కడి ప్రాజెక్టులకు పూర్తిగా ఖర్చు చేయడానికి ముందుకు వస్తారని ఆశిస్తూ, నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, సెలవు తీసుకుంటున్నాను.

MR. DEPUTY SPEAKER : Now, tea break for 10 minutes.

( Then the House adjourned at 4.26 p.m.)

**(The House was reassembled at 04.40 PM with the Hon'ble Speaker in the Chair)**

....

MR. SPEAKER: Now we will take up Bills.

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2011, ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు, ఆజీవికలు మరియు ఉద్యోగములపై పన్ను (సవరణ) బిల్లు (ఎల్.ఎ.బిల్లు నెం.19/2011)

**(ఆమోదించబడినది)**

DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER, MINISTER FOR ROADS & BUILDIGNS (SRI DHARMANA PRASADA RAO): Sir, I beg to move:

"That the Andhra Pradesh Tax on Professions Trades, Callings and Employments (Amendment) Bill, 2011 be taken into consideration."

MR. SPEAKER: Motion moved.

I request the Hon'ble Minister to please give the Statement of objects and reasons.

శ్రీ దర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, ఈ బిల్లు వృత్తి పన్ను చట్టంలోని వివిధ అంశాల్లో చోటు చేసుకొన్న సాంకేతిక లోపాలను తొలగించడానికి న్యాయపరమైన చిక్కులను అధిగమించడానికి ప్రవేశపెట్టడం జరిగింది. సెక్షన్ 6 లోని సబ్ సెక్షన్ 2 ప్రకారం వృత్తి పన్ను చెల్లింపుదారుడు తన పేరును నమోదుచేసుకొనే క్రమంలో ఎసెసింగ్ అథారిటీ నుండి ఎన్‌రోల్‌మెంట్ సర్టిఫికెట్ పొందాల్సి ఉంటుంది. ఈ సర్టిఫికెట్ జారీ చేసినప్పుడు దాంట్లో పన్ను చెల్లింపుదారుడు ఏటా చెల్లించాల్సిన పన్ను మొత్తాన్ని ఏ తేదీ లోపు చెల్లించాలో నమోదు చేయాల్సి ఉంది. దీన్ని ప్రతి ఏటా ఇచ్చే డిమాండ్ నోట్‌గా పరిగణించాలని నిబంధన ఉంది. నియమిత తేదీ లోగా నిర్ధారిత పన్ను చెల్లించకపోతే సెక్షన్ 12 ప్రకారం పెనాల్టీ విధించే షరతు కూడా ఉంది. అవన్నీ ఆచరణలో న్యాయ సమ్మతం కావు. కాబట్టి, చెల్లించాల్సిన పన్ను మొత్తం ఎల్లప్పుడూ ఒకేలా ఉండదు. కాబట్టి, ఎండోమెంట్ సర్టిఫికెట్ ఉంటేనే శాశ్వత డిమాండ్ నోట్‌గా పరిగణించడం అసంబద్ధం. కాబట్టి ముందస్తు ఇచ్చింది లేకుండా అసంబద్ధంగా పెనాల్టీని విధించడం అన్యాయం. కాబట్టి చెల్లించాల్సిన పన్నులో మార్పులకు అనుగుణంగా, తరచూ ఎండోమెంట్ సర్టిఫికెట్ మార్చడం ఆచరణ యోగ్యం కాదు. కాబట్టి ఈ సెక్షన్ తొలగించాలని ప్రతిపాదించడం జరిగింది. సెక్షన్ 15 పన్ను చెల్లింపుదారుడు అపీల్‌కి వెళ్లే వెసులుబాటును కల్పిస్తోంది. ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర , ప్రభుత్వ అధికారులు అపీల్‌కి వెళ్లే వెసులుబాటు కల్పించే అధికారం ఏమీ లేదు. చట్ట ప్రకారం చెల్లించాల్సిన దాని కంటే ఎక్కువ చెల్లించమని ఎసెసింగ్ అథారిటీ డిమాండ్ నోటిసు ఇస్తే దాన్ని సవాలు చేస్తూ, అప్పీల్‌కి వెళ్లే

వీలును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాధికారులకు కల్పిస్తూ ప్రస్తుతం వారు ఉపసంహరించే నిబంధనను తొలగించాలని ప్రస్తావించడమైంది. అలాగే, ఏ అధికారి జారీ చేసిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా అయినా, డెప్యుటి కమీషనర్ స్థాయి అప్పిలేట్ అధికారికి అప్పీల్ చేసుకోవచ్చనే అంశం అదే సెక్షన్‌లో పొందుపరచబడి ఉంది. ఏ అధికారి అని ఉండడం వల్ల అప్పిలేట్ అధికారి కంటే, పై స్థాయి అధికారి జారీ చేసిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా అయినా అతనికి అప్పీల్ చేసుకోవచ్చనే అర్థం వస్తుంది. అందుకని, స్పష్టత కోసం, 'ఏ అధికారి' అనే పదం బదులు 'ఎసెసింగ్ అథారిటీ' అనే పదాన్ని అవాడుతూ, సవరణ తీసుకురావడానికి ప్రతిపాదించడం జరిగింది. వృత్తి పన్ను చట్టం లోని మొదటి షెడ్యూల్ లోని 14వ ఎంట్రీ ఆటో రిక్షాలు మినహా ఇతర రవాణా వాహనాలు కలిగిన వారు చెల్లించవలసిన పన్ను రేట్లు తెలియజేయడం జరిగింది. ఈ ఎంట్రీలో ప్రతి వాహనదారుడూ, వాహనం ఒక్కంటికి రూ.750లు చెల్లించాలని ప్రస్తుతం ఉంది. వాహనాన్ని పరిగణనలోకి తీసుకొని పన్ను రేటు నిర్ణయించడం రాజ్యాంగ విరుద్ధమని ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు తీర్పు ఇవ్వడంతో, ఒక రవాణా వాహనం కలిగిన వారు రూ.750లు, రెండు రవాణా వాహనాలను కలిగిన వారు రూ.1500లను, మూడు వాహనాలు కలిగిన వారు రూ.2250, మూడు కంటే ఎక్కువ వాహనాలు కలిగిన వారు రూ.2500లను పన్ను రేట్లుగా నిర్వహిస్తూ, ఆఎంట్రీని సవరించాలని నిర్ణయించడం జరిగింది. నాల్గవది వృత్తి పన్ను చట్టంలోని మొదటి షెడ్యూల్‌లో 18వ ఎంట్రీ బ్యాంకులు చెల్లించాల్సిన పన్ను రేట్లకు సంబంధించింది. ప్రస్తుతం ఈ ఎంట్రీలో బ్యాంకింగ్ రెగ్యులేటరీ యాక్ట్ 1949లో నిర్వచనం పరిధిలోకి వచ్చే బ్యాంకులు అని ఉంది. 1949 తరువాత జాతీయం చేయబడిన బ్యాంకులు ఈ ఎంట్రీ పరిధిలోకి రావని వాదిస్తుండడంతో ఈ వివాదాన్ని పరిష్కరించడానికి బ్యాంకింగ్ రెగ్యులరైజేషన్ యాక్ట్ 1949లో ఉన్న నిబంధనలకు లోబడి పనిచేసే బ్యాంకులని మార్పు చేస్తూ, ఎంట్రీని సవరించాలని ప్రతిపాదించడం జరిగింది. ఈ నాలుగు అమెండ్‌మెంట్స్ కూడా సాంకేతికంగా ఉన్నటువంటివే. అదనంగా, ఎవరిమీదాభారం మోపేది, లేకపోతే చర్చించాల్సినవి కావు. ఒక చట్టాన్ని అమలు చేస్తున్నప్పుడు ఎదురైన సమస్యలను అధిగమించడానికి పెట్టుకొన్నటువంటివి. దయచేసి దీన్ని యధాతథంగా సభ్యులు ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. లింగారెడ్డి : అధ్యక్షా, ఇందులో Tax on Professions Trades, Callings and Employments అని ఇచ్చారు. ఏ చట్టంలో అయినా, ప్రజలకు కొన్నివర్గాలకు మేలు చేసేప్పుడు రెట్రాస్పెక్టీవ్ ఎఫెక్ట్‌తో తీసుకొంటాము. ఫలానా తేదీ నుండి మేము మేలు చేస్తున్నాం, ఉదాహరణకు ఋణాలు రద్దు చేస్తున్నాం అని చెపుతాం. కానీ దీంట్లో retrospective effect from 15.6.1987 అని వ్రాశారు. ప్రజలకు నష్టం చేయడానికి ఏ విధంగా రెట్రాస్పెక్టీవ్ ఎఫెక్ట్ తీసుకొంటారు? ప్రాస్‌పెక్టీవ్ ఎఫెక్ట్ తీసుకోవాలే గానీ రెట్రాస్పెక్టీవ్ ఎఫెక్ట్ తీసుకోరాదు. పట్టణ ప్రాంతాలో, మునిసిపాలిటీల్లో, కార్పోరేషన్స్‌లో మనం చూస్తున్నాం. ఇంటి పన్ను, మంచినీటి పన్ను, వ్యాపార లైసెన్స్ పన్ను కానీ, కేబుల్, అడ్వర్టయిజ్‌మెంట్ పన్ను , ఖాళీ స్థలాలపై పన్ను, వృత్తి పన్ను గానీ, చెత్త కలెక్ట్ చేసే దానిపై కూడా పన్ను

వేస్తున్నారు. సేవలపై పన్ను వేస్తున్నారు. రాష్ట్రంలో ఒక్కో పేద వాడు ఎక్సైజ్ పన్ను కాకుండా, కేవలం కమర్షియల్ ట్యాక్స్ అయితే, తలకు రూ.6,000/-నుండి రూ.7,000/-కడుతున్నాడు. ఒక్కో కుటుంబం రూ.30,000 నుండి రూ.40,000 వేల రూపాయల వరకు కడుతున్నారు. పెళ్లి చేసుకొంటే కూడా పన్నులు ఉన్నాయి సార్.

సా.4.50

పెళ్లి చేసుకున్నా 'క్యాప్' పన్ను వుండేది. దానిని రెండు సార్లు పెట్టారు తరువాత తీసేశారు. పన్నుల విధానంలో సమగ్రత లేదు. ఒక్కొక్క మున్సిపాలిటీలో ఒక్కొక్క రకంగా ఉంటుంది. ఉదాహరణకు మా పొద్దుటూరు గ్రేడ్-1 మున్సిపాలిటీ, నంద్యాల కూడా గ్రేడ్ -1 మున్సిపాలిటీ అయితే నంద్యాలలో రూ.500 వృత్తి పన్ను ఉంటే మా పొద్దుటూరులో రూ.1000 ఉంది.

MR. SPEAKER: Where are you going?

SRI M. LINGA REDDY: It is a relevant subject.

MR. SPEAKER: Is it a relevant?

SRI M. LINGA REDDY: It is pertaining to the Municipality. అలాగే మున్సిపల్ ఆస్తి పన్నుల విధానంలో జోనల్ విధానం పెట్టాలి. మెయిన్ రోడ్డులో ఉన్నా ఒకటే పన్ను, సందులలో ఉన్నా ఒకే రకంగా ఆస్తి పన్ను వసూలు చేస్తున్నారు. ఈ విధంగా చాలా డిస్పారిటీ ఉంది. పన్నుల విధానాలలో లోపాలున్నాయి . కాబట్టి జోనల్ విధానంలో పన్నులు వసూలు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలి. ఆఖరికి చనిపోయిన వారి మీద కూడా పన్ను వేస్తారేమో. ఎందుకంటే బ్రతికి ఉంటే ఒక్కో మనిషి మీద సంవత్సరానికి ఆరేడు వేల రూపాయల పన్ను వసూలు చేస్తున్నారు. 30 సంవత్సరాల తరువాత చనిపోయే వ్యక్తి, ఈ రోజే చనిపోతే అతని నుండి రావలసిన రు.2 లక్షలో నాలుగు లక్షలో పన్ను రూపంలో రాకుండా పోతుందని శవాల మీద కూడా వీళ్లు పన్ను వేయడానికి వెనుకాడరు.

MR. SPEAKER: This is not Zero Hour. Sit down. It is not a relevant point. You leave it at that.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, ఈ బిల్లు ద్వారా అదనంగా ఎవరి మీద భారం వేసే ఉద్దేశ్యము లేదు. కొత్తగా ఒక క్లాజ్ పది సంవత్సరాల తరువాత తెస్తున్నాము. ఎందుకంటే అప్పుడు సాంకేతికంగా లీగల్‌గా కొన్ని ఇబ్బందులు వచ్చాయి కాబట్టి పది సంవత్సరాల తరువాత ఇప్పుడు తీసుకురావలసి వచ్చింది. దీని వల్ల ప్రజలకు ఎలాంటి భారం ఉండదు. అందువల్ల ఈ బిల్లును అందరూ యథాతథంగా ఆమోదించాలని కోరుతున్నాను.

డా. పి. రవి (పూతలపట్టు): అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారాలు, ఆజీవికలు మరియు ఉద్యోగములపై పన్ను విధింపు చట్టం, 1987కు అనుగుణంగా ఈ శాసనసభలో ప్రవేశ పెట్టిన ఎల్.ఎ. బిల్ నెం .19 గురించి మాట్లాడుతూ గౌరవ సభ్యులు సబ్జక్టు వదలి వేరే విధంగా విమర్శించడం హాస్యాస్పదంగా ఉంది. ఈ బిల్లు ద్వారా సర్టిఫికెట్ ఆఫ్ ఎన్‌రోల్‌మెంట్ తీసుకురావాలని, దాని ప్రకారం అవసరమయితే చిన్న చిన్న వ్యాపారస్తులు ప్రొఫెషనల్స్ మరియు ఉద్యోగులు మరియు ఆజీవికల కోసం ఆ సర్టిఫికెట్ కోసం పన్నులు చెల్లించవలసి ఉంటుంది. ఆ విధంగా చెల్లిస్తే వారికి నష్టం వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి దానిని సవరిస్తూ తీసుకువచ్చిన ఈ బిల్లు చాలా మంచిది. అదేవిధంగా ఆ చట్టం ప్రకారం బ్యాంకర్లు పన్ను చెల్లింపు నుండి తప్పించుకోకుండా నిరోధించడానికి అలాగే ప్రజలకు ఇబ్బంది కలుగకుండా తీసుకువచ్చిన ఈ బిల్లు మంచి బిల్లు అని నేను భావిస్తున్నాను. ఈ బిల్లు వలన వ్యాపారస్తులు, ప్రొఫెషనల్సు వాహనాలున్న వారికి ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ఇలాంటి బిల్లు తెచ్చినందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU (Vizianagaram): There is a small confusion to my mind. I don't know whether others got confused. From ATM we can draw money. According to this Bill, I understand, it is going to be treated as a person untaxed as an individual. Is it the intention of the Government that ATM also ought to be taxed.

The other thing is about retrospective effect. Though constitutionally one can tax retrospectively, but it is not in normal sense done retrospectively, it is done prospectively because we are taking a lot of people by surprise by generating a lot of hardships. Any taxation with retrospective effect generates a problem. Can the Minister enlighten us on these two aspects?

శ్రీ ధర్మాన ప్రసాదరావు: గతంలో ఈ బిల్లుకు సంబంధించి తెచ్చిన ఒరిజినల్ బిల్లును 2.12.2010న తేవడం జరిగింది. ఆ బిల్లు వలన కొన్ని సాంకేతిక కారణాల వల్ల బ్యాంకర్లు పన్నులు కట్టకుండా ఉండడం వల్ల ఆ సాంకేతిక కారణాల వల్ల 1949 రెగ్యులేషన్ యాక్ట్ ఏదైతే వచ్చిందో, ఆ యాక్ట్ పరిధిలోకి బ్యాంకులను తీసుకురావడం జరుగుతున్నది. గతంలో వారు తప్పించుకునే ప్రయత్నం చేశారు. దానిని చిన్న చిన్న మార్పులు చేశాము. ఇప్పుడు ఈ బిల్లు పరిధిలోకి బ్యాంకర్లను కూడా తీసుకురావడం వల్ల వారు తప్పించుకునే అవకాశం లేదని అర్థం చేసుకోవాలి. అయితే దీనిని రెట్రాస్పెక్టివ్ అఫెక్ట్‌తో చేశాము కనుక ఇది మోసపుచ్చేది కాదు. గతంలోనే చేయడానికి సాంకేతికంగా అడ్డు వచ్చింది కాబట్టి ఈ సవరణ ద్వారా బ్యాంకర్లను ఈ బిల్లు పరిధిలోకి తీసుకువచ్చామని అర్థం చేసుకోవాలి. బ్యాంకులకు అనుబంధంగా ఉండే ఎటిఎమ్ వంటి వాటిని కూడా దీని పరిధిలోకి తీసుకురావడం జరిగింది. ఎస్‌బిహెచ్‌చే దాఖలు చేయబడిన 23.4.2008వ తేది నాటి డబ్ల్యు.పి. నెం . 27367/2008లో గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం వారు బ్యాంకులకు విస్తరణ కౌంటర్లు, ఎటిఎమ్‌లకు మరియు బ్రాంచీ లేక ప్రధాన కార్యాలయములు నిర్వహిస్తున్నట్టి కార్యకలాపాలకు మధ్య తేడా ఏమీ ఉండదని

తీర్పునిచ్చింది.  నిజానికి బ్యాంకు ప్రధాన సంస్థ తన కార్యకలాపాలను బ్రాంచీలకు విస్తరిస్తుంది. బ్రాంచీలు తమ కార్యకలాపాలను విస్తరణ కౌంటర్లు లేక ఎటిఎమ్‌లకు విస్తరింప చేస్తాయి.  కనుక విస్తరణ కౌంటర్సు మరియు ఎటిఎమ్‌లు వ్యక్తి అనే నిర్వచనం క్రిందికి వస్తాయి కాబట్టి ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారాలు, ఆజీవికలు మరియు ఉద్యోగములపై పన్ను విధింపు చట్టము 1987 యొక్క నిబంధనలు వాటికి వర్తిస్తాయని గౌరవ న్యాయస్థానం పేర్కొన్నది.  న్యాయస్థానం తీర్పు మేరకు ఆ ఉత్తర్వులను అమలు పరచడానికి ఎలాంటి ఆటంకం లేకుండా ఉండడానికి నిబంధనలు స్పష్టం చేయడం జరిగింది. అందువల్ల ఈ బిల్లును గౌరవ సభ్యులు ఆమోదించాలని కోరుతున్నాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU: From 1987 we are talking about.  You have the power to bring in Legislation retrospectively.  We don't have any doubt.  That is the settled law.  We are in 2012.  We can't tax the people who died.  That is one thing.  I have asked whether it was the intention of the Government to tax on Machines because there is a lot of other Machines.

MR. SPEAKER: Subsequent to the Ruling of the High Court, it has been clarified.

SRI P. ASHOK GAJAPATHI RAJU: We have our intention clear.  The Courts will always interpret law. They settle the unsettled law and also unsettle the settled law.  But, what is the intention of the Government has to be cleared.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః నేను చాలా క్లియర్‌గా చెప్పాను. అప్పుడు గతంలో సాంకేతికంగా కొన్ని అడ్డంకులు రావడం వల్ల బ్యాంకులను ఇందులో చేర్చలేదు.  తదనంతర కాలంలో చాలా చర్చలు జరిగిన తరువాత లా డిపార్ట్‌మెంట్ వారు కూడా పరిశీలించి చేసింది ఇది.  దీని వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బంది ఉండదు.  కాబట్టి దయచేసి సభ్యులందరూ దీనిని యధాతథంగా  ఆమోదించాలని కోరుతున్నాను.

MR. SPEAKER: Now, the question is:

"That the Andhra Pradesh Tax on Professions Trades, Callings and Employments (Amendment) Bill, 2011 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MR. SPEAKER: I shall now put the clauses to vote.  There are no Amendments to Clauses 2 to 4, Clause 1 - Enacting Formula and Long Title and they are before the House.

The question is:

"That Clauses 2 to 4, Clause 1 - Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 4, Clause 1 - Enacting Formula and Long Title were added to the Bill."

DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER, MINISTER FOR ROADS & BUILDIGNS (SRI DHARMANA PRASADA RAO): Sir, I beg to move:

"That the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 2006 be passed"

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 2006 be passed"

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

సా. 5.00

## 2. 2011, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (రెండవ సవరణ) బిల్లు
## (ఎల్.ఎ.బిల్లు నెం.20/2011)

**(ఆమోదించబడినది)**

SRI M..MAHEEDHAR REDDY (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT): Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2011 be taken into consideration".

MR.SPEAKER: Motion moved:

శ్రీ ఎమ్. శ్రీనివాసరావు (భీమిలి): అధ్యక్షా, పురపాలక శాఖామాత్యులు ప్రవేశ పెట్టిన ఈ బిల్లును హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. బిసిలందరికీ వర్గీకరణతో నిమిత్తం లేకుండా అన్ని వర్గాల వారికి రిజర్వేషన్ అర్హత కల్పించడం జరిగింది. రిజర్వేషన్ విషయంలో క్లారిటీ కోసం ఈ అమెండ్‌మెంట్‌ను ప్రవేశ పెట్టడం జరిగింది. బిసిలకు మున్సిపాలిటీలలో మూడవ వంతు సీట్లు, ఛైర్ పర్సన్స్‌కు మూడవ వంతు సీట్లు రిజర్వ్ చేసినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించి తక్షణం అమలు చేయాలని కోరుతున్నాను.

MR.SPEAKER: This is regarding Visakhapatnam Municipality. Lets not deviate on that.

శ్రీ ఎ. మహీధర్ రెడ్డిః అధ్యక్షా, ఇది వెనుకబడిన తరగతుల అనే పదానికి పూర్తి స్థాయిలో అర్థవంతంగా ఉండడానికి వివరించడానికి పెట్టిన బిల్లు. ఇందులో యాంబిగ్విటీ లేకుండా సవివరంగా తెలియ చేయడం జరిగింది. ఇందులో విశేషం ఏమి లేదు. దీనిని సభ్యులందరూ ఆమోదించాలని కోరుతున్నాను.

MR.SPEAKER: The question is:

"That the Andhra Pradesh Municipal Laws (Second) (Amendment) Bill, 2011 be taken into consideration".

(PAUSE)

The Motion was adopted and the bill was considered.

**CLAUSE 2 TO 5, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE**

MR.SPEAKER: The question is:

"That Clauses 2 to 5, Clause1, Enacting Formula and Long Title do stand part of the bill"

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title were added to the bill.

SRI M.MAHEEDHAR REDDY (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT): Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws (Second) (Amendment) Bill, 2011 be passed.".

MR.SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Municipal Laws (Second) (Amendment) Bill, 2011 be passed.".

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

## 3. 2011, ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణల (వ్యవసాయ కమతాలపై గరిష్ట పరిమితి) (సవరణ) బిల్లు (ఎల్.ఎ.బిల్లు నెం.21/2011)

**(ఆమోదించబడినది)**

SRI D.SRIDHAR BABU: (On behalf of Minister for Revenue): Sir, I beg to move:

"That the Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) (Amendment) Bill 2011 be taken into consideration".

MR.SPEAKER: Motion moved.

శ్రీ డి. శ్రీధర్‌బాబుః ఇది ప్రధానంగా 1973లో తీసుకువచ్చిన చట్టం. ఆ చట్టానికి సంబంధించి ప్రధానమైన భూసంస్కరణల కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిన నేపథ్యంలో పేదలకు ఈ చట్టం మరింత ఉపయోగపడాలనే ఉద్దేశ్యముతో 2004 సంవత్సరం తరువాత ఈ కార్యక్రమంలో మేలైన రీతిలో పేదలకు ఉపయోగ పడాలని కోనేరు రంగారావుగారి కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కమిటీ సిఫారసుల మేరకు ట్రిబ్యునల్‌లో మోసం కాని తప్పుడు సమాచారం మొదలగు వాటిపై ఆధారపడిన కేసులు నిర్ణయం చేయబడినప్పుడు, భూ గరిష్ట పరిమితి కేసులను పునః ప్రారంభించడానికి ఈ చట్టంలో నిర్ధిష్ట నిబంధన చేయాలని సిఫారసు చేసింది. దానికి అనుగుణంగా చట్టాన్ని తగిన విధంగా సవరించుటకు ఈ రోజు అమెండ్‌మెంట్ తెచ్చాము. ఆనాడు ఇందిరాగాంధీగారు పేదలకు సంబంధించిన కార్యక్రమం చేయాలని, పి.వి. నర్సింహరావుగారు 1973లో వ్యవసాయ కమతాల గరిష్ట చట్టం తీసుకువచ్చారు. భూసంస్కరణలలో ప్రధానమైన ఘట్టం. దానికి అనుగుణంగా అనేక సంస్కరణలు చేస్తున్నాము. దానికి సంబంధించి భూమి ఎక్కువగా ఉన్న వారు కోర్టుకు వెళ్లడం దానికి సంబంధించిన సమాచారాన్ని తప్పుగా ఇవ్వడం, ప్రభుత్వపరంగా పూర్తి స్థాయిలో వారికి కావలసిన అధికారం లేకపోవడం వలన తిరిగి పునః ప్రారంభించడం , ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో పేద వారికి మిగిలిన భూమిని పంచడానికి వీలుగా ఉండడానికి అన్ని కేసులను కూడా పునః ప్రారంభించాలని అమెండ్‌మెంట్ తీసుకురావడం జరిగింది. చాలా చిన్న సిఫారసు అయినా పేదలకు సంబంధించిన కార్యక్రమం కాబట్టి పది మందికి మేలు జరిగే కార్యక్రమం పూర్తి స్థాయిలో అందరూ దీనికి మద్దతు ఇస్తారని అనుకుంటున్నాను.

SRI PALLE RAGHUNATHA REDDY: L.A.Bill No. 21 of 2011 a bill further to amend the Andhra Pradesh Land Reforms Act, 1973.ఈ బిల్లు మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు తమకు కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాను. ప్రభుత్వం ఏ ప్రయోజనాలు ఆశించి ఈ భూ సంస్కరణల చట్టం అమలు చేసిందో కాని ఆ ఆశయాలు, ఆ లక్ష్యాలు, ఆ ప్రయోజనాలు పూర్తిగా నెరవేరలేదు. ల్యాండ్ సీలింగ్‌లో భూములు ఇచ్చిన రైతులు బినామీ ట్రాన్సాక్షన్స్

కాని రాంగ్ డిక్లరేషన్సు, నిజాలు మరుగుపరిచి ట్రిబ్యునల్‌కు వెళ్లడం వల్ల పేద రైతులకు భూమి లేని రైతులకు తగిన న్యాయం జరగడం లేదని అందరికీ తెలిసిన సత్యమే. అటువంటి కేసులు రీఓపెన్ చేయడం కొంతవరకు మేలైనదే. ప్రభుత్వం చిత్తశుద్ధితో అంకితభావంతో మేలు చేస్తుందా అనేది ప్రశ్నార్థకంగా మారుతుంది.

స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు దాటినా చాలా మంది రైతులు వాళ్ల భూములలో వ్యవసాయం చేసుకుంటున్నప్పటికీ ఇప్పటివరకు వారికి పట్టాలు ఇవ్వకపోవడం చాలా దురదృష్టకరము, చాలా విచారకరము. ఇది ప్రభుత్వం యొక్క అసమర్థతకు ఉదాహరణ. ఇప్పటికీ చాలామందికి పట్టాలు ఇవ్వని పరిస్థితి ఉంది. రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేసినా ప్రయోజనం లేదు. అది ఒక ఫాల్సుగా మారింది. కోనేరు రంగారావుగారు ఛైర్మన్‌గా ఏర్పడిన కమిటీలో ఏమి సిఫారసు చేశారు? వాటిలో ప్రభుత్వం ఎన్ని అమలు చేసింది? ఎన్ని సిఫారసులు అమలు చేయబోతున్నారనేది తెలపాలి.

చాలామంది గిరిజనులు ఫారెస్టు భూములు సాగు చేసుకుంటున్నారు. తమరు కూడా గిరిజన ప్రాంతాలకు వెళ్లినట్లు, అక్కడి వారికి న్యాయం చేస్తామని చెప్పినట్లు పత్రికలలో చూశాము. గిరిజనుల హ్యాండోవర్‌లో ఎన్ని భూములున్నాయి? ఎందుకు పొందుపరచ లేదు? వారికి ఎందుకు పట్టాలు ఇవ్వలేదు? శ్రోత్రియ భూములు లక్షలాది ఎకరాలున్నాయి. వాటి విషయంలో ప్రభుత్వం ఏమి చేస్తుంది?

సెజ్‌లకు లక్షలాది ఎకరాల భూమి ఇచ్చారు. వాటిలో పరిశ్రమలు నెలకొల్పలేదు. అవి పేద రైతులకు సంబంధించినవి. వాటి విషయంలో ప్రభుత్వం ఏమి చేస్తుంది? వాటిని వెనుకకు తీసుకుంటుందా, లేదా? మండల హెడ్ క్వార్టర్సులో , సిటీ హెడ్ క్వార్టర్సులో , జిల్లా హెడ్ క్వార్టర్సులో ఉండే భూములను అన్నిటినీ వాడుకుంటున్నారు. మున్ముందు ఒక్క సెంటు భూమి కూడా దొరకని పరిస్థితి ఉంది. వాటి మీద బ్యాన్ పెట్టి స్కూలుకు, పరిశ్రమలకు, హాస్టల్సుకు, ఏదైనా ప్రభుత్వ కార్యక్రమాలకు ఉపయోగించవలసిన అవసరం ఉంది. అన్నిటి కంటే ఈ మధ్య కాలంలో ప్రజలు అయోమయంలో ఉన్నారు. అసైన్‌మెంట్ భూముల వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. 1928 కంటే ముందు ఉంటే అమ్ముకోవచ్చని కొంతమంది అంటారు. 1954కంటే ముందు ఉంటే అమ్ముకోవచ్చని కొంతమంది అంటారు. వాటిలో క్లారిటీ ఇవ్వాలి. భూ సంస్కరణల చట్టం అంత ఆత్రపడి తీసుకురావలసిన అవసరం లేదు. వాటిని సెలెక్ట్ కమిటీకి పంపించి తిరిగి బిల్లు ప్రవేశ పెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

సా.5.10

جناب محمد وراثت رسول خاں (Sri Mohd.Virasat Rasool Khan): صاحب! یہاں تو یہ حشر ہے کہ وہ Pandora Box کھول دے گا۔ آپ یہاں کہہ رہے ہیں کہ sue moto بھی کسی کے خلاف کیس open کر سکتے ہیں۔ آج کل پریس والوں کا یہ عالم ہے کہ وہ bogus news بھی شائع کر دیتے ہیں۔ صاحب! یہ تو 1972ء کی بات ہے کہ اس وقت سو میں سے 90% مسلمانوں کی جائیدادیں چلی گئیں۔ اس وقت راتوں رات جس کے پاس 800 ,500 ,400 ایکڑ زمین تھی، آپ کے rule پاس کرنے کی وجہ سے دوسرے ہی دن وہ لوگ فٹ پاتھ پر آ گئے۔ میرا ایک رشتہ دار کھمم میں ہے، جس کے پاس 550 ایکڑ زمین تھی۔ سیلنگ کے بعد ان کے گیارہ حصہ دار ہیں، وہ مانگ رہے ہیں، میں نے اس سلسلہ میں متعلقہ کلکٹر اور ریونیو منسٹر صاحب سے گزارش کی۔ سیلنگ میں ان کی جو زمین acquire کی گئی تھی، اس کا payment نہ آج تک کیا گیا اور نہ ہی بچی ہوئی زمین ان کو دی گئی۔ ہمارے منسٹر صاحب نے متعلقہ کلکٹروں کو خط لکھے، لیکن آج تک کسی کلکٹر نے ان کو جواب نہیں دیا۔ ڈپٹی اسپیکر صاحب! یہ بہت غلط provision ہے، یہ مردوں کو اکھاڑنے کی بات ہے، مرے ہوئے لوگوں کو آپ پھر زمین سے اکھاڑ رہے ہیں۔ جو چیز 1972ء میں ختم ہو گئی، آپ کہتے ہیں کہ حکومت کسی بھی وقت کیس کھول سکتی ہے، کلکٹر sue moto کیس بک کر دے، تو اس کی وجہ سے Pandora Box کھل جائے گا۔ دو تین سال پہلے جب illegal regularizations ہوئے، تو ہم نے ان کیسوں کو دوبارہ کھولنے کے لئے کہا، تو آپ کے آفسرس کہتے ہیں کہ نہیں نہیں، رسول خاں صاحب! اگر ہم ان کیسوں کو کھولیں تو Pandora Box کھل جائے گا۔ آپ یہاں پر جو provision ڈال رہے ہیں، یہ انتہائی غلط اور arbitrary ہے اور اس draconian law میں blackmailing ہو گی۔ اس سے تو پریس والوں اور corrupt officers کی عید ہو جائے گی، کہ وہ جس پر چاہیں، ڈھاک بٹھائیں گے اور ان کے خلاف کیس کھولیں گے۔ 1972ء میں پہلی بار آپ نے جن لوگوں سے زمینات لیں، ابھی تک آپ نے ان کا payment نہیں کیا۔ ڈپٹی اسپیکر صاحب! ذرا ہماری بات سنئے۔ اس provision کو delete کرنا چاہئے۔ آپ لوگ majority ہونے کی وجہ سے داداگری کرتے ہوئے یہ بل پاس کر لیں تو اور بات ہے، اس میں صرف blackmailing ہو گی، corruption اور بڑھ جائے گا اور لوگوں کو تکلیف ہو گی۔ آپ ریونیو منسٹر صاحب سے پوچھئے کہ 1972ء میں جب زمین کی قیمت ایک روپیہ فی گز تھی، کیا آپ نے پچاس پیسے کے حساب سے بھی ان کا payment کیا؟ مالکان کی بچی ہوئی زمین آپ نے آج تک ان کو نہیں دی۔ کل اخبار میں کوئی خبر شائع ہو گی، کلکٹر صاحب بولیں گے کہ اخبار میں خبر آ چکی ہے، اور کیس بک ہو جائے گا، یہ چلنے والا نہیں ہے، اس میں corruption بڑھے گا اور کئی پریشانیاں ہوں گی۔ ہماری پارٹی اس کی مخالفت کرتی ہے، کیونکہ یہ provision بہت خطرناک ہے، اس لئے آپ اس کو drop کیجئے۔ آپ majority ہونے کی وجہ سے اس بل کو پاس کر دیتے ہیں تو وہ اور بات ہے لیکن ہماری پارٹی اس provision اور اس بل کی پوری مخالفت کرتی ہے۔ صاحب! ریونیو منسٹر صاحب کو جواب دینے کے لئے بولئے کیونکہ اس میں میرے apprehensions ہیں۔ اگر اس provision کے ساتھ یہ بل پاس ہو جائے گا تو اس کے repercussions بہت خطرناک ہوں گے۔

جناب ڈپٹی اسپیکر (Mr.Deputy Speaker): رسول خاں صاحب! باقی ممبرس بھی ہیں، ان کو بات کرنے دیجئے، بعد میں آپ کا answer دے دیا جائے گا۔

శ్రీ కె. సాంబశివ రావు (కొత్తగూడెం): అధ్యక్షా, ఈ బిల్లు యొక్క ప్రధాన ఉద్దేశ్యాన్ని ఉపయోగకరంగా భావిస్తున్నాను. రసూల్ ఖాన్ గారు, పల్లె రఘునాథరెడ్డి గారు చెప్పినట్లు దీంట్లో ఎన్ని ప్రయోజనాలుంటాయో అన్ని ఇబ్బందులు కూడా ఉంటాయి. మేము మా పార్టీ పరంగా, మొదటి నుండి కూడా, 1973 ల్యాండ్ రిఫార్మ్స్ యాక్ట్ దుర్వినియోగం అయ్యిందని చెబుతున్నాము. వాస్తవంగా, భూస్వాములు, జమిందార్లు, జాగీర్‌దార్ల దగ్గర ఉన్న భూములను, ఈ చట్టాన్ని ఉపయోగించి ప్రభుత్వం తీసుకోలేకపోయిందని చెప్పాము. లక్షలాది ఎకరాలను అనేక మంది పేర్లతో, భార్యాభర్తలు విడిపోయినట్లుగా, వారి వారి పేర్లతో రాయించుకున్నారని, అనేక బినామీ పేర్లతో రాయించుకున్నారని, విచిత్రమైన పద్ధతులలో ఈ భూమిని ప్రభుత్వానికి దక్కనివ్వకుండా, పేదలకు పంపిణీ చేయకుండా వారి స్వంతంగానే నిలబెట్టుకోగలిగారని గతంలో అనేకసార్లు మనం చదివాము, విన్నాము. మా పార్టీ తరపున అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాము. ఉద్దేశ్యం మంచిదే. అటువంటి తప్పుడు పద్ధతులలో భూమిని దాచుకున్న కేసులను రీ ఓపెన్ చేయడం మంచిదే. ఇదే సందర్భంలో ఒక డేంజర్ కూడా ఇన్‌వాల్వ్ అయి ఉంది. మీరు కూడా ఖమ్మం జిల్లాకు సంబంధించిన వారు. ఖమ్మం జిల్లాలో అనేక సందర్భాలలో, అసలు ప్రయోజనదారులను వేధించే విధంగా ఎల్.టి.ఆర్ యాక్ట్‌కి సంబంధించి ఓరిజనల్ పట్టేదారులను వేధించే పద్ధతులలో సుమోటోగా అధికారులు వాళ్లకు నోటీసులు ఇవ్వడం తరువాత డబ్బులు కూడా తీసుకోవ డం జరుగుతోంది. గిరిజనులకు చెందవలసిన భూమిని వారికి ఇవ్వకుండా ఒరిజనల్ పట్టాదారులను కూడా ఇబ్బంది పెట్టే విధంగా అధికారులు వేధిస్తున్నారు. ఈ కేసును రీ ఓపెన్ చేస్తున్న సందర్భంలో, ఇటువంటి అనేక వేధింపులు జరిగే ప్రమాదం కనబడుతుంది. బిల్లు యొక్క ఉద్దేశ్యాన్ని మేము హర్షిస్తున్నాము. అదే సందర్భంలో జాగరూకతతో కూడిన పద్ధతులలో దీనిని తయారు చేయవలసిన అవసరం ఉంది కాబట్టి దీనిని సెలక్ట్ కమిటీకి రిఫర్ చేయాలి. ఇంతవరకూ తీసుకున్న భూములను పేదలకు పంపిణీ చేసింది బహు తక్కువ. దీనిని సెలక్ట్ కమిటీకి రిఫర్ చేసే క్రమంలో మీరు ఇందులో ప్రవేశ పెట్టిన కంటెంట్స్‌కి సవరణ కూడా చేస్తే బాగుంటుంది. మిగులు భూమిని ల్యాండ్‌లెస్ పూర్‌కి, అగ్రికల్చర్ ల్యాండ్ ఒక హెక్టార్‌ని, అంటే రెండున్న ఎకరాలను కచ్చితంగా ఇచ్చే విధంగా ఇంతకు ముందు కోనేరు రంగారావు గారే సిఫారసు చేశారు. వారి సిఫారసుకు అనుగుణంగానే ప్రస్తావించారు. ఆయన చేసిన సిఫారసుకు అనుగుణంగా దీనిని పున : సమీక్ష చేయడంతోబాటు, గవర్నమెంట్ దగ్గర మిగిలిన భూములను, భూమి లేని నిరుపేద కుటుంబాలకు ఒక హెక్టార్ భూమిని కేటాయించే విధంగా చట్టబద్ధం చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం. ఈ అంశాలనన్నింటినీ సమర్ధవంతంగా చర్చించడం కోసం ఈ బిల్లును సెలక్ట్ కమిటీకి రిఫర్ చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ యం. రాజేష్ కుమార్(చింతలపూడి) : అధ్యక్షా, ల్యాండ్ సీలింగ్ యాక్ట్ ప్రకారం 1973లో కూడా విప్లవాత్మకమైన మార్పు ఈ దేశంలో రావడం జరిగింది. స్వర్గీయ ఇందిరా గాంధి గారి నేతృత్వంలో గ్రామాలలో ఉన్న పేద వర్గాల వారు భూమిని సేద్యం చేస్తున్నప్పటికీ భూస్వాములు, పెత్తందార్లు, జాగీర్దార్ల చేతుల్లో లక్షల ఎకరాల భూములుండేవి. వారి దగ్గర నుండి ఆ భూములను స్వాధీనం చేసుకుని పేద వర్గాల వారికి పంచాలనే ఉద్దేశ్యంతో ఆ రోజు నిర్ణయం తీసుకున్నారు. చట్టాలలో ఉన్నటువంటి లొసుగులను వాడుకొని కొంతమంది ఈరోజు కూడా బినామి పేర్లతో, భార్యాభర్తలు విడిపోయినట్లుగా నాలుగైదు యూనిట్లు తీసుకున్న సందర్భాలున్నాయి.

సా.5.20

వాస్తవంగా అటువంటి వారి దగ్గర నుంచి ఆ భూములు వెనక్కి తీసుకొని సమాజంలోని పేద వర్గాల వారికి న్యాయం చేయాలనే ఆలోచన వచ్చినందుకు నేను హర్షిస్తున్నాను, రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఇందాక ప్రధాన ప్రతిపక్ష పార్టీ నాయకులు మాట్లాడుతూ, ఇంత అవసరం ఏమి వచ్చింది, అర్జెంట్‌గా ఇపుడు ఎందుకు పెట్టాల్సి వచ్చిందనడం అత్యంత శోచనీయం. ఎందుకంటే, పేద వర్గాల వారికి ఎప్పటి నుంచో మేలు చేస్తున్నాం, ఇంకా చేయాలని, చట్టంలో ఉన్న లొసుగులను కొంత మంది వాడుకొని ఆ భూములను అన్యాక్రాంతం చేసుకుంటున్నారు కాబట్టి అటువంటి వారి దగ్గర నుంచి ఆ భూములను తిరిగి వెనక్కి తీసుకోవాలని, పేద వర్గాలకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఇవ్వాలనే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చినందుకు సంతోషం. ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీ నుంచి ఎవరైనా పేదవర్గాలకు చెందిన వారు మాట్లాడితే బాగుండేది. పేద వర్గాలకు చెందినవారి చేత మాట్లాడించి ఉంటే, వారి ఆవేదన, బాధ అర్థమయ్యేది. దీనిని అర్జెంట్‌గా తీసుకురావాల్సిన అవసరం లేదని పేద వర్గాల వారికి మేం ఇవ్వమని, మాది బూర్జువా పార్టీ అని, మా ఉద్దేశాలు పేదలకు వ్యతిరేకమని, మేమెప్పుడూ పేదలకు ఏమీ చేయమని, ఇవ్వకూడదనే పద్ధతిలో వారు మాట్లాడడం శోచనీయం. మీ సంకుచిత భావాలు పేదలకు ఎప్పుడూ వ్యతిరేకమే. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, మా కిరణ్ కుమార్ రెడ్డి గారి ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ సవరణకు నేను పూర్తిగా మద్దతిస్తూ, సవరణను స్వాగతిస్తూ, దీనికి ఆమోద ముద్ర వేయాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

శ్రీ జయమంగళ వెంకటరమణ(కైకలూరు)ః అధ్యక్షా, ధన్యవాదాలు. ఈ రోజు అసైన్డ్ చట్టం గురించి మిత్రులు రాజేశ్‌కుమార్ మాట్లాడారు. ప్రధాన ప్రతిపక్షం నుంచి పేద వర్గాలకు చెందిన సభ్యులు మాట్లాడితే బాగుంటుందని చెప్పారు. నేను వెనుకబడిన వర్గానికి చెందిన వ్యక్తిని. పేద వర్గాలకు ప్రయోజనం కలిగించాలనే ఉద్దేశంతో అప్పటి భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ గారు ఈ చట్టం తీసుకొచ్చారు. అంతకు ముందు నుంచి కూడా అసైన్డ్ ల్యాండ్స్ ఉన్నాయి, సీలింగ్ భూములు ఉన్నాయన్న విషయం తెలిసినదే. కానీ అమ్ముకొనే విధానం, కొనుక్కొనే విధానంలో కోనేరు రంగారావు గారి కమిటీ

కొన్ని సూచనలు చేసింది. పారదర్శకంగా చేసిన కమిటీ సిఫార్సులను మీరు ఎందుకు అమలుచేయలేదు? అందులో మూడు రకాలు లోపాలున్నాయి. పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలో సుమారు 70000 ఎకరాల అసైన్డ్ భూములున్నాయి. ఈ రోజు అధికారులు ఇచ్చిన నివేదిక ప్రకారం సుమారు 18000 ఎకరాలు అన్యాక్రాంతమైనట్లు, భూస్వాముల చేతుల్లో ఉన్నట్లు చెబుతున్నారు. కానీ ఈ రోజు వరకు కూడా ఎందుకు ప్రభుత్వం ఆ భూములను తిరిగి పేదలకు ఇప్పించలేకపోయిందో ఆలోచించాలి. భూస్వాములు మాత్రం ఆక్రమించుకుంటున్నారు. గత 8 సంవత్సరాల నుంచి మీరే అధికారంలో ఉన్నారు, మీ అధికారాన్ని ఎందుకు ఉపయోగించుకోలేకపోయారు? కలెక్టర్ గారు...........

MR.DEPUTY SPEAKER: You make some suggestions.

శ్రీ జయమంగళ వెంకటరమణః అలాగే అధ్యక్షా. అసైన్డ్ ల్యాండ్‌పై వారికి హక్కు ఉంటుంది. ఇందిరమ్మ ఇళ్లపై ఉన్న విధంగా అసైన్డ్ భూములపై పేదలకు అనగా అసైనీలకు హక్కు ఉంది. ఆ రోజు కూడా ఈ విధంగా హక్కులు కల్పించినపుడు పిల్లల పెళ్లిళ్ల కోసమో, ఆరోగ్యం బాగా లేకనో, ఇతరత్రా కారణం వల్లనో పేదవారు పక్క రైతుకు ఆ భూములను అమ్ముకోవడం జరిగింది. ఆ విధంగా అమ్ముకొన్నప్పుడు పక్క రైతు అపుడు ఉన్న రేటు ప్రకారం అసైనీలకు చెల్లించడం జరిగింది. కానీ చట్ట ప్రకారం ఆ భూములను తిరిగి అసైనీలకు ఇప్పించడం జరుగుతుంది. ఆ అధికారాలలో పారదర్శకత లేదు. కొత్తగా కొన్ని కేసులు కోర్టులలో పెండింగ్‌లో ఉన్నాయి. మొన్న కృష్ణా జిల్లాలో కలెక్టర్ పేద వారికి ఉద్దేశించిన భూములను వెనక్కి తీసుకుంటున్నారు. కోనేరు రంగారావు గారు గతంలో కమిటీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు పశ్చిమ గోదావరి జిల్లాలో పర్యటించి ఆ విధంగా భూస్వాముల దగ్గర ఉన్న 400 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. మరలా పేదవారికి ఇచ్చారా అంటే అదీ జరగలేదు. ఇప్పటికీ అలాగే నిరుపయోగంగా ఆ భూమి ఉంది కాబట్టి పెద్దల నుంచి స్వాధీనం చేసుకున్న భూములను తిరిగి పేదవారికి అప్పజెప్పాల్సిన అవసరముంది. ఇపుడు కాంగ్రెస్ పార్టీకి చెందిన పెద్దలు కొందరు ఆవేశంగా మాట్లాడుతున్నారు. గతంలో ఇడుపులపాయలో 1500 ఎకరాలు అన్యాక్రాంతమైతే ఆరోజు రాజశేఖర రెడ్డిగారు ఏమి చెప్పారో స్పష్టంగా చెప్పాలి.

(మైక్ కట్ చేయబడింది)

శ్రీ జయమంగళ వెంకటరమణ:సర్, కంప్లీట్ చేస్తాను, మైక్ ఇవ్వండి.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి (పుట్టపర్తి)ః అధ్యక్షా, మిత్రులు రాజేశ్ కుమార్ గారు కొత్తగా శాసనసభకు వచ్చారు. నేను మాట్లాడినది ఆయన సరిగా అర్థం చేసుకోలేక ఏదేదో మాట్లాడారు. ఏ ఉద్దేశాలను దృ

ష్టిలో పెట్టుకొని ప్రభుత్వాలు భూసంస్కరణల చట్టం అమలుచేశాయో ఆ సందర్భాలు గానీ, ప్రయోజనాలు గానీ, ఆ లక్ష్యాలు గానీ నెరవేరలేదని నేను చెప్పాను. అదే సమయంలో ప్రభుత్వం సిగ్గుపడాలి. కారణమేమంటే, వేలాది లక్షలాది ఎకరాల భూములను రాష్ట్రంలో పేదలు సాగుచేసుకుంటుంటే వారికి పట్టాలు ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం మమ్మల్ని విమర్శించడం భావ్యం కాదు. వీరికి అంకిత భావం, ధైర్యం, దమ్ము ఉంటే మాతో రండి, ప్రజల వద్దకు తీసుకెళతాం. ఎన్ని వేలు, లక్షల ఎకరాలకు పట్టాలు ఇవ్వాల్సి ఉందో దానిని చూపిస్తామని చెప్పాం. అటవీ భూములు గానీ, ఇతర భూములు గానీ లక్షలాది ఎకరాలు మూలుగుతున్నాయి, సెజ్‌లకు కేటాయించిన భూములు లక్షలాది ఎకరాలున్నాయి పంచండి అంటే ప్రభుత్వంలో చలనం లేదు. రేపు కాకపోతే, మరొక రోజు చర్చించి ఒక చట్టం తీసుకురండి, మార్చి 29 లోపు చట్టం చేద్దామని ఈ సందర్భంగా చెబుతున్నాను.

శ్రీ డి.శ్రీధర్ బాబుః అధ్యక్షా, ఈ చట్టం తీసుకురావడంలో ప్రధానోద్దేశం 1973లో చేసిన ఈ చట్టానికి సవరణ చేసి పేదలకు మేలు చేయడమే. దేశంలోనే ప్రప్రథమంగా సవరణ చేయడంలో ముఖ్యోద్దేశం కూడా అదే. మేం పూర్తి స్థాయిలో, చిత్తశుద్ధితో ఈ ప్రభుత్వం పేదలకు మేలు చేయాలని, ప్రొసీజర్‌లో ఉన్న ఇబ్బందులను కూడా దృష్టిలో పెట్టుకొని కోనేరు రంగారావు గారి నేతృత్వంలో కమిటీ వేయడం జరిగింది. దానిని పురస్కరించుకొని ఈ రోజు సవరణను తీసుకొచ్చామని తెలియజేస్తున్నాను. మిగులు భూములను పేదలకు పంచాలనేది ప్రభుత్వ ముఖ్యోద్దేశం. మిత్రులు సాంబశివరావు గారు మాట్లాడుతూ బిల్లును స్వాగతిస్తున్నామని చెప్పారు. రాజేశ్ కుమార్ గారు మాట్లాడారు. సోదరులు గౌరవసభ్యులు రఘునాథరెడ్డి గారు మాట్లాడుతూ బినామీ ట్రాన్సాక్షన్స్ జరుగుతున్నాయని, కమతాలను మరుగునపరచి తప్పుడు ప్రకటనలతో వారు భూమిని ఏ విధంగా మిగులు భూమిగా చూపెట్టడం లేదో ఆ విషయాలు చెప్పారు. ఆ విషయాలన్నీ మేం దృష్టిలో పెట్టుకొని, బిల్లు ఉద్దేశాన్ని, ధ్యేయాన్ని పూర్తి స్థాయిలో చిత్తశుద్ధితో అమలుపరచాలని ఈ సవరణను తీసుకురావడం జరిగింది.

రెవిన్యూ సదస్సులను ఈ రోజు గ్రామ గ్రామాల్లో నిర్వహించడం జరిగింది. అనేక సంవత్సరాలుగా గ్రామాల్లో భూములకు సంబంధించిన సమస్యలు పరిష్కారం కావడం లేదని, పూర్తి స్థాయిలో నిర్ణయం తీసుకొని నెల, రెండు నెలల కాలంలో పేదవాడు రెవిన్యూ కార్యాలయం చుట్టూ తిరగనవసరం లేకుండా, ఆర్ఐ, విఆర్వో చుట్టూ తిరగకుండా సమస్యలన్నింటినీ పరిష్కరించే కార్యక్రమాలు రెవిన్యూ సదస్సుల ద్వారా విజయవంతంగా నిర్వహించడం జరుగుతున్నది.

అటవీ భూముల పంపిణీ గురించి చెప్పాలంటే, గిరిజనులు అనేక సంవత్సరాలుగా ఆ భూములను సాగుచేసుకుంటున్నారు. వారి విషయంలో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకమైన చట్టం తీసుకొచ్చింది. వేలాది ఎకరాలను ఈ రోజన గిరిజనులకు ఇవ్వడం జరిగిందనే విషయం అందరికీ తెలుసు. భారతదేశ చరిత్రలో

ఇది మొట్టమొదటి సారి. గత అరవై, డెబ్బై సంవతరాలుగా అటవీ భూములను సాగుచేసుకుంటున్న గిరిజనులకు ఏవిధమైన హక్కులు లేకపోవడం వల్ల వారికి హక్కులు కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొట్టమొదటిసారిగా పెద్దఎత్తున అమలుచేస్తూ, గిరిజనులు సాగుకు ఇబ్బంది లేకుండా చేయాలనే ఉద్దేశంతో భారతదేశంలోనే అత్యధికంగా మన రాష్ట్రంలో గిరిజనులకు హక్కులు కల్పిస్తూ పట్టాలు ఇచ్చిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదే. పెద్దలు విరాసత్ రసూల్ ఖాన్ గారు మాట్లాడుతూ ఇది ఆర్బిట్రరీ అని, డ్రాకోనియన్ లా అనే అప్రెహెన్షన్ ఉందని అన్నారు. We can guarantee our Hon’ble Member that while deciding any issue, proper procedure will be followed. No decision will be taken without hearing the concerned parties. We have made this provision. If you can look into this provision under the Central Act, 36 of 1993 “ That no order shall be passed without giving any opportunity of being heard to the parties interested”. So, we can guarantee our Hon’ble Member that arbitrary decision will never be taken by the authorities. This is only a provision given to the authorities. Sir you have to appreciate this. Rasool Khan sahib is an experienced Legislator. This is only to know about the land which is kept with them by filing wrong declarations, the land which is kept by suppressing the land holdings by way of benami transactions, if you can appreciate it, then we can go forward.

సా.5.30

సార్, బేసిక్ అబ్జెక్టివ్ ఏమిటంటే ఏదైతే ల్యాండ్ సర్‌ప్లస్‌ని డిక్లేర్ చేయడం జరిగినప్పుడు కొంత మంది ల్యాండ్ సర్‌ప్లస్‌ని డిక్లేర్ చేయని వారెవరైతే ఉన్నారో ఈరోజు మా దృష్టికి వస్తే ఓపెన్ చేయడానికి వీలుగా ఒక అమెండ్‌మెంటు చేస్తున్నాం. సోదరులు రమణ గారు మాట్లాడారు. మీ ఉద్దేశం, మా ఉద్దేశం ఒక్కటే. 70000 ఎకరాలకు సంబంధించి ఈరోజు ల్యాండ్ సర్‌ప్లస్ చేసినా 18000 ఎకరాల వరకూ ఇంకా చేయలేదు. మీరనుకుంటున్నట్లుగా పూర్తి స్థాయిలో రికార్డులు సవరణ చేయడానికి ఆస్కారం ఉంటుంది. ఇంకా 18000 ఎకరాల భూమిని పేదలకి అందజేసే కార్యక్రమం చేస్తున్నాం. భూములు అన్యాక్రాంతం కాకుండా ఉండటానికి ఒక ప్రొసీజర్ ఫాలో కావడం జరుగుతోంది. Arbitrary గా తీసుకోకుండా ప్రాపర్ ప్రొసీజర్‌ను ఫాలో కావడం జరుగుతోంది. వారిచ్చిన సిఫారసులను అమలు చేయడానికి ప్రొసీజర్‌లో అనేక ఇబ్బందులున్నాయి. ఈ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని గౌరవ కోనేరు రంగారావు గారి కమిటీ సిఫారసు చేసిన ప్రతీ ఒక్క అంశాన్ని ప్రొసీజరల్‌గా ఏ విధంగా ఇంప్లిమెంటు చేయాలనే ప్రాధమిక ఉద్దేశంతో ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని తెలియచేస్తూ మంచి ఉద్దేశం తో కూడుకున్న ఈ బిల్లును స్వాగతిస్తారని, దీనికి సంబంధించి....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః ఇంకో ఇద్దరు సభ్యులు తమ అభిప్రాయాలను చెప్పదలచుకున్నారు. వారు చెప్పిన తరువాత మీరు చెప్పండి.

శ్రీ కలిదిండి సూర్య నాగ సన్యాసి రాజుః సార్, మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే ఆరవ విడత భూ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి ప్రతీ ఒక్క శాసన సభ్యుడు అసైన్‌మెంటు కమిటీ సమావేశాలు పెట్టారు. లిస్టులను రివైజ్ చేశాం. పట్టాదారు పాసు పుస్తకాలు తయారవుతున్నాయి. అయితే పాస్ పుస్తకాల పంపిణీకి ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాలేదని అధికారులు తయార్రైన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేయకుండా ఆపారు. నేను ప్రభుత్వాన్ని కోరేది ఒక్కటే. ఆరవ విడత, ఏడవ విడత అని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చిన తరువాత అసైన్డ్ కమిటీ సమావేశాలు పెడుతున్నారు. ఆ విధంగా కాకుండా ప్రతీ రెండు మాసాల కొకసారి స్థానిక శాసన సభ్యుడి అధ్యక్షతన ఆ నియోజక వర్గంలో అసైన్డ్ కమిటీ సమావేశం పెట్టి ఏవైతే భూ సమస్యలున్నాయో వాటిని పరిష్కరిస్తే బాగుంటుందని మీ ద్వారా ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి ః అధ్యక్షా, సార్ ఉద్దేశం మంచిదే. 1973 లో భూసంస్కరణల చట్టాన్ని ఆనాడు ఇందిరా గాంధీ గారి కాలంలో తేవడం జరిగింది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః రంగారెడ్డి గారూ నేరుగా మీ సలహాలు, సూచనలు ఇవ్వండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డి ః అప్పుడు కొంత మంది బినామీ పేర్లతో గానీ, తప్పుడు పేర్లతో చేయించుకున్నారు. అప్పుడు అధికారంలో ఉన్నది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే. ఉద్దేశం మంచిదే కానీ అమలు చేసే బుద్ధి సరిగా లేదు. దీంట్లో కొంత మంది అధికారులు పైరవీకారులతో కలిసి చిత్తశుద్ధితో దీన్ని అమలు చేయకపోవడం వలన ఈ విధమైన పరిస్థితి వచ్చింది. వాళ్లు చిత్తశుద్ధితో చేసి ఉంటే ఇవన్నీ అప్పుడే బ్రేక్ చేయడానికి అవకాశం ఉండేది. బినామీ పేర్లు ఏమిటో సులభంగా అర్ధమవుతుంది. కాబట్టి కోనేరు రంగారావు గారి సిఫారసుల మేరకు దీన్ని సవరించి, మరలా రీఓపెన్ చేసి ఆ భూమి ఎవరి దగ్గరైతే అక్రమంగా బినామీ పేర్లతో ఉందో వాళ్ల దగ్గర నుంచి తీసుకుని పేదవాళ్ల కివ్వాలనే ఉద్దేశం మంచిదే. కానీ దీన్ని దుర్వినియోగం చేసి కొంత మంది అధికారులు, పైరవీ కారులు డబ్బు పోగు చేసుకోవడానికి ఉపయోగించుకునే అవకాశం కూడా ఉన్నది. మీ దగ్గర నాలుగు ఎకరాలు ఉంది, ఐదెకరాలు ఉందని కొంత మంది అధికారులు పైరవీ కారులతో కలిసి క్రింది లెవల్లో లక్షల రూపాయలు తీసుకునే అవకాశం ఉంది. అంటే వాళ్లకు డబ్బులు సంపాదించి పెట్టడానికి ఉపయోగ పడే విధంగా ఉంది. కాబట్టి ఈ విధంగా ఉండకూడదనేది మా ఉద్దేశం. దానికి తగిన విధంగా జాగ్రత్తలు తీసుకుని ఈ బిల్లును తీసుకు రావలసిన అవసరం ఉంది.

తమరి ద్వారా చెప్పేదేమంటే కోనేరు రంగారావు గారు ఇచ్చిన సిఫారసుల్లో భూ పంపిణీ అనేది జరగడం లేదు. కోనేరు రంగారావు గారు ఒక దళిత నాయకుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మంత్రిగా కూడా పనిచేశారు. వారి సిఫారసుల మేరకు భూపంపిణీ అనేది ఈ రాష్ట్రంలో తీసుకు రావాలి. 40, 50 లక్షల ఎకరాల భూమి వృధాగా రకరకాల పేర్లతో ఉన్నది. ఆ భూమిని మొత్తాన్ని సర్వే చేయించి బయటకు తీసి భూమి లేని పేదవాళ్లందరికీ ఇస్తే చాలా వరకు పేదవాళ్లు వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడటానికి అవకాశం ఉంటుంది. ఆ పని ఎందుకు చేయలేకపోతున్నారు? కాబట్టి వెంటనే మీరు ఆ కార్యక్రమాన్ని కూడా చేపట్టండి. ఆరవ విడత భూ పంపిణీ అన్నారు. ఇంత వరకూ అది చేపట్టలేదు. అటవీ భూములున్నాయి, అసైన్డ్ ల్యాండ్స్ ఉన్నాయి. ఈ భూములన్నీ ప్రతి మూడు మాసాలకొకసారో, నాలుగు మాసాల కొకసారో రెవ్యూ చేసి భూములు ఎక్కడున్నాయో బయటకు తీసి భూమి లేని పేదవాళ్లందరికీ ఇచ్చి ఆ భూమికి కావలసిన పెట్టుబడులకు కూడా సహకరించినట్లైతే పేదవాళ్లకు ఎంతో సహాయం చేసినట్లవుతుంది. కాబట్టి ఆ రకమైన చర్యలను చేపట్టండని కోరుతూ ఈ బిల్లును సెలక్ట్ కమిటీకి పంపంచి వేరే వాళ్లు దుర్వినియోగం చేసుకోవడానికి, పైరవీలు చేసుకోవడానికి అవకాశం లేకుండా నిర్దుష్టంగా ఉండే పద్ధతుల్లో తీసుకు రావడం అవసరమని నేను భావిస్తున్నాను.

جناب محمد وراثت رسول خاں (Sri Mohd.Virasat Rasool Khan): صاحب! میں آپ کے ذریعہ منسٹر صاحب کو متوجہ کر رہا ہوں۔ آپ لوگ کیا طریقہ کار اختیار کر رہے ہیں، میں نے اس کے بارے میں سوال ہی نہیں کیا، جیسا کہ ہمارے منسٹر صاحب کہہ رہے ہیں۔ یقیناً وہاں پر Tribunal رہے گا، آپ پارٹیوں کو بلائیں گے، دونوں جانب کے وکلاء بات کریں گے، یہ تو civilian society میں ہوتا ہی ہے۔ میں نے procedure کے بارے میں بات ہی نہیں کی۔ اس سلسلہ میں سب سے زیادہ اگر کسی کا نقصان ہوا ہے، تو وہ مسلمانوں کا نقصان ہوا ہے، اقلیتوں کا نقصان ہوا ہے۔ آپ لوگوں نے 1950ء میں ہمارے منصب، ہماری جاگیریں اور ہماری ہزاروں ایکڑ زمین ایک ہی stroke میں لے لی۔ اگر ہمارے CPI/CPM کے ممبرس سمجھ رہے ہیں کہ میں land reforms کا مخالف ہوں، تو میں یہ واضح کرنا چاہتا ہوں کہ میں land reforms کا مخالف نہیں ہوں، لیکن میں یہ کہہ رہا ہوں کہ آپ کو انصاف کرنا چاہئے۔ جب آپ نے ہم سے اتنی زمینات لی ہے اور SCs/STs وغیرہ کو دے دیں ہیں، تو آپ بتائیے کہ آپ نے مسلمانوں کو کتنی زمین دی ہے۔ کیا آپ نے مسلمانوں کو کہیں پر زمین دی ہے؟ آپ لوگوں نے خانگی لوگوں کی ہزاروں ایکڑ زمین لے لی، لیکن اقلیتوں کو کہیں پر بھی زمین نہیں دی۔ آپ لوگوں نے مسلمانوں کو کہیں پر بھی زمین allot نہیں کی۔ آپ لوگ کبھی مسلمانوں کے بارے میں بات ہی نہیں کرتے، ہر وقت گریجنوں وغیرہ کے بارے میں بات کرتے ہیں۔ کانگریس پارٹی اقلیتوں سے ووٹ لیتی ہے، لیکن دوسروں کا فائدہ کرتی ہے، یہ کیا بات ہے صاحب؟ آج سے 42 سال پہلے 1972ء میں یہ ایکٹ آیا۔ کوئی جھوٹی درخواست دے دے اور اپنی زمین کو بیچ دے، کیا آپ 42 سال کے بعد اس پر کیس بک کریں گے اور قبر میں سے اس کے باپ کو اٹھائیں گے؟ آپ بچوں پر کیس بک کر کے بولیں گے کہ تمہارے باپ نے زمین بیچ کر غلطی کی تھی، اب تم لوگ پیسے دو، کیا ایسا تو نہیں ہوگا؟ میں ہمارے منسٹر صاحب سے کہنا چاہتا ہوں کہ 42 سال پہلے یہ ایکٹ آیا تھا، زمینات بیچ دی گئیں، حکومت نے جتنا لینا ہے، لے لیا، قبضے کرنے والوں نے قبضے کر لئے، لوگوں پر بہت ظلم و زیادتیاں ہوئیں، لیکن آپ نے آج تک لوگوں کو payment نہیں کیا۔ آج بھی اضلاع میں کئی مسلمان ایسے ہیں کہ آپ نے ان کو سیلنگ کے بعد کی بچی ہوئی زمین نہیں دی۔ اگر وہ مسلمان مالک اپنے مطالبہ کرنے کے لئے وہاں جاتے ہیں تو انکو کہا جاتا ہے کہ راتوں رات ہم تمہاری گردن کاٹ دیں گے۔ یہ تو زیادتیاں ہم پر ہوئیں، ہمارے منصب، نوکریاں، زمینات اور جاگیریں لے لی گئیں، اور اب آپ یہ کر رہے ہیں کہ 42 سال پہلے کسی کے باپ نے غلطی کی، تو اس کی اولاد بھگتے! باپ غلطی کرے اور زمینات بیچ کر چلے جائے، اور اب ٹریبونل سے نوٹس آئے تو اس کا جواب کون دیں گے؟ اولاد کہے گی کہ صحیح ہے، ہمارے باپ نے غلطی کی تھی، آپ ہمارا گھر بیچ کر پیسے لے لو! صاحب! اس طرح سے یہ بہت خطرناک، draconian اور arbitrary ہے اور یہ misuse ہوگا۔ سب سے خطرناک بات تو یہ ہے کہ آپ sue moto کیس بک کرنے کے بارے میں کہہ رہے ہیں۔ ہر اخبار والا یہ خبر شائع کر دے گا کہ رسول خاں نے کسی کی 200 ایکڑ زمین پر قبضہ کیا ہوا ہے، دوسرے ہی دن ٹریبونل سے نوٹس آ جائے گی یہ کہتے ہوئے کہ اخبار میں خبر آ چکی ہے، کلکٹر اس کو sue moto لے لے گا، Land Grabbing Court اور لوک آیکتا میں کیس بک ہو جائے گا، اور ہم اس کے پیچھے پھرتے رہیں! تو میری گزارش یہ ہے

کہ آپ اس کو ہاؤز کمیٹی یا سیلیکٹ کمیٹی میں بھیجئے۔ کونیرو رنگا راؤ صاحب کی پوری رپورٹ میں مجھے یہ سمجھ میں نہیں آ رہا ہے کہ اسی particular paragraph کو کیوں select کیا گیا۔ صاحب! یہاں پورے ممبرس کو میری رائے سے اتفاق ہے، اس کو آپ ہاؤز کمیٹی میں جانے دیجئے۔ اس پر تھوڑا discussion کیجئے، اس کے بعد اس کو پاس کیجئے۔

డా. ఎన్. జయప్రకాశ్ నారాయణ్‌: అధ్యక్షా, సూత్ర రీత్యా ఈ బిల్లు మంచిదే. ఆగ్నేయ ఆసియాతోనో, చైనాతోనో పోలిస్తే, మన దేశంలో ఆర్థికాభివృద్ధి గ్రామాల్లో పెరగకపోవడానికి ప్రధాన కారణం భూసంస్కరణలు అమలు కాకపోవడం. కానీ సదుద్దేశమే అయినా కూడా బిల్లు రూపొందించిన తీరు చాలా అభ్యంతరకరమైనది. బిల్లులో అధికారులకు విశృంఖలమైన అధికారలిచ్చారు. ఏ రకమైన అడ్డూ అదుపు లేకుండా చేశారు. 30, 40 ఏళ్ల క్రితం కేసు పూర్తై పోయి, రసూల్ ఖాన్ గారు చెప్పినట్లు ఆకస్మాత్తుగా ఎవడో అధికారి లంచమివ్వలేదని నువ్వు గనుక లంచమివ్వకపోతే ఈ ఫైలు ఓపెన్ చేస్తాననే పూర్తి స్వేచ్ఛను ఈ బిల్లు ద్వారా మీరిచ్చే ఏర్పాటు చేశారు.

అధ్యక్షా, ఇప్పటిదాకా మీరు లెక్కలు తీయండి. ల్యాండ్ రిఫార్మ్స్ ట్రిబ్యునల్స్ క్రింద గాని, ల్యాండ్ రిఫార్మ్స్ అమలుకు మీరు పెడుతున్న ఖర్చు గాని, మీరు సేకరించిన భూమి చూస్తే సేకరించిన భూమి విలువ కంటే పెట్టిన ఖర్చు ఎక్కువగా వుంది. కేవలం కొన్ని వేల మంది అధికారులు, కొన్ని కోట్ల రూపాయలు సొమ్ము చేసుకునే అవకాశాన్ని కల్పించాం. లాయర్లకు ఫీజులు చెల్లించాం. దాన్ని దృష్టిలో వుంచుకుని నిర్ధిష్టమైన సూచన చేస్తున్నాను. దీన్లో రెండు స్టేజ్‌ల్లో ప్రాసెస్ వుండాలి. ఒకటి ఫ్రాడ్ గాని, మిస్ రిప్రజెంటేషన్ గాని, సప్రెషన్ గాని ఏముందనేది ముందు తేలాలి. అది ఎవడో మనస్సులో నిర్ధారణ చేసేసి, సుమోటోగా ఆర్డర్స్ ఇచ్చేస్తే ఆ తరువాత నోటీసులిస్తామంటే ఎట్లా? ముందు అసలు ఫ్రాడ్ అని, మిస్ రిప్రజెంటేషన్ అని, సప్రెషన్ అని ఎలా నిర్ధారించారు? ఏ కారణాల వల్ల చేశారు, ఏ ఆధారాలతో చేశారు? అనేది తెలుసుకునేందుకు మొట్టమొదటి స్టేజ్‌లో దాని కోసం నోటీసులివ్వాలి. ఆ ప్రాసెస్ పూర్తి చేసి అది నిర్ధారణైతే అప్పుడు ల్యాండ్ రిఫార్మ్ ట్రిబ్యునల్‌లో, లేకపోతే ల్యాండ్ రిఫార్మ్స్ క్రిందో వారు ఫైల్ చేసిన డిక్లరేషన్ గాని, అప్పీల్‌లో అప్పిలేట్ ట్రైబ్యునల్‌లో, కోర్టు నిర్ణయించింది గానీ మళ్లీ తిరగతోడొచ్చు. మీరేదో చేసామనుకోవడమే తప్ప ఖచ్చితంగా కోర్టు కొట్టేస్తుంది. దయచేసి మీరు ప్రతిష్టకు పోకండి. సంకల్పం మంచిది. భూ సంస్కరణలు కావాలి. దాన్లో అనుమానం లేదు. కానీ, ఈ పేరుతో అవినీతికి అవకాశమివ్వడమా, నిజాయితీగా జరిగిన తప్పులను సవరించే ఏర్పాటు చేయడమా అన్నది ఆలోచించి మీరు ఈ చట్టానికి సవరణలన్నా చేయండి. లేదంటే సభా కమిటీని వేసి దానికి రిఫర్ చేస్తే, ఆ కమిటీ కొన్ని సవరణలు సూచిస్తుంది, దాన్ని మంచి ఉద్దేశంతో చూపించండి.

అధ్యక్షా, ఉభయ కమ్యూనిస్టు పార్టీల కంటే మనమందరం భూ సంస్కరణలు బాగా కావాలని కోరుకునే వాళ్లమేం కాదు కదా! మిమ్మల్ని (అధికార పక్ష సభ్యులను) తప్పు పట్టడం లేదండీ. ఒక్కమాట మంచి అంటే మీరు బాధపడితే ఎట్లా? ఉభయ కమ్యూనిస్టు పార్టీలు భూ సంస్కరణలను కాదనేవారు కాదు గదా? వారేం చెబుతున్నారు. సభా సంఘాన్ని వేయమంటున్నారు. చట్టాన్ని నీరు కార్చాలని కాదు. ఆ మాటన్నా వినరా మీరు? దయచేసి మీరు ప్రతిష్టలకు పోకుండా సభా సంఘాన్ని వేయడమో, సెలక్ట్ కమిటీకి దీన్ని రిఫర్ చేయడమో చేయండి. రెండు స్టేజ్‌ల్లో ప్రాసెస్ పెట్టుకుని, ఇది అధికారుల చేతుల్లో పిచ్చోడి చేతిలో రాయిలా ఉపయోగపడకుండా, అవినీతి పరుల చేతిలో ఆయుధం కాకుండా మళ్లీ లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టుకుని తండ్రో, తాతో చనిపోయిన తరువాత తలపట్టుకు కూర్చుని ఏడ్చే పరిస్థితి రాకుండా, మీ మీద అనవసరంగా చాలా మంది నుండి తీవ్రమైన వ్యతిరేకత రాకుండా నిజాయితీగా బీదలకు దీని ఫలాలు అందేందుకు స్పష్టమైన ఏర్పాట్లు పద్ధతి ప్రకారం చేద్దాం. అందుకని ఈ చట్టాన్ని కొంచెం ఆలోచనతో రూపొందించే ఏర్పాటు చేద్దాం. సూత్ర ప్రాయంగా చట్టం మంచిదే. అనవసరంగా తొందరపడబోకండీ, భేషజాలకు పోబోకండి.

శ్రీ మల్లాది విష్ణు (విజయవాడ-సెంట్రల్)ః అధ్యక్షా, నాకు అవకాశమిచ్చినందుకు ముందుగా స్పీకర్ గారికి ధన్యవాదాలు. కోనేరు రంగారావు గారి సిఫార్సుల మేరకు ఈ రోజు ఈ చట్టాన్ని ప్రవేశపెట్టినందుకు మంత్రి గారికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇందులో నేను ఒక చిన్న సూచన చేయదలుచుకున్నాను. మిగులు భూములను పేద ప్రజలకు పంచిపెట్టాలనే ఒక మంచి ఉద్దేశంతో మంత్రిగారు దీన్ని ప్రవేశ పెట్టడం జరిగింది. అలాగే విజయవాడ నగరం తీసుకుంటే ఉదాహరణకు ఇందిరానాయక్ నగర్, మధురానగర్ అనే రెండు ప్రాంతాల్లో దాదాపు 500 మంది ఈ మిగులు భూముల్లో ఎప్పటి నుండో వున్నారు. వాళ్లందరూ ప్రభుత్వానికి డబ్బులు కట్టినా ఆ ల్యాండ్‌ని ఎక్సెస్ ల్యాండ్‌గా మేం డిక్లేర్ చేయలేదు కాబట్టి మేం ఇవ్వలేమని అంటున్నారు. ఇది కేవలం ఎక్సెస్ ల్యాండ్. కాబట్టి నగరాల్లో ఇలాంటి పేద ప్రజలున్న చోట్ల వాళ్లందరికీ భూమిపై హక్కు కల్పించడం కోసం, రెగ్యులరైజ్ చేయడం కోసం ప్రభుత్వం ఇందులో చిన్న సవరణ చేస్తే బాగుంటుంది. దీని మూలంగా ఈ మిగులు భూముల్లో వుండే ప్రజలకు మేలు జరుగుతుంది కాబట్టి, పేద ప్రజలందరికీ సహాయం చేసినట్లు వుంటుంది కాబట్టి అలాంటి వారందరికీ అవకాశం కల్పించమని మీ ద్వారా నేను మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్(రామచంద్రాపురం)ః స్పీకర్ సార్, తమరు నాకు అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు. ఆంధ్రప్రదేశ్ భూ సంస్కరణల చట్టం, 1973 ని సవరించడానికి ప్రతిపాదించిన గౌరవ మంత్రి గారికి ప్రప్రథమంగా నా ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ బిల్లును నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. ఎందుచేతనంటే 1973 లో ఈ భూసంస్కరణల బిల్లును ప్రవేశపెట్టినప్పుడు

ఆనాటి మంత్రి కీ.శే. శ్రీ పి.వి. నరసింహారావు గారు పడిన శ్రమ ఆయన వ్రాసిన పుస్తకం 'ది ఇన్‌సైడర్'లో క్లియర్‌గా వ్రాశారు. ఎంత శ్రమ పడ్డారో చూస్తే, నిజంగా ఆయన మీద చాలా ఒత్తిడులు వచ్చాయి. అయినా వాటిని లెక్క చేయకుండా ఈ రాష్ట్రంలో వున్న పేద వాళ్లకు భూ సౌకర్యం కల్పించాలని, వాళ్లందరికీ భూ వసతి కల్పించాలనే మంచి ఉద్దేశంతో ఆనాడు భూ సంస్కరణలను శ్రీమతి ఇందిరా గాంధీ గారి ఆదేశాల మేరకు చేశారు. ఇది నిజంగా హర్షించ దగ్గది. కానీ ఇంకనూ అక్కడక్కడ ముఖ్యంగా మా నియోజకవర్గంలోని కాజులూరు మండలం, పల్లెపాలం గ్రామంలో సర్ప్లస్ ల్యాండ్ క్రింద రాంగ్ డిక్లరేషన్ ఇచ్చారు. ఆనాటి ముఖ్యమంత్రి రోశయ్య గారికి, రెవిన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు గారికి నేను రిప్రజెంటేషన్ ఇస్తే, అది ఫార్వార్డ్ చేసినప్పటికీ కూడా ఈ సవరణ లేకపోవడం వల్ల సంవత్సరంన్నర నుండి ఇంకా పెండింగులోనే వుంచారు. ఈ సవరణ వల్ల ఇటువంటి రాంగ్ డిక్లరేషన్లు ఎక్కడైతే ఇచ్చారో, అటువంటి కొన్ని తప్పుడు డిక్లరేషన్లే కాకుండా విడాకులు తీసుకుని భూ సంస్కరణల చట్టం నుండి బయటపడటానికి మార్గాలు అన్వేషించారని కొంతమంది అన్నారు. ఈనాటి ఈ సవరణ వీటన్నింటికీ ఉపయోగపడుతుంది.

ఇంకా తమ దృష్టికి, మంత్రి గారి దృష్టికి నేను తీసుకువచ్చేదేమంటే ఈ భూ సంస్కరణల తాలూకు కేసులన్నీ చాలా వరకు క్లియర్ అయ్యాయి కాబట్టి సమర్ధత లేని, అనుభవం లేని అధికారులు ఇంకా ఈ ల్యాండ్ సీలింగ్ ట్రిబ్యునల్‌లోనూ, భూ సంస్కరణల విభాగంలోనూ వున్నారు. దయచేసి ఈ చట్టానికి సవరణలు తీసుకువచ్చినప్పుడు అక్కడ అనుభవజ్ఞులైన అధికారులు లేకపోవడం వల్ల వారికి తెలియడం లేదు. నేను స్వయంగా అక్కడకి వెళ్లాను. అనుభవజ్ఞులైన అధికారులు లేక, ఏవిధంగా క్లియర్ చేయాలో కూడా తెలియక వాటిని పెండింగులో వుంచుతున్నారు. అందుచేత చట్టానికి సవరణలు తీసుకురావడంతోబాటు, అనుభవజ్ఞులైన అధికారులను కూడా ఆయా విభాగాల్లో మనం పెట్టినట్లయితే దీని పర్పస్ సర్వ్ అవుతుంది. అందుచేత దయచేసి మంత్రి గారు ఆ విషయంలో కూడా కొంచెం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని, ఎక్కడెక్కడెతే ఫిర్యాదులు వచ్చాయో అవన్నీ కూడా టైం లిమిట్ పెట్టి.. ఎందుచేతనంటే 1973 నుండి తీసుకుంటే ఇప్పుడు 2012 లో వున్నాం. టైం లిమిట్ పెట్టి ఆ టైం లిమిట్‌లోనే పెండింగులో వున్న కేసులన్నింటిని క్లియర్ చేయమని ఖచ్చితమైన ఆదేశాలిస్తే, ఇవేళ ఈ సవరణకు కొంత ప్రయోజనం కలుగుతుంది. అందుచేత దాని మీద వారిని పూర్తిగా విచారణ చేయమని కోరుతూ ఈ బిల్లుని మనస్ఫూర్తిగా సమర్థిస్తూ, మంత్రి గారికి నా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ లబ్బి వెంకటస్వామి (నందికొట్కూరు)ః అధ్యక్షా, ధన్యవాదాలు. కాంగ్రెస్ ప్రభుత్వంలో భూ సంస్కరణలకు శ్రీకారం చుట్టింది శ్రీమతి ఇందిరా గాంధీ గారనే విషయాన్ని ఈ సభకు స్పష్టంగా తెలియపరుస్తున్నాను. 1973 లో భూ సంస్కరణలకు సంబంధించి ఎప్పుడైతే ల్యాండ్ సీలింగ్ యాక్టు

వచ్చిందో, ఆనాడు శ్రీ పి.వి. నరసింహారావు గారు ముఖ్యమంత్రిగా వుంటూ శ్రీమతి ఇందిరాగాంధీ గారి ఆదేశాల ప్రకారం పేద, బడుగు, బలహీన వర్గాల వారు ఇక్కడ భూమిపైన ఎవరికి హక్కు వుంటుందో, వారే మంచి గౌరవ ప్రదమైన జీవితం సాగిస్తారనే అభిప్రాయంతో ఆ రోజు శ్రీమతి ఇందిరాగాంధీ గారు ఈ చట్టం తీసుకురావడం జరిగింది. ఆ చట్టం తెచ్చిన కొన్ని మాసాలకే పి.వి. నరసింహారావు గారు కూడా ఇక్కడ ఆ చట్టం యొక్క ప్రభావం వల్ల , కొన్ని కారణాల వల్ల ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలగడం జరిగింది.

సా.5.50

అధ్యక్షా, ఒక స్పష్టమైన సందేశాన్ని జయప్రకాశ్ నారాయణ్ గారు ఈ సభ ముందు ఉంచడం జరిగింది. ఈ రిఫామ్స్ చట్టం 1973లో వచ్చిన తర్వాత కొందరి దళారులు, అధికారుల చేతిలో ఇది వజ్రాయుధంలా తయారైంది. ఉదాహరణకు ఈ మధ్య 355 మరియు 356 రెగ్యులేషన్ యాక్ట్‌ను ప్రభుత్వం తీసుకొచ్చిన తర్వాత కొన్ని కోట్ల రుపాయలు మధ్య దళారుల చేతులు మారిన విషయాన్ని సభ దృష్టికి తీసుకొస్తున్నాను. ఈ చట్టాన్ని పూర్తిగా సమర్థిస్తూ, ఈ చట్టాన్ని అమలు చేసే అధికార యంత్రాగం చిత్తశుద్ధితో వ్యవహరించినట్లయితే సంపన్నులతో పాటు బడుగు బలహీన వర్గాలకు అవకాశం కల్పించిన వారమవుతాము. భారతీయ కమ్యూనిస్టు పార్టీలు భూసంస్కరణల చట్టాన్ని ఈ రాష్ట్రంలో అమలు చేయాలని ఏ విధంగా కోరుతున్నాయో, ఈ రాష్ట్రంలో భూసంస్కరణ చట్టానికి శ్రీకారం చుట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం, ఈ రాష్ట్రంలో భూసంస్కరణల పేరు మీద పేదలందరికీ భూములను పంచింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నేతృత్వంలోని నాయకత్వం. ఈ భూసంస్కరణల చట్టం వలన వెస్ట్ బెంగాల్ కంటే ఆంధ్ర రాష్ట్రంలోని పేదలకు ఎక్కువ భూములు పంచిన విషయాన్ని ఉభయ కమ్యూనిస్టు సోదరులు గమనించాలని కోరుతున్నాను.

(అంతరాయం)

2004-09 వరకు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో భూసంస్కరణల చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలనే ఉద్దేశంతో మిగులు భూములు ఎక్కడైతే ఉన్నాయో ఆ భూములన్నింటినీ పంచాలనే ఉద్దేశంతో ఒక భారీ కార్యక్రమాన్ని తీసుకొని ఆ కార్యక్రమం ద్వారా పేదల మన్ననలను పొందుతున్నది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ చట్టం నిజంగా ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఆంక్షలతో ల్యాండ్ సీలింగు యాక్ట్ నడుస్తున్నది. ఈ రోజు ల్యాండ్ రిఫామ్స్ క్రింద చట్టం తీసుకురావడమంటే, ఇది ఒక చారిత్రాత్మక సంఘటన. ఈ చట్టాన్ని ఆధారం చేసుకొని ఎవరైతే దళారులు,

దీని మీద జీవిస్తున్న వారెవరైతే ఉన్నారో వారికి వజ్రాయుధం కాకుండా చూడాలి. జయప్రకాశ్ నారాయణ్ గారు చెప్పినట్లు ఇది నిజంగా తూచా తప్పకుండా, ఒక అధ్యయన కమిటికి రెఫర్ చేస్తే బాగుంటుంది.

శ్రీ డి.శ్రీధర్‌బాబు : అధ్యక్షా, సభ్యులు రంగారెడ్డి గారు మాట్లాడుతూ, మిడిల్ మెన్, పైరవీ కారుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే, జయప్రకాశ్ నారాయణ్ గారు మాట్లాడుతూ, అధికారులకు విస్తృత అధికారాలు ఇచ్చినట్లు అవుతుంది, ఇబ్బందులు పెట్టాలనుకునే అధికారులు వారికున్న అధికారాలతో అనేక సంవత్సరాల క్రింద తీసుకున్న ల్యాండ్ విషయంలో ఇబ్బందులు జరుగుతున్నాయని చెబుతున్నారు. వారు చెప్పిన ఫ్రాడ్, మిస్-రిప్రెజెంటేషన్, సప్రెషన్ ఆఫ్ ఫ్యాక్ట్స్, నోటీసు ఇవ్వకుండా కేసులను ఏవిధంగా ఓపెన్ చేస్తారో వారు చెప్పడం జరిగింది. First of all, ప్రొసీజర్ ప్రకారం, ఏదైతే సమాచారం వస్తుందో, ఆ సమాచారాన్ని గేదర్ చేసిన తర్వాత, అధికారులు ascertain చేసుకున్న తర్వాత, రికార్డులు వెరిఫై చేసిన తర్వాత, వారి పరంగా ఓపెన్ చేయడం జరుగుతుంది. నేరుగా ఏదో.. రసూల్‌ఖాన్ జీ...

جناب ڈی سریدھر بابو (Sri D.Sridhar Babu): رسول خاں صاحب نے کہا کہ کسی کے بارے میں کوئی خبر اخبار میں آجائے تو اس شخص کے خلاف کاروائی ہوسکتی ہے، ایسا نہیں ہوگا۔ رسول خاں صاحب کا جو apprehension ہے، اس کو میں دور کرتا ہوں۔ پرانے کیس کو open کئے ویسا نہیں ہوتا۔

ఈ అప్రెహెన్షన్ విషయంలో ప్రధానంగా పత్రికల్లో వచ్చిన వార్తలుగానీ, ఎవరో ఇచ్చిన సమాచారం మేరకు గానీ, అధికారులు లేక అధికార బృందం తెలుసుకున్న కొన్ని ప్రాథమిక నివేధికల ప్రకారం, సమాచారం పూర్తి స్థాయిలో తెప్పించుకుంటుంది. 1973వ సంవత్సరం కంటే ముందు ఎవరెవరికి ఎంత భూమి ఏ విధంగా ఉంది? ఈ ల్యాండ్ సీలింగ్ యాక్ట్ ప్రకారం ఎంత భూమి వారికి ఉండాలి? ఎంత సర్‌ప్లస్ భూమిగా డిక్లర్ చేయాల్సి ఉంది? అనే వివరాలను పూర్తి స్థాయిలో తెలుసుకున్న తర్వాత కేసు ఓపెన్ కావడం జరుగుతుంది.

ఇది కేవలం వ్యవసాయ భూమికి సంబంధించిన అమెండ్‌మెంటు యాక్ట్. ముస్లీం మైనారిటీ సోదరులకు దాదాపు అయిదు దఫాలుగా భూ-పంపిణీ కార్యక్రమం చేశాము. భూమి లేని నిరుపేదలైన మైనారిటీ సోదరులు ఎవరు ధరఖాస్తు చేసుకుంటే వారికి భూమినిచ్చే కార్యక్రమం ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసింది. రూ.5 లక్షల పై చిలుకు లబ్ధిదారులకు మేము పూర్తి స్థాయిలో భూమిని పంచిన తర్వాత ఈ కార్యాచరణను తీసుకోవడం జరిగింది. ఎవరికీ ఇబ్బంది రాకుండా, ఒక ప్రధానమైన కార్యక్రమం ద్వారా,

పేద వాళ్లకి మేలు చేయాలనే ప్రాథమిక ఉద్దేశం గనుక, సరైన విధానంలో ఎక్కడా ఇబ్బంది రాకుండా, మీరిచ్చిన సూచనలు సలహాలను కూడా దృష్టిలో పెట్టుకొని ముందుకు వెళ్లడం జరుగుతుంది.

అలాగే, సభ్యులు మల్లాది విష్ణు గారు రెగ్యులరైజేషన్ అంశాన్ని ప్రస్తావించారు. సీలింగ్ మిగులు భూముల్లో వ్యవసాయం చేస్తున్న పేద రైతులకు సంబంధించి ఇంకా పట్టా పాస్ పుస్తకాలు రాలేదు, వారందరూ ఈ కార్యాచరణలో భాగం కాకపోయినప్పటికీ ఎవరైతే ఆధీనంలో ఉన్నారో, వారిందరి విషయంలో రూల్స్ ప్రకారం కార్యాచరణ తీసుకొని, రెగ్యులరైజేషన్ కార్యక్రమంలో తప్పకుండా పరిశీలన చేస్తాం.

సభ్యులు పిల్ల సుభాష్ చంద్ర బోస్ గారు కూడా చెప్పారు. 2004వ సంవత్సరం తర్వాత పేద వారికి మేలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు, వారి జిల్లాకు సంబంధించిన ఒక ప్రధానమైన ఇష్యూని కూడా మా దృష్టికి తీసుకురావడం జరిగింది. సోదరులు లబ్బి వెంకటస్వామి గారు కూడా ఈ విషయంలో స్వాగతం చెబుతూ మాట్లాడటం జరిగింది. మేము చెబుతున్నాము ఈ ల్యాండ్ ఓనర్స్ ఎవరైతే ఉన్నారో, ఎవరికైతే మిగులు భూమిని సరైన విధానంలో డిక్లర్ చేయడం జరిగిందో, వారెవ్వరూ భయపడాల్సిన అవసరం లేదు. రిపోర్టులు తెప్పించు కుంటాము, అసెర్టేయిన్ చేసుకుంటాము, దాని తర్వాత కార్యాచరణను తీసుకొని ముందుకు పోవడం జరుగుతుంది. ఫ్రాడ్ జరిగిందని అసెర్టేయిన్ అయిన తర్వాతనే ఈ అమెండ్‌మెంట్ ద్వారా ఓపెన్ చేయడానికి ఆస్కారం తీసుకొని ముందుకు వెళ్లడం జరుగుతుంది. కోనేరు రంగారావు కమిటీ అనేక జిల్లాల్లో పర్యటించడం జరిగింది. క్రాస్ సెక్షన్ ఆఫ్ సొసైటీ, అటు ఎస్సీ, ఎస్టీ బలహీన వర్గాలకు, పేద వర్గాలకు చెందిన అనేక మందితో సంప్రదింపులు చేయడం జరిగింది. కోనేరు రంగారావు కమిటీ సిఫార్స్ చేసే ముందు, లా డిపార్ట్‌మెంటుకు సంబంధించిన అధికారులతో మాట్లాడి, లీగల్ ఒపీనియన్ కూడా తీసుకొని, చట్టబద్ధంగా చేసే కార్యక్రమంలో భాగంగానే, ఈ అమెండ్‌మెంటు విషయంలో ఒక నిర్ణయం తీసుకొని ప్రభుత్వానికి సిఫార్స్ చేయడం జరిగింది.

ఏది ఏమైనప్పటికీ ఇది పేద ప్రజలను ఉద్దేశించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకువస్తున్న ఒక ప్రత్యేకమైన కార్యక్రమం. వీరికి సంబంధించి ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి, గత ముప్ఫై సంవత్సరాల నుంచి అనేక మంది ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో 70 రికమండేషన్స్‌ను ఇస్తే, ఆ 70 రికమండేషన్స్‌ను అమలు చేయాలనేది రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఉద్దేశం. ప్రతి డిపార్ట్‌మెంటును అనుసంధానం చేసి, గౌరవనీయ కోనేరు రంగారావు కమిటీ సిఫార్సు మేరకు ఈ కార్యక్రమం చేస్తున్న నేపథ్యంలో, అందరూ కూడా స్వాగతించాలని కోరుతున్నాను. దీనిని సెలక్ట్ కమిటీకి రెఫర్ చేయాల్సిన అవసరం లేదు. ఎందుకంటే, కమిటీ సమావేశమైనప్పుడు క్రాస్ సెక్షన్ ఆఫ్ ద సొసైటీ పేరుతో ప్రతి జిల్లాకు వెళ్లడం

జరిగింది, అనేక మందిని కలవడం జరిగింది. రైతు సోదరులను కలిసారు, కమ్యూనిస్టు సోదరులను కలిసారు, పేదవారిని కూడా కలవడం జరిగింది. వారికి సంబంధించిన వినతిపత్రాలను కూడా తీసుకోవడం జరిగింది. ఆ వినతిపత్రాలను తీసుకున్న తర్వాత కమిటీ పరంగా తీసుకోవాల్సిన ప్రధానమైన కార్యాచరణను, రికమండేషన్స్ ఏ విధంగా చేయాలో న్యాయ నిపుణులతో చర్చించడం కూడా జరిగింది. ఈ విషయాలన్నింటినీ సభ దృష్టికి తీసుకొచ్చిన తర్వాత, We don't feel it necessary that it has to be referred to any Committee. నేను చెబుతున్నాను. పది మందికి మేలు చేసే కార్యక్రమం గనుక నేను గౌరవ సభులందరినీ కోరుతున్నాను, దీనిని స్వాగతించి మద్ధతివ్వాలని కోరుతున్నాను.

THE ANDHRA PRADESH LAND REFORMS (LAND CEILING ON AGRICULTURAL HOLDINGS)(AMENDMENT) BILL,2011 ( L.A.BILL NO. 21 OF 2011).

MR. DEPUTY SPEAKER: The A.P. Land Reforms (Land Ceiling on Agricultural Holdings) (Amendment) Bill, 2011 (L.A. Bill No. 21 of 2011) be taken into consideration.

( Pause)

The Motion was adopted and the Bill was considered.

**Clause 2, Clause 1 Enacting Formula and Long Title**

MR. DEPUTY SPEAKER: There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title.

(Pause)

The Motion was adopted and Clause 2, Clause 1 Enacting Formula and Long Title were added to the Bill.

రా.6.00

SRI D. SRIDHAR BABU (ON BEHALF OF REVENUE MINISTER): Sir, I beg to move:

"That the Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) (Amendment) Bill, 2011 be passed."

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) (Amendment) Bill, 2011 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

## 4. 2011, ఆంధ్రప్రదేశ్ సామాజిక ఆడిట్‌ను ప్రోత్సహించు మరియు అవినీతి చర్యలను నిరోధించు బిల్లు (ఎల్.ఎ.బిల్లు నెం.24/2011)

(ఆమోదించబడినది)

SRI D. MANIKYA VARA PRASADA RAO: Sir, I beg to move:

> "That the Andhra Pradesh Promotion of Social Audit and Prevention Of Corrupt Practices Bill, 2011 be taken into consideration."

MR. DEPUTY SPEAKER: Motion moved. బిల్లుకు సంబంధించి salient features ఏమైనా చెప్పగలరా?

శ్రీ డొక్కా మాణిక్య వర ప్రసాదరావు (గ్రామీణాభివృద్ధి, ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. శాఖా మంత్రి): అధ్యక్షా, National Rural Employment Guarantee Act అనేది యు.పి.ఏ. ప్రభుత్వం తీసుకురావడం జరిగింది. ఈ చట్టం ద్వారా దేశంలోని పేద ప్రజానీకానికి అనేకమైనటువంటి పనులు కల్పించి, వాళ్లు వలసలు వెళ్లకుండా, వాళ్ల గ్రామాల్లోనే వాళ్లు పనులు చేసుకునే విధంగా వాళ్లకు ఉపాధి కల్పించడం జరిగింది. ఈ చట్టం ద్వారా లక్షలాది మంది, కోట్లాది మందికి పేదప్రజానీకానికి మేలు జరుగుతోంది. ఈ జరిగే కార్యక్రమాలు ప్రతి గ్రామంలో జరుగుతున్నాయి. మన రాష్ట్రంలో దాదాపుగా 21,000 గ్రామ పంచాయతీల్లో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. అట్లాగే కోటి పైచిలుకుగా కూలీలు ఈ కార్యక్రమంలో పాలు పంచుకుంటున్నారు. కోట్లాది రూపాయలు కూలీలకు వేతనాల క్రింద ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా పేద ప్రజలకు అందాల్సిన లబ్ధి కొంత మధ్య దళారులు, స్కీములో పనిచేసే కొంత మంది ఉద్యోగుల వల్ల, లేకపోతే రక రకాల వ్యక్తుల వల్ల కొంత వరకు పిల్ఫరేషన్ జరుగుతోంది. వాటిని నివారించడం కోసం ప్రభుత్వం సోషల్ ఆడిట్ అనే ఒక కార్యక్రమాన్ని N.R.E.G.S. చట్టం ద్వారా తీసుకోవడం జరిగింది. ఈ సోషల్ ఆడిట్ ద్వారా వ్యవస్థలో జరుగుతున్న అనేకమైన అవకతవకలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి వచ్చాయి. ఈ పరిస్థితుల్లో ఈ పేద ప్రజల కొరకు కేటాయించిన డబ్బులు ఖచ్చితంగా వాళ్లకే చెందాలని, ఆ వర్గాల ప్రజలకే చెందాలని శ్రీమతి సోనియా గాంధీ ఆదేశం మేరకు, ప్రజల ఆకాంక్ష మేరకు ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఈ చట్టాన్ని పకడ్బందీగా ఇంప్లిమెంట్ చేసి, ఈ దేశంలో ఉన్న పేదరిక నిర్మూలన కొరకు, పేద ప్రజలకు అన్ని సౌకర్యాలు అందాల్సిన అవసరముందని, పేదలకు వేతనాలు అందాల్సిన అవసరముందని భావించి, జరుగుతున్న అవకతవకలపై ఒక విచారణ జరిపి, నేరస్థులనందరినీ శిక్షించాలనే ఉద్దేశంతో ఒక ట్రాన్స్‌పరెంట్ విధానాన్ని ప్రవేశపెట్టాలని మన రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించింది. అందుకనే ఈ చట్టాన్ని

తీసుకురావడం జరిగింది. ఈ చట్టంలో సోషల్ ఆడిట్ ద్వారా అవకతవకలకు పాల్పడిన వ్యక్తులను వారు చేసిన నేరాలను బట్టి, వారు చేసినటువంటి సంఘటనలను బట్టి, వారు చేసిన అవినీతి ఆరోపణలను బట్టి, బాధ్యులపై కేసులు నమెదు చేసి, వాళ్లను శిక్షించినట్లైతే, భవిష్యతులో ఎవరు కూడా ఈ N.R.E.G.S. కార్యక్రమాన్ని దుర్వినియోగం చేయకుండా ఉంటారు. పేద వర్గాలకు చెందినటువంటి ఏ సంక్షేమ పథకం కూడా దుర్వినియోగం కాకుండా ఉంటుదనే ఉద్దేశంతో, వాళ్లకే ఫలాలు చెందాలి కాబట్టి ఆ ట్రాన్స్‌పరెంట్ విధానం కోసం ఈ చట్టం అవసరమైంది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం చాలా విషయాలను పరిగణనలోకి తీసుకుని పకడ్బందీగా N.R.E.G.S. చట్టం అమలు జరగాల్సిన అవసరముంది కాబట్టి ఆ ట్రాన్స్‌పరెంట్ విధానం కోసం ఈ క్రొత్త చట్టం తీసుకురావడం జరిగింది. అందుకే ఈ Promtoion of Social Audit and Prevention of Corruption Act ను తీసుకురావడం జరిగిందని మీ ద్వారా సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

శ్రీ ఇ. లక్ష్మినారాయణ: ఉన్న ఈ చట్టాన్ని ప్రభుత్వం సభ ముందు ప్రవేశపెడుతున్నారో, అధ్యక్షా, సామాజిక ఆడిట్‌లో అవకతవకలకు పాల్పడే వాళ్లపై చర్యలు తీసుకునే నిమిత్తం ఈ విధమైనటువంటి చట్టం రావాల్సిందే. ఇటువంటి కేసులను విచారించడం కోసం జిల్లాకొక సంచార న్యాయస్థానాన్ని ఏర్పాటు చేయాలని నేను అభిప్రాయపడుతున్నాను. అదే విధంగా కేసుల పరిష్కారం కొరకు కూడా కాలపరిమితి ఉన్నట్లైతే బాగుంటుందని కూడా నేను భావిస్తున్నాను. అటువంటి మార్పులు, చేర్పులతో ఈ బిల్లును ప్రవేశపెడితే బాగుంటుందని, సెలెక్ట్ కమిటీకి పంపిన తరువాత ఈ బిల్లును ప్రవేశపెడితే బాగుంటుందని నేను భావిస్తున్నాను.

SRI THANGIRALA PRABHAKAR RAO (Nandigama): Thank you Sir, for giving me this opportunity. In the Bill it is stated that this may be called Andhra Pradesh Promotion of Social Audit and Prevention of Corrupt Practices Bill, 2011.

అధ్యక్షా, లాస్ట్ టైమ్ మనం చూశాం. అంబుడ్స్‌మెన్ సంస్థను పెట్టాలని, ప్రతి మండలంలో కూడా అంబుడ్స్‌మెన్ ఉండాలని చెప్పి పోయిన సారి సభలో మనం డిస్కషన్ చేయడం జరిగింది. But our Government has turned a deaf year to this Bill. N.R.E.G.S. లో చాలా అవకతవకలు జరిగి, కోట్లాది రూపాయలను దిగమింగినటువంటి అధికారులను ప్రక్క జిల్లాలకు బదిలీ చేశారు గానీ, వాళ్ల దగ్గర నుంచి ఏ మాత్రం ఒక రూపాయి కూడా రికవరీ పెట్టినటువంటి దాఖలాలు ఎక్కడా లేవు. మరీ ముఖ్యంగా చెప్పాలంటే, ఈ యాక్ట్ గురించి, every act is made for the benefit of common man అని మనం చెప్పుకుంటున్నాం. చట్టాలు తయారు చేస్తున్నాం. But, in practice 'no' becomes 'yes' by corruption. An Italian poet by name Dante in the 16th Century said that 'No' becomes 'Yes' by corruption. ఈ రోజున వినడానికి కూడా మనకు చాలా అసహ్యం వేస్తుంది. In India every inch is polluted by corruption. భారత దేశంలో ప్రతి అంగుళం కూడా అవినీతితో నిండిపోయింది.

ఈ రోజున భారత దేశంలో ఒక ప్రఖ్యాతమైనటువంటి ఒక సోషలిస్ట్ వ్రాసిన వ్యాసాన్ని నేను పొద్దునే చదివాను. Every inch is polluted by corruption. ఎక్కడ చూసినా కూడా అవినీతి, అవినీతి. మొన్నే పాపం గంగులీ గారు చెప్పారు. మొన్న ఒకటవ తారీఖున 2G Spectrum కేసు గురించి ఆయన చెప్పినటువంటి మాటలను ఊటంకించక తప్పదు. Today corruption in our country not only poses a grave danger to the concept of constitutional governance but it also threatens the very foundation of Indian democracy and the rule of law. The magnitude of corruption in our public life is so incompatible with the concept of socialist, secular and democratic republic. It cannot be disputed that where corruption begins all rights end. The corrupt practices undermines the very human rights, chokes development and undermines justice, liberty, equality and fraternity which are the democratic principles of the governance. It is a democratic principle of justice, liberty (social, economic and political), liberty of thought, expression, belief, faith and worship. కాబట్టి, నేను చెప్పేదేమిటంటే, మనకు ఉన్నటువంటి రాజ్యాంగ స్ఫూర్తిగా వచ్చినటువంటి గోల్డ్ అండ్ గోల్స్ వాటిని ఈ corruption అనే ఒక మాటతో మనకు ఉన్నటువంటి అవకాశాలను, స్వతంత్ర భారత దేశానికి ఉన్నటువంటి హోదాను కిల్ చేస్తుంది కాబట్టి, ఈ రోజున ఒక lenient bill. It is a lenient bill.. సార్, మీరు దీన్ని వినాలి. It must be very stringent Act and it should also be a serious Act. తప్పు చేసిన వాళ్లకు ఏదో మొక్కుబడిగా, మూడు నెలలో, రెండు సంవత్సరాలో శిక్ష వేస్తామంటే కాదు. It must create terror and horror in every heart. తప్పు చేసిన వాడికి భయం అనేది ఉండాలి. చట్టం ఉంది కాబట్టి ఇబ్బంది పడతాననే భయం తప్పు చేసిన వాడికి ఉండాలి. ఈ రోజున ఎవరైతే తప్పు చేస్తాడో, అవినీతి అక్రమాలకు పాల్పడుతాడో అతన్ని సమాజం నుండి వెలివేయాలి. He should be boycotted from the society. ఆ విధంగా చట్టం ఉండాలి. కాబట్టి stringent action ఉండాలి. చాలా సీరియస్‌గా చట్టం ఉండాలి. కానీ, ఈ యాక్ట్‌లో ఉండేటటువంటివన్నీ చాలా తేలికైనటువంటివి. ఇందులో 16 సెక్షన్స్ పెట్టారు. అందులోని సెక్షన్ 9 speaks about offences and penalties. Therefore, it is a very lenient bill and it is not a stringent one. This Bill should have been aimed at creating terror and horror in the minds of corrupt practitioners. But, ఇది చాలా సింపుల్‌గా ఉంది. ఇది పనికి రానటువంటిది. చేస్తే గట్టి గా చేయండి.. మళ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి వీలు లేకుండా చేయండి. Those who are involved in corrupt cases should not contest the elections. అని చెప్పండి. లేకపోతే మీకు ఓటు హక్కు తీసివేస్తామని చెప్పండి. అంతేగానీ, చిన్న, చిన్న శిక్షలు వేయడం వల్ల ప్రయోజనం ఉండదు. అవినీతికి పాల్పడిన వ్యక్తి నుండి ఏ ఒక రూపాయ అయినా ఇంతవరకు రికవరీ చేశారా? N.R.E.G.S. యాక్ట్ పెట్టారు. దాన్ని ఇంప్లిమెంట్ చేస్తున్నారు. ఒక రూపాయి కూడా అతని నుండి రికవరీ చేసిన దాఖలాలు ఇంతవరకు లేవు. కానీ, తప్పు చేసిన వ్యక్తి ప్రక్క జిల్లాకు బదిలీ అవుతున్నాడు. కాబట్టి ఈ యాక్ట్‌లో కొన్ని మార్పులు, చేర్పులు అవసరమని నేను భావిస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ఆల్ రైట్. కూర్చోండి ప్రభాకర్ రావు గారు. ఆంజనేయలు గారు మాట్లాడండి.

సా.6.10

శ్రీ జి.వి.ఎస్.ఆర్.ఆంజనేయులు (వినుకొండ): అధ్యక్షా, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ముందుగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. గతంలో కూడా సోషల్ ఆడిట్ జరిగింది. బొల్లాపల్లి మండలంలో 2009 సంవత్సరంలో జరిపిన సోషల్ ఆడిట్‌లో రూ.1.46 కోట్ల అవినీతి జరిగినట్లు తేలింది. అలాగే, 2010-11 సంవత్సరంలో సుమారు రూ.52 లక్షలు ఒక్క బొల్లాపల్లి మండలంలోనే గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అవకతవకలు జరిగినట్లు తేలింది. అయితే బాధాకరమేమిటంటే ఎవరైతే అవకతవకలకు పాల్పడ్డారో అలాంటి ఫీల్డ్ అసిస్టెంట్ల మీద చర్యలు తీసుకొని వారిని డ్యూటీ నుంచి తొలగించాలని, అవకతవకలకు పాల్పడిన వారి నుంచి అమౌంట్‌ను రికవరీ చేయాలని స్పష్టంగా హైకోర్టు డైరెక్షన్ ఇచ్చినా గానీ తాత్కాలికంగా వారిని ఆపి ఇప్పుడు ఆ ఫీల్డ్ అసిస్టెంట్లందరినీ హైకోర్టు ఉత్తర్వులు పక్కన పెట్టి ఎవరైతే డబ్బును మిస్‌యూజ్ చేశారో వాళ్ల చేతనే ఇప్పుడు పని చేయిస్తున్నారు. అట్లాగే సంవత్సరం క్రితం కేసులు పెట్టి FIR రిజిష్టర్ అయినప్పటికీ ఇంతవరకు ఒక్కరిని కూడా అరెస్ట్ చేయకపోవడం బాధాకరం. వారి నుంచి ఒక్క రూపాయి కూడా రికవరీ చెయ్యలేదు. సుమారు రెండు కోట్ల రూపాయలపైన అవినీతి జరిగితే ఒక్క రూపాయి కూడా రికవరీ చెయ్యలేదంటే ప్రజలకు ఏ విధంగా మెసేజ్ వెడుతుందనేది ఆలోచించాలి. హైకోర్టు ఇచ్చిన డైరెక్షన్‌ను గట్టిగా అమలు చేయాలి. సోషల్ ఆడిట్‌లో కేవలం కేవలం రూ.102 కోట్లు మాత్రమే అవినీతని వచ్చింది. వాస్తవానికి వేల కోట్ల రూపాయల అవినీతి జరుగుతున్నది. సోషల్ ఆడిట్‌లో చాలా లోపాలున్నాయి. ఆరు మాసాలకొకసారి కూడా ఈ సోషల్ ఆడిట్ జరగడం లేదు. రాష్ట్రంలో అనేక చోట్ల ఆరు మాసాలకొకసారి కూడా సోషల్ ఆడిట్లు జరగనివి ఉన్నాయి.

అదే విధంగా విలేజ్ లెవల్‌లో సోషల్ ఆడిట్‌లో అదే మండలానికి సంబంధించిన వారిని తీసుకుంటున్నారు. దానివల్ల ఫీల్డ్ అసిస్టెంట్లందరూ మిలాఖత్తై అక్కడ అవినీతి ఎక్కువ స్థాయిలో జరుగుతున్నది. వాస్తవంగా ఫీల్డ్ లెవల్‌లో ప్రజలకు తెలిసిన సత్యం ప్రకారం వేల కోట్ల రూపాయల అవినీతి జరుగుతుంటే కేవలం రూ.102 కోట్లు మాత్రమే సోషల్ ఆడిట్‌లో బయటికి రావడమనేది చాలా దురదృష్టకరం. సోషల్ ఆడిట్‌ను ఇంకా పటిష్టం చేయాలి. ప్రతి ఆరు మాసాలకొకసారి సోషల్ ఆడిట్‌ను సమర్థవంతం చేయాలి. స్థానికులను కాకుండా పక్క నియోజక వర్గాల నుంచి పక్క జిల్లాల నుంచి సోషల్ ఆడిట్ చేసే వాళ్లను తీసుకుంటే మెరుగైన ఫలితాలొస్తాయని తెలియజేస్తున్నాను. చాలా డబ్బులు అధికార దుర్వినియోగమవుతున్నాయి. NREGSలో వేల కోట్ల రూపాయలు అవినీతిమయమవుతున్నాయి. దాని

వల్ల అభివృద్ధి కుంటుపడుతున్నది. శాశ్వతంగా పనికొచ్చే పనులకు ఉపయోగిస్తే మన భావి తరాలకు మచి ఫలితాలొస్తాయి. భవిష్యత్తులో మెటీరియల్ కాంపోనెంట్‌ను పెంచి శాశ్వతంగా ఉపయోగపడే అభివృద్ధి పనులను చేపట్టినట్లైతే మెరుగైన ఫలితాలొస్తాయని ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను. అదే విధంగా సోషల్ ఆడిట్‌లో తప్పు చేసిన వారి మీద కఠినంగా చర్యలు తీ సుకోవాలి. ఇంత వరకు వారి నుంచి అమౌంట్ రికవరీ చెయ్యకపోవడం, కోర్టు డైరెక్షన్ వచ్చినా వారిని తీసెయ్యకుండా పని చేయించడం చాలా బాధాకరం. అంటే ప్రభుత్వానికి సంబంధించిన వ్యక్తులు గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఈ అవినీతిలో భాగం ఉంది కాబట్టి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరం.

అందుకే ఈ అవినీతిని ఆపాల్సిన అవసరమున్నది. అవినీతికి పాల్పడిన వారు ఎవరైనా సరే వారి మీద కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. దీనికి సంబంధించి మొబైల్ కోర్టులు రావడం అవసరమే. అయితే దాని నిర్వహణలో చాలా చిత్తశుద్ధి ఉండాలి. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నప్పుడే అవినీతి పరులపైన యాక్షన్ తీసుకోవడానికి అవకాశముంటుంది. దయచేసి ఇప్పటి నుంచైనా సరైన చర్యలు తీసుకొని అవినీతి జరగకుండా చూడాల్సింగా కోరుతున్నాను.

శ్రీ జి. మల్లేశ్ః అధ్యక్షా, మంత్రి గారు మంచి హృదయంతో తీసుకొచ్చిన ఈ బిల్లును మేం స్వాగతిస్తున్నాం. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కేంద్రంలో ఒక ప్రత్యేకమైన పరిస్థితులలో తీసుకురాబడింది. 65 సంవత్సరాల స్వాతంత్రోద్యమంలో పేదల దగ్గరికి ఇంత మంచి బిలు, ఇంత మంచి మంచి పథకం రాలేదనే విషయం ముమ్మాటికి నిజం. అయితే ఈ బిల్లు రావడానికి ఆనాడు మీ ప్రభుత్వం కూడా అధికారంలోకి రావడానికి సహకరించింది కూడా ఈ పథకమే. వామపక్ష పార్టీలు కేంద్ర ప్రభుత్వం యూపిఏ నెం.1 పైన బలమైన ఒత్తిడి పెంచి అతి జాగ్రత్తగా దీనికి రూపకల్పన చేసి ఈ పథకాన్ని పనిచేసే శ్రామికులకు గ్రామీణ వ్యవసాయ కూలీలకు పని కల్పించాలని మంచి చట్టం తీసుకరాబడింది. కానీ దీపం కిందనే చీకటి ఉన్నట్లు కొంత మంది చీకటి శక్తులు, కొంత మంది స్వార్థపరులు, ప్రజల సొమ్ము తినేవారు పథకాలు వేసి బినామీ జాబ్ కార్డుల పేర్లతో ఉండే వారి డబ్బులను కాజేశారు. జరగని పనులు జరిగినట్లుగా చూపించి డబ్బులు కాజేశారు. మిషన్ల ద్వారా పనులు చేయించి మనుషులు చేసినట్లుగా దొంగ లెక్కలు చూపించారు. ఎంత పకడ్బంధీ విధానాలను రూపొందించినా కోట్ల రూపాయలు దుర్వినియోగం చేయడం జరిగింది. ఆడిట్ కమిటీలు చెక్ చేస్తే కొద్ది కేసులు బయట పడ్డాయి. దీనికి సంబంధించి నేను చెప్పే విషయమేమిటంటే పెద్ద పెద్ద తిమింగలాలను వదిలేసి చిన్న చిన్న వారి మీద చర్యలు తీసుకోవడం జరిగింది. ఏది ఏమైనా ఈ బిల్లును మంచి ఉద్దేశంతో తీసుకొస్తున్నటువంటిది. దీనిని మేం హృదయపూర్వకంగా సమర్థిస్తున్నాం.

యస్.సి, యస్.టి వాడలకు సి.సి రోడ్లు వెయ్యాలనే సంకల్పంతో కొన్ని పనులు శాంక్షన్ చేశారు గానీ వాటిలో భారీ ఎత్తున అవినీతి జరిగే ప్రమాదమున్నది. దీనికి సంబంధించిన పనులు కొన్ని కారణాల వల్ల ఆగిపోయాయి. రాష్ట్ర వాప్తంగా అవినీతి మయం చెయ్యడానికి పథకం వేసుకొని ఉన్నారు గనుక అటువంటి అవినీతి జరగకుండా కాపాడాల్సిన అవసరం ప్రభుత్వానికున్నది. యస్.సి, యస్.టి వాడలలో చేసే పనులు వాళ్ల ద్వారానే చేయించాలి. NREGS గైడ్‌లైన్స్‌కు విరుద్ధంగా ఎలాంటి ప్రయత్నాలు జరగకుండా చూడాల్సిన అవసరమున్నది. స్పెషల్ ఆఫీసర్ల ద్వారా ఏజెన్సీలను ఫిక్స్ చేసి కాంట్రాక్టర్లకు ఈ పథకాన్ని ఇవ్వాలనే దుశ్చర్యకు కొద్ది మంది పాల్పడ్డారు. ఎక్కడా గ్రామ సభలు నిర్వహించకుండానే ఏజెన్సీలను ఫిక్స్ చేసి కాంట్రాక్టర్లను నియమించి కోట్ల రూపాయల డబ్బును కాజెయ్యాలనే కక్కుర్తి పది పదిహేను రోజుల నుంచి జరుగుతున్నది. నేను మనవి చేసేదేమిటంటే అలాంటివి భవిష్యత్తులో జరగకుండా ప్రభుత్వం యస్.సి, యస్.టి వాడలలో వాళ్లతోనే పనులు చేయించే విధంగా చూడాలి. NREGS గైడ్‌లైన్స్‌కు విరుద్ధంగా ప్రవర్తించకూడదు. ఈ బిల్లును మరింత పటిష్టపర్చవలసిన అవసరమున్నది. దీనిని ఇంకా బలపర్చే విధంగా చెయ్యడానికి కొద్ది సమయం తీసుకున్నా ఫరవాలేదు గానీ ఈ చట్టాన్ని అమలు చేయడం ద్వారా కోట్ల మంది పేద ప్రజలకు మనం సహాయపడినవారమవుతాం కనుక దీనిని మేం స్వాగతిస్తున్నాం.

మ.6.20

శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాస రావు (భీమిలి) : ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ప్రభుత్వానికి, మంత్రి గారికి ముందుగా నా అభినందనలు తెలియచేస్తున్నాను. దీనికన్నా ముందు మంత్రిగారు మంచి సమావేశాన్ని అన్ని పార్టీ సభ్యులతో ఏర్పాటు చేసి అందరి సలహాలు, సూచనలు తీసుకున్నారు. కొందరు సభ్యులు చెప్పినట్లుగా, ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా, యుపిఏ ప్రభుత్వం పెట్టిన మహాత్మా గాంధి ఎన్ఆర్ఇజిఎస్ పథకం మంచి పథకం. ప్రతీ పథకం వెనుక స్వార్ధ పరులుండడం, కొంత దుర్వినియోగం జరుగుతుంది. ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే, మన రాష్ట్రంలో ఈ పథకం చాలా సమర్ధవంతంగా చక్కగా జరుగుతుంది. అక్కడక్కడ కొన్ని చోట్ల అవకతవకలు జరగవచ్చు. చంద్రుని మీద మచ్చలా. కొన్ని చోట్ల జరుగుతుంది, అన్ని పార్టీల్లో ఉంది, ఒక పార్టీ అని కాదు. ఎవరు అవినీతికి పాల్పడినా వారిపై కఠినమైన చట్టం లేకపోవడం వల్ల అధికారులు స్టే ఆర్డర్ తెచ్చుకోవడం, ట్రాన్స్‌ఫర్స్ చేసుకోవడం జరుగుతోంది. అటువంటివి నిరోధించాలని తప్పకుండా వారిపై ఒక సంవత్సరం, రెండు సంవత్సరాలు శిక్ష అని ఇప్పుడు ఇందులో పెట్టారు. ఇప్పటికయినా దీని వల్ల చాలా మంచి జరుగుతుంది, కఠినంగా ఇంప్లిమెంట్ చేస్తూ, రాబోయే రోజులలో ఎటువంటి అవకతవకలు లేకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉంది. ఇది ప్రజల సొమ్ము సద్వినియోగం చేసుకోవలసిన అవసరం అందరి మీద ఉంది. దీని వల్ల రైతులకు కృష్ణా,

పశ్చిమ తూర్పు గోదావరి రైతులు కూలీ దొరకక ఇబ్బంది పడుతున్నారు. సక్రమంగా ఆలోచిస్తే, రైతులకు మంచి జరుగుతుంది. ఈ బిల్లును మనస్ఫూర్తిగా స్వాగతిస్తూ అభినందిస్తున్నాను.

శ్రీ ఎం. విజయ ప్రసాద్ (విశాఖపట్నం-పశ్చిమ)ః ఈ చట్టాన్ని ప్రవేశపెడుతున్నందుకు స్వాగతిస్తూ, ముందుగా మంత్రి గారిని అభినందిస్తున్నాను. గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ఏదయితే ఈ గ్రామీణ ఉపాధి పథకం ఉందో దానిలో అవినీతి జరిగింది. ఇది చాలా భారీఎత్తున జరిగింది. అవినీతి ఎవరు చేసారో వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒక్క విషయం గుర్తు పెట్టుకోవాలి. ఈ ప్రభుత్వం ఎక్కడా, ఏ తప్పు జరగకుండా ఇప్పుడు ఉన్న ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ప్రత్యేకమైన దృష్టి పెట్టి మంత్రులతో మాట్లాడి గ్రామీణ ఉపాధి పథకాన్ని ప్రాపర్‌గా ఏ ఉద్ధేశ్యంతో కేంద్ర ప్రభుత్వం పెట్టిందో, ఆ ఉద్దేశ్యంతో అమలుచేయాలని చట్టాన్ని తీసుకువచ్చింది. ఆ విషయం గౌరవ సభ్యులందరూ గమనించాలని తెలియచేస్తున్నాము. రూ.100 కోట్లు పైబడి అవినీతి జరిగిందని ఎక్కడైనా గుర్తిస్తే, సంచార న్యాయ స్థానాలను మండల హెడ్‌క్వార్టర్స్‌లో నియమించి వాటి ద్వారా వెంటనే అధికారులు ఎవరున్నా ఎవరు తప్పు చేశారో వారిపై వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకొనే విధంగా గ్రామ సభల ద్వారా ప్రతి ఒక్కరికి తెలియచేసే విధంగా చేస్తూ, అమలుచేస్తే, తప్పకుండా రెండవ వారు తప్పు చేయడానికి భయపడతారు. ఇది కొన్ని కోట్ల మందికి ఉపాధి కలిగిస్తున్న పథకం. తప్పకుండా దీని మీద ప్రత్యేకమైన దృష్టి పెట్టవలసిన అవసరం ఉంది. ఈ చట్టం చాలా మేలైన చట్టంగా భావిస్తూ స్వాగతిస్తున్నాను. మంత్రిగారిని అభినందిస్తూ నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. జయప్రకాష్ నారాయణ ః అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వాన్ని, మంత్రిగారిని ముందుగా అభినందిస్తున్నాను. మంచి ఉద్ధేశ్యంతో మంచి చట్టాన్ని తయారు చేశారు. దేశ చరిత్రలో ఒక సంక్షేమ పథకాన్ని ఎన్‌టైటిల్‌మెంట్‌గా, హక్కుగా చట్టబద్ధంగా ఏర్పాటు చేసిన మొట్టమొదటి చట్టం. అప్పుడు జాతీయ సలహా మండలలో నేను ఒక సభ్యుడిని. ప్రతి అక్షరం, మాట ఏర్చి కూర్చి చేసాను. రూ.7,000 కోట్లతో మన రాష్ట్రం అత్యధికంగా వినియోగిస్తుంది. కాబట్టి మనకు పొరపాట్లు దొర్లవచ్చు. అందుకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలి. ఈ చట్టాన్ని ఆహ్వానిస్తున్నాను. ఒక్క అభ్య ంతరం ఏమిటంటే, మూడవ సెక్షన్.

ప్రభుత్వ కుడి, ఎడమ చేతికి సంబంధం లేదు. భారత పార్లమెంట్‌లో 2009వ సంవత్సరంలో గ్రామ న్యాయ చట్టం తీసుకు వచ్చింది. కేంద్ర ప్రభుత్వం ప్రతీ మండలానికి ఒక సంచార న్యాయ స్థానం పూర్తిగా వారి ఖర్చుతో ఏర్పాటు చేసే చట్టాన్ని చేసి చేయండని అంటే, 5 సంవత్సరాలపాటు నిర్వహణ ఖర్చు భరిస్తామని అంటే చేయలేదు. ఒక సామెత ఉంది. విష్ణుమూర్తి ప్రత్యక్షమై ఏమి కావాలని అంటే, మేన

మామ చెవిలో వెంట్రుకలు కావాలన్నారు ఒకరు. కేంద్ర ప్రభుత్వం మండలానికి మీరు పెట్టండని అంటే మూడు సంవత్సరాల నుండి సభలో ప్రశ్నోత్తరాల్లో, జీరో అవర్‌లో, బడ్జెట్ ప్రసంగాలో, గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే ప్రస్తావనలో ప్రస్తావించినా బదిర శంఖారావమే తప్ప మరొకటి జరగలేదు. ఒక జిల్లాలో అంటే, కొన్ని జిల్లా సమూహాలకు ఒక సంచార న్యాయస్థానం పెడతారా? పూర్తిగా డబ్బు ప్రతీ మండలానికి ఏర్పాటు చేసే అవకాశం చట్టంలో ఉంటే, దానిని వినియోగించుకొని న్యాయస్థానాలు చేస్తె ప్రజలకు న్యాయం దొరుకుతుంది. మొక్కుబడిగా రెండు, మూడు జిల్లాలకు చేస్తే కార్, ఫోన్, ఫ్యాన్ తప్ప అక్కడ ఎవరూ ఉండరు. పని జరగదు. చట్టం సవరణ అవసరం లేదు. గ్రామీణ న్యాయ స్థానాలను భారత పార్లమెంట్‌లో చేసి చట్టం ప్రకారంగా న్యాయ శాఖా మంత్రిగారితో కూర్చొని సంప్రదించి దీనిని దానితో అనుసంధానం చేస్తే మన ఖర్చు భరిస్తుంది. జిల్లాకు ఒకటి కాకుండా, 50 ఏర్పాటు చేసుకోవచ్చు. ఆంధ్రప్రదేశ్‌కి సౌలభ్యం ఉంది. ఆ విధంగా చట్టం తయారు చేసాము. మన రాష్ట్రానికి మేలు జరగాలని ఇంటర్మీడియట్ పంచాయితీకి ఇక్కడ పెట్టాము. భారత దేశంలో చిన్న పంచాయితీలు ఉన్నవి మనకే. 1100 మన ఆంధ్రప్రదేశ్‌కే ఉంది. మూడు సంవత్సరాలు వినియోగించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం పట్టకుండా ఉంది. మంత్రిగారు, న్యాయ శాఖ మంత్రితో కూర్చొని హైకోర్ట్‌వారితో కూర్చొని చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. అశోక గజపతి రాజు : అధ్యక్షా, దీని ఉద్దేశ్యమయితే బాగా ఉందనిపిస్తోంది. దానిలో బేదాభిప్రాయం ఎవరికీ లేదు. సోషల్ ఆడిట్‌లు ఇంతవరకూ జరిగాయి. Universities have done the social audit. మా ఆంధ్ర యూనివర్సిటి మా ప్రాంతంలో స్టడీ చేసి మా ప్రాంతంలో ఎలా ఇచ్చారంటే, విపరితమైన రాజకీయ జోక్యం ఒక పక్కన, అర్నింగ్స్ గురించి చెప్పారు. ఎలా చెప్పాలంటే నాకు అర్థం కావడం లేదు. ఇక్కడున్న సంపాదన 75 శాతం ఎక్సైజ్‌కి వెళుతుంది. ఇది కాక వారి సంపాదన లిక్కర్‌కి వెళుతుందని చాలా అంశాలు చెప్పారు. సోషల్ ఆడిట్‌లో ..money is one angle and there is no difference of opinion on that. దాని మీద చూసినట్లయితే, మనందరం కఠినంగా ఉండవలసిన అవసరం ఉంది.

Sir, the programme is being implemented by an act of Parliament. It is a demand driving scheme. అక్కడ ఆ చట్టంలో ఏమి అంటున్నారంటే, డిమాండ్ రెవ్యూ స్క్రీన్‌లో ఉండాలి. గ్రామ సభలు సక్రమంగా జరగాలి. గ్రామస్థులకు తెలిసిన గ్రామ సభ అవ్వాలి. ఇప్పుడు గ్రామ సభలో ఏమి తెలియడం లేదు. There is no mention of the money involved. వారికి మామూలు కూలీ కన్నా శ్రమ పడితే రోజులు అదనంగా రావాలి. మామూలు కూలీ కన్నా శ్రమ ఎక్కువ కాబట్టి డబ్బు అదనంగా రావలసి ఉంది. డబ్బు దుర్వినియోగం అయిందని పత్రికలలో వ్రాస్తున్నారు. ఫోటోలు వస్తున్నాయి. దాని మీద చర్య తీసుకోవాలి. But the scheme is being misused in

more one way and funds mis-utilization is one such thing. అది కూడా అరికట్టవలసి ఉంటుంది. దాని గురించి కూడా ఆలోచించవలసిన అవసరం ఉంటుందని తమరి ద్వారా సభ దృష్టికి తీసుకు వస్తున్నాను.

సా.6.30

శ్రీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (మేడ్చల్): అధ్యక్షా, సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీమ్ పెట్టడం జరిగింది. గ్రామాల్లో పని అడిగితే చాలు పని ఇచ్చేందుకు ఈ పథకాన్ని తెచ్చారు. ఈ పథకం ద్వారా ప్రతి బీద వ్యక్తి కడుపునిండా భోజనం తినేందుకు అవకాశం ఉంటుంది. చాలా సంతోషించదగ్గది. నేను కేంద్ర ప్రభుత్వానికి, సోనియా గాంధీ గారికి, ప్రధాని మన్మోహన్ సింగ్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మన మంత్రి వర్యులు వరప్రసాద్ గారు ఈ శాఖను చేపట్టినప్పటి నుండి ఈ పథకం ప్రాపర్‌గా యింప్లిమెంట్ కావాలని శాయశక్తులా నిరంతరం కృషి చేస్తూ, సోషల్ ఆడిట్ అనే విధానాన్ని ప్రవేశపెట్టి, ఎక్కడా ఎటువంటి అవకతవకలు జరగకుండా చూస్తూ, ఎంత పయత్నం చేసినప్పటికీ, అక్కడక్కడా కొన్ని అవకతవకలు జరుగుతున్నాయి. వీటిని నివారించాలంటే, ఒక పకడ్బందీ విధానం, ఒక చట్టం ఉండాలని, ఈ బిల్లు ప్రవేశపెట్టినందుకు ఈ బిల్‌ని స్వాగతిస్తున్నాం, సంతోషాన్ని వ్యక్త పరుస్తున్నాం. దీన్ని పకడ్బందీగా యింప్లిమెంట్ చేయడానికి అన్ని రాజకీయ పార్టీలు అనుకొన్నప్పుడే ఇది వీలు పడుతుంది. నిజంగా బీద ప్రజలకు ఉపయోగపడే విధంగా చేయాల్సిందిగా నేను కోరుతున్నాను. మంత్రి గారు ఎంతో సీరియస్‌గా పనిచేస్తున్నారు. ప్రజలకు లాభం చేకూరే విధంగా యింప్లిమెంట్ చేస్తారని భావిస్తూ, ఈ బిల్‌ని స్వాగతిస్తున్నాం, సపోర్ట్ చేస్తున్నాం దీన్ని యునానిమస్‌గా పాస్ చేయాలని కోరుతున్నాం.

శ్రీ డి.వై. దాస్(పామర్రు): అధ్యక్షా, ఈ రోజు 2011వ సంవత్సరంలో 24వ బిల్లుగా ప్రవేశ పెట్టిన ఈ బిల్లు చాలా ప్రతిష్టాత్మకమైంది. ఇది బడుగు, బలహీన వర్గాల యొక్క అభివృద్ధి కోసం, వారి ఆర్థిక విధి విధానాలను అభివృద్ధి చేసే విధంగా ఉంది. సోనియా గాంధీ గారు, ప్రధాన మంత్రి గారి ద్వారా కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే ఈ నిధులను సక్రమమైన పద్ధతిలో ఖర్చు చేసేందుకు వీలుగా మన మంత్రివర్యులు శ్రీ వరప్రసాద్ గారు ఈ బిల్లు ప్రవేశపెట్టినందుకు వారికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ బిల్లు అమలులో అనేక అవకతవకలు గత సంవత్సరం జరిగిన మాట మనందరం గమనించాం. ఇది పేద వారికి సంబంధించిన బిల్లు. వారు తెలిసో, తెలియకో కొన్ని అవకతవకలకు పాల్పడ్డ సంగతి మనకు తెలుసు. ఈ సొమ్ముని పూర్తిగా వారి అభివృద్ధి కోసమే ఖర్చు చేసే పరిస్థితుల్లో వారికి అవగాహన సదస్సులు నిర్వహించి, అవగాహన కలిగించి, వారిని మోటివేట్ చేసి, ఎడ్యుకేట్ చేసి, విధి విధానాలను అమలు చేసిన పరిస్థితుల్లో, వారు పరిస్థితులను గమనించి ఏ విధమైన తప్పులు

లేకుండా, ప్రభుత్వ ఆదేశాల మేరకు వారు కూడా డిసిప్లిన్డ్‌గా ఈ సొమ్ము ఖర్చు చేసే విధంగా దోహదపడతారని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. వీరికి మోటివేషన్ కలుగజేయకపోతే, చట్టపరంగా తీసుకొనే చర్యల వల్ల వచ్చే కేసులకు లోనుకాకుండా, వీరు పేద వారు కాబట్టి, వారికి తగిన అవగాహన తప్పకుండా కలిగించాలి కాబట్టి అవగాహన సభలను ముందుగా పెట్టాలని కోరుతున్నాను. ఈ విధంగా ప్రవేశ పెడితే ఈ బిల్లు పేద, బడుగు, బలహీన వర్గాలకు సంబంధించిన బిల్లును కాబట్టి నేను ఈ బిల్ సమర్ధిస్తూ, నా మద్దతు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎమ్. ఉగ్రనరసింహారెడ్డి(కనిగిరి) : అధ్యక్షా, ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు. ఈ బిల్‌కి మా సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ఈ పథకం యొక్క విషయాన్ని గ్రౌండ్ స్థాయి నుండి ఆలోచించాలి. జాబ్‌కార్డు దగ్గర నుండి, ఫీల్డ్ అసిస్టెంట్, స్మార్ట్‌కార్డ్ ఏజంట్, టెక్నికల్ అసిస్టెంట్స్, ఇంజనీర్స్, ఎ.పి.ఓ.లు ఉంటారు. ఈ ఫీల్డ్ బిల్స్ వేశారని సోషల్ ఆడిట్ రిపోర్టు చెప్పింది. అక్కడ వాస్తవంగా పని జరిగినా, ఈ చిన్నచిన్న సమస్యల వల్ల సమస్యలేర్పడితే అక్కడ దోషులుగా స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్స్ గాని, టెక్నికల్ అసిస్టెంట్స్ గానీ, ఎ.పి.ఓ.లపై చర్యలు తీసుకొన్నారని వారి దృష్టికి తీసుకువెళ్లాం. తరువాత, గ్రామ సభ పెట్టి ఆడిట్‌లో చెక్ చేస్తే, పది, పన్నెండు లక్షల రూపాయల ఫ్రాడ్ జరిగిందని తేల్చారు. అదే సోషల్ ఆడిట్ వారు దాదాపు రూ.12 కోట్లు అని అన్నారు. కానీ పని జరిగింది రూ.8 కోట్లకు సంబంధించే. వారు ఇచ్చిన రిపోర్ట్స్ ఆ విధంగా ఉన్నాయి. ఇటువంటివన్నీ చేయకుండా, తప్పు చేసిన వారిని శిక్షించాలని క్రింది స్థాయి ఫీల్డ్ అసిస్టెంట్స్ పై చర్యలకు సిఫార్సు చేస్తున్నారు. వీటిని పర్యవేక్షిస్తున్న ఎమ్.డి.ఓ.లపై ఎటువంటి చర్యలు ఉండవు. ఎ.పి.ఓ.లపై ఎటువంటి చర్యలు ఉండవు. దొరేకేవారు క్రింది స్థాయి ఫీల్డ్ అసిస్టెంట్స్ మాత్రమే. వీరికి విద్యార్హత ఉందా అంటే అదీ లేదు. ఈ విషయాలను కూడా పరిశీలించి వీటిని గైడ్‌లైన్స్‌లో పెట్టి కరెక్టుగా ఎంక్వైరీ చేసి సరైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ : అధ్యక్షా , ఇది బడుగు బలహీన వర్గాల వారికి సంబంధించిన మంచి బిల్లు. మహిళా జనాభాలో 50 శాతం ఉన్న పేద వర్గాల మహిళలు పని చేసుకోవడానికి తమ గ్రామంలో, తమ ప్రాంతంలోనే పనిచేసుకోవడానికి ఈ పథకం ఉపయోగకరంగా ఉంటుంది. గ్రామీణ ప్రాంతాల నుండి జిల్లాల నుండి జిల్లాలకు వలస వెళ్లే చాలా మంది వలసలను కూడా ఆపగల్గిన పథకం ఇది. ఈ మంచి పథకాన్ని సక్రమంగా అమలుచేయాల్సిన బాధ్యత మన రాష్ట్రప్రభుత్వంపై మరియు గ్రామస్థాయిలో ఎవరైతే గ్రూపులు ఉన్నారో వారిపై కూడా ఉంది. ఈ ఉపాధి హామీ పథకం అనేక పథకాలకు వర్తింపజేస్తూ, గ్రామాల్లో అనేక మందికి ఉపాధి కల్పించడమే కాకుండా, పర్మనెంట్ అసెట్స్‌ని ఏర్పాటు చేయడానికి చాలా చక్కగా ఉపయోగపడుతుంది. గ్రామాల్లో రోడ్లు, రహదారులు కల్పించడమే కాకుండా, గౌరవ మంత్రి మాణిక్యవరప్రసాద్‌గారి సహకారంతో, వారి యొక్క ఆలోచనతో, అధికారులు

అంతా మంచి ఆలోచన చేయడం జరిగింది. ఎక్కువ డబ్బు కేటాయించి గ్రామాలను అభివృద్ధిచేయాలంటే కష్టమైన ఈ తరుణంలో, మండలానికి మూడు గ్రామాలు తీసుకొని, ఆయా కాలనీలన్నీ మంచిగా అభివృద్ధి చెందే విధంగా, సిమెంట్ రోడ్లు డ్రైయిన్స్ వేసే విధంగా నిర్ణయం తీసుకోవడం అనేది హర్షించతగ్గ విషయం. నేను హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నాను.

సా.6.40

అంతేకాకుండా గతానికి, ఇప్పటికీ గ్రూపుల్లో చాలా తేడా రావడం జరిగింది. ఎక్కడైతే గ్రూపులలో తేడాలు వస్తున్నాయో అక్కడ పది మందినికి కలిపి ఒక గ్రూపుగా ఏర్పాటు చేయడం, వికలాంగులను కూడా ప్రత్యేకంగా ఒక గ్రూపుగా ఏర్పాటు చేయడం, మహిళలకు సంబంధించి ఏర్పాటు చేసుకోవడం వంటివి అమలు జరుగుతున్నాయి. ఇంత పెద్ద యెత్తున పథకం జరుగుతున్నప్పుడు, ఇన్ని లక్షల కోట్ల రూపాయలతో పని జరుగుతున్నప్పుడు గ్రామ స్థాయిలో అనేకమంది దీన్లో ఇన్వాల్వ్ అయినప్పుడు, అందరూ, పేదవారు, అన్ ఎడ్యుకేటెడ్ అయినప్పుడు ఖచ్చితంగా దీంట్లో కొన్ని తేడాలు వచ్చే అవకాశముంటుంది. చాలా చోట్ల కొంతమంది స్థానిక నాయకులు పోస్ట్‌మాస్టర్‌తో కుమ్మక్కై అక్రమంగా డబ్బులు డ్రా చేసుకున్న పరిస్థితులున్నాయి కాబట్టి వాటిని నిరోధించాల్సిన అవసరముంది. ఈ బిల్లును నేను సమర్థిస్తూ మంత్రి గారి దృష్టికి రెండు విషయాలు తీసుకురాదలచాను. పెట్టుబడి వ్యయం మరియు కూలీల రేట్లు బాగా పెరిగిపోయి గిట్టుబాటు ధరలు లేక గ్రామీణ ప్రాంతాలలోని రైతాంగం చాలా ఇబ్బందులనెదుర్కొంటున్నారు. దాని గురించి కేంద్రానికి రెకమెండ్ చేయాలని నేను ముఖ్యమంత్రి గారిని కూడా కోరడం జరిగింది. అట్లాగే ప్లాస్టిక్ వాడకం బాగా పెరిగిన తరువాత గ్రామాలలో పారిశుధ్య పరిస్థితులు బాగా దెబ్బ తిన్నాయి. గ్రామీణ ఆర్థిక పరిస్థితులు బాగా లేకపోవడం వల్ల నిర్మల గ్రామాలుగా అమలు చేయడానికి కూడా పరిస్థితులు సహకరించని పరిస్థితి, అట్లాగే పచ్చదనం,పరిశుభ్రం అమలు చేయలేని పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వాటిని కూడా అమలు చేయటానికి వీలుగా ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమానికి కూడా అనుసంధానం చేయడానికి తగిన రిపోర్టును తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించవలసిన అవసరం ఉంది. ఎందుకంటే దీని వల్ల రెండు విధాలా లాభం ఉంటుంది. ప్రతీ గ్రామంలో ఇంచుమించు 70 శాతం పాపులేషన్ ఎవరైతే ఉన్నారో వారందరికీ జాబ్ కార్డులున్నాయి. జాబ్ కార్డులున్నాయి గానీ చాలా చోట్ల పనులు చూపించలేక పోతున్నాం. ఎందుకంటే అప్‌ల్యాండులో కొన్ని పనులుంటాయి గానీ డెల్టా ఏరియాలో ఎక్కడా పనులు చూపించలేని పరిస్థితి. కాబట్టి చట్టబద్ధంగా మీకు పని చూపిస్తామని ఏదైతే చెబుతున్నామో ఆ చట్టబద్ధంగా పని చూపించలేని పరిస్థితి అక్కడి అధికారులకు ఉంది. ఎందుకంటే మాకు పని లేదు, మాకు వ్యవసాయం పని కావాలన్నప్పుడు మనం చూపించలేని పరిస్థితి వస్తుంది. కాబట్టి అటువంటి ఇబ్బంది లేకుండా మనం వ్యవసాయానికి

అనుసంధానం చేస్తే వ్యవసాయం ఉన్న రోజుల్లో ఈ పని, మిగతా సమయంలో వేరే పని చూపించడానికి అవకాశం ఉంటుంది కాబట్టి అలా చేయాలని తెలియచేస్తూ ఇటువంటి చక్కటి బిల్లును చట్ట రూపంలో తీసుకు రావడానికి చేసిన ప్రయత్నాలను హృదయపూర్వకంగా సమర్థిస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు మరొక్కసారి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (మైలవరం): అధ్యక్షా, ఏదైతే ఈ బిల్లు ద్వారా మీరు తీసుకోబోతున్న చర్యలు, ఎవరైతే అవినీతి పరులున్నారో, ఎవరైతే తప్పు చేస్తారో వాళ్లందరి మీదా గట్టి చర్యలు తీసుకునే విధంగా ఉండాలని కోరుతూ ఈరోజు మహాత్మాగాంధీ గారి పేరు మీదున్న ఈ ఎన్ఆర్ఇజిఎస్ స్కీము రూ.1500 కోట్లతో ఎస్సీ, ఎస్టీ ఏరియాల్లో ప్రతి మండలంలో మూడు గ్రామాలకు కోటి రూపాయల నుంచి రెండు కోట్ల రూపాయల దాకా పనులు ఇస్తున్నారు. అంతేగాకుండా మండల కేంద్రాల్లో గ్రామాల మధ్య కనెక్టివిటీ రోడ్ల నిర్మాణానికి రూ.650 కోట్లు ఇస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ రోడ్లకు రూ.1500 కోట్లు ఇస్తున్నారు. ఈ రూ.2150 కోట్ల పనులను కాగ్ చెప్పిన విధంగా అధికార యంత్రాంగం ఏప్రిల్ నెల నుంచి అమలు చేయాలని జీఓలు ఇచ్చారు. ఆదరాబాదరాగా గ్రామ సభలు పెట్టి ఇష్టారాజ్యంగా పనులు రాసుకుని గ్రామాల్లో పనులను అమ్ముకుంటున్నారు. చాలా బాధగా ఉంది. మంత్రి గారిని నిజాయితీగా అడుగుతున్నాను. మీరు మహాత్మాగాంధీ గారి పేరు మీదున్న ఈ ఎన్ఆర్ఇజిఎస్ స్కీముని......

శ్రీ డి.మాణిక్య వరప్రసాదరావు: ఒక్క నిముషం .......

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు:వినండి సార్. మంత్రి గారిని మీ ద్వారా నేను అడిగేది రూ.1500 కోట్లతో ఎస్సీ, ఎస్టీ ఏరియాల్లో పనులు జరుగుతున్నాయి. రూ.650 కోట్లతో మండల కేంద్రాల్లో పనులు జరుగుతున్నాయి. ఈ విధంగా రూ.2150 కోట్లతో పనులను నిరహిస్తూ, తప్పు జరుగుతున్నదని చెబుతూ ఉంటే తప్పు జరిగిన తరువాత శిక్షిస్తామని అంటే ఎట్లా? నేను చెప్పేది ఏమిటంటే కాగ్ చాలా స్పష్టంగా మెటీరియల్ ఏవైతే ఉన్నాయో సిమెంటు, కంకర, ఇసుక ఇవన్నీ టెండర్ విధానం ద్వారా ఏప్రిల్ నుంచి ఇంప్లిమెంటు చేయమని జీఓలున్నాయి. కానీ ఏప్రిల్ ముందే గ్రామాల్లో వర్క్ ఎలాట్ చేసి ఇష్టానురాజ్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ఎంఎల్ఏలు అంతా దోచుకునే కార్యక్రమం జరుగుతున్నది. దయచేసి మీ ద్వారా నేను అడిగేది ఏమిటంటే కాగ్ చెప్పిన విధంగా ఏప్రిల్ నుంచి ఆ జీఓలను ఇంప్లిమెంటు చేసి టెండర్ విధానాల ద్వారా చేస్తే వందల కోట్ల రూపాయల డబ్బును కాపాడినట్లవుతుంది. తప్పు చేసిన అధికారులను నేను హెచ్చరిస్తున్నాను. "మీరు తొందరపడి వర్క్ ఎలాట్ చేస్తే ఇవాళ తప్పు చేసి జైల్లో ఉన్న అధికారులకు, ఏదైతే గతి పట్టిందో, ఎన్ఆర్ఇజిస్ పనులను మీరు ఇష్టారాజ్యంగా కట్టబెడితే మీరు కూడా జైలుకు వెళతారు". కాబట్టి కాగ్ చెప్పిన విధంగా టెండర్ విధానం ద్వారా పనులు అప్పజెప్పి డబ్బు

దుర్వినియోగం కాకుండా కాపాడండి. గ్రామాల్లో కొట్టుకు చస్తున్నారు. ఈ పనులను కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ఎంఎల్ఏలు పంచుకు తింటున్నారు. బాధతో వాస్తవాలు చెబుతున్నాను. దయచేసి అర్థం చేసుకుని పేదవాళ్ల డబ్బులను కాపాడండి. కొల్లేరు ప్రాంతంలో క్రిష్ణా జిల్లాల్లో, పశ్చిమ గోదావరి జిల్లాలో ఎన్ఆర్ఇజిఎస్ పనులు పేదవారికి ఇవ్వడం లేదు. కొల్లేరు ప్రాంతమని చెప్పి పక్కనబెడుతున్నారు. కాబట్టి ఆ ప్రాంతంలో కూడా ఎన్ఆర్జిఎస్ పనులు ఇవ్వాలని మీ ద్వారా కోరుతూ మంత్రి గారిని నిజాయితీగా సమాధానం చెప్పమని కోరుతున్నాను.

శ్రీ షేక్ మస్తాన్ వలి (గుంటూరు-తూర్పు)ః అధ్యక్షా, ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా ఈ భారతదేశంలో మహాత్మాగాంధీ కన్న కలలను సఫలీకృతం చేయాలనే ఉద్దేశంతో ఈ యుపిఎ ప్రభుత్వం తీసుకున్న గొప్ప చరిత్రాత్మకమైన పథకం ఇది. ఉదాహరణకు వంద జిల్లాలను ఈ దేశంలో తీసుకుని శాంపుల్గా ప్రయోగం చేస్తే గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగాన్ని రూపుమాపాలనే ఆలోచనతో, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కలుగజేయాలనే గొప్ప ఆలోచనతో గ్రామీణ వాతావరణంలో హింస వైపు మళ్లుతున్న నిరుద్యోగులను వారి సొంత గ్రామాలను అభివృద్ధి చేసుకోవడం కోసం ఈ యుపిఎ ప్రభుత్వం, యుపిఎ ఛైర్పర్సన్ సోనియాగాంధీ గారు తీసుకున్న గొప్ప సాహసోపేత నిర్ణయం. దీనికి ప్రధానమంత్రి గారు సపోర్ట్ చేసి వేల కోట్ల రూపాయలతో ప్రారంభం చేసిన ఈ పథకం ప్రారంభ దశలో వంద జిల్లాలను తీసుకున్నారు. దీని తరువాత రాహుల్ గాంధీ గారు దేశ వ్యాప్త పర్యటనలు జరిపి ఈ స్కీము వల్ల దేశంలో హింసాత్మక సంఘటనలు తగ్గుతున్నాయి, గ్రామీణ వాతావరణం బలోపేతం అవడం వల్ల ఈ దేశం ప్రపంచ దేశాల్లో గొప్ప దేశమవడానికి మహత్తరమైన అవకాశం కలిగిన పథకమనే ఆలోచనతో రాహుల్గాంధీ గారు ప్రధాన మంత్రి గారిని కలిసి దేశ వ్యాప్తంగా ఈ పథకాన్ని ప్రవేశ పెట్టాలని పార్లమెంటులో డిమాండ్ చేసిన తరువాత భారత దేశ వ్యాప్తంగా ఈ పథకాన్ని తీసుకు వచ్చారని నేను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

ఈ పథకం ఎందుకు తీసుకు రావడం జరిగింది? మహాత్మాగాంధీ గారు గ్రామీణ వాతావరణం బలోపేతమయితేనే భారత దేశం ముందుకు పోతుంది. గ్రామీణ వాతావరణంలో ఉన్న నిరుద్యోగులు వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడటం వలన, కకావికలం అవుతున్న ఆర్థిక వ్యవస్థని హింసాత్మకం వైపు మళ్లకుండా అరికట్టడం కోసం నిరుద్యోగులుగా ఉన్న ప్రతి కుటుంబంలో ఒక వ్యక్తిని తీసుకుని రెండు వందల రోజులను పని దినాలుగా కల్పించే ఆలోచన చేసినటువంటి పథకాన్ని ముందుకు తీసుకు వెళ్లాలనే ప్రయత్నం జరుగుతుంటే ఎక్కడో ఒకచోట 10, 20 శాతం ఇబ్బంది జరిగి ఉండవచ్చు. ఎక్కడో అధికారులు తప్పు చేస్తే దాన్ని పూర్తి వ్యవస్థ మీద నిరాశా నిస్పృహలు కలుగజేసే విధంగా మాట్లాడటం దురదృష్టక రం. ఇటువంటి పథకం వల్ల ప్రపంచ దేశాలన్నీ భారత దేశం వైపు చూస్తున్నాయి. ఇంత మహత్తర కార్యక్రమాన్ని ఏ విధంగా అమలు చేస్తారా అని చూస్తున్నారు. ఇవాళ కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ పాలిత

రాష్ట్రాలే కాదు, కాంగ్రెసేతర రాష్ట్రాల్లో కూడా ఈ పథకాన్ని మొదలు పెట్టి ముందుకు తీసుకు వెళుతున్న విషయాన్ని గౌరవ సభ్యులు గుర్తుంచుకోవాలి. ఈ విధంగా ముందుకు తీసుకు వెళుతున్న పరిస్థితుల్లో ఎక్కడన్నా అవినీతి జరిగితే ఆ అధికారులను బాధ్యులను చేసిన సంఘటనలు ఇవాళ ఆంధ్రదేశంలో జరుగుతున్నాయి. దీన్ని గౌరవ ముఖ్యమంత్రివర్యులు కిరణ్‌కుమార్ రెడ్డి గారు, గ్రామీణ ఉపాధి శాఖామాత్యులు డొక్కా మాణిక్య వరప్రసాద రావు గారు కొంత వ్యవసాయంతోనూ, గ్రామీణ వాతావరణంలో ఉన్న ఇందిర జలప్రభ పేరుతో ఆ గ్రామీణ వాతావరణంలో ఉన్న ఎస్సీలకు, ఎస్టీలకు న్యాయం జరగాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని ముందుకు తీసుకు పోతున్నారు.

సా.6.50

వారి వ్యవసాయం ముందుకు పోవాలి. వాళ్లున్న కాలనీలు అభివృద్ధి చెందాలని, ఇందిర జలప్రభ పేరుతో అనుసంధానం చేసి ముందుకు పోతుంటే, బలహీన వర్గాల వారు అభివృద్ధి చెందారని, ఓర్వలేని పరిస్థితి ఉంది. కొన్ని వేల కోట్ల రూపాయలతో లక్షల ఎకరాలను సాగులోకి తెచ్చే ప్రయత్నం జరుగుతోంది. చిన్నా చితక సమస్యలు వచ్చినప్పుడు సంచార న్యాయస్థానాల ద్వారా అవినీతిని అరికట్టే విధంగా ప్రభుత్వం ముందుకు పోవాలి. ఇటువంటి బిల్లును భూతద్దంలో చూపించి అడ్డుకోవడం మంచిది కాదు. చాలా దురదృష్టకరము. మీ పాలన హయాంలో ఎప్పుడైనా ఇటువంటివి ఆలోచన చేశారా? ఆంధ్ర రాష్ట్రంలోనే కాదు, భారత దేశ వ్యాప్తంగా జరుగుతున్న దానిని హర్షించాలని కోరుకుంటూ, ఈ బిల్లును ఆమోదించాలని కోరుకుంటున్నాను. మంత్రిగారు ప్రతిపాదించిన ఈ బిల్లును మనస్ఫూర్తిగా అభినందిస్తూ సోనియాగాంధీగారికి, రాహుల్ గాంధీగారికి జేజేలు తెలుపుతూ, ముఖ్యమంత్రిగారికి జేజేలు తెలుపుతూ, మంత్రిగారికి హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ ఈ బిల్లును సమర్థిస్తున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా, ఈ బిల్లు ఒక మంచి ఉద్దేశ్యముతో తీసుకువస్తున్నారు. దీనిని స్వాగతిస్తున్నాము. బిల్లులు, చట్టాలు ఎన్ని ఉన్నా వాటిని అమలు చేసేటప్పుడు చిత్తశుద్ధితో అమలు చేయకపోతే ఉపయోగం లేదు. ఈ రోజు జాతీయ ఉపాధి హామీ పథకం అనేది యుపిఎ-1 ప్రభుత్వంలో వామ పక్ష పార్టీల ఒత్తిడితో ప్రభుత్వం దీనిని తీసుకురావడం జరిగింది. ఇది చాలా పకడ్బందీగా తీసుకురావడం జరిగింది. అయినా దీనిలో దొంగలు పడుతున్నారు. దీని అమలు విషయంలో మంత్రిగారికి కొన్ని సూచనలు చేస్తున్నాము. మనకు వచ్చిన డబ్బు రు.8200 కోట్లు అయితే ఇప్పటి వరకు మనం రు.3200కోట్లు మాత్రమే ఖర్చు పెట్టాము. ఇంకా రు.5 వేల కోట్లు మార్చి నెలాఖరు వరకు ఖర్చు పెట్టాలి. మనం వచ్చిన డబ్బును సరిగా ఉపయోగించుకోలేపోతున్నాము. ఎందుకనేది సీరియస్‌గా ఆలోచించుకోవాలి. అదే విధంగా రాష్ట్రం మొత్తంలో 900 మండలాలలో కరవు ఉంది. ఈ కరవు

ప్రాంతాలలో వచ్చిన డబ్బును సరిగా ఉపయోగించ లేదు. జాబ్ కార్డు తీసుకున్న వారికి పనులు కల్పించి పనులు చేయించడంలో వెనుకబడి పోతున్నాము. ఎక్కడ లోపం జరుగుతుందో మంత్రిగారు గమనించాలి. రు.121లు కూలీ ఇవ్వాలని నిర్ణయించినా, రు.50ల నుండి రు.60ల కంటే ఎక్కువ కూలీ పడడం లేదు. దాని గురించి ఆలోచించాలి. సంవత్సరానికి 200 రోజులు పని కల్పిస్తామని అన్నా 50 రోజుల కంటే ఎక్కువ పని కల్పించడం లేదు.

మా నల్గొండ జిల్లాలో చందంపేటలో రు.35 లక్షల అవినీతి జరిగిందని ఎన్ని సార్లు చెప్పినా ఇంత వరకు చర్యలు తీసుకోలేదు. గుంటూరు జిల్లాలోని రాజుపాలెంలో రు.1.20 కోట్లు అవినీతి జరిగిందని ఉద్యమం నడిపి, కలెక్టరుకు తెలిపినా చర్యలు తీసుకోలేదు. దాని గురించి ఆలోచించాలి. ఫీల్డ్ అసిస్టెంట్సు ఫీల్డ్ మీద ఉండి పని చూసేవారు, వారికిచ్చే వేతనాలు సరిపోక అవినీతికి పాల్పడుతున్నారనే విషయం కూడా గమనించాలి. కూలీలకు రు.121లు ఇస్తున్నారని నిజానికి వారికి అంత వేతనం కూడా రావడం లేదని తెలిసింది. అందువల్ల వాడి కుటుంబాన్ని పోషించుకునేందుకు అవినీతికి పాల్పడుతున్నాడు. ఫీల్డ్ అసిస్టెంట్సుకు కనీస వేతనం ఇవ్వాలి. వాటిలో ఉన్న లోపాలను సరిదిద్ది పగడ్బందీగా నడిపిస్తే ప్రభుత్వానికి పేరు వస్తుంది, ప్రజలకు మేలు జరుగుతుంది. పనులు గుర్తించే దగ్గర, పనులు చేయించే విషయంలో అక్కడున్న యంత్రాంగం సరైన పద్ధతిలో స్పందించడం లేదు. దాని వల్ల మనం వెనుకబడి పోతున్నాము. రు.112 కోట్లు అవినీతి జరిగిందని చెప్పి మీ విచారణలో తేలింది. వాటిని రికవరీ చేయాలి. ఉద్యోగం నుండి తీసి వేయడమే కాదు తిన్న దానిని కక్కించాలి. రాజకీయ నాయకులైనా, ఏ స్థాయి ప్రభుత్వ అధికారులు అయినా వారి మీద చర్యలు తీసుకోవాలి. తప్పు చేసిన వారి మీద చర్య తీసుకొని, రికవరీ చేయాలి. అప్పుడే జాతీయ ఉపాధి హామీ పథకం యొక్క ఉద్దేశ్యము నెరవేరుతుంది తప్ప ఎన్ని బిల్లులు వచ్చినా, ఎన్ని చట్టాలు వచ్చినా చూసి మురిసి పోవడమే తప్ప ఇంకొకటి కాదు. మంత్రిగారు దానిని అధ్యయనం చేసి దానిలోని లోపాలను సరిచేసినప్పుడే అది అమలవుతుంది.

శ్రీ ఎ. సురేష్(ఎర్రగొండపాలెం): ఈ రోజు అసెంబ్లీలో గౌరవ గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రిగారు ప్రవేశ పెట్టిన ఆంధ్ర ప్రదేశ్ సామాజిక ఆడిట్‌ను ప్రోత్సహించి అవినీతి చర్యలను నిరోధించే చట్టానికి సంబంధించి చాలామంది సభ్యులు మాట్లాడారు. రెండవ సారి ఇలాంటి అవకాశం నాకు వచ్చింది. ప్రతిసారీ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు గౌరవ సభ్యులు బిల్లుల యొక్క ఆవశ్యకతను అందులోని ఇబ్బందులను సజెషన్సును మాత్రమే చెబుతున్నారు. గౌరవ సభ్యులందరూ ఒక విషయం మరచి పోయారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభను తే.19 ఆగస్టు, 2011న గవర్నరుగారు ప్రొరోగ్ చేశారు. తరువాత ఆర్డినెన్సు ద్వారా ఇది పాస్ అవడం జరిగింది. ఆది అమలులో ఉన్న విషయాన్ని మీ ద్వారా సభకు గుర్తు చేస్తున్నాను.

రా.7.00

అధ్యక్షా, ఈ రోజు చాలా మంది సభ్యులు ఈ బిల్లు గురించి ప్రస్తావించడం జరిగింది. ప్రభాకర రావు గారు ఈ బిల్లులో ఏమీ లేదు, దండగ మారి బిల్లు, ఇందులో దమ్ము లేదని వారు ఆవేదనను వ్యక్తం చేశారు. కరప్షన్ గురించి, ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ ప్రాక్టీసెస్ గురించి ఇక్కడున్న సభ్యులందరూ ఆవేదన వ్యక్తం చేశారు. బహుశ : ఈ బిల్లును వారు క్షుణ్ణంగా చదివి ఉండకపోవచ్చని భావిస్తున్నాను. ఈ బిల్లుకు సంబంధించి గవర్నమెంట్, ఈ సోషల్ ఆడిట్ గురించి, దానిని అమలు చేస్తున్నప్పుడు గుర్తించిన అవకతవకల గురించి సుదీర్ఘంగా చర్చించి, అలాంటి అవకతవకలకు పాల్పడుతున్న వ్యక్తులను ఏ విధంగా శిక్షించాలని ఆలోచించి దీనికి ఏ విధమైన ప్రక్రియను పెట్టాలని చాలా క్షుణ్ణంగా, చక్కగా పాయింట్‌ను స్పెసిఫిక్‌గా చెప్పడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఇంకొక సభ్యులు మాట్లాడుతూ ఇది అన్ ఎండింగ్ చట్టం, దీంట్లో టైమ్ లిమిట్ ఏమీ లేదని ప్రస్తావించడం జరిగింది. ప్రిన్సిపల్స్ ఆఫ్ నేచురల్ జస్టిస్‌లో justice delayed is justice denied అని చెప్పారు. కాబట్టి దానిని కూడా పరిగణలోకి తీసుకోవడం జరిగిందని తెలియజేస్తున్నాను. సోషల్ ఆడిట్ అనేది ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ చట్టంలో లేనప్పటికీ ఒక సంఘంలా ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి జవాబుదారీతనం, పారదర్శకత, స్వయంప్రతిపత్తిని కల్పించిన ప్రప్రథమ రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ ఎక్స్‌పెరిమెంట్, సక్సెస్‌ను చూసి జూన్, 30, 2011 సంవత్సరంలో భారతదేశంలో సోషల్ ఆడిట్‌ను ప్రవేశపెట్టడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, యు.పి.ఏ ప్రభుత్వంలో, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో, మన రాష్ట్రంలో కిరణ్‌కుమార్ రెడ్డి గారి నాయకత్వంలో, మంత్రుల నాయకత్వంలో ఈ ప్రక్రియను చేపట్టడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. నేను నాలుగు సజెషన్స్ చేయాలని అనుకున్నాను. ఈ మొబైల్ కోర్ట్స్ ప్రక్రియ ఏ విధంగా వచ్చింది, దీని ద్వారా సత్వరమైన న్యాయం ఏ విధంగా జరుగుతుంది, ఇది అవినీతి నిరోధక చట్టం, ఇది కేవలం ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ కి మాత్రమే వర్తిస్తుందనే రీతిలో మన సభ్యులందరూ మాట్లాడడం జరిగింది. దీంట్లో In the Preamble itself it is mentioned that the scheme is extended to all the Government schemes and programmes. సో, ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు... either fully funded or partially funded by the Government shall come under this Act అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. I have definite suggestions. The Act shall extend to all the schemes that are being taken up by the Government. వారు చెప్పినట్లు మండల స్థాయిలో, ఈ మొబైల్ కోర్టులను, డిస్ట్రిక్ట్‌కి ఒక యూనిట్‌గా తీసుకుంటే సరిపోతుంది. ఈ సామాజిక తనిఖీలలో

పదహారు వేల పై చిలుకు కేసులు బయట పడ్డాయి. వీటిని ఏ విధంగా చేయాలని జిల్లా కలెక్టర్లు తల పట్టుకొని కూర్చుంటున్నారు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు గ్రామీణాభివృద్ధి శాఖ రెవ్యూ మీటింగ్‌లో చెప్పడం జరిగింది. ఎవరైతే అవినీతికి పాల్పడుతున్నారో వారిని కఠినంగా శిక్షించవలసిన అవసరం ఉందని అన్నారు. భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ ఫార్వాడ్ స్టెప్ తీసుకోవలసిన అవసరం ఉందని ఈ మొబైల్ కోర్ట్సుని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చట్టంలో ఒక అంశం ఉంది. సోషల్ ఆడిట్ రిపోర్ట్‌ని ప్రధానాంశంగా తీసుకుంటామని చెప్పడం జరిగింది. సోషల్ ఆడిట్ మీద చాలా చోట్ల కంప్లెయింట్స్ రావడం జరిగింది. సోషల్ ఆడిట్‌కి సంబంధించి రిసోర్స్ పర్సన్స్, ట్రైనింగ్ పర్సన్స్ not fully trained and not fully equipped with rules and regulations and engineering practices. కాబట్టి సోషల్ ఆడిట్ రిపోర్ట్సుని ప్రధానంగా తీసుకొని మొబైల్ కోర్ట్సులో దోషులను శిక్షించడానికి ఉపయోగిస్తుందంటున్నారు. దానితోబాటు ప్రిన్సిపుల్స్ ఆఫ్ నేచురల్ జస్టిస్‌ని కూడా తీసుకోవలసిన అవసరం ఉందని మంత్రి గారిని కోరుతున్నాను. ఎవరైతే దోషులుగా నిలబడ్డారో వారికి కూడా అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. వారు కోరుకున్న విధంగా కాకుండా సూమోటోగా వారిని పిలిపించవలసిన అవసరం ఉంది. మండల వారీగా మొబైల్ కోర్టులు పెట్టాలని గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది. మొబైల్ కోర్టులు విలేజ్ టు విలేజ్ తిరుగుతున్నాయి. ప్రతి విలేజ్‌కి ఈ మొబైల్ కోర్టులు వచ్చి, అక్కడే సత్వరంగా వెరీ సింపుల్, స్పీడీ అండ్ అఫర్డబుల్ జస్టిస్ ఇచ్చే విధంగా ఒక ప్రక్రియను చేపట్టాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఒక ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఉంటారని చెప్పారు. సీనియర్ జడ్జిని అపాయింట్ చేస్తే బాగుంటుందని వారు చెప్పారు. గౌరవ సభ్యులు కేవలం రెండు, మూడు నెలల పనిష్మెంట్‌ని ఇస్తున్నారని, అట్లా కాకుండా ఇరవై సంవత్సరాల పనిష్మెంట్‌ని ఇవ్వాలని చెబుతున్నారు. ఎకనామిక్ అఫెన్సెస్ కాబట్టి పనిష్మెంట్‌తోబాటు recovery of the properties కూడా చాలా ఇంపార్టెంట్. భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ ఈ చక్కటి యాక్ట్‌కు పూనుకుందని తెలియజేస్తూ, ఈ మొబైల్ కోర్టులను అన్ని స్కీమ్స్‌కి వర్తించే లాగ చట్టంలో వెసులుబాటు కలిగించాలని కోరుకుంటూ, ఈ బిల్లును బలపరుస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బూరుగుపల్లి శేషారావు (నిడదవోలు): అధ్యక్షా, కొత్త సభ్యులకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మహాత్మా గాంధి జాతీయ ఉపాధి హామీ పథకం పేరులోనే గ్రామీణ ఉపాధి హామీ పథకమని క్లియర్‌గా పొందుపరచడం జరిగింది. సామాజిక తనిఖీలు నిర్వహించడంలో భాగంగా ఎక్కడైతే అవినీతి జరిగితే దానిని నిరోధించడానికి ఒక చట్టాన్ని తీసుకురావడం చాలా సంతోషం. అయినప్పటికీ కొన్ని విషయాలను చెప్పదలచుకున్నాను. మేము గ్రామ స్థాయి నుండి వచ్చిన వాళ్లము. స్థానిక సంస్థలనుండి వచ్చిన వాళ్లము. SJRY, JRY పథకాలకి అనుసంధానంగా, వాటి స్థానంలో తీసుకొచ్చిన పథకం సార్ ఇది. ప్రతి చోటకి జాతి వివక్ష లేకుండా, వర్గ, రాజకీయ వివక్షలు లేకుండా అందరికీ ఫలాలను అందించాలని కేంద్రప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. గతంలో

SJRY, JRY చూస్తే, ఇటు రాష్ట్రప్రభుత్వానికి, అదే విధంగా జిల్లా పరిషత్, మండల పరిషత్‌కి కొంత కాంపొనెంట్‌ని ఇవ్వడం, దానితోబాటు గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీలకు కొంత పర్సెంటేజీలను అలాట్ చేయడం, దానితోబాటు వీకర్ సెక్షన్స్, ఎస్.సి లాంటి వాళ్లను ఇందులోకి తీసుకురావడం ప్రధానమైన అంశం. JRY, SJRY స్థానంలో వచ్చినటువంటి పథకమిది. ఇవ్వాళ ఆ నిధులు ఆగిపోవడం వల్ల చాలా గ్రామాలకు సానిటేషన్ కూడా చేయడం లేదు. ఆ విధమైన ఇబ్బందులలో లోకల్ అడ్మినిస్ట్రేషన్స్ ఉన్నాయి. ఒక ప్రధానమైన విషయాన్ని మీ ద్వారా మంత్రి గారికి, ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. వివక్ష లేకుండా పాపులేషన్ వైజ్ ఈ గ్రాంట్లను ప్రతి ఒక్కరికీ అందించవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. రైతులు ఇబ్బంది పడే పరిస్థితులున్నాయి. కూలీ రేట్లు పెరిగి, భూములు దొరకక చాలా ఇబ్బంది పడే పరిస్థితులున్నాయి కాబట్టి దానికి కూడా ఈ పథకాన్ని అనుసంధానం చేయాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

రా..7.10

శ్రీ కె.వెంకట్రామి రెడ్డి(ధర్మవరం): అధ్యక్షా, ఫిబ్రవరి 2, 2006లో అనంతపురం జిల్లాలో ముఖ్యంగా అపుడున్న కరవు పరిస్థితుల్లో రైతులు ఆత్మహత్యలకు పాల్పడడాన్ని, వలసలు పోతున్న కారణంగా అప్పటి పరిస్థితులను అన్నింటినీ అధ్యయనం చేసి సోనియాగాంధీ గారు 2004లో అనంతపురం జిల్లాకు వచ్చినపుడు రైతులను ఆదుకోవాలని కోరగా, 2006లో మన్మోహన్ సింగ్ గారు, సోనియా గాంధీ గారు, రాజశేఖర రెడ్డి గారు శింగనమల నియోజకవర్గంలోని బండ్లపల్లెలో దేశవ్యాప్తంగా చేస్తున్న కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ముఖ్యంగా దీని ఉద్దేశం పేద ప్రజలకు పని దొరక్కపోవడంతో వలసలు వెళుతున్నారు కాబట్టి, ఉపాధి లేక ఇబ్బంది పడుతూ పస్తులుంటున్నారు కాబట్టి వారికి పని కల్పించాలనే ప్రధాన అజెండాతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ కార్యక్రమం చేపట్టిన తరవాత మేం గ్రామాలకు వెళ్లినపుడు ప్రజలు మాకు సర్పంచ్ పదవి కావాలని, ఎంపీటీసీ పదవి కావాలని అడిగేవారు కాదు. మాకు ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టు ఇప్పించమని అడిగేవారు. ఏమిటయ్యా, ఫీల్డ్ అసిస్టెంట్ అంటే చాలా డిమాండ్ ఉందని విచారిస్తే అప్పట్లో ఫీల్డ్ అసిస్టెంట్‌కు ఉన్న డిమాండ్ దేనికీ లేదు. ఏమి జరుగుతున్నదంటే ఉపాధి పనుల్లో మస్టర్లు వేయడంలో గానీ, వచ్చిన వారిని రానట్లుగా, రాని వారిని వచ్చినట్లుగా రాసుకుంటూ ఎవరైతే అనుకూలంగా ఉంటారో వారికి మేలు చేసే విధంగా జరిగిన సంఘటనలున్నాయి. తరవాత దీనిని ఇంకా పకడ్బందీగా అమలుచేయాలని, అర్హులకు సక్రమంగా అందించాలనే ఉద్దేశంతో సోషల్ ఆడిట్ పెట్టి క్రమబద్ధీకరించడం జరిగింది. దీనిలో ముఖ్యంగా అప్పుడు జరిగినదేమంటే ఉదయం 7గంటలకు వెళ్లి 10గంటలకు వరకు పనిచేస్తే రోజుకు 100, 120 రూపాయలు డబ్బు పొందేవారు. ఏ గ్రామం నుంచి ఎవరు ఎంత పని చేశారో ఆ క్వాంటిటీని లెక్కలోకి తీసుకొని వారు చేసిన పనికి తగిన విధంగా డబ్బులు ఇవ్వాలని పనిని ఆధారంగా చేసుకొని డబ్బులు చెల్లించే కార్యక్రమం

చేస్తున్నారు. అప్పట్లో ఎంత మంది జాబ్ కార్డులు కావాలంటే అంత మందికి ఇచ్చేవారు. ధనవంతులు కూడా జాబ్ కార్డులు పొంది వారు కూడా డబ్బులు పొందేవారు. ఆ విధంగా జరుగుతున్న అక్రమాలను అరికట్టాలనే ఉద్దేశంతో మస్టర్‌లో ఉన్నవారికి వారికి మాత్రమే డబ్బులు చెల్లించాలని, అనర్హులకు జారీ చేసిన జాబ్ కార్డులను తొలగించడం జరిగింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: వెంకట్రామిరెడ్డి గారూ సజెషన్స్ చేయండి.

శ్రీ కె.వెంకట్రామి రెడ్డి: అధ్యక్షా, నేనెక్కడా డీవియేట్ కావడం లేదు. కచ్చితంగా సబ్జెక్ట్ మీదనే చెబుతున్నాను. అదే విధంగా క్వాంటిటీ ప్రకారం చేయడం జరుగుతుంది. చేసిన పనులకు కూడా బ్యాంకులు, పోస్టాఫీసుల ద్వారా చెల్లింపులు రెండు వారాలలోపు డబ్బును నేరుగా వారి అకౌంట్లకే జమ చేయడం జరుగుతుందంటే దళారీ వ్యవస్థను పూర్తిగా తొలగించాలని నిర్ణయం తీసుకోవడం వల్లనే జరిగింది. దీని ద్వారా ఇపుడు సిసి రోడ్లు గానీ, డబ్ల్యుబిఎం రోడ్లు గానీ వేస్తూ ఆస్తులు రూపొందించడం జరుగుతోంది. గ్రామాల్లో వేలకోట్ల రూపాయలు ఖర్చు పెట్టి కార్యక్రమాలు చేశామంటే చేశామని కాకుండా భవిష్యత్తు తరాలకు మనం చేస్తున్న కార్యక్రమాలు అసెట్స్ క్రియేట్ చేయాలని చేపట్టడం జరుగుతుంది. సిసి రోడ్లు అధికార పార్టీకి అనుకూలంగా ఉండేవారి కోసం వేస్తున్నారని ప్రతిపక్షాలు చెబుతున్నారు. కానీ ఎక్కడ అటువంటి అవకతవకలు జరిగినా ఈ చట్టం కిందకు తీసుకురావడం వల్ల శిక్షించడం జరుగుతుంది. దానిలో ఎటువంటి ఇబ్బంది లేదు. ఈ చట్టం ప్రకారం ఆర్ఆర్ చట్టాన్ని కూడా ఉపయోగించి ఎవరైతే ఫీల్డ్ అసిస్టెంట్లు గానీ, మస్టర్ రోల్స్ వేసేవారు కానీ, ఎండీఓ గానీ, టెక్నికల్ సిబ్బంది గానీ అవకతవకలకు పాల్పడ్డారో, భాగస్వాములయ్యారో వారందరినీ ఈ చట్టం కిందకు తీసుకరావాలని కోరుతున్నాను. గతంలో ఇటువంటి సంఘటనలు జరిగాయి. అసలు జరగలేదని నేను చెప్పడం లేదు. గతంలో పనికి ఆహార పథకంలో కూడా అవకతవకలు జరిగాయి. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన బియ్యం కాంపొనెంట్‌తో చేసిన పనులేమంటే, మస్తాన్ ఇంటి దగ్గర నుంచి నా ఇంటి వరకు, మరలా మస్తాన్ ఇంటి నుంచి రామిరెడ్డి ఇంటివరకు వేస్తారు. రెండు రోడ్లు వేసినట్లు చూపించి తీసుకొన్న బియ్యం ఎటు పోయిందో అందరికీ తెలుసు. ఇపుడు అటువంటి అక్రమాలు లేకుండా పారదర్శకంగా ఉండాలని అవినీతికి చోటు లేకుండా చేయాలన్న సదుద్దేశంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. దీనికి ఈ రోజు పెట్టిన బిల్లులో కూడా చట్టపరంగా శిక్షించేందుకు చట్టం ద్వారా అక్రమాలకు పాల్పడిన వారి ఆస్తులను జప్తు కూడా చేయాలని కోరుకుంటూ ఈ బిల్లుకు నా పరిపూర్ణ మద్దతును తెలియజేస్తున్నాను.

శ్రీ డి.మాణిక్య వరప్రసాద రావు: అధ్యక్షా, ఈ బిల్లుపై దాదాపు 18మంది తమ అమూల్యమైన సూచనలు, సలహాలు ఇచ్చారు. వారందరూ కూడా ఈ చట్టాన్ని తేవడంలో ప్రభుత్వ ఉద్దేశాన్ని సమర్థిస్తూ ఈ చట్టం వల్ల పేద ప్రజలకు మేలు జరుగుతుందనే ఉద్దేశాన్ని వారు వ్యక్తం చేస్తూ సూచనలు చేశారు. ఈ

రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారికి ఎంత కమిట్‌మెంట్ ఉంటే ఇంత గొప్ప చట్టాన్ని దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వమూ చేయలేని చట్టాన్ని మన రాష్ట్ర ప్రభుత్వమే తీసుకురావడం జరిగిందని ఈ సందర్భంగా మీద్వారా సభ్యులకు గుర్తు చేస్తున్నాను. చాలా మంది సభ్యులు మాట్లాడారు. లక్ష్మీనారాయణ గారు స్పీడీ ట్రయల్ జరగాలని సూచించారు. ఈ చట్టం ద్వారా స్పీడీ ట్రయల్ జరుగుతుందని తెలియజేస్తున్నాను. సమన్స్ ట్రయల్ జరుగుతుంది కాబట్టి అక్రమాలు గుర్తించడానికి, దోషులను శిక్షంచడానికి అవకాశముంటుందని తెలియజేస్తున్నాను. వారి సూచనలను తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటామని తెలియజేస్తున్నాను. ఆంజనేయులు గారు మాట్లాడుతూ చాలా మంది మీద అవినీతి ఆరోపణలు వచ్చాయని వారి మీద చర్యలు తీసుకోవాలని కోరారు. దోషుల మీద తప్పకుండా ప్రొసీజర్ ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను. ప్రభాకర్ గారు మాట్లాడుతూ అవినీతి మీద చాలా సీరియస్‌గా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉండబట్టే ఈ చట్టం తీసుకురావడం జరిగిందని, ఈ చట్టాన్ని తేవడం వల్ల అవినీతికి వ్యతిరేకంగా పనిచేసే ఆలోచన ఉంది కాబట్టే ముఖ్యమంత్రి గారు కూడా అవినీతికి చాలా వ్యతిరేకంగా ఉన్నారు కాబట్టే ఈ చట్టం తీసుకరావడం జరిగింది. ఈ చట్టం ద్వారా రాష్ట్రంలో పేద ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు చేపట్టినా దుర్వినియోగం చేసే వారిపై చర్య తీసుకుంటామని మీ ద్వారా హామీ ఇస్తున్నాను. వారు ఏ ఉద్దేశంతో సూచనలు ఇచ్చారో అదే స్ఫూర్తితో అంత కంటె జాగ్రత్తగా పని చేయాలనే ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. అదే విధంగా వినుకొండ శాసనసభ్యులు బొల్లాపల్లి మండలంలో అవకతవకలకు పాల్పడిన అధికారుల మీద చర్యలు తీసుకోలేదని అన్నారు. చాలా మంది టెక్నికల్ అసిస్టెంట్ల పైన, ఏపీవోల పైన, అధికారుల పైన చర్యలు తీసుకోవడం జరిగింది. చర్యలు తీసుకున్న తర్వాత కోర్టు ఉత్తర్వులు రావడం వల్ల కొంత పెండింగ్‌లో ఉంది. వారి పైన ప్రొసీజర్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. అదే విధంగా మిత్రులు, పెద్దలు మల్లేశ్ గారు మాట్లాడుతూ మంచి చట్టాన్ని తీసుకొచ్చారని చెబుతూ, యూపీఏ ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకొచ్చినందున పేదలకు ఉపయోగపడాలని చెప్పారు. అవినీతికి వ్యతిరేకంగా ఈ చట్టాన్ని తెచ్చారని చెబుతున్నా సిసి రోడ్ల విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. వారి ఆలోచనను తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటాం. అవంతి శ్రీనివాస్ గారు చట్టాన్ని సమర్థిస్తూ ఇలాంటి చట్టాన్ని తెచ్చినందుకు ప్రభుత్వాన్ని అభినందించారు. డా.జయప్రకాశ్ నారాయణ గారు కొన్ని సూచనలు చేశారు. గ్రామ న్యాయాలయాలున్నాయి, వీటిని మీరు ఎందుకు తీసుకొచ్చారని ప్రశ్నించారు. వారి సూచనలను కూడా తప్పకుండా పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను. ఈ పథకంలో అవినీతిని నివారించాలని, సంక్షేమ కార్యక్రమంలో అవినీతికి పాల్పడిన అధికారులను చట్టం ముందు నిలబెట్టాలని మా ఉద్దేశం. వారు ఏ స్ఫూర్తితో గ్రామ న్యాయాలయాల గురించి చెప్పారో, వాటిని కూడా పరిశీలిస్తాం, తగిన సమయంలో ఆలోచిస్తామని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను. అశోక గజపతి రాజు గారు మాట్లాడుతూ చాలా రకాల అవినీతి ఉందని చెప్పారు. వాటినన్నింటిని పరిగణనలోకి తీసుకోబట్టే చాలా డీటైల్డ్‌గా చట్టం తెచ్చే ముందు ఎంక్వైరీ చేశాం, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతోబాటు చర్చించి, ఇలాంటి

చట్టం తీసుకువస్తే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు పేద ప్రజలకు అందుతాయా అని పరిశీలించి, శాసనసభ్యులతో కూడా మాట్లాడిన తరవాత, నిపుణులతో చర్చించిన తరవాత మనకున్న పరిమితులకు లోబడి ఈ చట్టం తేవడం జరిగింది. వారి ఆందోళనలను, సూచనలను గమనంలో పెట్టుకున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న పరిమితులకు లోబడి ఈ చట్టం తేవడం ద్వారా అవినీతిని నిర్మూలించాలని ప్రయత్నం చేస్తున్నాం. జయప్రకాశ్ నారాయణ గారు, వంగా గీత గారు కొన్ని సూచనలు చేశారు. రైతులకు ఉపయోగపడే విధంగా చేయాలన్నారు. ఈ మధ్య కాలంలో చాలా విషయాలలో రైతులు కొన్ని రకాల పనులు ఈ కార్యక్రమం ద్వారా చేసేందుకు కొన్ని సూచనలు చేశారు. రైతులకు సంబంధించి ఇంకా కొన్ని కార్యక్రమాలను సూచించారు. వాటిని కూడా పరిగణనలోకి తీసుకొంటామని తెలియజేస్తున్నాను. ఈ విషయమై ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశాం. కేంద్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చిన వెంటనే తప్పకుండా ఆలోచన చేస్తామని మీద్వారా వారికి తెలియజేస్తున్నాను.

రా.7.20

అధ్యక్షా, దేవినేని ఉమా మహేశ్వరరావు గారు మాట్లాడుతూ చాలా అవినీతి జరిగిపోతున్నది, దోచుకుంటున్నారు, మంత్రి గారికి నిజాయితీ ఉంటే సభలో చెప్పాలన్నారు.

(ఈ సందర్భంలో శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు మాట్లాడటానికి మైక్ ఇవ్వమని కోరారు)

నన్ను పర్సనల్‌గా అడుగుతున్నారో లేక సూచన చేశారో నాకు అర్థం కాలేదు.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు(మైకు లేకుండా) ః సూచన చేశాను.

శ్రీ డి.మాణిక్య వరప్రసాద రావు ః సూచన అయితే పరవాలేదు. నన్ను పర్సనల్‌గా అడుగుతున్నారేమోనని ఇందాకటి నుంచి బాధపడుతున్నాను. నిజాయితీ విషయంలో నేనైతే ఎవరి నుంచీ నేర్చుకోవలసిన అవసరం లేదు. నిజాయితీ అంటే ఏమిటో నాకు తెలుసు. నా జీవితమే నిజాయితీకి నిదర్శనం. మీరు టెండర్లు పిలవాలన్నారు. టెండర్లు పిలవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జీఓ నెం.42 ఇచ్చింది. పేదవాళ్లకు పనులు జరగాలి కాబట్టి ఆ జీఓ తెచ్చింది. ఎందుకండీ అన్ని సూచనలు?

(ఈ సందర్భంలో శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు తిరిగి మైక్ ఇవ్వమని కోరారు)

కూర్చోండి. నేను చెబుతాను. ఈ సంక్షేమ కార్యక్రమాలు చాలా సంవత్సరాల నుంచి జరుగుతున్నాయి. NREGS పథకం వచ్చి అయిదు సంవత్సరాలవుతున్నది. అనేక కార్యక్రమాలు

జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారు వచ్చాక మేము ఒక ఆలోచన చేశాం. ఎస్సీ, ఎస్టీ కాలనీలు నిర్లక్ష్యానికి గురయ్యాయి, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు మేలు చెయ్యాలి, వారి కాలనీల్లో శుభ్రమైన వాతావరణం కల్పించాలని ఒక వినూత్న పథకాన్ని తీసుకు వచ్చాం. ఈ పథకాన్ని వెంటనే అమలు జరపాలని ఆలోచిస్తున్నాం. దానికి ఏప్రిల్ నుంచి టెండర్లను పిలవడానికి మెటీరియల్ ప్రాసెస్ జరుగుతున్నది. ఈలోపు ప్రాథమికమైన పనులు జరగాలి కాబట్టి ఆ ప్రాసెస్ మొదలు పెట్టాం. దానికెందుకు బాధపడుతున్నారు మీరు? ఎక్కడన్నా ఫలనా చోట అవినీతి జరిగితే మాకు తెలియచేయండి. మేము చర్య తీసుకుంటాం. ఇప్పుడు కేవలం ఎస్సీ, ఎస్టీ వర్గాల పనులు జరుగుతున్నాయి. ఆ ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంబంధించిన ప్రతినిధులే ఆ పనులు చేయాలని ఒక చరిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నాం. అందువల్ల సభ్యులకు భయాందోళనలు ఏమన్నా ఉంటే మాకు తెలియచేయమనండి. మేము దాన్ని సవరించుకోవడానికి ప్రయత్నం చేస్తాం, అధికారులకు తగు సూచనలిస్తామని మీ ద్వారా వారికి తెలియచేస్తున్నాను.

ఈ ప్రభుత్వం ట్రాన్స్‌పరెన్సీకి కట్టుబడి ఉంది. ట్రాన్స్‌పరెన్సీ విధానాన్ని అమలు చేయాలని, ప్రతీ పథకం పేదవాడికి అందాలనే ఈ చట్టాన్ని తీసుకు వచ్చింది. ఇంత వరకూ ఈ చట్టం భారత దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం తేలేదు. ఈ రోజు కిరణ్‌కుమార్ రెడ్డి గారి ప్రభుత్వం తీసుకు వచ్చింది. ఎంత ధైర్యంతో తెచ్చాం, ఎంత మోరల్ అథారిటీ ఉంటే మేము ఈ చట్టాన్ని తీసుకు వచ్చామో ఆలోచించండి. అప్రిషియేట్ చేయండి. సభ్యుల ఆందోళనను పంచుకుంటూ వారి సూచనలు ముందుకు తీసుకు వెళతామని తెలియచేస్తున్నాను. సభ్యులు శ్రీ రంగారెడ్డి గారు చందంపేట మండలంలో అవినీతికి పాల్పడిన ఇంజనీర్ కన్సల్టెంట్‌ని తీసివేయమని చెప్పారు. అక్కడ ముగ్గురు, టి.ఏ.లను నలుగురు ఎఫ్.ఏ.లను తొలగించడం జరిగిందని వారికి తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, సభ్యులందరూ ఈ చట్టాన్ని సమర్ధించారు. సూచనలు కూడా చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వానికి కొన్ని పరిమితులుంటాయి ఆ పరిమితులకు లోబడి మేము చట్టం చేయడం జరిగింది. మీ ఆలోచనలన్నీ ఇంప్లిమెంటు చేయాలంటే కేంద్ర ప్రభుత్వం దృష్టికి వెళ్లాలి అప్పటి వరకూ ఈ చట్టాన్ని చేయలేం. అందువల్ల ముందు ఈ చట్టం తెచ్చాం. ఈ చట్టం ద్వారా అవినీతిని అరికట్టాలి. వెంటనే న్యాయం జరగాలి. వెంటనే ట్రయల్ జరగాలి. NREGS పథకమే కాదు భవిష్యత్తులో అనేక సంక్షేమ కార్యక్రమాలను కూడా ఈ చట్టం గొడుగు క్రిందకు తీసుకు వచ్చి ఈ చట్టం ద్వారా అవినీతిని నిర్మూలించి పేదవాడికి సంక్షేమ ఫలాలను అందించాలనేది రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశం. 18 మంది సభ్యులు తమ సూచనలు ఇచ్చారు. లక్ష్మీ నారాయణ గారు, ప్రభాకర్ గారు, ఆంజనేయులు గారు, మల్లేశం గారు, శ్రీనివాస్ గారు, విజయప్రసాద్ గారు, జయప్రకాష్ నారాయణ్ గారు, అశోక్ గజపతి రాజు గారు, కె.ఎల్.ఆర్ గారు, దాసు గారు, ఉగ్ర నర్సింహారెడ్డి గారు, వంగా గీత గారు, దేవినేని ఉమామహేశ్వర రావు గారు, మస్తాన్ వలీ

గారు, రంగారెడ్డి గారు, సురేష్ గారు, శేషారావు గారు, వెంకట్రామి రెడ్డి గారు అందరూ కూడా ముక్త కంఠంతో ఈ చట్టాన్ని సమర్ధించారు. అందుకు చాలా సంతోషిస్తున్నాను. వారి సూచనలన్నీ పరిగణనలోకి తీసుకుని మరింత బలోపేతంగా ఈ చట్టాన్ని అమలు చేస్తాం. ఈ చట్టాన్ని అమలు చేయడం ద్వారా, పేదవాడికి న్యాయం జరిగే విధంగా, ప్రతీ సంక్షేమ కార్యక్రమం ట్రాన్స్‌పరెంట్‌గా జరిగే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలియచేస్తున్నాను. ఇంత మంచి చట్టాన్ని సభ్యులందరూ సభ ద్వారా ఆమోదించి మద్దతు తెలియచేయాలని కోరుతున్నాను.

శ్రీ కలిదిండి సూర్య నాగ సన్యాశి రాజు ః అధ్యక్షా, విశాఖపట్టణం జిల్లా చోడవరం నియోజక వర్గంలో ముందుగా అధికారులు నాలుగు మండలాల్లో మూడేసి గ్రామాలు చొప్పున మంత్రి గారు చెప్పినట్లుగా ఎంపిక చేశారు. తరువాత రాజకీయ కారణాల వల్ల గ్రామాలను మార్పు చేశారు. రెండవ విషయం నామినేషన్ మీద పనులిస్తూ లక్షలాది రూపాయలు డబ్బులివ్వమని ఆఫర్ చేస్తే..... ఆ గ్రామాల్లో ఉన్న సర్పంచ్‌లు గానీ ప్రజా ప్రతినిధులందరం కలిసి హైకోర్టులో జరుగుతున్న అవకతవకల గురించి రిట్ పిటీషన్ ఫైల్ చేశాం. అంతా పారదర్శకతతో జరుగుతున్నదని మంత్రి గారు చెబుతున్నారు.

(మైక్ కట్ చేయబడింది)

శ్రీ డి.మాణిక్య వరప్రసాద రావు ః అధ్యక్షా, సభ్యులు అడిగినట్లుగా గ్రామ పంచాయతీకి స్పెషల్ ఆఫీసర్లున్నారు. వాళ్లకు మేము ఒక సూచన చేయడం జరిగింది. Work Executive Committee ని సెలక్ట్ చేసుకోమని చెప్పాము. ఆ ప్రొసీజర్ జరుగుతున్నది. ఎక్కడైనా ఇరెగ్యులారిటీస్ జరుగుతున్నాయని తెలిస్తే ప్రభుత్వానికి తెలియచేయండి. కలెక్టర్ గారికి తెలియచేయండి. వారిపై చర్యలు తీసుకుంటాము.

MR.DEPUTY SPEAKER: Now, the question is:

"That the Andhra Pradesh Promotion of Social Audit and Prevention of Corrupt Practices Bill, 2011 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MR.DEPUTY SPEAKER: I shall now put the clauses to vote. The official amendments are deemed to have been moved.

***<u>CLAUSES 2 TO 9:</u>***

MR.DEPUTY SPEAKER: There are no amendments to Clauses 2 to 9 and they are before the House. The question is:

"That Clauses 2 to 9 do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 9 were added to the Bill.

**CLAUSE-10**

MR.DEPUTY SPEAKER: There is one official amendment to Clause 10.

SRI D.MANIKYA VARA PRASADA RAO (MINISTER FOR RURAL DEVELOPMNT)

Sir, I beg to move:

***"That in sub clause (2) of Clause 10 delete "Sessions Court."***

MR.DEPUTY SPEAKER: Motion moved. The question is:

***"That in sub clause (2) of Clause 10 delete "Sessions Court."***

(PAUSE)

The Motion was adopted and the Amendment was carried.

MR.DEPUTY SPEAKER: The question is:

"That Clause 10 as amended do stand part of the Bill"

(PAUSE)

The Motion was adopted and Clause 10 as amended was added to the Bill.

***CLAUSES 11 AND 12***

MR.DEPUTY SPEAKER: There are no amendments to Clauses 11 and 12 and they are before the House. The question is:

"That Clauses 11 and 12 do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 11 and 12 were added to the Bill."

**CLAUSE-13**

MR.DEPUTY SPEAKER: There is one official amendment to Clause 13.

SRI D.MANIKYA VARA PRASADA RAO (MINISTER FOR RURAL DEVELOPMNT): Sir, I beg to move:

***That Add the following as second proviso to Clause 13.***

***"Provided further that, any specific complaint on the conduct of any social audit can be verified by Government and suitable orders can be issued for redressal."***

MR.DEPUTY SPEAKER: Motion moved. The question is:

***That Add the following as second proviso to Clause 13.***

***"Provided further that, any specific complaint on the conduct of any social audit can be verified by Government and suitable orders can be issued for redressal."***

(PAUSE)

The Motion was adopted and the Amendment was carried.

MR.DEPUTY SPEAKER: The question is:

"That Clause 13 as amended do stand part of the Bill"

(PAUSE)

The Motion was adopted and Clause 13 as amended was added to the Bill.

***CLAUSES 14 TO 16***

MR.DEPUTY SPEAKER: There are no amendments to Clauses 14 to 16 and they are before the House. The question is:

"That Clauses 14 to 16 do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 14 to 16 were added to the Bill."

***<u>CLAUSE 17:</u>***

MR.DEPUTY SPEAKER: There is one official amendment to Clause 17.

SRI D.MANIKYA VARA PRASADA RAO (MINISTER FOR RURAL DEVELOPMNT) : Sir, I beg to move:

***That Substitute Clause 17 with the following:***

***“17. The Andhra Pradesh Promotion of Social Audit and Prevention of Corrupt Practices Ordinance, 2012 is hereby repealed.”***

MR.DEPUTY SPEAKER: Motion moved.

The question is:

***That Substitute Clause 17 with the following:***

***“17. The Andhra Pradesh Promotion of Social Audit and Prevention of Corrupt Practices Ordinance, 2012 is hereby repealed.”***

(PAUSE)

The Motion was adopted and the Amendment was carried.

MR.DEPUTY SPEAKER: The question is:

"That Clause 17 as amended do stand part of the Bill"

(PAUSE)

The Motion was adopted and Clause 17 as amended was added to the Bill.

***<u>CLAUSE-1, ENACTING FORMULA AND LONG TITLE:</u>***

MR.DEPUTY SPEAKER: There are no amendments to Clause-1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clause-1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clause-1, Enacting Formula and Long Title were added to the Bill."

SRI D.MANIKYA VARA PRASADA RAO (MINISTER FOR RURAL DEVELOPMENT): Sir, I beg to move:

"That the Andhra Pradesh Promotion of Social Audit and Prevention of Corrupt Practices Bill, 2011 be passed."

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Promotion of Social Audit and Prevention of Corrupt Practices Bill, 2011 be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

రా.7.30

## 5. 2011, ఆంధ్రప్రదేశ్ న్యాయ విశ్వవిద్యాలయం (సవరణ) బిల్లు (ఎల్.ఎ.బిల్లు నెం.25/2011)

**(ఆమోదించబడినది)**

SRI ERASU PRATAP REDDY (MINISTER FOR LAW AND COURTS): Sir, I beg to move:

"That the Andhra Pradesh University of Law (Amendment) Bill, 2011 be taken into consideration."

MR.DEPUTY SPEAKER: Motion moved. Minister Garu, explain the salient features of the Bill.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డిః అధ్యక్షా, ఇది చాలా చిన్న బిల్లు. ఈ బిల్లు ద్వారా 2008 లో ఏర్పాటు చేయబడిన ఆంధ్రప్రదేశ్ యూనివర్సిటీ ఆఫ్ లా పేరును నేషనల్ లా యూనివర్సిటీగా మార్పు చేయడం జరుగుతోంది. విశాఖపట్నం హెడ్ క్వార్టర్‌గా, కడప, నిజామాబాద్‌లలో పనిచేస్తున్న బ్రాంచెస్‌లో చదువుకుంటున్న విద్యార్థులందరికీ మంచి క్వాలిటీతో కూడుకున్న విద్యను అందజేస్తూ, జాతీయంగానూ, అంతర్జాతీయంగాను మంచి గుర్తింపు తెచ్చుకోవడం జరుగుతోంది. దానికి అనుగుణంగా యూనివర్సిటీ పేరు మన రాష్ట్రానికే పరిమితం చేయకుండా జాతీయ విశ్వ విద్యాలయంగా మార్చడం జరుగుతుంది. ఈ మార్పు ద్వారా దేశంలోని న్యాయశాస్త్ర విద్యార్థులందర్నీ ఆకర్షించడానికి వీలు కలుగుతుంది. ఇది చాలా

చిన్న బిల్లు మరియు నాన్ కాంట్రవర్షియల్ బిల్లు కాబట్టి సభ్యులందరూ దీన్ని ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి (పుట్టపర్తి)ః సార్, గౌరవ న్యాయశాఖామాత్యులు ప్రతిపాదించిన ఈ బిల్లుపై మాట్లాడేందుకు నాకు అవకాశం కల్పించినందుకు మీకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, మంత్రి గారు చెప్పినట్లు ఆంధ్రప్రదేశ్ న్యాయ విశ్వ విద్యాలయం పేరును, జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంగా మార్పు చేస్తున్నారు. దీని వెనక మంత్రిగారి ఉద్దేశమేమంటే ఈ ఆంధ్రప్రదేశ్ న్యాయ విశ్వ విద్యాలయం పేరును, జాతీయ న్యాయ విశ్వ విద్యాలయంగా మారిస్తే జాతీయ స్థాయిలో గుర్తింపు వస్తుందని, ఇతర జాతీయ న్యాయ విశ్వ విద్యాలయాలకు పోటీగా వుండి, కీర్తి ప్రతిష్టలు వస్తాయనే ఆలోచన సార్. ఇది కొంతవరకు సమంజసమే. కొంత వరకు ఉపయోగపడుతుంది. దాంట్లో ఏమాత్రం సందేహం లేదు. కాకపోతే మంత్రి గారు కొద్దిగా ఆలోచన చేసి వీటికి సమాధానం చెప్పాలి. సాధారణంగా ఏదైనా ఒక జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలన్నా రెండకరాల స్థలం వుండాలి, ఎనిమిది వేల స్క్వేర్ ఫీట్ బిల్డింగ్ వుండాలి, నాలుగు లక్షల రూపాయల ఫిక్సడ్ డిపాజిట్లు ఆ కళాశాల పేరు మీద వుండాలి. అటువంటిది మీరు ఇలాంటి విశ్వ విద్యాలయాలు ఏర్పాటు చేసేటప్పుడు విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ ప్రమాణాలు పాటించకుండా విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేయడంలో ఔచిత్యమేమిటో ఈ ప్రభుత్వం సూటిగా చెప్పాలి. ఇప్పటివరకు ఈ ప్రభుత్వం 24 విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేసింది. ఎక్కడా కూడా యూనివర్సిటీల్లో తగినంత ల్యాండ్ లేదు, తగినంత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గాని, స్టాఫ్ గాని లేరు. ఫైనాన్స్ సోర్సెస్ లేవు. వైస్ ఛాన్సలర్లు లేరు, పాలక మండలి అసలే లేదు. రెంటెడ్ బిల్డింగ్స్ వున్నాయి. కనీసం ప్రాథమిక పాఠశాలలకు కూడా ప్రభుత్వ బిల్డింగులుంటే, ఇంతటి విశ్వ విద్యాలయాలకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేవు. రెంటెడ్ బిల్డింగ్స్...............

శ్రీ డి. శ్రీధర్ బాబుః అధ్యక్షా, a small correction.. We appreciate whatever suggestion he would be giving us. But this is only regarding the National Law University which comes under the legal department. He is talking about all the other Universities which come under the umbrella of Higher Education. If you want to discuss, we will discuss. మీరు చర్చకు అనుమతిస్తే ఈ విశ్వ విద్యాలయాలు ఎందుకు పెట్టామో, ఏ ఆబ్జెక్ట్‌తోటి ఈ విశ్వ విద్యాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందో వాటన్నింటికీ సమాధానాలు చెబుతాము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః పల్లె రఘునాథ రెడ్డి గారూ... ఒక్క నిమిషం కూర్చోండి. అశోక్ గజపతి రాజు గారూ...

SRI P.ASHOK GAJAPATHI RAJU: Sir, the Hon’ble Minister is telling us that by changing the name, the quality will improve. This is the impression we have got. What

to do for the improvement of quality, our Member is enlightening the House. It is not as if a change in the name will improve the quality. He is talking about the deficiencies. The intention of this august House is that these institutions should be institutions of merit. That is what we are looking at.

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః సార్, మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారంటే మాకు విపరీతమైన అభిమానం, గౌరవం. కానీ వారు విషయాన్ని పూర్తిగా ఫాలో అయినట్లు లేరు. మంత్రి గారూ.. మీరిద్దరూ ఫాలో కావాలి. దీనికి ఆన్సర్ కావాలి. అధ్యక్షా, ఈ న్యాయ విశ్వ విద్యాలయం విషయానికే వద్దాం. గౌరవ మంత్రివర్యులు ప్రతాపరెడ్డి గారు ఈ న్యాయ విశ్వ విద్యాలయాన్ని సందర్శించారో, లేదో నాకు తెలియదు గాని ఆ యూనివర్సిటీని 2008 లో ఏర్పాటు చేశారు. దానికి 15 ఎకరాల స్థలం మాత్రమే వుంది. కనీసం 70 శాతం స్థలం లేదు. కనీసం ప్రాథమిక పాఠశాలలకన్నా సొంత భవనాలున్నాయి గాని, ఇంత పెద్ద న్యాయ విశ్వ విద్యాలయానికి మాత్రం సొంత భవనాలు లేవు. అద్దె భవనంలో, ఒక చిన్న రూములో ఒక టేబుల్ వేసి, నాలుగు ఛైర్లు వేశారు. 2010 లో రూ.30 కోట్లు బడ్జెట్ రిలీజ్ చేశారు. మరి మంత్రి గారికి తెలుసో, లేదో గాని వాటిలో ఒక్క పైసా కూడా విడుదల కాలేదు. అక్కడ 30 మంది స్టాఫ్ కావాలి. టెక్నికల్ స్టాఫ్ 10 మంది, నాన్ టెక్నికల్ స్టాఫ్ 20 మంది కావాలి. ఒక్కర్ని కూడా ఇంతవరకు అపాయింట్ చేయలేదు.

అలాగే ఈ యూనివర్సిటీకి అనుబంధంగా నిజామాబాద్, కడప బ్రాంచ్‌లు ఇచ్చారు. యూనివర్సిటీకి అవసరమైన ఈ 60 ఎకరాల స్థలం సేకరిస్తారా, రూ.30 కోట్లు బడ్జెట్ విడుదల చేస్తారా, ఈ స్టాఫ్‌ని అపాయింట్ చేస్తారా, లేదా అన్నది చెప్పవలసిన అవసరమున్నది. అంతేగాకుండా ఒక యూనివర్సిటీకి ఎప్పుడు కూడా అనుబంధ కళాశాలలు వుండాలి. 40 నుండి 45 వరకు ప్రభుత్వ, ప్రైవేటు లా కళాశాలలు వున్నాయి. వీటిని ఈ విశ్వవిద్యాలయం పరిధిలోకి తీసుకువస్తారా, లేదా? తీసుకువచ్చే ఆలోచన వుందా, లేదా? కనీస మౌలిక సదుపాయాలు, తగినంత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, తగినంత సిబ్బంది లేకుండా, కనీసం పాలక మండలి లేకుండా పేరు మార్చినంత మాత్రాన జాతీయ స్థాయిలో గుర్తింపు వస్తుందా అధ్యక్షా? వీటన్నింటినీ ఈ న్యాయ విశ్వ విద్యాలయంలో ఇంప్లిమెంట్ చేస్తారా, లేదా? ఇంప్లిమెంట్ చేస్తే మాకు ఏ మాత్రం అభ్యంతరం లేదు. జాతీయ విశ్వ విద్యాలయంగా ఏర్పాటు చేయడంలో మాకే మాత్రం అభ్యంతరం లేదు. మా అభ్యంతరమంతా ఈ కనీస మౌలిక సదుపాయాలు కల్పించి పేరు మారిస్తే వాళ్లకూ సార్థకత వస్తుంది, న్యాయ విశ్వ విద్యాలయానికి కూడా గుర్తింపు వస్తుంది. ఈ విశ్వ విద్యాలయానికి జాతీయ స్థాయే కాదు, అంతర్జాతీయ స్థాయి రావాలని కోరుకుంటున్నాము. దీని మీద మంత్రి గారు స్పందించాలని తమ ద్వారా కోరుతున్నాను.

రా.7.40

శ్రీ ఆరేపల్లి మోహన్ (మానకొండూరు)ః అధ్యక్షా న్యాయ వ్యవస్థలో మార్పులకు సంబంధించిన అంశం కాదు, న్యాయస్థానాలకు సంబంధించింది అంశం కూడా కాదు, న్యాయ విశ్వవిద్యాలయాలు పని చేస్తున్న తరుణంలో అప్పుడప్పుడు కొన్ని అవసరాలను బట్టి, లేదా మనం అనుకున్న విధంగా కొన్ని అంశాలను చేర్చడం లేదా తీసివేయడం ద్వారా చట్ట సవరణ జరుగుతుందనే విషయాన్ని గుర్తు చేస్తూన్నాను. ఈ రాష్ట్ర అవసరాలను తీర్చేందుకు కడప, విశాఖపట్నం, నిజామాబాద్ ప్రాంతాల్లో నల్సార్ యొక్క మూడు బ్రాంచీలను, అదే ప్రమాణాలతో స్వయంప్రతిపత్తిని కలిగియున్న క్రొత్త న్యాయ విశ్వవిద్యాలయాలను ప్రారంభించాలని, తదనుగుణంగా ఆంధ్రప్రదేశ్ న్యాయ విశ్వవిద్యాలయం పేరును ఆంధ్రప్రదేశ్ జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంగా తిరిగి నామకరణం చేయాలనే ఉద్దేశంతో ఈ అమెండ్‌మెంటును తీసుకురావడం జరిగిందనే విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. దీని ద్వారా ప్రభుత్వానికి లేదా చట్ట సభల్లో, ఈ నామకరణాన్ని తిరిగి నామకరణం చేసే విధానం, It is not deleting but it is only adding.. ఈ అమెండ్‌మెటు ద్వారా చట్టంలో మరేదైనా తప్పిదం జరుగుతుందనే ఆలోచన గౌరవ ప్రతిపక్ష సభ్యులకు ఉన్నట్లయితే, మీరు తప్పుగా భావిస్తున్నారని నేను భావిస్తూ, జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంగా తిరిగి నామకరణం చేసే విషయంలో సభ్యులందరు ఆమోదించాలని కోరుతూ, దీనిని సపోర్టు చేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఏరాసు ప్రతాప్ రెడ్డి ః అధ్యక్షా, పల్లె రఘునాధరెడ్డి గారు చెప్పినట్లు ప్రారంభంలో కొన్ని సమస్యలను ఎదుర్కొన్న మాట వాస్తవం. అయితే ఈ రోజు నల్సార్ యూనివర్శిటీకి మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయి. అక్కడ అడ్మిషన్ దొరకడం చాలా కష్టం. Not only from the state, but also outside the country. Standards are very high. అటానమస్‌గా ఉండి కూడా చాలా బాగా పని చేస్తుంది. ఆ విధంగా పని చేయడం వలన, మరో మూడు బ్రాంచీలను రాష్ట్రంలో ఏర్పాటు చేస్తే బాగుంటుందని ప్రభుత్వం ఆలోచన చేసి, వారిని అడగటం జరిగింది. వారేమని సలహా ఇచ్చారంటే, మేము ఏర్పాటు చేయలేని పరిస్థితిలో ఉన్నాం గనుక మీరు ఏర్పాటు చేసుకున్న లా యూనివర్శిటీ, నేషనల్ లా యూనివర్శిటీగా మార్చుకోండి, మేము హన్డ్రెడ్ పర్సెంట్ కోపరేట్ చేస్తాం, దానిని కూడా నల్సార్ యూనివర్శిటీ ప్రమాణాలు కలిగి ఉండే విధంగా చేస్తామనే వారి సూచన మేరకు, మేము నేషనల్ అనే పదాన్ని యాడ్ చేయడం జరిగింది. ఆ విధంగా చేసిన పేరు మార్పు వలన ఇంటర్ నేషనల్‌గా ఆకర్షించబడటమే కాకుండా కంపెనీల నుంచి సలహాలను కూడా తీసుకోవడానికి వీలుంటుంది.

అంతేకాకుండా మరొక విషయమేమంటే, వైజాగ్‌లో ప్రారంభించిన బ్రాంచ్ విషయంలో ప్రారంభంలో కొన్ని సమస్యలను ఎదుర్కొన్నాము. విద్యార్థులు కూడా పెద్ద సంఖ్యలో రాలేదనే విషయాన్ని గమనించాలి. ఆ బ్రాంచ్‌కి 2008-09వ సంవత్సరంలో రూ.55 లక్షలు, 2009-10వ సంవత్సరంలో రూ.1 కోటి, 2010-11వ సంవత్సరంలో రూ.4.12 కోట్లు, 2011-12వ సంవత్సరంలో రూ.7.50 కోట్లు

డెవలప్‌మెంట్ నిమిత్తం మంజూరు చేయడం జరిగింది. అలాగే, 2011-12వ సంవత్సరం నాలుగవ త్రైమాసికానికి రూ.2.50 కోట్లను విడుదల చేయాల్సి ఉంది. In all spheres we want to develop the University with the staff and infrastructure.. తర్వాత 2012-13వ సంవత్సరంలో కూడా రూ.10 కోట్లు కేటాయించారు.

నిజామాబాద్ మరియు కడప బ్రాంచీలు ఇంకా ప్రారంభించలేదు, అన్నింటికంటే ప్రాముఖ్యమైన విషయమేమంటే, 2011వ సంవత్సరంలో మంజూరైన సీట్లు సంఖ్య 130 కాగా, అక్కడ చూస్తే 65 సీట్లు మాత్రమే ఫిలప్ ఉన్నాయి, అంటే విద్యార్థులు రావడం లేదు. They are thinking it, as it is like other Universities. దీనిని స్ట్రెంగ్తెన్ చేయడానికి, తర్వాత నల్సార్ యూనివర్శిటీ ఏ విధంగా అత్యున్నత ప్రమాణాలను పాటిస్తూ, ఏ రకంగా ముందుందో ఆ రకంగా చేయడానికి మొదటగా పేరును మార్చాలని వారు సూచించిన మేరకు మేము ఒప్పుకొని జాతీయం అనే పదాన్ని యాడ్ చేయడం జరిగింది. This year, we are releasing Rs. 10 cr. By all spheres, we want to develop the University. That is why, we are taking all the pains.

మనం కొన్ని స్టాండర్డ్ కంపెనీలకు సంబంధించిన ప్రోడక్టుల పేర్లను మనం చూస్తుంటాం, ఆ పేర్ల మాదిరిగా యూనివర్శిటీ పేరును మార్పు చేయడం వలన ఆకర్షించడానికి అవకాశం ఉంది, గనుక సులభంగా పేరును మార్పు చేయడానికి, అలాగే సభ్యులు చెప్పినట్లు అన్ని సౌకర్యాలను కూడా విశాఖపట్నం బ్రాంచ్‌లో ఏర్పాటు చేస్తున్నామని తెలియజేస్తున్నాను. ఇది కాంట్రవర్షియల్ కాని బిల్లు గనుక దీనిని యునానిమస్‌గా పాస్ చేయాలని కోరుతున్నాను.

MR. DEPUTY SPEAKER : The Question is --

"The Andhra Pradesh University of Law (Amendment) Bill, 2011 (L .A .Bill No. 25 of 2011) be taken into consideration.

( Pause)

The Motion was adopted and the Bill was considered.

CLAUSES.

**Clause 2 to 4, Clause 1 Enacting Formula and Long Title**

MR. DEPUTY SPEAKER : The question is –

"That Clauses 2 to 4, Clause 1 Enacting Formula and Long Title do stand part of the Bill."

( Pause)

The Motion was adopted and Clauses 2 to 4, Clause 1 Enacting Formula and Long Title were added to the Bill..

MINISTER FOR LAW (SRI ERASU PRATHAP REDDY): I beg to move

"That the Andhra Pradesh University of Law (Amendment) Bill, 2011 (L.ABill No. 25 of 2011) be passed."

MR. DEPUTY SPEAKER : Motion moved. The question is that –

"The Andhra Pradesh University of Law ( Amendment) Bill, 2011 ( L.A. Bill no. 25 of 2011) be passed."

( Pause)

The Motion was adopted and the Bill was passed.

## 6. 2012, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు (ఎల్.ఎ.బిల్లు నెం.1/2012)

(ఆమోదించబడినది)

MINISTER FOR COOPERATION ( SRI KASU VENKATA KRISHNA REDDY) : Sir, I beg to move—

"That the Andhra Pradesh Cooperative Societies (Amendment) Bill, 2012 be taken into consideration." .

MR. DEPUTY SPEAKER : Motion moved. Now, Discussion on the Bill. Let the Minister first explain about the salient features of the Bill.

శ్రీ కాసు వెంకట కృష్ణారెడ్డి ః అధ్యక్షా, 1964 లోని ఆంధ్రప్రదేశ్ సహకార చట్టంలోని సెక్షన్-31 మరియు 150-డి ప్రకారం సహకార సంఘముల పాలకవర్గం పదవీ కాలం, అనగా అయిదు సంవత్సరాలు ముగిసిన వెంటనే రిజిస్ట్రార్ ఆ సంఘములకు ఎన్నికలను తప్పనిసరిగా జరపాలి. ఏదైనా సంఘాన్ని సెక్షన్-34 క్రింద సుపర్‌సీడ్ చేసినట్లయితే, ఆ సంఘం ఆరు నెలల్లో ఎన్నికలు జరపాలి. అయితే మన రాష్ట్రంలో 2,949 పిఎస్‌లు, 22 డీసీబీలకు 2005 అక్టోబరు 22 మరియు 26 తేదీల్లో ఎన్నికలు జరిగాయి. ఆ సంఘముల పాలకవర్గముల పదవీ కాలం 2010 అక్టోబర్ 21 మరియు 25 తేదీలతో ముగిసింది. కానీ మన రాష్ట్ర ప్రభుత్వం, భారత ప్రభుత్వం మరియు నాబార్డ్‌తో ఒప్పందం

కుదుర్చుకొని ఒఎంయు వైద్యనాథన్ కమిటి సిఫార్సులను అమలు చేయుటకు అంగీకరించింది. ఈ ఒప్పందం ద్వారా, సహకార సంఘాములకు రూ.1806 కోట్లు రివైవల్ ప్యాకేజీ మంజూరు చేయబడినది. ఈ ఒప్పందం ప్రకారం మన రాష్ట్ర ప్రభుత్వం పిఎసిఎస్ మరియు డీసీబీల్లో కొన్ని చట్టపరమైన మరియు వ్యవస్థాగతమైన సంస్కరణలను చేయుటకు అంగీకరించింది. సంస్కరణల ప్రగతిని పర్యవేక్షించుటకుగాను ఒక మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించింది. ఈ ఉప సంఘం ఇంత వరకు ఎనిమిదిసార్లు సమావేశమైనది. ఇంకా కొన్ని సమస్యల పరిష్కారం కోసం చర్చించవలసి ఉన్నది. అందువలన ఆంధ్రప్రదేశ్ సహకార చట్టంలోని 115-డి , సబ్-సెక్షన్ 16కు సవరణ ద్వారా ఈ క్రింది వ్యాఖ్యములను జతపరచడమైనది. ప్రభుత్వం ప్రత్యేక ఆదేశముల ద్వారా మరియు రాతపూర్వకంగా కారణములను తెలియజేయుచూ, సహకార సంఘముల పాలక వర్గముల పదవీ కాలంను ఒక దఫా ఆరు నెలలకు మించకుండా మరియు మొత్తం కాలంను ఒక సంవత్సరమునకు మించకుండా, ఎన్నికైన పాలక వర్గం పదవి కాలాన్ని పొడిగించవచ్చును, పైన పేర్కొనబడిన వైధ్యనాథన్ ప్యాకేజీలోని సంస్కరణల అమలు ఇంకనూ పూర్తికానందున, మొదటిసారిగా అనగా 2010 అక్టోబర్ 21 మరియు 25 తేదీల్లో ముగిసిన పాలకవర్గం పదవీ కాలమును మొదటిసారి ఆరు నెలలు మరియు రెండవసారి ఆరు నెలలు అనగా ఒక సంవత్సర కాలం పొడిగించడమైనది. అట్టి పొడిగింపు సంవత్సర కాలం 2011 అక్టోబరు 21 మరియు 25 తేదీలతో పూర్తయినది. కానీ మంత్రివర్గ ఉపసంఘం తన నివేధికను ప్రభుత్వానికి సమర్పించినా ప్రభుత్వం మరలా ఒక ఆర్డినెన్స్‌ను ఆగష్టు 2011 ద్వారా ఈ పాలక వర్గం పదవీ కాలమును మూడవ సారి ఆరు నెలలు పొడిగించుటకు జారీ చేయడమైనది.

రా.7.50

ఈ ఆర్డినెన్స్ ద్వారా సహకార సంఘాల పదవీ కాలం 2011 అక్టోబర్ 21, 25 నుంచి ఆరు నెలలు పొడిగించడం జరిగింది. ఇది ఏప్రిల్ 21, 25 నుంచి కొనసాగును. అయితే ఈ ఆర్డినెన్స్ శాసనసభ ఆమోదం పొందడానికి వ్యవధి సరిపోనందున ఆ ఆర్డినెన్స్ స్థానే ప్రస్తుత ఆర్డినెన్స్‌ను ఫిబ్రవరి 2012 నుంచి తేది. 31.01.2012న గవర్నర్ గారు జారీ చేశారు. ప్రస్తుతం ఈ ఆర్డినెన్స్‌ను 2012 చట్టంగా మార్చినచో ఆంధ్ర ప్రదేశ్ సహకార సంఘానికి మేలు జరిగి ఎన్నికైన పాలకవర్గం పదవీ కాలం ఒక సంవత్సరం అనగా మొత్తం రెండు సంవత్సరాల కాలం పొడిగించుటకు వీలు కలుగును గనుక ఈ బిల్లుకు ఏకగ్రీవ ఆమోదం తెలుపాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ జె. వెంకట రమణః అధ్యక్షా, సహకార రంగాలకు అసలు సహకారమే లేకుండా పోయింది. మేం ఈ బిల్లును ఖచ్చితంగా వ్యతిరేకిస్తున్నాం. సహకార రంగాలంటే ఈ ప్రభుత్వాకి చీమ కుట్టినట్లుగా కూడా లేదు. సహకార సంఘాల ద్వారా ఎరువులిచ్చే విధానం గాని రుణాలిచ్చే విధానం గాని నిర్వీర్యం

చేస్తున్నారు. కౌలు రైతులకు రుణాలివ్వాలంటే సహకార సంఘాల ద్వారా ఇచ్చి ఉంటే కౌలు రైతులకు ఈ దుస్థితి పట్టేది కాదు. ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా మీరు కౌలు రైతులకు రుణాలివ్వడం కోసం కార్పొరేట్ బ్యాంకులకు అప్పజెబుతున్నారు. కౌలు రైతులు కార్పొరేట్ బ్యాంకులకు వెడితే మీ దగ్గర ఏం ఆధారం చూసుకొని మేం మీకు రుణాలివ్వాలని అంటున్నారు. మీ ప్రభుత్వం సహకార సంఘాల ద్వారా వీరికి రుణాలు కల్పిస్తే ఇటువంటి దుస్థితి పట్టేది కాదు. ఈ ప్రభుత్వం సహకార సంఘాల విషయంలో ఎందుకు భయపడుతున్నది. మేం కచ్చితంగా ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాం.

పాత వాళ్లందరూ మీ మనుషులు కావడం వల్ల ఈ రోజు కరప్షన్‌కు గురవుతున్నది. చాలా బ్యాంకులలో లక్షల కొద్ది అవినీతి జరుగుతున్నది. ఈ అవినీతికి సంబంధించి నేను కొన్ని బ్యాంకుల పేర్లు కూడా చెబుతాను. ముదినేపల్లి మండలం మా కైకలూరు నియోజక వర్గంలో ఒక బ్యాంకులో నలభై లక్షల రూపాయలు, ఇంకొక బ్యాంకులో ఇరవై లక్షల రూపాయలు సొసైటీ అధ్యక్షులు గాని, సెక్రటరీ గాని దుర్వినియోగం చేస్తే ఈ రోజు వరకు కూడా వారి మీద చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఇటువంటి అవినీతి జరుగుతున్నది కాబట్టి ఖచ్చితంగా సహకార సంఘాలకు ఎన్నికలు జరగాలి. రుణాలను కార్పోరేషన్ బ్యాంకుల నుంచి కాకుండా సొసైటీ బ్యాంకుల ద్వారా కౌలు రైతులకు పావలా వడ్డీ రుణాలు గాని ఉచిత రుణాలు గాని రైతులకు సంబంధించి ఇవ్వాలని కోరుతున్నాను.

అదే విధంగా ఎరువులు బ్లాక్‌లో కొనే పరిస్థితులు వచ్చాయి. పొటాష్ రూ. 400/- ఉంటే రూ. 800/- పెట్టి బ్లాక్‌లో కొన్నారు. యూరియా బస్తా రూ. 400/- వరకు పెట్టి కొన్నారు. డిఎపి బస్తా రూ. 1200/- లకు కొనడమే కాకుండా సహకార సంఘాలకివ్వకుండా కమీషన్లకు కక్కుర్తి పడి అధికారులు కూడా ప్రైవేట్ సంస్థలకు అలాట్‌మెంట్ ఎక్కువ కేటాయించడం వల్ల డీలర్స్ ఎక్కువ ధరలకు అమ్ముకుంటున్నప్పుడు రైతుల మీద లాఠీ చార్జి చేశారు. బ్లాక్‌లో ఎరువులు కొన్నారు. రైతులు అనేక రకాలుగా ఇబ్బంది పడ్డారు. రైతులు ఇంత ఇబ్బంది పడుతుంటే మీరు సహకార సంఘాలకు ఎందుకు ఎరువులు కేటాయించడం లేదని అడుగుతున్నాను. ఈ విధంగా మీరు దుర్వినియోగం చేస్తున్నారు కాబట్టి ఖచ్చితంగా ఎలక్షన్స్ పెట్టాలి. రూ. 1800 కోట్లు మీకొచ్చిందని చెప్పారు. 2006 సంవత్సరంలో వైద్యనాథన్ కమీషన్ రిపోర్టు ఇస్తే ఇప్పటి వరకు ఎందుకు అమలు పర్చలేదు. ఆ డబ్బును మీరు ఏ విధంగా వినియోగించుకోవాలని తెలియనప్పుడు ప్రభుత్వం మంత్రి వర్గాన్ని వేసిందని చెబుతున్నారు. ఇంత డబ్బును ఎలా వినియోగించుకోవాలని తెలియనంత ఖాళీగా మంత్రి వర్గం లేదు కదా? 2006 సంవత్సరం నుంచి ఏం చేస్తున్నారు? సహకార సంఘాలు నిర్వీర్యం కావడం వల్ల అప్పుల పాలై చాలా బ్యాంకులు మూసేయడానికి రెడీగా ఉన్నాయంటే దానికి కారణం ప్రభుత్వ వైఖరే. ఖచ్చితంగా సహకార సంఘాలకు ఎన్నికలు జరిపించి పారదర్శకంగా రూ.1800 కోట్లను రైతులకు ఏ విధంగా ఉపయోగించాలి, బ్యాంకులను ఏ విధంగా కాపాడాలనే విషయం మీద మంత్రి గారు స్పష్టంగా చెప్పడం లేదు. సహకార

సంఘాల ఎన్నికల గురించి గవర్నర్ గారు చెప్పబట్టే మళ్లీ కమిటీని వేస్తామని చెబుతున్నారు. అదింకా రెండు సంవత్సరాల వరకు పొడిగించే అవకాశమున్నది. ఇప్పటికి దాదాపు ఒకటిన్నర సంవత్సరం దాటింది. మళ్లీ రెండు సంవత్సరాల వరకు పెంచుకుంటూ పోతామంటున్నారు గనుక ఎవ్వరికీ భయపడొద్దు. రైతులకు ఉపయోగపడే విధంగా సహకార సంఘాల బ్యాంకులను నిర్వీర్యం చెయ్యకుండా మంచి దారిన పెట్టాలని మేం అడుగుతున్నాం.

శ్రీ కె. కన్నబాబుః అధ్యక్షా, ముందుగా మన శాసనసభలో వాడుతున్న తెలుగు భాషకు సంబంధించి మీరు రెస్క్యూకి రావాలి. ''నిర్దిష్టమైన శాసన మాణ్యత నిబంధన సమకూర్చడం ద్వారా అధ్యా దేశం ప్రధాన శూన్యమైన తర్వాత తీసుకొనిన ఏమైనా చర్యలకు శాసన మాణ్యతను కల్పించే అవకాశం మనం ఉపయోగించుకోవడం జరిగింది.'' ఇది నాకేం అర్థం కాలేదు. అర్థమయ్యే భాషలో చట్టాలొస్తే మాకు గాని ప్రతిపక్ష సభ్యులకు గాని క్షుణ్ణంగా అర్థమవుతుంది గనుక కొంచెం వాడుక భాషలో వచ్చే విధంగా చెయ్యమని కోరుతున్నాను. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఏం తప్పులు చేశారో కాంగ్రెస్ కూడా అదే తప్పులు చేస్తున్నది. సహకార సంఘాలకు ఎన్నికలు తెలుగుదేశం ప్రభుత్వం ఆలస్యం చేసింది కాబట్టి మనం కూడా చెయ్యాలనుకోవడం తప్పు. సహకార సంఘాల ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఎప్పుడూ ఇన్‌టైమ్‌లో పెట్టలేదు. పర్సన్ ఇన్‌ఛార్జీలను వెయ్యడం గాని వేరే ఇన్‌ఛార్జీలను పెట్టడం వంటి కార్యక్రమాలన్ని గతంలో చేశారు కాబట్టి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇంచుమించు అలాంటి కార్యక్రమాలు చేస్తున్నది. ఈ విధంగా కాకుండా దయచేసి అతి త్వరలో సహకార సంఘాల ఎన్నికలు పెట్టాలని నేను కోరుకుంటున్నాను. సహకార రంగాన్ని దయచేసి దెబ్బతీయొద్దు. గతంలో ఇలాగే సహకార సంఘాలను దెబ్బతీసిన ఉదంతాలు మన రాష్ట్రంలో ఉన్నాయి.

సహకార సంఘం ద్వారా ఏర్పాటు చేసిన చిత్తూరు డెయిరీ ఈ రోజు లేదు. అది మాయమై పోయిన పరిస్థితి. విశాఖ పట్టణంలో విశాఖ డెయిరీ . కొన్ని డెయిరీలు తెలుగు దేశం పార్టీకి చెందిన నాయకుల చేతుల్లో గుత్తాధిపత్యంగా అమలవుతున్నాయి. సహకార డెయిరీలిప్పుడు లేవు. సహకార సంఘాన్ని నిర్వీర్యం చేయడమన్నది ప్రతీ ఏడాది కొనసాగించుకుంటూ పోవడమన్నది చాలా తప్పు. విశాఖ డెయిరీని సహకార డెయిరీగా మార్పు చేస్తే అది ఇవ్వాళ ఒక తెలుగు దేశం పార్టీకి చెందిన నాయకుడి చేతిలో ఉండి పోయింది. అదే విధంగా చిత్తూరు డెయిరీ కనిపించని పరిస్థితి ఉన్నది.

సంఘం డెయిరీ గురించి నరేంద్ర గారికి తెలుసు. డెయిరీలన్ని బాగుండాలి, సహకార సంఘాలన్నీ బాగుండాలి. BCMS లను గాని DCCP లను గాని సహకార సొసైటీలను గాని బలోపేతం చెయ్యకపోతే రైతాంగం పూర్తిగా నష్టపోతుంది. రైతులకు వడ్డీ లేని రుణాలను రాష్ట్రంలో ఇస్తున్నారు.

రైతులకు ఎన్నో రకాలైన బెనిఫిట్స్‌ను ఈ ప్రభుత్వం చెయ్యాలనుకున్నప్పుడు జాతీయ బ్యాంకులకన్నా సహకార బ్యాంకులు మెరుగైన వసతులను రైతులకు సమకూర్చే అవకాశాలున్నాయి కాబట్టి సహకార సంఘాలను బలోపేతం చెయ్యాలంటే సకాలంలో వాటికి ఎన్నికలు జరిపి తీరాలి. ఆ దిశగా ఈ ప్రభుత్వం కూడా కృషి చెయ్యాలని నేను కోరుకుంటున్నాను. దీని గురించి ఇప్పటికే ఆర్డినెన్స్ వచ్చింది. ఆర్డినెన్స్ వచ్చిన తర్వాత వస్తున్న బిల్లు కాబట్టి పెద్దగా ఇబ్బంది లేని బిల్లు. తప్పనిసరిగా సహకార సంఘాలకు చేయూతనిచ్చే విధంగా ఒకవేళ అవసరమనకుంటే చర్చ కూడా జరిపితే బాగుంటుందని నేను కోరుకుంటున్నాను.

శ్రీ కె.ఎస్.ఎన్.ఎస్.రాజుః అధ్య క్షా, ఈ రోజు సభ ముందు మంత్రి గారు ప్రవేశపెట్టింది ఒక సవరణ. ఒక సంవత్సర కాల పరిధి కొరకు ఆ సవరణను పెట్టారు. మంత్రి గారు సవరణకు కారణమేం చెబుతున్నారంటే మంత్రి వర్గం ఉప సంఘాన్ని వేశాం, సహకార రంగంలో జరుగుతున్న స్వామినాథన్ కమిటీ గాని ఇతర కార్యక్రమాలు గాని జరుగుతున్నాయి. ఈ కమిటీ నివేదికలు కూడా తయారయ్యాయ కాబట్టి ఎన్నికలు నిర్వహించలేకపోతున్నామని చెబుతున్నారు. ఎన్నికల నిర్వహణకు దీనికి ఏ రకమైన సంబంధమున్నదనేది మంత్రి గారు సభకు తెలియజేయాలి. ఆరు మాసాలపాటు గవర్నర్ గారి ఆర్డినెన్స్‌తో టైమ్ ఎక్స్‌టెండ్ చేశారు. ఈ ప్రభుత్వం యొక్క ఉద్దేశం చూస్తుంటే రెండు సంవత్సరాలని ఇప్పుడు అమెండ్‌మెంట్ తీసుకొచ్చారు. మళ్లీ ఎన్నికలు నిర్వహించకుండా మూడు సంవత్సరాలు అనే విధంగా మళ్లీ సవరణ తీసుకొచ్చే విధంగా ఉన్నది తప్ప ఎన్నికలు నిర్వహించే పరిస్థితులలో లేదు. ఎన్నికలు నిర్వహించలేకపోవడం వల్ల పాలక వర్గాలు అలా ఎక్స్‌టెండ్ అవుతూ వస్తున్నారు. రైతుల మనోభావాలకు అనుగుణంగా పనిచేయాలనే బాధ్యత వాళ్లు ఫీల్ కావడం లేదు. సహకార సంఘాలు పూర్తిగా నిర్వీర్యమైపోయాయి. అలాగే చక్కెర కర్మాగారానికి ఎన్నికలు నిర్వహించకుండా ప్రజా ప్రతినిధులు అక్కడ లేకపోవడం వల్ల వారు సరైన నిర్ణయాలు తీసుకోవడం లేదు.

ఎవరైతే రుణ మాఫీలో రైతులు లబ్ధి పొందారో వారికి రుణాలు మంజూరు చెయ్యడంలో కూడా ఈ సహకార సంఘాలు అనాశక్తిని చూపిస్తున్నాయి. ఈ విధంగా అనేకమైన దుష్ఫలితాలొస్తున్నాయి. ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వానికున్న ఇబ్బంది ఏమిటో తెలియజేయాలి. ఎన్నికలు నిర్వహిస్తే ఎవరో ఒకరు గెలుస్తారు. ప్రజా ప్రతినిధులుంటారు. వాళ్లు సంఘం యొక్క అభివృద్ధికి పని చేస్తారు. ఎన్నికలు నిర్వహించకుండా పొడిగించుకుంటూ పోతూ చట్ట సభలు చేయడం ఎంతవరకు సమంజసం. Is this healthy democracy అన్నది ఒకసారి మంత్రి గారు ఆలోచించుకొని ప్రభుత్వం కూడా ఒకసారి పునరాలోచన చేయాలి. ఈ బిల్లుకు మెజారిటీ ఉన్నది, మీరు చేయించుకుంటారు. కానీ అతి త్వరలో కనీసం ఈ ఆరు మాసాల ఎక్స్‌టెన్షన్ తర్వాతనైనా ఎన్నికలు నిర్వహించాలని మీ ద్వారా ప్రభుత్వానికి సూచిస్తూ, ప్రభుత్వం ఆ విధంగా చేస్తుందని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

రా. 8.00

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: లక్ష్మీనారాయణ గారు మాట్లాడండి.

శ్రీ ఇ. లక్ష్మీనారాయణ : సార్, నిజామాబాద్ సహకార చక్కెర కర్మాగారానికి ప్రభుత్వం ఐదున్నర కోట్ల రూపాయలను కేటాయించినప్పటికీ, next crushing season లో కర్మాగారాన్ని నడపడంలో పర్సన్ ఇంఛార్జ్ మరియు అక్కడ ఉన్నటువంటి మేనేజింగ్ డైరెక్టరు భిన్నమైనటువంటి భావనతో ముందుకు పోతున్నారు. ఆ విషయంలో వారికి అవసరమైనటువంటి ఆలోచనలు, సూచనలు ఇవ్వాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మరొక విషయమేమిటంటే, ఫర్టిలైజర్ డిస్ట్రిబ్యూషన్‌లో పి.ఏ.సి.ఎస్. (Primary Agriculture Cooperative Societies) లు ఉన్నాయి. వాటిని ప్రధానమైనటువంటి వాటిగా పరిగణించాలని కూడా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇంకొక విషయమేమిటంటే, వైద్యనాథన్ కమిటీ రిపోర్టును ఆధారంగా తీసుకొని, సహకార సంఘాలకు ఎన్నికలను నిర్వహించకుండా ప్రభుత్వం దాటవేయడం సరైనది కాదు. ప్రజాస్వామ్యబద్ధంగా సహకార సంఘాలకు ఎన్నికలను నిర్వహించి, సహకార సంఘాల స్ఫూర్తికి అనుగుణంగా ప్రభుత్వం వ్యవహరించాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ మళ్ల విజయ ప్రసాద్ : థ్యాంక్యు అధ్యక్షా, సహకార సంఘాలకు సంబంధించిన ఆర్డినెన్స్‌ను ఏదైతే ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టిందో, ఆ ఆర్డినెన్స్‌ను ఆమోదించాల్సిన అవసరం గౌరవ సభ్యులకు ఉందని తెలియపర్చుకుంటూ, కొన్ని విషయాలను చెప్పదలచాను.

అధ్యక్షా, కొంత మంది గౌరవ సభ్యులు మాట్లాడుతూ వారి ఆలోచనలను చెప్పారు. అదే కోవలో కన్నబాబు గారు కూడా మాట్లాడుతూ చెప్పారు. ఏమిటంటే, గతంతో తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా, ఏవైతే తప్పులు చేసిందో, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కూడా అవే తప్పులను చేస్తోందనే రీతిలో ప్రస్తావించారు.

నేను ఒకటైతే చెబుతాను. వారు ఆ మాట అనగానే, ప్రతిపక్షపార్టీ సభ్యులు మాట్లాడారు. అయితే, గౌరవ సభ్యులకు ఒక విషయాన్ని తెలియపరుస్తున్నాను. ముఖ్యంగా 1995 వ సంవత్సరం నుంచి 2004 వ సంవత్సరం వరకు అంటే, సుమారు తొమ్మిది సంవత్సరాలకు పైనే సహకార సంఘాల తాలూకు కాల పరిధి అయిపోయిన తరువాత, ఎందుకు ఎన్నికలు జరపలేదన్నది, గౌరవ సభ్యులకు తెలుసో, తెలియదో గానీ, తెలియపర్చాల్సిన అవసరం ఉంది. ఆ కాలంలో తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం

అధికారంలో ఉంది. 2004 వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత, ఈ సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలనే ఉద్దేశంతో ఏవైతే విధి విధానాలున్నాయో, వాటిని అమలుపర్చాలనే ఉద్దేశంతో రైతు ప్రభుత్వం అని చెప్పుకున్నటువంటి ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు మేలు చేయాలన్న ఉద్దేశంతో ఆలోచన చేసి, వైద్యనాథన్ చేసిన సిఫారసుకు అనుగుణంగా ఈ ప్రభుత్వం అప్పట్లో అంటే, 2005 వ సంవత్సరంలో సహకార సంఘాలకు ఎన్నికలను నిర్వహించింది. వాటికి ఎన్నికలను నిర్వహించిన తరువాత, కొన్ని సూచనలిచ్చారు. 2010 వ సంవత్సరంతో ఐదేళ్ల కాలపరిమితి పూర్తి అయింది. ఆ సందర్భంలో వెంటనే ఆ సూచనల మేరకు ఆ కాలంలో జరిగిన పొరపాట్లను గుర్తించడం జరిగింది. ఆ పొరపాట్లను సరిచేయాలంటే, పాలక వర్గం ఉంటుంది కాబట్టి వాటిని సరిచేసేందుకు ప్రభుత్వం మంత్రి వర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఆ ఉప సంఘం కొన్ని సూచనలు చేసింది. ఆ సూచనలను, వైద్యనాథన్ కమిటీ సిఫారస్‌లను కూడా పరిగణనలోకి తీసుకుని, రెండింటిని మెర్జ్ చేసి, ఈ సహకార సంఘాలను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఇప్పుడు కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించాక పలు దఫాలుగా సమావేశాలు ఏర్పాటు చేసి, అందరినీ కూర్చోబెట్టి, ఎట్టి పరిస్థితుల్లోను సహకార సంఘాలకు ఎన్నికలు జరగాలని, ప్రతిది పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశంతో ఎన్నో నిబంధనలను పెట్టారు. ఆ నిబంధనలకు అనుగుణంగానే ఇప్పుడు సహకార సంఘాలకు ఎన్నికలను నిర్వహించాల్సినటువంటి అవసరం ఏర్పడింది. ఇంతకు ముందుగా ఉన్నట్టు గాకుండా, ఎక్కడ కూడా అవినీతి అనేది జరగకుండా, ఏ సొసైటీలో కూడా అవినీతి అనేది జరగకుండా, అలాగే జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల్లో కూడా అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకంగా ఉండాలని నిబంధనలను పెట్టారు. ఇందాక గౌరవ సభ్యులు జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల్లో అవినీతి జరిగిందని చెప్పారు. అది వాస్తవం. అయితే, ఆ విధంగా ఎందుకు జరిగిందంటే, పారదర్శకం లేకపోవడం వల్లనే జరిగింది. అది ఇప్పుడు వచ్చింది కాదు. గత ప్రభుత్వాల హయాం నుంచి కూడా వస్తోంది. దాన్ని మార్చాలి. అదే ఉద్దేశంతో ఇప్పటి ముఖ్యమంత్రి, కిరణ్ కుమార్ రెడ్డి గారు, మంత్రివర్యులు, మంత్రివర్గ ఉప సంఘాలు, అందరు కూర్చోని, ఒక పారదర్శకాన్ని ఇవ్వాలని, ఎక్కడ కూడా, ఏ రైతు కూడా ఇబ్బంది పడకూడదని, ప్రాపర్‌గా జరగాలని, ఏదైతే వడ్డీ రాయితీలు ఇస్తున్నామో, ఏదైతే రైతుకు లోన్లు ఇస్తున్నామో, ఆ లోన్లు కూడా నిజమైనటువంటి రైతుకు అందివ్వాలనే ఉద్దేశంతో ఈ పారదర్శకాలు తయారు చేశారు. దీన్ని సభ్యులందరు గ్రహించాలి. ఈ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ సహకార సంఘాల ఎన్నికలకు దూరం కాదు. ఎందుకంటే, మేం చేసే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల మీద మాకు ధైర్యం ఉంది. ప్రభుత్వం ఎప్పుడు ఎన్నికలను నిర్వహించడానికైనా ధైర్యంగా, సిద్ధంగా ఉంది. కాకపోతే, పారదర్శకాలేవైతే ఉన్నాయో, అవి ప్రాపర్‌గా ఉంటేనే రైతులకు బాగుంటుంది. అది గ్రహించాల్సినటువంటి అవసరం, గౌరవ సభ్యులందరి మీద ఉందని చెప్పి, ఈ సందర్భంగా తెలియపరుస్తున్నాను.

అయితే, త్వరగా ఎన్నికలు నిర్వహించాల్సినటువంటి అవసరం ఉంది. మొన్న కూడా ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ప్రసాద్ గారు మీరు బిల్లుకు మద్ధతు ఇస్తున్నారా, లేదా, చెప్పవల్సిన విషయాన్ని సూటీగా చెప్పండి. మీరు ఏమి చెప్పాలనుకుంటున్నారు?

శ్రీ మళ్ల విజయ ప్రసాద్ : గౌరవ ముఖ్యమంత్రి గారు అందరికీ కూడా చెప్పారు. కో ఆపరేటివ్ ఎలక్షన్స్ రాబోతున్నాయి, అందరు సిద్ధం కండి అని వారు చెప్పారు. ఇవన్నీ రెడీగా ఉన్నాయి. ఇందాక గౌరవ సభ్యులు చెప్పారు, ఏమిటంటే, ఈ ఆర్డినెన్స్ ద్వారా ఇంకో రెండు, మూడు సంవత్సరాలు ఎలక్షన్స్‌ను నెట్టేయడానికే, ఈ ఆర్డినెన్స్‌ను సభ ముందు ఆమోదానికి తెస్తున్నారనే రీతిగా మాట్లాడుతున్నారు. కానీ, ఆ ఆలోచన విధానం తప్పు. అది కాదు, సత్య దూరం. ఆ మాటలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం లేదు. ఈ ప్రభుత్వం, ఈ పార్టీ ఎలక్షన్స్‌కు సిద్ధంగా ఉంది. కాకపోతే, ఈ పారదర్శకాలు ఏవైతే ఉన్నాయో, వాటిని ప్రాపర్‌గా అమలుపర్చే ఉద్దేశంతో ఈ జాప్యం జరిగింది అనేది గుర్తుంచుకోవాలి. అయితే, ఏదైతే మంత్రి గారు ఈ ఆర్డినెన్స్‌ను సభముందుంచారో, దీన్ని ఆమోదిస్తూ, అతి త్వరలోనే ఈ సహకార సంఘాలకు, సొసైటీలకు ఎన్నికలను నిర్వహించేందుకు ఈ ప్రభుత్వం నిబద్ధతతో ఉంది. ఆ విషయాన్ని నిరూపించుకోవాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉంది. కాబట్టి, మేమందరం కూడా సిద్ధంగా ఉన్నామని త్వరలోనే ఈ ఎన్నికలను నిర్వహించాలని చెప్పి, నేను సభకు తెలియపర్చుకుంటూ, ఈ యొక్క ఆర్డినెన్స్‌ను నేను సమర్థిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి: అధ్యక్షా, ఈ రోజు ఈ సహకార సంఘాల ఎన్నికలకు సంబంధించినటువంటి ఆర్డినెన్స్ వచ్చింది కాబట్టి, ఈ బిల్లును ఆమోదించాల్సిన అవసరం ఉంది. అదే సందర్భంలో మా మిత్రులు కొంత మంది మాట్లాడుతున్నారు. సహకార వ్యవస్థ గురించి, సహకార సంఘాల ఎన్నికల గురించి, సహకార రంగాన్ని ప్రధాన ప్రతిపక్షపార్టీ వాళ్లు ఏ విధంగా నిర్వీర్యం చేసిన విషయాన్ని కూడా మాడ్లాడితే బాగుంటుంది. వారి హయాంలో ఈ రాష్ట్రంలో ఉండేటటువంటి సహకార వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసి, సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకపోగా, వారి టెన్యూర్‌లో, ఆనాడు ఉన్నటువంటి కో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ గానీ, కో ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు గానీ, నిజాం చక్కెర కర్మాగారం గానీ, వాళ్లు చేసినవి చెప్పుకుంటూపోతే, కోఆపరేటివ్ సెక్టార్‌నే నిర్వీర్యం చేసి, పల్లీలకు, బఠానీలకు అమ్మినటువంటి వాళ్లు వారు. ఈ రోజు ఈ ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి చేస్తున్నటువంటి కార్యక్రమాలు చూసినట్లైతే, ఈ ప్రభుత్వం రైతులకు బాగా మేలైనటువంటి పనులను చేస్తోంది కాబట్టి, ఈ ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంది. రైతులకు సంబంధించినటువంటి కోఆపరేటివ్ సెక్టారును పరిపుష్టి చేయాలనే ఆలోచన ఉంది. కాకపోతే, మంత్రి వర్గ ఉప సంఘం ఇవ్వాల్సినటువంటి రిపోర్టు

జాప్యం చేయడం వల్ల ఆలస్యం అయింది గానీ, ఈ బిల్లును ఎలాంటి చర్చ లేకుండా ఆమోదించాలి. అదే విధంగా ఒక రోజు సభలో కోఆపరేటివ్ సెక్టార్ మీద ఒక సుదీర్ఘమైనటువంటి చర్చ జరగాలి.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (మైకులేకుండా): రేపే చర్చ పెట్టండి.

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి: చర్చ రేపే చేద్దాం. ఎందుకంత తొందర పడ్తారు. అరే, ఉమామహేశ్వర రావు గారు చాలా ఉత్సాహంగా ఉన్నారు. చర్చ జరిగితే అన్ని విషయాలు బయటకు వస్తాయి. కాబట్టి ఈ బిల్లును ఎలాంటి చర్చ లేకుండా ఆమోదించమని కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: మంత్రి గారు,

(శ్రీ జూలకంటి రంగారెడ్డి తన స్థానంలో నిల్చొని మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

సరే, తొందరగా మాట్లాడండి, రంగారెడ్డి గారు.

రా.8.10

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా, ఇప్పటికే స్థానిక సంస్థలకు ఎన్నికలు లేవు. నీటి సంఘాలకు ఎన్నికలు లేవు. అన్నీ కూడా ఎక్కడికక్కడ నిర్వీర్యమయ్యాయి. స్పెషల్ ఆఫీసర్‌ల పాలనలో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. సహకార సంఘాల ఎన్నికలు రెండు సంవత్సరాల వరకు వాయిదా అంటే మొత్తం వాయిదా ప్రభుత్వమే తయారవుతుంది. ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రైతులకు సంబంధించింది, ఉపయోగపడేది కావున రెండు సంవత్సరాల వరకూ పొడిగించడానికి ఈ బిల్లు తీసుకురావడం జరిగింది. ఈ బిల్లుని వ్యతిరేకిస్తున్నాము. వైద్యనాథన్ కమిటి సిఫారసు మేరకు కేంద్ర ప్రభుత్వం రూ.1,500 కోట్లు దివాలా తీసిన సొసైటీలను అభివృద్ధి చేయడం కోసం ప్యాకేజ్‌ని ఇచ్చింది. అది ఉపయోగించకుండా ఫెయిల్ అయినారు. కొన్ని సొసైటీలను ఎత్తి వేయాలని వారు సిఫారసు చేయడం జరిగింది. కొన్ని సొసైటీలను తగ్గించడం కోసం రెండు సంవత్సరాలు ఎక్స్‌టెన్షన్ తీసుకోవడం జరుగుతోంది. ఇది సరైనది కాదు. ఏది ఉన్నా రెండు సంవత్సరాలు తీసుకోవడం ఏ మాత్రమూ సరైనది కాదు. దయచేసి ఎన్నికలకు సిద్ధంగా ఉండమని కోరుతున్నాను. ఈ పద్ధతిలో పోతే రైతులకు ఇబ్బంది. దీనిని వ్యతిరేకిస్తున్నాము.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir, this is an anti-democratic piece of legislation. When the TDP was in power we brought the Mutually Aided Co-operative Societies. They are running well. Co-operatives without co-operation do not make sense. The people have to co-operate. Now, here what is happening? The Government is surpassing the powers of co-operative societies treating them as a department. They are bringing an ordinance so that elections will not take place. This is totally anti-democratic and we do not want to be a party to it and as a protest we are waling out.

(At this juncture, the Hon'ble Members belonging to the TDP walked out of the House.)

శ్రీ కాసు వెంకట కృష్ణారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు వెంకట రమణ, కన్నబాబు, రాజు , లక్ష్మీనారాయణ, విజయ ప్రసాద్, గంద్ర వెంకట రమణా రెడ్డి, అశోక గజపతి రాజు గార్లు చాలా విషయాలు సభ ముందుకు తెచ్చారు. వారికి చిత్తశుద్ధితో ఒక మాట చెబుతున్నాను. ఈ ప్రభుత్వం ఖచ్చితంగా త్వరలో ఎన్నికలు జరిపి తీరుతుందని చెప్పకతప్పదు. గతంలో కూడా చూడమనండి. నేను విమర్శించడం కాదు. వారిని ఆత్మ విమర్శ చేసుకోమనండి. సమాధానం దొరుకుతుంది. 1999 నుండి 2004వ సంవత్సరం వరకూ ఎవరు అధికారంలో ఉన్నారో ఎవరు ఎన్నికలు జరపలేదనేది ఆలోచన చేయమనండి. ఏదయినా గ్రామీణ రైతు, రైతు కూలి గురించి జాతి పిత మహాత్మా గాంధి ఒక మాట చెప్పారు. కులం, మతం, ప్రాంతం, భాష ఏదయినా సమాజంలో కుగ్రామంలో ఉండి భూమాత నుండి కొంత ఉత్పత్తి సాధించి ఇంత అన్న దానం చేసే వారే రైతు. ఆ రైతును, రైతు కూలీలను కనిపెట్టి ఉండేదే కాంగ్రెస్ ప్రభుత్వం అని చెప్పకతప్పదు. 2004 ఎన్నికల తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత వెంటనే సహకార సంఘాల రంగంలో ఎన్నికలు జరిపాము. రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో కరువు, కొన్ని ప్రాంతాలలో వర్షం ఎక్కువగా ఉండి కొన్ని మండలాలలో ఇబ్బందుల కారణంగా కొన్ని సున్నితమైన అంశాల కారణంగా అధికారులు ఎన్నికలలో పాల్గొనడానికి వీలు లేని కారణంగా కొంత వరకూ ఎన్నికలు వాయిదా వేసాము. జరపకూడదనే సంకల్పం ప్రభుత్వానికి లేదు. ఈ మధ్య ముఖ్యమంత్రి గారితో సమావేశమై ప్రత్యేకమైన కార్యక్రమాలు క్రింది స్థాయి గ్రామీణ రైతు కూలీలకు మరింత చేరువ చేయాలనే ఉద్ధేశ్యంతో కార్యక్రమాలు చేస్తున్నాము. కాబట్టి ఈ బిల్లును అందరూ మనస్ఫూర్తిగా పాస్ చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

MR. DEPUTY SPEAKER: Now, the question is:

> "That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 2012 be taken into consideration."

(Pause)

The Motion was adopted and the Bill was considered.

<u>CLAUSES 2 To 4, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE</u>

MR. DEPUTY SPEAKER: The question is:

"That CLAUSES 2 To 4, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI KASU VENKATA KRISHNA REDDY: Sir, I beg to move:

"That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 2012 be passed."

MR. DEPUTY SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 2012 be passed."

(Pause)

The Motion was adopted and the Bill was passed.

MR. DEPUTY SPEAKER: Now, the House is adjourned to meet again tomorrow at 9.00 A.M.

(The House then adjourned at 8.16 P.M to meet again at 9.00 A.M on Wednesday, the 29th February, 2012.)